సమావేశము - VIII
రెండవ విడత సమాగమం
వాల్యూం - I
నెం. 4

వెల : రూ. 170-00
11 మార్చి, 2022
శుక్రవారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

			పేజి. నెం.
1.	ప్రశ్నోత్తరాలు	...	1
2.	వాయిదా ప్రతిపాదన	...	42
3.	2022-2023 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ- వ్యయ పట్టిక (బడ్జెట్)	...	42

a) 2022-2023 సంవత్సరానికి గాను గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై రెండవ రోజు ఓటింగ్

1. రెవిన్యూ, రిజిస్ట్రేషన్ మరియు రిలీఫ్
2. వాణిజ్య పన్నుల శాఖ
3. అబ్కారీ మరియు మద్యనిషేధం శాఖ
4. రవాణా శాఖ
5. అంతరంగిక శాఖ
6. వ్యవసాయ శాఖ
7. సహకారం మరియు మార్కెటింగ్
8. పశు సంవర్థక, మత్స్య పరిశ్రమ శాఖ
9. పౌర సరఫరాల శాఖ

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ డి. శ్రీనివాసులు శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్ శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎన్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఎనిమిదవ సమావేశము – రెండవ విడత సమాగమం – నాలుగవ రోజు)

శుక్రవారం, మార్చి 11, 2022

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ప్రశ్నోత్తరాలు

MR. DEPUTY SPEAKER:- Please resume your seats. Now, we will taken up Question Hour. Question No. 887, Minister for Education.

మన ఊరు–మన బడి పథకం

ప్రశ్న నెం.887 (7) సర్వశ్రీ సుంకె రవిశంకర్, మాగంటి గోపినాథ్, మర్రి జనార్థన్ రెడ్డి, బాపూరావు రాథోడ్, ఎల్గనమోని అంజయ్య, గుర్క జైపాల్ యాదవ్, అక్బరుద్దీన్ ఓవైసీ, ముంతాజ్ అహ్మద్ ఖాన్, మహ్మద్ మొజాంఖాన్, జాఫర్ హుస్సేన్, సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా, కౌసర్ మొహియుద్దీన్, కె.పి. వివేకానంద్ ఎమ్మెల్యేలు:–

గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో కనీస మౌలిక సదుపాయాలను కల్పించడానికి అమలు చేస్తున్న మన ఊరు–మన బడి మరియు మన బస్తీ– మన బడి పథకం వివరాలేమిటి;

ఆ) ఈ పథకాన్ని ఎన్ని దశలలో పూర్తి చేయడం జరుగుతుంది;

ఇ) సదరు ఉద్దేశం నిమిత్తం ఖర్చు చేసే నిధుల పరిమాణం ఎంత;

ఈ) నియోజకవర్గం వారీగా ఆ వివరాలేమిటి;

ఉ) ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో ఇంగ్లీషు మీడియంను ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా;

ఊ) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

విద్యాశాఖ మంత్రి (శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి) :- అ) (i) దశల వారీగా పాఠశాల విద్యాశాఖ క్రింద ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాల సమగ్ర అభివృద్ధి, వాటిని పటిష్టపరచడానికి గ్రామీణ ప్రాంతాలలో "మన ఊరు–మన బడి" పట్టణ ప్రాంతాలలో "మన బస్తీ– మన బడి" అనే పేరుతో తెలంగాణ ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రకటించింది.

(ii) ఈ కార్యక్రమం క్రింద 12 అంశాలను చేపట్టడం జరుగుతుంది. 1.నీటి సరఫరా సౌకర్యంతో టాయిలెట్లు, 2. విద్యుద్దీకరణ, 3. త్రాగునీటి సరఫరా, 4. విద్యార్థులు, సిబ్బందికి ఫర్నిచర్, 5. పాఠశాల అంతటికి పెయింటింగ్, 6. పెద్ద, చిన్న తరహా మరమ్మత్తులు, 7. గ్రీన్ చాక్ బోర్డులు, 8. ప్రహారీ గోడలు, 9. వంటశాల షెడ్లు, 10. శిథిలావస్థలో ఉన్న తరగతి గదుల స్థానే కొత్త తరగతి గదులు, 11. ఉన్నత పాఠశాలల్లో డైనింగ్ హాళ్లు, 12. ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులను ఏర్పాటు చేయడం .

(iii) కార్యక్రమం అమలు విధివిధానాలను వివరిస్తూ ప్రభుత్వం 3-2-2022 తేది, జి.ఓ.ఎంఎస్.నెం.4ను జారీ చేసింది.

ఆ) 3 సంవత్సరాల కాలంలో ఈ కార్యక్రమాన్ని 3 దశలలో చేపట్టడం జరుగుతుంది.

ఇ) రూ.7289.54 కోట్ల మొత్తం బడ్జెట్ ఖర్చుతో పాఠశాల విద్యాశాఖ క్రింద 26,065 కొనసాగుతున్న పాఠశాలల్లో 3 దశలలో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. 1వ దశ క్రింద (2021-22) రూ.3497.62 కోట్ల అంచనా బడ్జెట్‌తో ఈ కార్యక్రమాన్ని చేపట్టడమవుతున్నది.

ఈ) 1వ దశలో ఈ కార్యక్రమం క్రింద చేపట్టే నియోజకవర్గం వారీగా పాఠశాలల వివరాలను సభా సమక్షంలో ఉంచడం జరిగింది.

ఉ) అవునండీ.

ఊ) ఈ పథకాన్ని అమలు పరచడానికి విధి విధానాలను రూపొందించడానికి మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

మన ఊరు - మన బడి పథకం

ఫేజ్ - I క్రింద నియోజకవర్గాల వారీగా పాఠశాలలు (2021-22)

వరుస సంఖ్య	నియోజకవర్గ పేరు	ఫేజ్ - I క్రింద మొత్తం పాఠశాలల సంఖ్య
1	అచ్చంపేట్	94
2	ఆదిలాబాద్	78
3	ఆలేర్	106
4	అలంపూర్	81
5	అంబర్ పేట్	11
6	ఆందోల్	136
7	ఆర్మూర్	61
8	ఆసిఫాబాద్	142
9	అశ్వారావుపేట్	86
10	బహదూర్ పురా	27
11	బాల్కొండ	84
12	బాన్సువాడ	85
13	బెల్లంపల్లి	85
14	భద్రాచలం	55
15	భువనగిరి	76
16	భూపాల పల్లి	93
17	బోధ్	99
18	బోధన్	78
19	చంద్రాయణ్ గుట్ట	30
20	చార్మినార్	14
21	చెన్నూర్	73
22	చేవెళ్ల	83
23	చొప్పదండి (ఎస్.సి)	82

24	దేవరకద్ర	93
25	దేవరకొండ	114
26	ధర్మపురి	94
27	డోర్నకల్	117
28	దుబ్బాక	93
29	గద్వాల్	80
30	గజ్వేల్	115
31	ఘన్‌పూర్ (స్టేషన్)	89
32	గోషామహల్	15
33	హుస్నాబాద్	105
34	హుజూరాబాద్	76
35	హుజూర్ నగర్	87
36	ఇబ్రహీంపట్నం	67
37	జగిత్యాల	75
38	జనగాం	94
39	జూబ్లీహిల్స్	17
40	జుడ్చర్ల	107
41	జుక్కల్ (ఎస్.సి)	99
42	కల్వకుర్తి	108
43	కామారెడ్డి	84
44	కరీంనగర్	45
45	కార్వాన్	21
46	ఖైరతాబాద్	16
47	ఖమ్మం	42
48	ఖానాపూర్	116
49	కోదాడ	83
50	కొడంగల్	119
51	కొల్లాపూర్	97
52	కోరుట్ల	64

53	కొత్తగూడెం	66
54	కూకట్ పల్లి	12
55	ఎల్.బి.నగర్ (లాల్ బహదూర్ నగర్)	26
56	మధిర	89
57	మహబూబాబాద్	109
58	మహబూబ్ నగర్	64
59	మహేశ్వరం	52
60	మక్తల్	84
61	మలక్ పేట్	17
62	మల్కాజిగిరి	20
63	మానకొండూర్ (ఎస్.సి)	87
64	మంచిర్యాల	65
65	మంథని	117
66	మెదక్	104
67	మేడ్చల్	77
68	మిర్యాలగూడ	70
69	ముధోల్	115
70	ములుగు	148
71	మునుగోడు	92
72	ముషీరాబాద్	5
73	నాగార్జునసాగర్	117
74	నాగర్ కర్నూల్	86
75	నకిరేకల్	87
76	నల్లొండ	71
77	నాంపల్లి	17
78	నారాయణ్ ఖేడ్	132
79	నారాయణ్ పేట్	88
80	నర్సంపేట్	104
81	నర్సాపూర్	114

82	నిర్మల్	93
83	నిజామాబాద్ (గ్రామీణ)	112
84	నిజామాబాద్ (పట్టణ)	29
85	పాలేరు	98
86	పాలకుర్తి	104
87	పరిగి	136
88	పరకాల	67
89	పటాన్ చెరు	55
90	పెద్దపల్లి	87
91	పినపాక	87
92	కుత్బుల్లాపూర్	34
93	రాజేంద్రనగర్	52
94	రామగుండం	32
95	సనత్ నగర్	18
96	సంగారెడ్డి	72
97	సత్తుపల్లి	104
98	సికింద్రాబాద్	3
99	సికింద్రాబాద్ (కంటోన్మెంట్)	20
100	శేరిలింగంపల్లి	31
101	షాద్ నగర్	100
102	సిద్దిపేట్	76
103	సిరిసిల్ల	80
104	సిర్పూర్	130
105	సూర్యాపేట్	87
106	తాండూర్	91
107	తుంగతుర్తి	107
108	ఉప్పల్	19
109	వేములవాడ	92
110	వికారాబాద్	107
111	వనపర్తి	100
112	వరంగల్ (తూర్పు)	31
113	వరంగల్ (పశ్చిమ)	25
114	వర్ధన్నపేట్	72
115	వైరా	92
116	ఇల్లందు	114
117	ఎల్లారెడ్డి	129
118	యాకుత్ పురా	10
119	జహీరాబాద్	101
	మొత్తం	9123

శ్రీ సుంకె రవిశంకర్ :- అధ్యక్షా, ప్రభుత్వం అమలు చేస్తున్న మన ఊరు-మన బడి కార్యక్రమం దేశంలో ఎక్కడా లేని విధంగా దేశమే ఆశ్చర్యపోయేట్లుగా గొప్ప పథకాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసినందుకు తెలంగాణ రాష్ట్రంలోని పేద బడుగు, బలహీన వర్గ ప్రజలందరూ హర్షిస్తున్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమానికి రూ.7289 కోట్లు కేటాయించిన గౌరవ ముఖ్యమంత్రిగారికి బడుగు, బలహీన వర్గాల దళిత, గిరిజన పక్షాన తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణ మవుతుందనేది అక్షరసత్యం. గతంలో ప్రతి పేద బడుగు, బలహీనవర్గాలు ఆంగ్లమాధ్యమానికి దూరమై ఇంగ్లీషు అక్షరం చదువుకునే అవకాశం ముఖ్యంగా దళితులకు లేకుండా ఉండేది. నేడు భావితరాలకు బంగారు భవిష్యత్తు అందించి వారి ప్రయోజనాలను పరిరక్షించేందుకు కేసీఆర్‌గారు ఒక దార్శనికతతో ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేందుకు ప్రభుత్వం చేపట్టిన మన ఊరు-మన బడి పథకం చాలా గొప్ప పథకం. తెలంగాణ రాష్ట్రం రాకముందు తెలంగాణ రాష్ట్రంలో 200 గురుకుల పాఠశాలలు మాత్రమే ఉండేవి. నేను కూడా ఒక ప్రైవేటు పాఠశాలను కొన్ని సంవత్సరాలు నిర్వహించాను. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో ఎస్.సి హాస్టల్‌లో చదువుకొన్నాను. ఆనాడు పలుచటి చారు, పురుగులు పడ్డ అన్నం తిని

అర్థాకలితో బడికి వెళ్లి చదువుకునే వాడిని. అంబేద్కర్‌గారి ఆలోచన విధానాన్ని, ఆశయాలను అమలు చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు రాష్ట్రంలో సుమారు 900పైచిలుకు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి నాణ్యమైన కార్పొరేట్ విద్యతోపాటు పౌష్టికాహారాన్ని దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పేద బడుగు, బలహీనవర్గాల వారందరికి అందిస్తున్న మహనీయుడు, మా దళితుల దేవుడు గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుగారని తెలియజేస్తున్నాను.

ఇదే సందర్భంగా ఒక విషయాన్ని గుర్తు చేసుకుంటున్నాను. మలావత్ పూర్ణ అనే గిరిజన బిడ్డను ఎవరెస్టు శిఖరం వరకు ఎక్కించిన గొప్ప మహనేత మన కేసీఆర్‌గారు. మా దళితులు, గిరిజనులకు తెలంగాణ రాష్ట్రంలో ఎంత గొప్పగా విద్యను అందిస్తున్నారో దేశానికి, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలియాలి. అందుకోసమే ఈ విషయాలను మీ దృష్టికి తీసుకొస్తున్నాను. కేంబ్రిడ్జ్, ఢిల్లీ విశ్వవిద్యాలయాల్లో మా విద్యార్థులు చదువుకునే అవకాశాన్ని ముఖ్యమంత్రిగారు గొప్పగా కలుగజేశారు. మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని మూడు దశల్లో అమలు చేస్తున్నారు కాబట్టి మూడు దశలు కాకుండా రెండు దశల్లో అమలు చేస్తే పాఠశాలలన్నీ బాగుపడతాయని అభిప్రాయపడుతున్నాను. వర్షంపడినప్పుడు పాఠశాల పైకప్పు ఊడిపోయే ప్రమాదం ఉండి, పాఠశాలలలో మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు లేకుండా ఉన్నాయి కనుక వీటిని రెండు దశల్లో చేస్తే బాగుంటుంది. విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయుల నియామకం చేయాలని మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

కొన్ని చోట్ల అంగన్‌వాడీ సెంటర్లు లేనందున అంగన్‌వాడీలను ప్రైమరీ పాఠశాలల్లో కలిపితే బాగుంటుంది. సౌకర్యాలు ఉన్న బడులను కూడా మన ఊరు-మన బడి కార్యక్రమంలో చేర్చారు. సౌకర్యాలు లేని బడులను గుర్తించి వాటిని కూడా మన ఊరు-మన బడి కార్యక్రమంలో చేర్చాలి. అలాంటి బడులు ఏవైనా ఉంటే అక్కడున్న అధికారులు జిల్లా కలెక్టర్, డిఇఓ కావచ్చు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చి వాటిని మన ఊరు-మన బడి కార్యక్రమంలో చేర్చే అవకాశం కల్పిస్తే తప్పకుండా ఆ బడులన్నీ బాగుపడి ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ఆశిస్తున్న సత్ఫలితాలు వస్తాయని తెలియజేస్తూ ధన్యవాదాలు తెలుపుతున్నాను.

10.10 ఉ. శ్రీ మర్రి జనార్ధన్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. ప్రతి విద్యార్థికి ప్రాథమిక హక్కుగా విద్యనందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రెండు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఒకటి, ఇంగ్లీషు మీడియం. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు సరిగా లేకపోవడం వల్ల 12 రకాల మౌలిక వసతులు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తూ, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మన ఊరు - మన బడి పథకం చాలా అద్భుతమైన పథకం. దీన్ని 12 రకాల అంశాలతో జి.ఓ.లో ఇచ్చారు. దీనికి ప్రభుత్వం నుంచి ఏ విధమైన సదుపాయాలు కల్పిస్తారు? అక్కడ ఉన్న మేనేజ్‌మెంట్ ఏమేమి పనులు చేయాలనేది ఒక క్లారిటీ ఇవ్వాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఈ పాఠశాలలు నిర్మించే కార్యక్రమంలో ఇటు ప్రభుత్వమే కాకుండా ప్రైవేటు పరంగా ఎవరైన దాతలు నిర్మించవచ్చా? వాళ్లు స్వయంగా ఆ పాఠశాలలను అడాప్ట్ చేసుకోవచ్చా? లేకుంటే ఆ స్కూల్‌కి అమౌంట్ ఏవైన అవసరమైతే ఎవరైన దాతలు ముందుకు వచ్చి డబ్బులు సమకూరిస్తే వారి పేర్లు పెట్టుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందా? ఒకవేళ కల్పిస్తే ఇప్పటి వరకు ఎవరైన దాతలు ముందుకి వచ్చి ముఖ్యమంత్రి గారు ఇచ్చిన పిలుపును స్వీకరించి మేము ఫలాన పాఠశాల నిర్మిస్తాం లేదా ఇన్ని పాఠశాలలు నిర్మిస్తామని చెప్పినట్లు ఏవైనా ప్రతిపాదనలు ముందుకు వచ్చాయా చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

మన రాష్ట్రంలో సమాజం బాగుపడాలని కోరుకునే వారిలో చాలా మంది పెద్ద వ్యాపారస్తులు, సంఘ సేవకులు ఉన్నారు. వారి దగ్గర చాలా డబ్బు ఉంటుంది. కాని ఎక్కడ వెచ్చించాలో వారికి అర్థం కాదు. ముఖ్యమంత్రి గారు గాని, రాష్ట్ర మంత్రులు గాని, ప్రజా ప్రతినిధులు గాని ఒక పిలుపునిచ్చి, రాష్ట్రంలో పెద్ద ఎత్తున పనులు జరుగుతున్నాయి కాబట్టి కమ్యూనిటీ సోషల్ రెస్పాన్స్ ఫండ్ క్రింద డబ్బులను

పూర్తిగా విద్య మీదనే ఖర్చుపెట్టే విధంగా ముఖ్యమంత్రి గారు ఆదేశాలిస్తే, పెద్ద ఎత్తున దాతలు ముందుకు వచ్చి ఈ పాఠశాలల నిర్మాణంలో భాగస్వాములవుతారని మీద్వారా ప్రభుత్వానికి, మంత్రిగారికి నేను ఒక సూచనగా చెప్పదలచుకున్నాను.

ప్రభుత్వం ఇన్ని వేల కోట్లు ఖర్చు పెట్టి చేస్తున్న పనులలో చిన్న చిన్న లోపాలు ఉంటాయి. ఇవ్వాళ ఆ పాఠశాలకు వెళ్లినప్పుడు అక్కడ తలుపులు గాని, కిటికీలు గాని చిన్న పరిణామంలో ఉండటం వల్ల, వేప, తుమ్మ చెట్టు కట్టెలతో తయారు చేయడం వల్ల అవి పగిలిపోయి డ్యామేజ్ అయ్యే అవకాశముంది. 10, 15 సంవత్సరాల క్రితం డిపార్ట్‌మెంట్‌లు నిర్ణయించిన ధర కాబట్టి దాన్ని ఒకసారి పరిశీలన చేసి ఇప్పటి మార్కెట్ ధరతో నిర్ణయించి, ఆ ఫ్రేమ్ సైజుని కొద్దిగా పెంచితే బాగుంటుంది. ఏదో నామమాత్రంగా ప్రభుత్వం పని చేసినట్లు కాకుండా కఠినమైన నిర్ణయాలు తీసుకొని, భావి తరాలకు ఉపయోగపడే విధంగా చేసినట్లయితే ఒక 40, 50 ఏళ్ల పాటు ఆ స్కూల్ పరిమితంగా ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం ఆ పాఠశాలల్లో ఉన్న తలుపులు, ఫ్రేమ్స్, కిటికీల కోసం టేకు కట్టెనే వాడే విధంగా జి.ఓ. లో పెట్టి డబ్బు ఖర్చు చేసి, నాణ్యతగా ఉండే విధంగా ఆదేశాలిస్తే బాగుంటుందనేది నా సూచన.

ఇవ్వాళ ప్రతి నియోజకవర్గంలో స్కూళ్ల ఎంపిక జరిగింది. దీన్ని ఏ ప్రాతిపదిక క్రింద ప్రభుత్వం ఈ పాఠశాలలను ఎంపిక చేయడం జరిగింది? స్ట్రెంత్‌ని బట్టి తీసుకున్నారా, పాఠశాలల్లో జరిగిన డ్యామేజీలను బట్టి ఎంపిక చేశారా? మౌలిక వసతుల ఆధారంగా ఎంపిక చేశారా? తెలియజేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఈరోజు ఒక ఊరికి వెళ్లి చూస్తే, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ ఉంటాయి. ఆ ఊర్లో రెండు స్కూళ్లలో మొత్తం కలిపి 50 నుండి 100 మంది మాత్రమే స్ట్రెంత్ ఉండే అవకాశముంది. నా సలహా ఏమిటంటే అధ్యక్షా, ప్రభుత్వానికి, మంత్రి గారికి మీద్వారా ఒక సూచన చేస్తున్నాను. ఆ రెండు స్కూళ్లను ఒకటే పరిగణనలోకి తీసుకొని, ఉన్న పోస్టులకు ఎక్కడా ఇబ్బంది కాకుండా హెడ్‌మాస్టర్ 1, హెడ్‌మాస్టర్ 2 పెట్టేసి ఒకటే వనిగా తీసుకుంటే బాగుంటుంది. ఉదాహరణకు ఆ స్కూల్‌లో టీచర్ రాకున్నా ఆ ఇద్దరి స్ట్రెంత్‌ని కలపడం వల్ల ఒక 6,8,10 మంది స్కూల్ స్ట్రెంత్ అయినప్పుడు ఆ స్కూల్‌ని అద్భుతంగా అభివృద్ధి చేయడానికి అవకాశముంటుంది. పోస్టులకు ఎక్కడా ఇబ్బంది కలుగకుండా ఒకటే ఆవరణలోకి తీసుకువచ్చి, రెండు కలిపి చేస్తే బాగుంటుందనేది నా ఉద్దేశ్యం. మీద్వారా మంత్రిగారిని కోరేది ఒక్కటే, ఈ పనులు కేటాయించారు, ఎప్పుడు స్టార్ట్ చేయాలి? మొన్ననే ముఖ్యమంత్రి గారు వనపర్తిలో మన ఊరు – మన బడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనికి ఆదేశాలు కూడా వస్తున్నాయి. దీన్ని ఏ విధంగా చేయాలి, ఎవరు చేయాలి, ఎవరు బాధ్యత తీసుకోవాలనేది కొద్దిగా సభ్యుల్లో అవగాహన లేదు కాబట్టి పూర్తిగా ఒక జి.ఓ. ద్వారా ఇన్ని రోజుల్లో చేపట్టాలి, ఇన్ని రోజుల్లో పూర్తి చేయాలి అని ఒక టార్గెట్‌గా నిర్ణయిస్తే బాగుంటుంది. ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన మన ఊరు – మన బడి కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఉన్న మేధావులు, విద్యావేత్తలు మనస్ఫూర్తిగా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు. రెండు, మూడు రోజులు ఆలస్యమైన సరే ఈ కార్యక్రమాన్ని ఒక బృహత్తర కార్యక్రమంగా తీసుకొని భావి తరాలకు ఉపయోగపడే విధంగా చేయాల్సిన అవసరముంది.

ఈరోజు ప్రతి పేదవాడి కల నా కొడుకు ఇంగ్లీషు మీడియం చదవాలి, అనర్గళంగా అందరి ముందు ఇంగ్లీషులో మాట్లాడాలని అనుకుంటాడు. ఆ కల కలగానే మిగిలిపోతుంది. కాని ఇవ్వాళ ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం వస్తుందని నేను కలలో కూడా అనుకోలేదు. ముఖ్యమంత్రి గారు సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని ఇంగ్లీషు మీడియంను ప్రవేశపెట్టారు. ఇంగ్లీషు మీడియం పెట్టడమే కాదు అందులో మౌలిక వసతులు కల్పించాలనే ఆలోచన చాలా అద్భుతమైన ఆలోచన. వచ్చే విద్యా సంవత్సరంలో ఇంగ్లీషు మీడియంను ప్రవేశపెడుతున్నారు చాలా అద్భుతం. దీనికి ఒక రూపకల్పన చేసి, ఒక కమిటీ వేయాలి. ఇవ్వాళ ఐఏఎస్‌లు ఐఐటిలో ఎంతోమంది గోల్డ్‌మెడల్ సాధించిన వారు ఉన్నారు. మంత్రులు, ఐఏఎస్ అధికారులు, విద్యావేత్తలతో ఒక కమిటీ వేసి ఈ ఇంగ్లీషు మీడియం పూర్తిగా ప్రభుత్వ పాఠశాలల్లో అమలయ్యే విధంగా చూడాలని కోరుతున్నాను. ఇవ్వాళ ఇంగ్లీషు మీడియం కోసం

తమ సొంత ఊరు నుండి వేరే గ్రామాల్లో ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో 40 వేలు, 50 వేలు, లక్షల రూపాయలు పెట్టి వాళ్ల పిల్లల్ని చదివిస్తున్నారు. ఎందుకంటే, ప్రభుత్వం బడుల మీద చిన్న చూపు ఉంది కాబట్టి. అందులో ఇంగ్లీషు మీడియం లేదని, సరైన మౌలిక వసతులు లేవని ప్రైవేటు స్కూల్‌లో చదివిస్తున్నారు. ఇవ్వాళ ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ కూర్చోవాలంటే ఇన్‌కన్వీనియంట్‌గా ఉండే పరిస్థితి. అక్కడ టాయిలెట్ లేకపోవడం, ఒక ఫ్యాన్ లేకపోవడం, సరైన మౌలిక వసతులు లేకపోవడం వలన స్కూల్ పిల్లలతో సమయాన్ని వెచ్చించలేక పోతున్నారు. ఈరోజు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంతో పాటు మౌలిక వసతులు కల్పించడం జరుగుతోంది. విద్య అంటే వ్యాపారం కాదు ఒక పెట్టుబడి అధ్యక్షా. ఇవ్వాళ ముఖ్యమంత్రి గారు పంచవర్ష ప్రణాళిక తీసుకువచ్చి ఇన్ని వేల కోట్లు ఖర్చుపెట్టి నీటిపారుదల, విద్య, వైద్య రంగాలను రూపకల్పన చేసి తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. పక్క దేశం అమెరికా కావచ్చు, ఇంకో దేశం కావచ్చు వాళ్లు పంచవర్ష ప్రణాళికను తీసుకురావడం వల్ల అభివృద్ధిలో ముందుకు పోయారు. గత పాలకులకు ఈ పంచవర్ష ప్రణాళిక అంటే ఏమిటో తెలియదు, విద్య అంటే, వైద్యం అంటే, ఇరిగేషన్ అంటే ఏమిటో తెలియదు కాబట్టి సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్ల మన రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడి పోయింది. అందుకే నేను కోరేది ఒక్కటే, మన ఊరు – మన బడి, మన బస్తీ – మన బడి కార్యక్రమం చాలా అభినందనీయం. ఒక ప్రజాప్రతినిధిగా మన ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తూ, మంత్రిగారు వీటిమీద పూర్తిగా క్లారిటీ ఇవ్వాలని కోరుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను. థాంక్యూ.

శ్రీ గుర్క జైపాల్‌యాదవ్:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక వినూత్న పద్ధతిలో, ఒక నూతన విద్యా విధానంలో భాగంగా భారతదేశంలో మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో మన ఊరు – మన బడి, మన బస్తీ – మన బడి కార్యక్రమాన్ని ప్రకటించడం జరిగింది. దానికోసం సుమారు రూ.7,289 కోట్లు బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగింది. అందులో ఈ సంవత్సరం వన్ థర్డ్ క్రింద రూ.3,497 కోట్లు కేటాయించి, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, హై స్కూల్స్‌లో మౌలిక సదుపాయాలు, కనీస అవసరాలు, అదనపు గదులు ఇలా 12 అంశాలతో కూడిన ఒక మంచి కార్యక్రమాన్ని ప్రకటించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి, విద్యాశాఖ మంత్రి గారికి మీద్వారా అభినందనలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఈ మూడు దశలలో చేపట్టే పాఠశాలల్లో రూ.7289 కోట్లలో ఫస్ట్ ఫేజ్ క్రింద రూ.3,497 కోట్లు ఎస్టిమేట్స్ కోసం ప్రభుత్వం డబ్బులు కేటాయించిందని చెబుతున్నారు. అక్కడ ఉన్నటువంటి అన్నిటికీ సౌకర్యాలు కలుగజేయాలంటే ఎస్టిమేట్స్ ఎక్కువ కూడా కావచ్చు. కాబట్టి బడ్జెట్ మొలుబాటు చూసుకొని వన్ థర్డ్ క్రింద చేపట్టే దానికి ఒకవేళ బడ్జెట్ ఎక్కువ అయినప్పటికీ కూడా దాన్ని ప్రభుత్వం సమకూర్చి, వన్ థర్డ్‌ను పూర్తి స్థాయిలో అన్ని హంగులు, మౌలిక సదుపాయాలు, కనీస అవసరాలతో పాటు ప్లే గ్రౌండ్స్ కూడా అందులో చేర్చాలి.

10.20 ఉ. గౌరవ సభ్యులు మర్రి జనార్థన్ రెడ్డిగారు చెప్పిన విధంగా టాయిలెట్లు, రన్నింగ్ వాటర్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు అడిషనల్ రూమ్స్, సైన్స్ ల్యాబ్స్, లైబ్రరీ, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, ప్రధానోపాధ్యాయుల గది, స్టాఫ్ రూమ్స్ మొదలైనవి సమకూర్చాలి. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రైమరీ స్కూల్ నుంచి ZPHS వరకు ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశ పెట్టడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. అందువల్ల ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది. దానికి అనుగుణంగా కొన్ని తరగతులను సెక్షన్లుగా విభజించడం కూడా అవసరమౌతుంది. కాబట్టి కార్యాచరణను ప్రణాళికా బద్ధంగా ఏ పాఠశాలలో కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా పంచవర్ష ప్రణాళికకు సరిపోయేటన్ని సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని తమరి ద్వారా కోరుతున్నాను. గౌరవ మంత్రిగారు ముఖ్యంగా మూడు దశలలో పనులు పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. కొన్ని గ్రామాలలోని పాఠశాలలకు బిల్డింగ్ మరియు స్టాఫ్ కూడా సరిగా లేరు. ప్రభుత్వం ఇంత గొప్పగా నూతన విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది.

మిస్టర్ డెప్యూటి స్పీకర్:- గంటన్నరలోపు ఆరు ప్రశ్నలు పూర్తవ్వాలి, సభ్యులందరికీ అవకాశం రావాలి కావున సూటిగా ప్రశ్న పెట్టడం జరిగింది.

శ్రీ జి. జైపాల్ యాదవ్:- అధ్యక్షా, ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ పనులకు సంబంధించి పంచాయతీ లేదా మున్సిపాలటీ వారికి చెప్పడం జరిగింది. వారు సరిగా రాకపోవడం వల్ల పాఠశాలల్లో పరిశుభ్రత కరువైంది. సదరు విషయం గురించి ప్రభుత్వం ఆలోచించాలని తమరి ద్వారా కోరుతున్నాను. మా నియోజకవర్గంలో పియస్, యుపియస్, జెడ్‌పిహెచ్‌యస్‌లు మొత్తం కలిపి 108 పాఠశాలలు టేకప్ చేస్తున్నామని చెప్పడం జరిగింది. మా నియోజకవర్గంలో ఐదారు పాఠశాలల్లో చాలా ఇబ్బందిగా ఉంది. వాటిని కూడా చేర్చి ఫేజ్-Iలో తీసుకుంటే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్ర విద్యా శాతాన్ని పెంచడానికి ఈ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుంది. దీనిని పకడ్బందీగా ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా, అంతకన్నా ఎక్కువగా తీర్చిదిద్దాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

(JANAB AHMED BIN ABDULLAH BALALA) جناب احمد بن عبداللہ بلعلہ: اسپیکر صاحب! منا اور وہ منا بڑی اسکیم کے تحت حکومت نے 7,000 کروڑ روپئے سے زیادہ کا فنڈ infrastructure development and basic amenities in government schools کے لئے جو رکھا ہے، ہم اس کا خیر مقدم کرتے ہیں۔ ساتھ ہی ساتھ ہم یہ بھی جاننا چاہتے ہیں کہ کون سی ایجنسی کے ذریعہ یہ فنڈس جاری کئے جائیں گے اور کن کن ایجنسیوں کے ذریعہ یہ کام کروایا جائے گا؟ جس طریقہ سے سرو اشٹشا ابھیان کے تحت جہاں پر نئے کمروں کی ضرورت تھی، ہم کلکٹرس کے ذریعہ وہ کام کرواسکتے تھے، کیا وہ کام بھی ہم اس اسکیم کے تحت کرواسکتے ہیں؟ کیا ہم اسکولس کی نئی عمارتیں بھی بنواسکتے ہیں؟ اس سے پہلے Constituency Development Fund میں سے اسکولس کے لئے ڈھائی کروڑ روپئے رکھے گئے تھے، لیکن نہ حلقہ کی ترقی کے لئے اور نہ ہی اسکولس کے لئے وہ پیسے دئے گئے۔ اب مارچ کا مہینہ بھی ختم پر ہے۔ آپ نے اسکولس کی جو فہرست دی ہے، آپ کو کس نے یہ کہا کہ فلاں جگہ پر کام کی ضرورت ہے؟ جیسا کہ ملک پیٹ میں آپ نے 17 اسکولس میں کام کرنے کی بات کی، چارمینار میں 14، یاقوت پورہ میں 10، کاروان میں 27، چندرائن گٹہ میں 30 اسکولس، ایسے ہی مختلف حلقوں میں بتایا گیا ہے۔ کیا آپ یہ مختلف محکموں سے لے رہے ہیں یا عوامی منتخب نمائندوں سے کوئی جانکاری حاصل کررہے ہیں؟ ایم ایل ایز کے پاس سے کوئی جانکاری نہیں لی جارہی ہے۔ ہم جب اپنے علاقہ میں جاتے ہیں تو اسکولس میں کیا پریشانی ہے، وہاں کے لوگ ہم کو بتاتے ہیں۔ میں آپ کے ذریعہ حکومت سے یہی کہوں گا کہ آپ پہلے مرحلہ میں جو 3,000 کروڑ روپئے جاری کررہے ہیں، یہ 119 حلقوں میں تقسیم کرکے 30,30 کروڑ روپئے ہر حلقہ کو دے دیجئے تاکہ جہاں پر بھی maintenance کی ضرورت ہے، ہم maintenance کروائیں گے، جہاں نئے کمروں کی ضرورت ہے، ہم وہاں پر نئے کمرے بنوائیں گے اور جہاں پر infrastructure کی ضرورت ہے، ایم ایل ایز اس کی تجویز دیں گے، اس کے حساب سے آپ بنا سکتے ہیں۔ تو میں آپ کے ذریعہ حکومت سے یہی کہوں گا کہ یہ بہت اچھا اقدام ہے، اس چیز کی بہت ضرورت تھی۔ جو فنڈ حکومت جاری کر رہی ہے، اس کو اگر constituency-wise تقسیم کریں گے تو ہم اچھے یا نہ پر infrastructure کو بھی ترقی دے سکتے ہیں اور کمرے بھی بنا سکتے ہیں۔ تو میں یہی کہوں گا کہ ہماری تجویز پر غور کیا جائے۔ اگر آپ کچھ ہدایت دیں تو ہم اس کے حساب سے کام کرواسکتے ہیں۔ شکریہ۔

శ్రీ కె.పి.వివేకానంద్ :- అధ్యక్షా, "మన బస్తీ-మన బడి" మరియు "మన ఊరు-మన బడి" కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల గురించి సమగ్రాభివృద్ధి చేయడానికి పన్నెండు అంశాలను చేపట్టడం జరుగుతుంది. వాటి అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ పాఠశాలలకు మరియు జిల్లా పరిషత్తు హైస్కూల్స్ మధ్య వ్యత్యాసం కొనసాగుతోంది. ప్రభుత్వ పాఠశాలలకు విద్యుత్తు బిల్లులు, నీటి బిల్లులతోపాటు నిర్వహణ ఖర్చులు ఇస్తున్నారు. జిల్లా పరిషత్తు హైస్కూల్స్‌కి, మండల ప్రజాపరిషత్తు హైస్కూల్స్‌కి కేవలం నిర్వాహణ ఖర్చులు ఇస్తున్నారు. నిర్వాహణ ఖర్చులో నుంచే స్కావెంజర్‌కు, ఆయాలకు, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు జీతాలు ఇవ్వాల్సి వస్తున్నందున దయచేసి ప్రభుత్వ పాఠశాలలకు బిల్లులు ఇస్తున్నట్లుగానే జిల్లా పరిషత్తు హైస్కూల్స్‌కి కూడా ఇస్తే బాగుంటుందని తమరి ద్వారా కోరుతున్నాను. ఈ విషయం గురించి గౌరవ మంత్రిగారు సమాధానం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

ఎక్కడైతే ఉపాధ్యాయ ఖాళీలు ఉంటే విద్యావాలంటీర్లకు అవకాశం ఇస్తే – చాలా మంది దాతలు ఉన్నారు కాబట్టి, చాలా మంది ముందుకు వస్తారు కాబట్టి, టీచర్ పోస్టులు భర్తీ అయ్యేలోపు అక్కడి పిల్లలకు విద్యా సంవత్సరం నష్టం కాకుండా సిలబస్ పూర్తి అయ్యే అవకాశం ఉందని కోరుతున్నాను. మూడవ అంశం ఏమంటే కరోన కారణంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెద్ద ఎత్తున పెరిగింది. మా మేడ్చల్ జిల్లాలో, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి నియోజకవర్గాలలో పెరిగిన మాట వాస్తవం. విద్యార్థుల సంఖ్య దాదాపు రెండింతలు పెరిగింది. విద్యార్థులకు తగినట్లుగా స్టాఫ్‌ను పెంచాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యంగా హైదరాబాదు శివారులోని పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉంది. దీనిపై దృష్టిసారించి, చెప్పిన అంశాల పట్ల గౌరవ మంత్రిగారు సమాధానం ఇవ్వాలని తమరి ద్వారా కోరుతున్నాను.

10.30 ఉ. **శ్రీ వై. అంజయ్య**:- అధ్యక్షా, విద్యతోనే వికాస ముంటుందనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు వందల సంఖ్యలో గురుకుల పాఠశాలలను ఏర్పాటుచేసి

నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. అదే విధంగా "మన ఊరు-మన బడి" అనేది చాలా మంచి పథకం, దీనికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి వివిధ పాఠశాలలకు కావలసిన పన్నెండు రకాల వసతులను కల్పించినందుకు చాలా సంతోషంగా ఉన్నది. మరీ ముఖ్యంగా స్ట్రెంగ్త్‌పరంగా సెలక్షన్ చేయడమనేది చాలా మంచి సాంప్రదాయం. ఏ పాఠశాలలోనైతే విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటుందో మొదటగా అలాంటి పాఠశాలలను మెరుగుపర్చుకుంటే బాగుంటుంది. కానీ ఉదాహరణకు మా నియోజకవర్గంలోని తూంపల్లి అనే ఒక గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాలలో 45 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. సదరు పాఠశాల భవనం శిథిలావస్థలో ఉన్నందున ఉపాధ్యాయులు విద్యార్థులను చెట్టు కింద కూర్చోబెట్టి పాఠాలు చెబుతున్నారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యాభ్యాసం మంచిగా ఉండాలి కాబట్టి ఎక్కడెక్కడైతే ప్రాథమిక పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నాయో వాటన్నింటిని కూడా టేకప్ చేయాలని కోరుతున్నాను. తూంపల్లి అనే ఒక గ్రామపంచాయతీలోని ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడను కూడా నిర్మిస్తున్నందున కొన్ని మొక్కలను నాటి NREGS కింద అవకాశమిస్తే సదరు పాఠశాలను పరిశుభ్రంగా ఉంచడంతోబాటు ఆ మొక్కలను కూడా కాపాడతారని కోరుతున్నాను.

ఇంకొక విషయమేమంటే అంగన్‌వాడీ సెంటర్లను కూడా పాఠశాల భవనాలలోనే నడిపిస్తున్నందున వాటికి సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను గురించి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తున్నదా అనేది తెలియజేయాలని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

జనాబ్ కౌసర్ మొహియుద్దీన్(JANAB KAUSAR MOHIUDDIN): స్పీకర్ సాహెబ్! మీరు మీ ద్వారా ప్రభుత్వానికి ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. 2021-22 సంవత్సరంలో ప్రభుత్వం ఒక మంచి పథకాన్ని ప్రవేశపెట్టింది. మన ఊరు-మన బడి, మన బస్తీ-మన బడి అనే పథకం కింద ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఈ పథకం కింద ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించాలని నిర్ణయించింది. ఈ పథకం కింద ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించడం చాలా మంచి విషయం. ఈ పథకం కింద ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించడం వల్ల ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య పెరగడం వల్ల ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధ్యాయుల సంఖ్య కూడా పెరుగుతుంది. ఈ పథకం కింద ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించడం వల్ల

ఉన్నప్పటికీ ప్రస్తుత నిర్ణయం వల్ల మా నియోజకవర్గంలోని పాఠశాలలకు కొత్తగా వసతులు కల్పించలేని పరిస్థితి ఉన్నది. గతంలో చాలా ప్రైవేటు పాఠశాలలు ఉండేవి కానీ కరోనా వచ్చినప్పటి నుంచి చాలావరకు అవి మూతపడ్డాయి. కాబట్టి విద్యార్థులు తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకోవాల్సి వస్తున్నందున ఎక్కడెక్కడైతే పాఠశాలలకు భవనాలు లేవో అక్కడ మేం శాసన సభ్యులుగా ఎంపిక చేసి సూచించినవాటిల్లో కొన్నింటినైనా టేకప్ చేస్తే బాగుంటుందని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అదే మాదిరిగా హైస్కూళ్లలో కూడా .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు చెప్పదల్చుకున్నది సూటిగా చెబితే ఎక్కువ మంది సభ్యులకు మాట్లాడే అవకాశమొస్తుంది. మొదటి ప్రశ్నకే 35 నిమిషాల సమయం పట్టింది. వెంకట వీరయ్య గారూ మాట్లాడండి.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య :- అధ్యక్షా, ఈరోజు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠశాల భవనాల మరమ్మత్తులకు సంబంధించి మొదటి విడతలో ఎంపిక చేశారు. కానీ కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువగా ఉన్నప్పటికీ ఆ పాఠశాలలు మొదటి విడతలో మిస్ అయ్యాయి. ఉదాహరణకు మా నియోజకవర్గంలోని చెన్నూరు హైస్కూల్‌లో 400 మంది విద్యార్థులుంటే దానిని కూడా మొదటి విడతలో తీసుకోలేదు. కాబట్టి మరొక్కసారి రీ-ఎగ్జామిన్ చేసిన తరువాతనే టేకప్ చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వ పాఠశాలలకు సొంత భవనాలు లేనిచోట విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా భవన నిర్మాణాల మీద కూడా దృష్టిసారించాలని కోరుతూ విద్యార్థుల సంఖ్యను మరొక్కసారి రీ-ఎగ్జామిన్ చేసి ఏ పాఠశాలల్లోనైతే విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నదో అటువంటి వాటిని మాత్రమే మొదటి విడతలో టేకప్ చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాసాగర్ రావు :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన "మన ఊరు-మన బడి" కార్యక్రమం చాలా మంచిది. నా రిక్వెస్ట్ ఏమిటంటే పాఠశాలలు బాగుపడుతున్నాయి, చాలా సంతోషం కానీ సదరు పాఠశాలల్లో వంటచేసే వారికి నెలకు వెయ్యి రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. "మన ఊరు-మన బడి" కార్యక్రమంలో భాగంగా మేం ఏ పాఠశాలకు వెళ్లినా వంటచేసే వారు మా దగ్గరికొచ్చి నెలకు వెయ్యి రూపాయలే ఇస్తున్నారు, మాకు సరిపోకపోవడమే కాకుండా ఆ వచ్చే డబ్బులు కూడా రెండు, మూడు నెలలకొకసారి వస్తున్నాయని చెబుతున్నారు. కాబట్టి వారి నెలసరి జీతాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

10.40 ఉ. **శ్రీ బాపూరావు రాథోడ్** :- అధ్యక్షా, మా ఆదిలాబాద్ జిల్లాలో చాలా పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న మన ఊరు-మన బడి కార్యక్రమం చాలా గొప్ప కార్యక్రమం. కాబట్టి, మా తరఫున ప్రత్యేకధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగేమొన్న ఎన్నిక చేసిన 99 పాఠశాలల్లో చాలా పాఠశాలలకు లాభం జరిగింది. తలమూడి మండలంలోని సుంకిడి ఉన్నత పాఠశాల చాలా శిథిలావస్థలో ఉంది. ఎప్పుడు కూలిపోతదో తెలియదు. ఈ పాఠశాల గురించి అనేకసార్లు విద్యా శాఖ అధికారులకు తెలియజేశాం. కానీ ఈ సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. కాబట్టి, ఏదైనా అవకాశం ఉంటే మొదటి విడుతలో భాగంగా ఈ పాఠశాలను తీసుకోవాలని కోరుతున్నాను. అలాగే ఈ మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని ఏవిధంగా ముందుకు తీసుకుపోతారో తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గాదరి కిషోర్ కుమార్ :- అధ్యక్షా, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం ఆంగ్ల మాధ్యమాన్ని ప్రారంభిస్తామని అంటుంది. కాబట్టి, వారికి బోధించే ఉపాధ్యాయులకు ఇంగ్లీష్‌పై ఏమైన శిక్షణను ఇస్తారా తెలియజేయాలి. పూర్తిస్థాయిలో పనులు నిర్వహించాలంటే సిబ్బంది కూడా అవసరం. కాబట్టి, ఎంఈఓలు మొత్తం కూడా తాత్కాలిక బేసిస్ మీదనే, ఎఫ్ఏసి మీదనే నడుస్తున్నారు. రెగ్యులర్ ఎంఈఓలు లేరు. రెగ్యులర్ ఎంఈఓలుగా ప్రమోషన్ ఇచ్చే అవకాశం ఏమైనా ఉన్నదా తెలియజేయాలని కోరుతున్నాను.

అదేవిధంగా డిజిటల్ క్లాస్‌రూమ్‌లు కానివ్వండీ, తరగతి గదులకు వేయాల్సిన రంగుల విషయంలో కానివ్వండి. ఈ పనులను పూర్తి స్థాయిలో రాష్ట్రం తరఫున ఒకే ఏజెన్సీకి ఇచ్చి చేయిస్తామని అంటా ఉన్నారు. అట్లా కాకుండా లోకల్‌గా

ఎవరికైనా ఇచ్చే అవకాశం ఉందా అనేది గమనించాలని కోరుతున్నాను. దాంతోపాటుగా ఏదైతే ఈ ఎస్ఎంసి కమిటీలను దీంట్లో భాగస్వామ్యం చేయాలని అనుకుంటున్నారో, ఆ కమిటీల టర్మ్ అయిపోయింది. కాబట్టి, ఆ పాత కమిటీలనే కంటిన్యూ చేస్తున్నారా? లేదా కొత్త కమిటీలు ఏర్పడేందుకు ఏవైనా ఎన్నికలు నిర్వహిస్తున్నారా తెలపాలి. పూర్తిస్థాయిలో చేయాల్సినటువంటి ఈ అంశాలన్నింటిలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి ఈ ప్రాసెస్‌లో డేటా గ్యాదరింగ్‌కు సంబంధించి 2019కి సంబంధించిన విద్యార్థుల సంఖ్యను ఆధారంగా తీసుకున్నారు. ఇందాక గౌరవ సభ్యులు శ్రీ సండ్ర వెంకట వీరయ్య చెప్పినట్లుగా తద్వారా ఇప్పుడున్నటువంటి విద్యార్థుల సంఖ్య పరిగణనలోకి రాకపోవడం వల్ల చాలా పాఠశాలలు కవర్ కావడం లేదు. ప్రస్తుతమున్నటువంటి విద్యార్థుల సంఖ్యను పరిగణలోకి తీసుకుంటే, చాలా పాఠశాలలు కవర్ అయ్యేటువంటి అవకాశం ఉంటుంది. ఆ మార్పుకు మంత్రి గారు కలెక్టర్ల ద్వారా అవకాశం ఇస్తారా దయచేసి పరిశీలించాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ రమావత్ రవీంద్ర కుమార్ :- అధ్యక్షా, మన ఊరు-మన బడి, మన బస్తీ-మన బడి చాలా మంచి కార్యక్రమం. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా మూడు దఫాలుగా తీసుకునే ఈ కార్యక్రమంలో 2019 విద్యార్థుల సంఖ్యను తీసుకొని మొదటి దశలో తీసుకునే పాఠశాలలను ఎంపిక చేయడం జరిగింది. ఇందులో 2019 తరవాత కరోన మహమ్మారి రావడంతో ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులంతా గ్రామాల్లోకి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య చాలా విపరీతంగా పెరిగింది. కాబట్టి, ఇప్పుడున్న విద్యార్థుల సంఖ్యను ఆధారంగా చేసుకొని పాఠశాలలను ఎంపిక చేస్తే చాలా పాఠశాలలు కవర్ అయ్యే అవకాశం ఉంది. కాబట్టి, ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకే మధ్యాహ్న భోజనం చేసే డైనింగ్ హాస్టల్స్‌ని మంజూరు చేస్తున్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు వందల మంది ఉంటారు. వారికి ఆ డైనింగ్ హాల్స్ ఇచ్చే సౌకర్యం ఇందులో లేదు. కాబట్టి, ఈ విషయాన్ని కూడా ఆలోచించాలని కోరుతున్నాను. మధ్యాహ్న భోజనం వండిపెట్టే ఏజెన్సీకి సంబంధించిన బకాయిలు, ఒక్కోదగ్గర ఆరు నెలలు, ఏడు నెలలు ఉండడం వలన వాళ్లు భోజనం వండిపెట్టే విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఏదైతే వారానికి మూడు రోజులు గ్రుడ్లు ఇవ్వాలో, ఆ ధర కూడా కరెక్ట్ లేనందున వారానికి మూడు రోజులు ఇవ్వాల్సిన చోట ఒకటి, రెండుసార్లకంటే ఎక్కువ ఇవ్వడం లేదు. కాబట్టి, ఈ అంశాల్లో కూడా గౌరవ మంత్రివర్యులు ఆలోచన చేయాలి.

వాటితో పాటు పాఠశాలలకు ఇంత పెద్దఎత్తున ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తుంది. టాయిలెట్ బ్లాక్స్ నిర్మిస్తున్నాం, అదనపు తరగతి గదులు నిర్మిస్తున్నాం ఇవన్నీ చేస్తున్నాం. కానీ, వాటిని మెయింటెయిన్ చేయడానికి అంటే ఊడవడానికిగానీ, తుడవడానికిగానీ స్వీపర్ కమ్ స్కావెంజర్‌ని ఎవరినైనా ఏర్పాటు చేస్తే తప్ప ఇవన్నీ మెయిన్‌టెయిన్ చేయడానికి సరైన సౌకర్యం ఉండదు. అలాగే పాఠశాలలతోపాటు జూనియర్ కళాశాలలను కూడా ఈ కార్యక్రమంలో తీసుకుంటే బాగుంటుంది. ఈ విషయాలన్నీ ప్రభుత్వం పరిశీలించాలి. మా నియోజకవర్గానికి సంబంధించి కొండవుల్లెపల్లి అనే గ్రామంలో 1470మంది విద్యార్థులున్నారు. అది కోఎడ్యుకేషన్, దానిని కూడా బైఫర్‌కేషన్ చేయడానికి ఆలోచించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కోనేరు కోనప్ప :- అధ్యక్షా, నా నియోజకవర్గంలో దాదాపు 20,000 మంది బెంగాలీ శరణార్థులున్నారు. వారి మాతృ భాష బెంగాలీ. బెంగాలీలో బోధన జరగక వారు అక్కడ ఇబ్బంది పడుతున్నారు. డిఎస్‌సిలో బెంగాలీ బోధించే అధ్యాపకులను నియమించాలని కోరుతున్నాను. ఏదైనా ప్రత్యేమైన జి.ఓ. ద్వారా వారి నియామకం చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే, డిఎస్‌సిలో బెంగాలీ అధ్యాపకుల రిక్రూట్‌మెంట్ ఉండదు కాబట్టి, ప్రత్యేకంగా ఏదైనా జి.ఓ.ను విడుదల చేసి ఆ బెంగాలీ మాతృ భాషని కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయంతో గౌరవ శాసనసభ్యులు చాలామంది స్పందించి అభినందించారు, వారందరికీ కూడా ధన్యవాదాలు. గౌరవ సభ్యులు శ్రీ సుంకె రవిశంకర్, శ్రీ మర్రి జనార్థన్ రెడ్డి, శ్రీ జైపాల్ యాదవ్, శ్రీ అహ్మద్‌బిన్ అబ్దుల్లా బలాల, శ్రీ కె.పి.వివేకానంద్, శ్రీ జాఫర్ హుస్సేన్, శ్రీ రెడ్యా నాయక్, శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, శ్రీ గాదరి కిషోర్, శ్రీ రవీంద్ర నాయక్, శ్రీ వై. అంజయ్య, శ్రీ కోనేరు కోనప్ప, శ్రీ బాపూరావ్ రాథోడ్ వీరంతా కూడా ఈ చర్చలో పాల్గొన్నందుకు వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

నిజంగానే గౌరవ ముఖ్యమంత్రి గారు ఏ కార్యక్రమాన్ని తీసుకున్నా, దాని మూలాలకు వెళ్లి సమస్యను సమూలంగా పరిష్కరించాలనే ప్రయత్నం చేస్తుంటారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నుండి మనం చాలా కార్యక్రమాలు చూశాం. చాలా కార్యక్రమాలు కూడా ఏది ప్రారంభించినా చివరి వరకు పరిష్కారం అయ్యే దిశగా మళ్లీ భవిష్యత్తులో అటుపక్కతిరిగి చూడకుండా చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు చేస్తుంటారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల గురించి. తెలంగాణ రాష్ట్రం వచ్చినాక విద్యా వ్యవస్థలో ఒక సమూలమైన మార్పు చేసే ప్రయత్నం చేశారు. అందులో భాగంగా పిల్లలకు కె.జి. నుండి పి.జి. వరకు ఉచితంగా నాణ్యమైన విద్యనందించాలనేది గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన. అందులో భాగంగానే దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో దాదాపు 973 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. గురుకులాల గురించి గౌరవ శాసనసభ్యులకు గానీ, ప్రజా ప్రతినిధులందరికీ కూడా అందులో అడ్మిషన్ కావాలని ఏవిధంగా ఒత్తిడి వస్తుందో మనందరికీ తెలిసిన విషయమే. ఎందుకంటే, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను మాన్పించేసి మన గురుకులాల్లో జాయిన్ చేస్తున్న సందర్భాన్ని మనం చూస్తున్నాం. ఇంగ్లీష్ మీడియంలోనే బోధన చేయడం వల్ల మంచి ఫలితాలను సాధించడం చూడడం జరుగుతోంది. ఆ సందర్భంలో మన ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి కూడా ఒకనిర్ణయం తీసుకోవాలని ముఖ్యంగా ప్రపంచమంతా కూడా కరోన సమయంలో విద్యావ్యవస్థంతా అతలాకుతలం అయినప్పుడు ప్రపంచమంతా కూడా ఏమి చేయాలని ఆలోచిస్తున్న సందర్భంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల గురించి ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి ఈ విధంగా వెళ్లండి పిల్లలకు మేలు జరుగుతుందని గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక డైరెక్షన్ ఇచ్చారు. అప్పుడు అందరికీ ఆన్‌లైన్ క్లాసెస్ రన్ చేయలేని పరిస్థితి. పిల్లల కెరియర్‌కి ఇబ్బంది కావద్దు, వారు చదువుకున్నది మరచిపోవద్దు. కాబట్టి వారిని ఎంగేజ్ చేయాలంటే మీరు టి.వి.ల ద్వారా బోధించండి వారు నేర్చుకుంటారని ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ఆదేశంతో మన రాష్ట్రంలో టి.వి.ల ద్వారా మారుమూల గూడేల వరకు కూడా తీసుకువెళ్లే కార్యక్రమం చేయడం జరిగింది. ప్రతి విద్యార్థికి చదువునందించేట్లు ఆరోజు టి.వి.ల ద్వారా, టిశ్యాట్ ద్వారా చదువును బోధించడం జరిగింది.

కరోనా ఉన్నా కూడా, పిల్లలను వాట్సప్ గ్రూపులుగా ఏర్పాటు చేసి వారిని మానిటరింగ్ చేయడంలో గానీ, వర్క్ షీట్స్ ఇవ్వడం గానీ, పిల్లలకు మేము చెబుతుంది అర్థం అవుతుందా, లేదా అని తెలుసుకోవడంలో గానీ ఆ సందర్భంలో ఉపాధ్యాయులందరు కూడా బాగా పని చేశారు. అప్పుడు సమాజంలో చాలామంది ప్రభుత్వ పాఠశాల వైపు తిరిగి చూసే అవకాశం కలిగింది. కరోన తగ్గిన తరువాత ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపుగా 3,00,000 మంది పిల్లలు జాయిన్ కావడం జరిగింది. అంటే, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ముఖ్యమంత్రి గారు తీసుకుంటున్న శ్రద్ధ, ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పుస్తకాలు అందించడం గానీ, యూనిఫామ్స్ ఇవ్వడం గానీ, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందించడం గానీ ఇవన్నీ నిర్ణయాలతో సమాజంలో చాలామంది ప్రభుత్వ పాఠశాలల వైపు తిరిగి చూస్తున్న సందర్భాన్ని ఒకసారి గుర్తు చేస్తున్నాను.

ఇదే సందర్భంలో ముఖ్యమంత్రి గారు మాకు ఒక మాట చెప్పారు. ఒక్క సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల వైపు మూడు లక్షల మంది తిరిగి చూస్తున్నప్పుడు, ప్రైవేట్ పాఠశాలల్లోని పిల్లల తల్లితండ్రులు చదువు చెప్పించడానికి ఇబ్బంది పడుతున్న సందర్భంలో ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజును ఇష్టానుసారంగా పెంచకుండా ఉండేటట్లు ఆలోచిస్తూ ప్రభుత్వ

పాఠశాలలకు వస్తున్న వారికి, ఎందుకంటే ఈ మూడు లక్షల మంది పిల్లల్లో ప్రైవేట్ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో చదువుకొని వచ్చిన వారే ఎక్కువగా ఉన్నారు. అలా మనమీద నమ్మకం, విశ్వాసంతో వస్తున్న పిల్లలకి, వారు నమ్ముకున్నట్లు వారికి కావలసిన విధంగా బోధన చేయాలి, వారికి కావలసినట్లుగా మౌలిక వసతులు కల్పించాలి. దాని గురించి ఆలోచించండని గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

10.50 ఉ. సంవత్సరంలో దాదాపు మూడు లక్షల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి తీసుకోవలసిన చర్యలపై గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక సబ్ కమిటీ ఏర్పాటుచేయడం జరిగింది. ప్రయివేటు పాఠశాలల్లోని వాతావరణానికి ధీటుగా, ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలకు అలాంటి వాతావరణాన్ని అందజేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందనేది ముఖ్యమంత్రిగారి ఆలోచన. దాన్ని దృష్టిలో పెట్టుకుని ఒక సబ్ కమిటీ ఏర్పాటుచేయడం జరిగింది. గౌరవ మంత్రివర్యులందరూ ఆ కమిటీలో పాల్గొని, చర్చించి ఈ మన ఊరు-మన బడి అనే ఒక కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. ఈ బడ్జెట్‌లో కేటాయించిన రూ.7,289 కోట్ల నిధులను కూడా ఉపయోగించి మూడు సంవత్సరాలలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని నిర్ణయించారు. పాఠశాలలను ఎంపిక చేసుకునేముందు, ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలను ముందుగా తీసుకోవాలని కమిటీలో నిర్ణయం తీసుకున్నారు. 12 అంశాల అజెండాతో ఈ కార్యక్రమాన్ని చేయాలని సబ్ కమిటీ నిర్ణయించింది అధ్యక్షా. జిల్లా స్థాయిలో కూడా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ 12 అంశాలను చర్చించడం జరిగింది.

ఈ రాష్ట్రంలో ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హై స్కూల్ మొత్తం కలిపి దాదాపు 26,000 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఇంచుమించు 22లక్షల మంది పిల్లలు ఆ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. ఈ కార్యక్రమాన్ని మూడు విడతల్లో, ప్రతి విడతకి 35% పాఠశాలలను తీసుకుని అమలు చేయాలని నిర్ణయించారు. మొదట విడతలో ఒకమండలాన్ని యూనిట్‌గా తీసుకుని ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలను ఎంపిక చేసుకోవడం జరిగింది అధ్యక్షా. మొదటి విడతలో 9,123 పాఠశాలలను తీసుకుని రూ.3,497కోట్ల ఖర్చుతో మొదలుపెట్టడం జరిగింది.

ఈ 12 అంశాల అజెండాలో :

మరుగుదొడ్లు : రన్నింగ్ వాటర్ లేకపోవడం వల్ల చాలా పాఠశాలల్లో మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉంటున్నాయి. పిల్లలు వాడుకునే అవకాశంలేని పరిస్థితుల్లో కొన్ని ఉన్నాయి. కొన్ని పాఠశాలల్లో పిల్లల సంఖ్యకు సరిపోయే మరుగుదొడ్లు లేవు. హైదరాబాదు చుట్టుపక్కల ఉన్న పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారు. అలాంటి పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టు మరుగుదొడ్లతో పాటూ, వాటికి ఎల్లప్పుడూ నీటిసరఫరా ఉండేటట్లు ప్రతి మరుగుదొడ్డి పైన వాటర్ ట్యాంకు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. మరుగుదొడ్ల ప్రక్కన పిల్లలు చేతులు కడుక్కునేందుకు వీలుగా వాష్ బేసిన్లు కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నాము.

ఎలక్ట్రికల్ పనులు : పాఠశాల తరగతి గదుల్లో ఎలక్ట్రికల్ వైర్లు వేలాడకుండా చూడడం, స్విచ్ బోర్డులు ఏర్పాటు చేయడం, ప్రతి తరగతి గదిలో ఫాన్లు ఉండేలా చూడడంతోపాటూ తరగతి గదుల్లో మంచి లైటింగు, తరగతి గది పెద్దగా ఉండే నాలుగు ఎల్.ఇ.డి లైట్లు ఉండేలా చేయాలని నిర్ణయించాము.

త్రాగునీరు : ప్రతి పాఠశాలకీ కూడా మిషన్ భగీరథ ద్వారా వాటర్ కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. కానీ నీళ్ళు నిలువ పెట్టుకోవడానికి అక్కడ వాటర్ ట్యాంకు సదుపాయం లేదు కాబట్టి పాఠశాలల్లో వాటర్ ట్యాంకులని పెట్టాలని నిర్ణయం తీసుకున్నాము.

ఫర్నిచర్ : ప్రతి తరగతి గదిలోని పిల్లలకు, ఉపాధ్యాయులకు, కంప్యూటర్ లాబ్స్, సైన్స్‌లాబ్స్‌లకు, లైబ్రరీలకు అవసరమైన ఫర్నిచర్ ఉండాలని నిర్ణయం తీసుకున్నాము.

పెయింటింగ్స్ : తరగతి గదులు బాగున్నా కానీ పెయింటింగ్స్ సరిగాలేకపోతే చూడటానికి బాగుండదు కాబట్టి, తరగతి గదులు కానీ, పాఠశాల భవనాలు కానీ శుభ్రంగా కనిపించేలా పెయింటింగ్స్ వేయించాలని నిర్ణయం

తీసుకున్నాము. అలాగే తరగతి గదుల్లోని గోడలపై కార్టూన్లు లాంటి పెయింటింగులు కూడా వేయించాలని ఆదేశాలు తీసుకున్నాము. మనం ఏపని చేసినా పది కాలాల పాటు మన్నికతో ఉండాలని ముఖ్యమంత్రిగారు ఆదేశించారు. కాబట్టి తరగతి గదుల తలుపులు, కిటికీలు నాణ్యమైనవి అమర్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాము.

ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకించి ఒక సాఫ్ట్‌వేర్‌ను క్రియేట్ చేసి, ఏపని చేసినా దాన్ని ఆ సాఫ్ట్‌వేర్‌లో అప్‌లోడ్ చేసే విధంగా, జిల్లా కలెక్టరుగారి ఆధ్వర్యంలో కొంత మంది అధికారులతో వీటన్నిటినీ మానిటరింగ్ చేయాలని నిర్ణయం తీసుకున్నాము అధ్యక్షా. ఇందులో ఎవరెవరు ఎలా మానిటర్ చేయాలి అనే దానిపై ఒక మాడ్యూల్‌ను తయారు చేశాము.

కొన్ని పాఠశాల భవనాలు బాగున్నా కానీ అక్కడక్కడ కొన్ని పెచ్చులు ఊడిపోయి ఉంటాయి. వాటికి మరమ్మత్తులు చేపిస్తే, ఆ పాఠశాలలను కూడా ఉపయోగించుకునేందుకు వీలుంటుంది కాబట్టి మరమ్మత్తుల అంశాన్ని కూడ ఈ అజెండాలో పెట్టి, దీనికి సంబంధించిన గైడ్‌లైన్స్‌ను అధికారులకు ఇవ్వడం జరిగింది అధ్యక్షా.

తరగతి గదుల్లోని బ్లాక్‌బోర్డులు రంగుపోయి దానిపైన ఏదన్నా రాసినా కూడా కనిపించకుండా ఉంటుంది. కాబట్టి ప్రయివేటు పాఠశాలల్లో వాడుతున్న గ్రీన్‌చాక్ బోర్డులాంటివి ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నాము. ఒకవేళ పిల్లల సంఖ్య ఎక్కువగా ఉంటే అదనపు తరగతి గదులను కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నాము.

ప్రహరీగోడలు ఏర్పాటు చేయడానికి ఎన్ని నిధులు అవసరమవుతాయో అంచనాలతో రమ్మని అధికారులకు ఆదేశాలు ఇచ్చాము అధ్యక్షా.

కిచెన్ షెడ్ : ప్రతి పాఠశాలలో కిచెన్ షెడ్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నాము.

డైనింగ్ హాల్ : గురుకులాలలో ఇప్పుడు మంచి డైనింగ్ హాల్స్‌ను ఏర్పాటు చేసుకున్నాము. అదేవిధంగా ఉన్నత పాఠశాలల్లో కూడా డైనింగ్ హాల్స్‌ను ఏర్పాటు చేయాలనే సబ్‌కమిటీ ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకున్నాము.

డిజిటల్ క్లాస్ రూమ్స్: మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మనం కూడా మారాలి కాబట్టి డిజిటల్ క్లాస్ రూమ్స్‌కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నాము.

జిల్లాకలెక్టరుగారి ఆధ్వర్యంలో, జిల్లా మంత్రిగారి డైరెక్షన్‌లో ఈ అంశాలన్నిటినీ అమలు పరచడానికి గైడ్‌లైన్స్ తయారుచేశాము. రాష్ట్రస్థాయిలో డైరెక్టరేట్ నుంచి ఈ పనులకు సంబంధించిన ఆదేశాలు ఇవ్వడం, మానిటరింగ్ చేయడం జరుగుతుంది. ఈ 12 అంశాలలో, ఎనిమిది అంశాలను స్థానికంగా చేసుకోవాలి. స్థానికంగా చేసుకోవాలి అనుకున్నప్పుడు అక్కడ ఉండే విద్యాకమిటీ వాళ్ళను, స్థానిక సర్పంచ్‌ను, ఎ.ఇ, హెచ్.ఎంని ఇందులో సభ్యులుగా చేర్చాము. అక్కడ పాఠశాలల్లో ఉండే మరమ్మత్తులు, సమస్యలను వారు కలెక్టరుగారి దృష్టికి తీసుకువెళ్తే, కలెక్టరుగారు వాటికి కావలసిన నిధులను ఒక అంచనా వేసి, జిల్లా మంత్రిగారికి నోటీసు రూపంలో అందిస్తూ, శాంక్షను ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది అధ్యక్షా.

ఆ విధివిధానాలు ఏ విధంగా ఉండాలనే దానిపై ఇప్పటికే కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. స్థానికంగా ఉండే ఎంపిపి, జెడ్‌పిపి, ఆ పాఠశాలల్లో చదివే పూర్వ విద్యార్థులను ఇందులో భాగస్వాములను చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన.

11.00 ఉ. మా స్కూలు బాగా పాడైపోయింది, ముందు ఆ పనులు చేపడితే బాగుంటుందని చాలామంది శాసన సభ్యులు చెప్పారు. నిజంగా బాగా అత్యవసరంగా ఉండి,దానిని మార్చుకోవాలనుకుంటే దయచేసి ఆ విషయాన్ని గౌరవ శాసన సభ్యులు వారి జిల్లా మంత్రివర్యుల దృష్టికి తీసుకురండి. అప్పుడు మంత్రివర్యులు జిల్లా కలెక్టర్‌తో చర్చించి, పనులు చేపట్టడానికి అవకాశం ఉంటుంది. వీలైనంత వరకు ఈ పనులను షార్ట్ పీరియడ్‌లో పూర్తిచేయాలనుకుంటున్నాము కాబట్టి ఈ ఎనిమిది పనులు స్థానికంగా చేయాల్సిన అవసరం ఉంటుంది కాబట్టి, గౌరవ ముఖ్యమంత్రిగారు మొన్న మార్చి 8వ తేదీ మహిళా దినోత్సవం నాడు దీనిని ప్రారంభం చేయడం జరిగింది. గౌరవ శాసన సభ్యులందరూ కూడా సమావేశాలు ముగిసిన తరువాత ఎవరి నియోజకవర్గంలో వారు పనులు మొదలుపెట్టుకోచ్చని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.ముఖ్యంగా 12లో 8 పనులు

క్రింది స్థాయిలోనే చేయాలి కాబట్టి గౌరవ శాసన సభ్యులందరూ కూడా ఇందులో భాగస్వామ్యం వహించాలని కోరుతున్నాను.

అలాగే గౌరవ ముఖ్యమంత్రిగారు మరొక విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు. సమాజంలో మార్పు తీసుకురావడానికి ఇంగ్లీషు మీడియం విద్యను ప్రవేశపెట్టాలని వారు నిర్ణయం తీసుకున్నారు. (ఒక బుక్‌లెట్‌ను చూపిస్తూ) ఇలాంటి పుస్తకాన్ని ప్రతి శాసన సభ్యునికి ఇవ్వడం జరిగింది. ఎవరి పరిధిలో ఎవరు ఏ పని చేయాలి, ఎవరు శాంక్షన్ చేస్తున్నారు అనే వివరాలు ఈ పుస్తకంలో ఇవ్వడం జరిగింది. కావాలనుకుంటే మరొక సారి ఈ పుస్తకాన్ని శాసన సభ్యులకు పంపించడం జరుగుతుంది. ఓవరాల్‌గా జిల్లా కలెక్టరు మరియు జిల్లా మంత్రిగారు మానిటరింగ్ చేస్తారు. దయచేసి అందరు సభ్యులు ఇన్‌వాల్వ్ కావలసిందని మరొకసారి కోరుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగారు ఇంకొక్క నిర్ణయం తీసుకున్నారు. చాలామంది ప్రైవేట్ పాఠశాలల వైపుకి ఎందుకు తిరిగి చూస్తున్నారు, దానికి కారణాలు వెతకాలి కదా అని ముఖ్యమంత్రిగారు మాకు చెప్పి, ఆలోచించమని కోరడం జరిగింది. మామూలుగా పిల్లలు స్కూలుకి వస్తున్నారు, వెళుతున్నారు అని కాకుండా, స్కూల్‌కి సంబంధించి మౌలిక వసతులు ఏర్పాటుచేయడం ఒక ఎత్తైతే, ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టాలి, కరిక్యులంలో కూడా మార్పులు తీసుకురావాలి అనేది గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన. ఎందుకంటే పేద వర్గాలవారి పిల్లలు అభివృద్ధిలోకి రావాలంటే, వారు సమాజంలో పోటీ పడేటట్లు తయారు చేయవలసిన బాధ్యత మన మీద ఉంది అనేది గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన. ఈరోజు సమాజం ఎలా ఉందంటే ఇంగ్లీషు మీడియంలో చదవడం అనేది హోదాకి చిహ్నంగా మారిపోయింది. ఇంగ్లీషు మీడియంలో చదివితేనే ఉద్యోగాలు వస్తాయని, ఇంగ్లీషులో చదివితేనే ఈ పోటీ ప్రపంచంలో తట్టుకొని, నిలబడగలుగుతామని ఒక భావన నేడు సమాజంలో ఉంది.

దీనితో పాటు సంపన్న వర్గాలు, ఉద్యోగస్తులు, విద్యావంతులు అందరూ కూడా వాళ్ల పిల్లల్ని ఇంగ్లీషు మీడియంలో చదివించడంతో, రెక్కాడితేగాని డొక్కాడని కష్టజీవులు కూడా వాళ్ల పిల్లల్ని కడుపు కట్టుకునైనా వాళ్ల పిల్లల్ని ఇంగ్లీషు మీడియంలో చదివించాలనే ప్రయత్నంలో ప్రైవేటు స్కూళ్లను ఆశ్రయిస్తున్నారు. సో ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగారు మాకు ఒక్కటే చెప్పారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో, గురుకులాల్లో వస్తున్న ఫలితాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లీషు మీడియం ఏర్పాటు చేయాలనేది ముఖ్యమంత్రిగారి ఆలోచన. దానికి సంబంధించిన విధి విధానాలు ఏ విధంగా ఉండాలి, వాటిని ఏ విధంగా అమలు చేయాలి, అమలు చేయడంలో ఎదురయ్యే ఇబ్బందులు ఏమిటి అనే అంశాలను కూడా బాగా పరిశీలించి, అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించి, అందుకు ఒక సబ్ కమిటీని కూడా వేయడం జరిగింది. క్యాబినెట్‌లో ఉన్న గౌరవ మంత్రివర్యులు ఈ కమిటీలో ఉండి, వారి సలహాలు, సూచనలు మాకు ఇవ్వడం జరిగింది. ఎందుకంటే ఆ బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదువుకోవడానికి మన దగ్గరకు వస్తున్నప్పుడు, మన పిల్లల చదువు పట్ల ఎంత జాగ్రత్తగా ఉంటామో, వారి విషయంలో కూడా అదే జాగ్రత్తతో ఉండేలా అమలు చేయాలనేది ముఖ్యమంత్రిగారి అలోచన. సబ్ కమిటీ కొన్ని రికమండేషన్స్ ఇచ్చింది.

వచ్చే విద్యా సంవత్సరం నుండి ఒకటి నుండి ఎనిమిదవ తరగతి వరకు ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అలాగే 2023-24 నుండి 9వ తరగతిలో ఇంగ్లీష్ మీడియం విద్యను ప్రవేశపెట్టాలని, 2024-25లో 10వ తరగతిలో ఇంగ్లీషు మీడియం విద్యను ప్రవేశపెట్టాలని సబ్ కమిటీ ఇచ్చిన రికమండేషన్‌ను విద్యాశాఖ అమలు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. అలాగే వారికి సంబంధించిన పుస్తకాలు. ఒక్కసారే తెలుగు నుండి ఇంగ్లీషు మీడియంలోకి రావడం వలన, వారికి సంబంధించిన పాఠ్య పుస్తకాలను రెండు భాషల్లో, ఇంగ్లీషు మరియు తెలుగులో ముద్రించాలని కూడా సబ్ కమిటీ ఇచ్చిన సిఫారసుతో, వచ్చే అకడమిక్ ఇయర్‌లో రెండు భాషల్లో పుస్తకాలను ప్రింట్ చేయడానికి ఇప్పటికే ఎస్ఇఆర్‌టి శ్రీకారం చుట్టింది. అలాగే ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎంత అర్హత, ఎంత ప్రతిభ కలిగి ఉన్నప్పటికీ వారికి శిక్షణ ఇవ్వవలసిన అవసరం ఉందని కూడా సబ్ కమిటి రికమండ్ చేయడం జరిగింది. ఆ శిక్షణా కార్యక్రమాలు మార్చి 14వ తేదీ నుండి అంచెలవారీగా ప్రారంభమవుతాయి.

గౌరవ శాసన సభ్యులు ఇచ్చిన సలహాలు, సూచనలు కూడా అమలు చేయడం జరుగుతుంది. ముఖ్యంగా మన ముఖ్యమంత్రిగారు ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టాలని తీసుకున్న నిర్ణయం ఏదైతే ఉందో అది చాలా చారిత్రాత్మకమైన నిర్ణయం అని తెలియజేసుకుంటున్నాను. ఇదొక యజ్ఞంలాగా భావించి చర్యలు తీసుకుంటాము. మౌలిక వసతులు కల్పించడంతో పాటు, ఇంగ్లీషు మీడియం అమలు చేయడం అనేది తెలంగాణ రాష్ట్రంలో, గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ఈ విద్యా యజ్ఞం మొదలు పెట్టడం జరిగింది. దీనిలో అందరూ కూడా భాగస్వాములు కావాలని, విద్యార్థులు భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలను అందిపుచ్చుకోవాలని సిఎంగారి ఆకాంక్ష నెరవేరేటట్లు మనందరం కూడా పనిచేద్దామని, ఇందులో అందరం కూడా భాగస్వామ్యం కావాలని కోరుతున్నాను. గౌరవ శాసన సభ్యులే కాదు, సమాజంలో ఉండే ప్రతి పౌరుడు, ఎంత ఎత్తుకి ఎదిగినవారు కూడా, నేను, నా ఊరుకి, నా బడికి కొంత తోడ్పాటును అందించి, రుణం తీర్చుకుంటానని భావించాలి. తల్లిదండ్రుల రుణం తీర్చుకోవాలని ఏ విధంగానైతే ఆలోచిస్తామో, అదే విధంగా పుట్టిన ఊరి రుణం, బడి రుణం తీర్చుకోవాలని అందరూ కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుతున్నాను. ఇందులో మన గౌరవ శాసన సభ్యులు శ్రీ మర్రి జనార్థన్ రెడ్డిగారు వారి గ్రామంలో పాఠశాలను దత్తత తీసుకుని, ఇంచుమించు మూడున్నర కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, కార్పొరేట్ పాఠశాలలకు మించి తీర్చిదిద్దారు. చాలా అంటే చాలా బాగా తయారుచేసి, అందరికీ ఆదర్శంగా నిలిచారు.

అదే విధంగా బీబీపేటలో మా సుభాష్‌రెడ్డిగారు ఆరు కోట్ల రూపాయల వరకు ఖర్చుపెట్టి, గొప్పగా కాలేజీ లెవెల్‌కి మించి పాఠశాలను తీర్చిదిద్దారు. గౌరవ మంత్రి కేటీఆర్‌గారు అక్కడికి వెళ్లినప్పుడు ఆ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చూసి, ఆ భవనాలు చూసి, జూనియర్ కాలేజీని కూడా డెవలప్ చేయమని కోరడం జరిగింది. చాలా మంది స్థానికులు కూడా ఈ విధంగా ఇన్‌వాల్వ్ అవుతున్నారు.

అలాగే గౌరవ సభ్యులు శ్రీ గణేష్ బిగాల గారు కూడా పాఠశాల అభివృద్ధి కొరకు కోటి రూపాయలు ఖర్చుపెట్టడం జరిగింది. ఈ విధంగా చాలా మంది శాసన సభ్యులు ముందుకు వస్తున్నారు. చాలామంది ప్రవాస భారతీయులు ఉన్నారు. మొన్న కేటీఆర్‌గారు వారితో ఒక మీటింగ్ పెట్టడం జరిగింది. ఆ సమయంలో వారి స్పందన చాలా గొప్పగా ఉంది. వారు బాగా స్పందించి, వారు చేస్తున్న కార్యక్రమాల గురించి చెబుతూ, ప్రస్తుత కార్యక్రమంలో కూడా మేము భాగస్వాములం అవుతామని వారు ముందుకొచ్చి, మాకు ఒక చానల్ ఏర్పాటు చేయండి, మేము ఏ పేరు మీద డిపాజిట్ చేయాలి, ఏ పాఠశాల పనులు చేపట్టాలని అడుగుతూ, ఇందులో భాగస్వామ్యం వహిస్తున్న వారందరికి కూడా నేను ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

గౌరవ శాసన సభ్యులు శ్రీ జనార్థన్‌రెడ్డిగారు అడిగారు. ఎవరైనా ఈ స్కీం క్రింద డొనేట్ చేస్తే వాళ్లపేరు పెట్టడానికి అవకాశం ఉందా అని. ఎవరైనా ముందుకు రావచ్చు. ప్రభుత్వం చేస్తున్న దానితో పాటు, మేమూ మీతో పాటు ఉంటాము అని ముందుకు వచ్చినాగాని, వారికి మా ఆహ్వానం ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న చాలామంది నేడు చాలా ఉన్నత పదవుల్లో ఉన్నారు. వారందరికి కూడా మా విజ్ఞప్తి. తప్పకుండా వారంతా ఇందులో భాగస్వామ్యం వహించాలని కోరుతున్నాను. ఇందులో డోనార్ ఎవరైనా రెండు లక్షల రూపాయల వరకు వెచ్చించినట్లయితే ఆ స్కూల్ కమిటీకి వారు శాశ్వత మెంబర్‌గా ఉంటారు. అదే విధంగా ఎవరైనా పది లక్షల రూపాయలు ఖర్చు పెట్టి, ఒక తరగతి గదిని నిర్మించినట్లయితే, అంతవరకు అంటే ఆ క్లాసు రూం వరకు వాళ్ల పేరు పెట్టడానికి అవకాశం కల్పించడం జరుగుతుంది.

11.10 ఉ. రూ.25లక్షలు ఇచ్చినవారికి ప్రైమరీ స్కూల్‌కు వాళ్ల పేర్లు పెట్టాలని, అప్పర్ ప్రైమరీ స్కూల్‌కు రూ.50లక్షలు ఇస్తే ఎవరైనా డొనేట్ చేసిన వారి పేరు అయినా లేకపోతే వారి సంబంధిత కుటుంబీకుల పేర్లు, హైస్కూళ్లకు అయితే కోటి రూపాయలు ఇస్తే ఆ స్కూల్‌కు డొనేట్ చేసిన వారి పేర్లు పెట్టవచ్చని ప్రభుత్వం అనుకోవడం జరిగింది. తప్పకుండా ఈ విధంగా పాఠశాల అభివృద్ధికి దోహదపడుతుందని సభ్యులందరికి తెలియజేస్తున్నాను.

శాసనసభ్యులు అనేక విషయాలు మాట్లాడారు. నేను చెప్పిన సమాధానంలో చాలా అంశాలు కవర్ అయ్యాయి. టీచర్ల విషయంలో సభ్యులు ఒక మాట చెప్పారు. ఇటీవల

గౌరవ ముఖ్యమంత్రిగారు 80వేల ఉద్యోగాలను ప్రకటించారు. అందులో ఎక్కువశాతం విద్యాశాఖకు సంబంధించిన పోస్టులు రావడానికి అవకాశం ఉంటుంది. సుమారు 21వేల పోస్టులు విద్యాశాఖ నుంచే రావడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారికి అందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు. త్వరలోనే వాటిని కూడా భర్తీ చేయడం జరుగుతుంది.

పాఠశాల నిర్వహణ గురించి సభ్యులు అడిగారు. సర్పంచులను ఇందులో ఎందుకు భాగస్వాములను చేయడం జరిగిందంటే గౌరవ సర్పంచులు పల్లెప్రగతికి సంబంధించి గ్రామపంచాయతీలో ప్రతి ఒక్క బాధ్యతను తీసుకోవడం జరిగింది. గ్రీనరీ దగ్గర నుంచి మొదలుపెడితే ఎక్కడ కూడా చెత్తాచెదారం లేకుండా గ్రామపంచాయతీలు మనవి అనే ఫీలింగు వచ్చే విధంగా సర్పంచులే కాదు గ్రామాల్లోని ప్రజలు కూడా మా గ్రామం పరిశుభ్రంగా ఉండాలనే అవగాహన వచ్చింది. అదే విధంగా గ్రామంలో ఉండే స్కూల్ కూడా మా స్కూల్ ఇది, మా బాధ్యత అనే ఫీలింగ్ రావాలని సర్పంచులను కూడా ఇందులో భాగస్వామ్యం చేయడం జరిగింది. పాఠశాల నిర్వహణ అనేది తప్పకుండా గ్రామపంచాయతీలోని గ్రామసర్పంచుల ఆధ్వర్యంలో జరుగుతుందని ఆ విధంగా మనం కూడా మోటివేట్ చేసి ఎంకరేజ్ చేద్దాము. వాళ్లకు ఏమైనా ఇబ్బంది ఉంటే మనం పరిష్కరించే ప్రయత్నం చేద్దామని గౌరవ శాసనసభ్యులకు తెలియజేస్తున్నాను.

మున్సిపల్ శాఖ మంత్రిగారు ఇటీవల ఒక మెమో ఇచ్చారు. ప్రతి మున్సిపల్‌కు సంబంధించి మున్సిపాలిటీలలో స్కూల్ ఉంటే అక్కడ ఒక వ్యక్తిని నియమించుకోవచ్చనే ఆర్డర్ ఇవ్వడం జరిగింది. మీ ద్వారా ఈ విషయంలో మంత్రిగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆ విధంగా మున్సిపాలిటీలలో స్కూల్స్ ఉంటే మున్సిపల్ నుండి తప్పకుండా ఒక వ్యక్తిని నియమించవచ్చనే విషయాన్ని సభ్యులకు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు ఇంకా చాలా విషయాలు చెప్పారు. అవన్నీ కూడా నేను చెప్పిన సమాధానంలో కవర్ అయ్యాయని అనుకుంటున్నాను. ఈ ప్రశ్నకు సంబంధించిన చర్చలో పాల్గొన్న ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులందరూ పాల్గొనాలని కోరుతున్నాను.

స్కూల్స్ ఏమైనా మార్చుకోవచ్చా అని అహ్మద్ బలాల గారు అడిగారు. అలాంటివి ఏదైనా ఉంటే మీరు తెలియజేయండి. ఇప్పటికే శ్రీనివాస్‌యాదవ్‌గారు ఒక సమావేశాన్ని పెట్టారు. డెప్యూటీ డి.ఇ.ఓలను మీ దగ్గరకు పంపించారు. ఒకవేళా అలాంటివి మార్చాలంటే దయచేసి మంత్రిగారికి సమాచారం ఇవ్వాలని కోరుతున్నాను. పాఠశాలలో సంఖ్య బాగా పెరిగినందున సంఖ్యకు తగ్గట్టుగా స్టాఫ్‌ను నియమించమని అదే విధంగా పాఠశాల నిర్వహణ, విద్యుత్తు బిల్లులు గురించి వివేకానందగారు అడిగారు. తప్పకుండా వాటిని పరిష్కరిస్తాము. గౌరవ శాసనసభ్యులు అంజయ్యగారు ఒక పాఠశాల గురించి మాట్లాడారు. దయచేసి సంబంధిత సమస్యను నాకు పంపండి తప్పకుండా ఎగ్జామిన్ చేస్తాము.

అంగన్‌వాడీ స్కూళ్లలో వసతుల గురించి ఒకనిర్ణయం తీసుకోవాలని ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ మంత్రిగారు నేను కలిపి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. త్వరలోనే ఈ విషయంలో ఒక కంక్లూజన్‌కు వస్తాము. కోనేరు కోనప్పగారు డిఎస్సీలో టీచర్లకు అవకాశం కల్పించమన్నారు. అధికారులు ఇక్కడే ఉన్నారు వారు నోట్ చేసుకున్నారు. తప్పకుండా చర్చించి పరిష్కరించే దిశగా ఏర్పాటు చేస్తాము. గౌరవసభ్యులందరిని కోరేదేమంటే ప్లే గ్రౌండ్స్ కానీ, గ్రీనరీకానీ మనం కొంత చొరవ తీసుకొని ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా ప్లే గ్రౌండ్స్ కానీ గ్రీనరీని పాఠశాలలో సెట్ చేసుకోవచ్చు. గౌరవ శాసన సభ్యుడు గాదరి కిషోర్‌గారు ప్రమోషన్ల విషయం చెప్పారు. ఇప్పుడు ప్రమోషన్లు ఇస్తున్నాము కాబట్టి అందులో ఎమ్ఇఓ వంటివన్నీ కవర్ అయిపోతాయి. ఇంగ్లీషు మీడియంకు సంబంధించి టీచర్లకు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఇప్పుడున్న విద్యాకమిటీల సమయం ముగిసింది మరి ఏ విధంగా చేస్తారు అని అడుగుతున్నారు కాబట్టి పాత విద్యా కమిటీలనే కొన్ని రోజులు కంటిన్యూ చేస్తే వెంటనే వర్క్ గ్రౌండ్ కావడానికి అవకాశం ఉంటుందని ఆ విధంగా చేస్తున్నాము.

రవీంద్రనాయక్‌గారు మధ్యాహ్న భోజన బకాయిల గురించి అడిగారు. సంబంధిత అంశం గురించి తప్పకుండా శ్రద్ధ తీసుకుంటాము. జూనియర్ కాలేజీలలో కూడా ఈ

విధంగా చేస్తే బాగుంటుందని అన్నారు. తప్పకుండా పరిశీస్తాము. టీచర్లకు సంబంధించి జైపాల్ యాదవ్‌గారు అడిగారు. కొత్త పోస్టులు భర్తీ కాబోతున్నందున ఈ విషయంలో ఇబ్బందిలేదు. రవిశంకర్‌గారు ఉపాధ్యాయుల నియామకం గురించి అడిగారు. వాటిని కూడా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. ఎమ్మెల్యేల అభిప్రాయం తీసుకుంటే బాగుంటుందని సభ్యులు చెప్పారు. సెకండ్ ఫేజులో మాత్రం తప్పకుండా వారి అభిప్రాయాలను తీసుకుంటాము. మొదట్లో తీసుకున్న వాటికి అక్కడక్కడ సంఖ్య విషయంలో కొంత తేడా వచ్చిందని చెప్పారు. నిజంగానే అక్కడక్కడ కొంత తేడా వచ్చింది. వాటిని సెకండ్ ఫేజులో తప్పకుండా తీసుకుంటామని తెలియజేస్తున్నాను. ఇంత మంచి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన గౌరవ ముఖ్యమంత్రిగారికి ముందుగా ప్రత్యేకంగా ధన్యవాదాలు. ఇంత ఎక్కువగా సమయం ఇచ్చినందుకు మరొక్కసారి మీకు, గౌరవ శాసనసభ్యులందరికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పాఠశాలలు బాగుపడి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలంటే, ఇంగ్లీషు మీడియం ఇంప్లిమెంట్ కావాలంటే మనమంతా ఎక్కువగా చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. అక్కడక్కడ చిన్న చిన్న సమస్యలు వస్తుంటాయి. వాటన్నింటిని అధిగమిస్తూ ఇందులో తప్పకుండా ప్రతి ఒక్కశాసనసభ్యుడు భాగస్వామ్యం కావాలని కోరుకుంటున్నాను.

కేసీఆర్ కిట్ పథకం

ప్రశ్న నెం.897(8) శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి, డా.మెతుకు ఆనంద్, శ్రీమతి బానోత్ హరిప్రియ, సర్వశ్రీ కోనేరు కోనప్ప, నోముల భగత్, ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన ఆర్థిక, వైద్య & ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) కేసీఆర్ కిట్ పథకాన్ని ప్రవేశపెట్టిన తరువాత సంస్థాగత ప్రసవాలు పెరిగిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, సదరు పథకం ద్వారా రాష్ట్రంలో ఇప్పటి వరకు లబ్ధిపొందిన వ్యక్తుల సంఖ్య ఎంత;

ఇ) ఈ పథకం కోసం ఖర్చు చేసిన నిధుల పరిమాణమెంత;

ఈ) రాష్ట్రంలోని మాతా, శిశు ఆరోగ్య సంరక్షణ యూనిట్లు మరియు ప్రత్యేకంగా నవజాత శిశువు సంరక్షణ యూనిట్లను బలోపేతం చేయడానికి తీసుకుంటున్న చర్యలేమిటి;

ఉ) అందుకు సంబంధించిన వివరాలేమిటి?

ఆర్థిక, వైద్య & ఆరోగ్య శాఖ మంత్రిగారు (శ్రీ టి.హరీష్ రావు) :- అ) అవునండీ.

ఆ) ఈ పథకం క్రింద 2017, జూన్ 2వ తేదీ నుండి ఇప్పటి వరకు 13,29,951 మంది వ్యక్తులు లబ్ధి పొందారు.

ఇ) 2017, జూన్ 2వ తేదీ నుండి ఇప్పటి వరకు ఈ పథకం పై రూ.1387.19కోట్లను ఖర్చు చేశాము.

ఈ & ఉ) వివరాలను అనుబంధంగా శాసనసభా సమక్షంలో ఉంచడమయింది.

అనుబంధం

రాష్ట్రంలోని మాతా, శిశు ఆరోగ్య సంరక్షణ యూనిట్లు మరియు ప్రత్యేకంగా నవజాత శిశువు సంరక్షణ యూనిట్లను బలోపేతం చేయడానికి ఈ క్రింది చర్యలను తీసుకోవడమయింది.

1. ఎంసిహెచ్ కేంద్రాలు :

- 26 ఎంసిహెచ్ కేంద్రాలను మంజూరు చేయడమయింది.
- నిపుణులైన వైద్యులను మరియు ఇతర సిబ్బందిని నియమించడమయింది.
- దక్షత్, ఎఎన్‌సి సంరక్షణ మరియు అధిక ప్రమాదం గల ప్రోటోకాల్స్, నైపుణ్యం, కలిగిన బర్త్ అటెండెంట్ (ఎస్‌బిఎ) మొదలైన వాటిలో సిబ్బంది శిక్షణ పొందారు.
- అన్నీ పరికరాలను సమకూర్చడమయింది.
- అంతర్గత ఎస్ఎన్‌సియు మరియు హెచ్‌డియు, ఐసియు సేవలను లభ్యంగా ఉంచడమయింది.
- ఎంసిహెచ్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న హై డిపెండెన్సీ యూనిట్స్, అధిక తీవ్రత గల కేసులకు సేవలను అందిస్తుంది.

2. ఎస్ఎన్‌సియులు (ప్రత్యేక నవజాత శిశువు సంరక్షణ యూనిట్లు)

- 41 ఎస్ఎన్సియులను మంజూరు చేయడమయింది.
- ఎస్ఎన్సియుల కోసం సిబ్బందిని నియమించడమయింది.
- అవసరమయిన అన్నీ సమకూర్చుడమయింది.
- ఎస్ఎన్సియు సిబ్బందికి అవసరమైన శిక్షణను ఇవ్వడమయింది.
- 10 ఎస్ఎన్సియులను ఎన్ఎన్ఎఫ్ (జాతీయ నియోనాటాలజీ ఫోరమ్) అక్రిడేషన్ను పొందాయి.

3. నాణ్యత సేవలలో మెరుగుదల :

ఎ. **14** సౌకర్యాల (ప్రసూతి గదులు మరియు ప్రసూతి ఓటి) కు "లక్ష్య కార్యక్రమం" క్రింద జాతీయ ధృవపత్రాన్ని పొందడమయింది.

బి. 2020-21 సంవత్సరంలో కాయకల్స్కు సంబంధించి 295 సౌకర్యాలకు అవార్డులను పొందడ మయింది.

4. ఐటి ప్రారంభించిన సేవలు :

ఎస్ఎన్సియు నిర్వహణలను పర్యవేక్షించడానికి ఎస్ఎన్సియులు అన్నింటిని సమాచార సాంకేతికతతో అనుసంధానించడమయింది. గర్భిణీ స్త్రీ నమోదులు, ఎఎన్సిలు మరియు ప్రసవాలను చేయడం వంటి వాటిని పర్యవేక్షించడానికి అన్నీ ఎంసిహెచ్ కేంద్రాలలో కోఆర్ కిట్ అప్లికేషన్తో వీలు కల్పించడమవుతుంది.

శ్రీమతి ఎం.పద్మా దేవేందర్రెడ్డి :- అధ్యక్షా, 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను గౌరవ ముఖ్యమంత్రిగారు మా జిల్లాకు మెడికల్ కాలేజీని మంజూరు చేసినందుకు మా జిల్లా ప్రజల తరఫున ముఖ్యమంత్రిగారికి మరియు ఆర్థిక శాఖ మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కోఆర్ కిట్టు పథకం చాలా అద్భుతమైన పథకం. గత ప్రభుత్వాలు కేవలం రాజకీయ కోణంతో, రాజకీయ స్వార్థంతోనే పథకాలు ప్రవేశపెట్టేవారు. మన ముఖ్యమంత్రిగారు మాత్రం పేద ప్రజల అవసరాలను గుర్తించి, పేద ప్రజల అవసరాన్ని బట్టి ఒక మానవీయ కోణంతో పేద ప్రజలకు న్యాయం జరుగుతుంది, మంచి జరుగుతుంది సమాజానికి మంచి జరుగుతుందని ఆలోచించే పథకాన్ని ప్రవేశపెడుతారు అనడానికి నిదర్శనమే ఈ అద్భుతమైన ఫలితాలను ఇస్తున్న కేసీఆర్ కిట్టు అని చెప్పవచ్చు. 13,29,000 మందికి లబ్ధి జరిగిందని గౌరవమంత్రి హరీష్రావుగారు చెప్పడం చాలా ఆనందదాయకం. అంతమంది పేదవారికి కేసీఆర్ కిట్టు అందింది. కేసీఆర్ కిట్టు అంటే కేవలం కేసీఆర్ కిట్టు మాత్రమే కాకుండా మగబిడ్డపుడితే రూ.12,000లు, ఆడబిడ్డపుడితే రూ.13,000లు ఇవ్వడం జరుగుతున్నది. సమయానికి గర్భిణీ స్త్రీలకు మంచి పౌష్టికాహారం కూడా ఇవ్వడం జరుగుతున్నది. ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ జరగాలనీ, ఆరోగ్యవంతమైన శిశువులు జన్మించాలి, శిశుమరణాలు తగ్గించాలి వంటి మంచి లక్ష్యాలతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. నీతి ఆయోగ్ ఇటీవల ఈ పథకాన్ని అభినందించింది. ఎందుకంటే బిడ్డ పుట్టినప్పటి నుంచి ఐదు నెలలు వరకు అంటే టీకా వేయించేంత వరకు కేసీఆర్కిట్టు సంరక్షణలోనే జరుగుతుంది. ఇంత మంచి పథకాన్ని ప్రవేశపెట్టిన గౌరవ ముఖ్యమంత్రిగారికి నేను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఏ లక్ష్యం కోసం అయితే ఈ పథకాన్ని ప్రవేశపెట్టారో ఆ లక్ష్యాలను రీచ్ అయి అద్భుతమైన ఫలితాలను ఇచ్చింది. 13,29,000 మంది లబ్ధిపొందారంటే ఈ పథకం ఎంత గొప్పదో అర్థం చేసుకోవాలి.

11.20 ఉ. గౌరవ మంత్రిగారు కూడా దీంట్లో అన్ని ప్రశ్నలకు పూర్తిగా సమాధానాలు ఇవ్వడం జరిగింది. 26 మాతా, శిశు సంరక్షణ కేంద్రాలు మంజూరు చేశామని చెప్పారు. వారికి నేను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా మెదక్లో మాతా, శిశు సంరక్షణ కేంద్రం పెండింగులో ఉంది. తొందరగా దాన్ని పూర్తి చేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా దానికి కావలసిన పరికరాలతో పాటు SNCU సెంటర్ను కూడా మంజూరు చేయవలసిందిగా నేను మంత్రి గారిని కోరుతున్నాను. ఇంత మంచి పథకాన్ని మనం అమలు చేసుకుంటున్నప్పటికీ కూడా కొన్ని చోట్ల కొంత మంది ఇంకా రక్తహీనతతో బాధ పడుతున్న మహిళలు కనబడుతున్నారు. హెల్త్ ప్రొఫైల్ ద్వారా ఆ రక్తహీనతతో బాధ పడుతున్న మహిళలను గుర్తించాలి.

గౌరవ ముఖ్యమంత్రి గారు న్యూట్రిషన్ కిట్ అనే మరొక పథకాన్ని కూడా ప్రవేశపెట్టడం జరిగింది. Before delivery, after delivery pregnant ladies కి న్యూట్రిషన్ కిట్‌ని గనుక జోడించినట్లయితే ఇంకా చాలా బాగుంటుందని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఎందుకంటే ముఖ్యంగా తల్లులకు ఆరోగ్యవంతమైన శిశువులు జన్మించాలంటే ఆరోగ్యమైన ఆహారాన్ని ఆ తల్లి తీసుకోవలసి ఉంటుంది. ఫోలిక్ యాసిడ్ లాంటి పౌష్టిక ఆహారం సమృద్ధిగా లభించే విధంగా న్యూట్రిషన్ కిట్‌ను తయారు చేసి, వారికి అందించినట్లయితే ఆరోగ్యవంతమైన శిశువులు జన్మిస్తారు, ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఆరోగ్యవంతమైన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాలనే ఆలోచనతో ఉన్నారు కాబట్టి ఈ న్యూట్రిషన్ కిట్‌ను కూడా ఆ తల్లికి, శిశువుకు అందించే విధంగా అనుసంధానం చేయవలసిందిగా మీద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

డా. మెతుకు ఆనంద్ :- ధన్యవాదాలు అధ్యక్షా. నేను ఒక డాక్టర్‌గా చూశాను, కేసీఆర్ కిట్ అనే పథకం చాలా అద్భుతమైన ఫలితాలను ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీల సంఖ్య గణనీయంగా పెరిగిందని గౌరవ మంత్రి గారు కూడా ఇప్పుడే చెప్పడం జరిగింది. ఆసుపత్రులలో డెలివరీలు పెరగడంతో పాటు మాతా, శిశు మరణాల సంఖ్య ఏమైనా తగ్గిందా? కేసీఆర్ కిట్ రాకముందు మాతా, శిశు మరణాల సంఖ్య ఎంత ఉండేది, ఇప్పుడు ఎంత ఉంది? ఈ మరణాల సంఖ్య భారతదేశ సగటులో ఎంత శాతం ఉంది? తెలియజేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే కేసీఆర్ కిట్ వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీల సంఖ్య పెరిగింది కాబట్టి సిజేరియన్ రేటు ఏమైనా తగ్గిందా తెలియజేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే కేసీఆర్ కిట్‌కి సంబంధించిన డబ్బులు ఎన్ని వాయిదాల్లో ఇస్తున్నారు? ఇది పిల్లలకు టీకాలు ఇవ్వడానికి ఏమైన ముడిపెట్టడం జరిగిందా? ఒకవేళ ముడిపెడితే అది ఏ విధమైన ఫలితాలు ఇస్తుంది? ఇమ్యునైజేషన్‌కు సంబంధించిన ఫలితాలు భారతదేశ సగటులో ఎంత శాతం ఉంది, కేసీఆర్ కిట్ వచ్చిన తర్వాత తెలంగాణలో ఎంత శాతం ఉందో చెప్పాలని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయితేనే ఈ కిట్ వస్తుంది. చాలా మంచి ఉద్దేశ్యంతో పెట్టారు. కాకపోతే ఆటోలో గాని, లేదా 108, 102 ఆంబులెన్స్ వెహికిల్స్‌లో డెలివరీ అయినట్లు అప్పుడప్పుడు టీవీలు, దిన పత్రికలలో చూస్తుంటాం. వాళ్లకు ఈ పథకం ఇంప్లిమెంట్ చేస్తున్నారా, చేయకపోతే చేసేటటువంటి ఆలోచన ఏమైనా ఉందా చెప్పాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా తల్లి పేరు మీద బ్యాంకు అకౌంటు ఓపెన్ చేసి, వారి అకౌంటులో ప్రభుత్వం డబ్బులు వేస్తున్నది. అక్కడక్కడ ఏమవుతుందంటే, కొన్ని బ్యాంకులు రూ.1000/-లు, రూ.5,000/-లు మినిమం బ్యాలెన్స్ ఉంచాలని చెబుతున్నాయి. ఈ విషయాన్ని కూడా చూడాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఇప్పటి వరకు ఈ పథకం క్రింద ఎన్ని డబ్బులు ఇచ్చారో చెప్పాలి. ఎందుకంటే మా దగ్గర కూడా చాలా మందికి కిట్‌తో పాటు డబ్బులు కూడా రావడం జరిగింది. అయితే మా వికారాబాద్‌లో అక్కడక్కడ కొంత మందికి డబ్బులు రాలేదని చెబుతున్నారు. కాబట్టి ఈ రానటువంటి బిల్లులను కూడా తొందరగా ఇప్పించాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. థాంక్యూ.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యురాలు శ్రీమతి పద్మాదేవేందర్ రెడ్డి గారు, గౌరవ శాసన సభ్యులు డా. ఆనంద్ గార్లు రెండు, మూడు ప్రశ్నలు అడగడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు కేసీఆర్ గారు రాష్ట్రంలో మహిళల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం కేసీఆర్ కిట్ అనే పథకాన్ని తీసుకురావడం జరిగింది. ఈ పథకం ఫలితాలు ఇవ్వాళ రాష్ట్ర వ్యాప్తంగా గౌరవ శాసన సభ్యులకు, రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ఈ పథకం రాకముందు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య కేవలం 30 శాతంగా ఉండేది. కేసిఆర్ కిట్ పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య దాదాపు 54 శాతానికి పెరిగింది. అంటే 24 శాతం పెరిగింది.

అలాగే గౌరవ శాసన సభ్యులు ఆనంద్ గారు చాలా విషయాలు అడిగారు. కేసీఆర్ కిట్ తర్వాత మాతా, శిశు

మరణాలు తగ్గినాయా, మోర్టాలిటి రేటు ఎట్లా ఉందనే విషయాన్ని అడిగారు. నిజానికి దీంట్లో అద్భుతమైన పురోగతి సాధించాం. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు రాష్ట్రంలో ప్రసవాలకు వచ్చిన తల్లుల మరణాలు ప్రతి లక్షకు 94 ఉండేది. ఈరోజు రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి కేసీఆర్ కిట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత తల్లుల మరణాలు 63కి తగ్గించడం జరిగింది.

సభ్యులు దేశ సగటులో కూడా ఎంత శాతం ఉందని అడిగారు. దేశ సగటులో తల్లుల మరణాలు113 ఉంటే, తెలంగాణలో 63గా ఉందని చెప్పి, వారికి నేను మనవి చేస్తున్నాను. Infant Mortality rate కూడా చూస్తే, తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పుడు 39 ఉంటే, ఈరోజు మనం 23కి తగ్గించుకున్నాం. దేశం యొక్క సగటు 35 అయితే మన తెలంగాణ రాష్ట్రం యొక్క సగటు 23గా ఉందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇదంతా కూడా మనం సాధించడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు కేసీఆర్ కిట్ పథకంతో పాటు మౌలిక వసతుల కల్పన, మానవ వనరులను కూడా పెద్ద ఎత్తున పెంచడం జరిగింది. రూ.29 కోట్లతో 305 ప్రసవ గదులను అభివృద్ధి చేయడం జరిగింది. రాష్ట్రంలో కొత్తగా 22 మాతా, శిశు సంక్షేమ ఆసుపత్రులను రూ.407కోట్లతో నిర్మించడం జరిగింది. గౌరవ శాసన సభ్యురాలు శ్రీమతి పద్మా గారు కూడా మెదక్‌లో MCH ఆసుపత్రిని తొందరగా ప్రారంభించాలని కోరారు. ఏదైతే రూ.407కోట్లతో 22 ఆసుపత్రులను కడుతున్నామో, అందులో మెదక్‌లో కూడా వంద పడకల MCH ఆసుపత్రి కూడా ఉంది. దాని పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. 35,40 రోజుల్లో మెదక్ ఆసుపత్రి పనులు కూడా పూర్తి చేసి సేవలు అందుబాటులోకి తెస్తామని మీద్వారా గౌరవ శాసన సభ్యురాలు పద్మాదేవేందర్ రెడ్డి గారికి తెలియజేస్తున్నాను. అలాగే అక్కడ SNCU పెట్టాలి, ఎక్విప్‌మెంట్ కూడా కావాలని వారు అడిగారు. తప్పకుండా ఒక SNCU ను, అవసరమైన పూర్తి ఎక్విప్‌మెంట్‌ను, డాక్టర్లతో పాటు మొత్తం సిబ్బందిని MCH ఆసుపత్రికి రిక్రూట్‌మెంట్ కూడా చేసి, పూర్తి స్థాయిలో మెదక్‌లో ఈ ఆసుపత్రి ద్వారా సేవలందిస్తామని వారికి తెలియజేస్తున్నాను.

అలాగే న్యూట్రిషన్ కిట్ గురించి కూడా పద్మా గారు అడిగారు. ఇది గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన కొత్త పథకం. ఈసారి బడ్జెట్‌లో దీనికి నిధులు కూడా కేటాయించాం. ముఖ్యంగా ఈ కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే, మన రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో గర్భిణీ స్త్రీలు రక్తహీనతతో బాగా ఇబ్బంది పడుతున్నారు కనుక ఈ న్యూట్రిషన్ కిట్ ఇవ్వడం ద్వారా వారిలో శక్తిని పెంచాలనే ఒక ప్రభుత్వ ప్రయత్నం. ముఖ్యమంత్రి గారు ఇందులో ఉమెన్ ఆఫీసర్స్‌తో ఒక కమిటీ వేశారు. వారు వివిధ రాష్ట్రాల్లో తిరిగి వచ్చి వారు ఇచ్చిన రికమెండేషన్ ఆధారంగా మన రాష్ట్రంలో 9 జిల్లాలైన కొమురంభీమ్ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, భద్రాద్రి-కొత్తగూడెం, కామారెడ్డి, వికారాబాద్, గద్వాల్, నాగర్‌కర్నూల్, ములుగు జిల్లాల్లో సమస్య ఎక్కువగా ఉందని గుర్తించి ఏప్రిల్ నెల నుంచే ఈ కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకాన్ని ఈ 9 జిల్లాల్లో ప్రారంభం చేయబోతున్నామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా గౌరవ సభ్యులు డా. ఆనంద్ గారు ఇంకొక విషయం కూడా అడిగారు. డబ్బులు ఎప్పుడెప్పుడు ఇస్తారు, ఎంత ఇస్తారు, దీని ఇమ్యునైజేషన్ ఫలితాలు ఏమైన లింక్ అయి ఉందా, దాని ఫలితాలు ఎలా ఉన్నాయని అడిగారు. ముఖ్యంగా కేసీఆర్ కిట్ గర్భం దాల్చిన మొదటి 12 వారాల్లో ఫస్ట్ ఎఎన్‌సి చెక్‌కి వచ్చినప్పుడు రూ.3,000/-లు ఇవ్వడం జరుగుతుంది. డెలివరీకి వచ్చినప్పుడు ఆడపిల్ల పుడితే రూ.4,000/-లు, మగపిల్లవాడు పుడితే రూ.3,000/-లు ఇస్తున్నాం, మూడు నెలల సమయంలో మొట్టమొదటి వ్యాక్సినేషన్ వేసినప్పుడు రూ.3,000/-లు, 9 నెలల సమయంలో రెండవ వ్యాక్సినేషన్ వేసినప్పుడు మిగతా రూ.3,000/-లు ఇవ్వడం జరుగుతుంది.

11.30 ఉ. ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలు పెరగాలని, మొట్ట మొదలు ఇచ్చిన డబ్బుతో ఆ తల్లి పౌష్టికాహారం తీసుకోవాలి, కూలి పనులకు వెళ్లకుండ ఉండే విధంగా మొట్టమొదలు గర్భం దాల్చిన పన్నెండవ వారం డబ్బులు ఇస్తున్నాము, మిగతా రెండు విడతల డబ్బులు మూడవ నెలా, తొమ్మిదవ నెల వ్యాక్సిన్ వేసేటప్పుడు ఇస్తున్నాం. అంటే దీని ఉద్దేశ్యం పిల్లలకు కచ్చితంగా వ్యాక్సినేషన్ వేయించాలని,

వ్యాక్సినేషన్‌లో మనం పురోగతి సాధించాలనే ఉదేశ్యంతో దానిని లింక్ చేయడం జరిగింది. దాని ఫలితాలు కూడా చాలా అద్భుతంగా వచ్చాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు మనం రాష్ట్రంలో వ్యాక్సినేషన్ సగటు 68శాతం ఉంటే, ఈరోజు తెలంగాణ రాష్ట్రం వందశాతం సగటును సాధించి దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు డాక్టర్ ఆనంద్‌గారు మాట్లాడుతూ, సి-సెక్షన్ డెలవరీలు ఏమైనా తగ్గుతున్నాయా? ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నాలు చేస్తోందని అడగడం జరిగింది. ఇవి చాలా ముఖ్యమైన విషయాలు సభలో ఉన్న సభ్యులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. తల్లుల ఆరోగ్యంతోపాటు పుట్టిన పిల్లల యొక్క భవిష్యత్తు, వారి యొక్క ఆరోగ్యం బాధ్యతకూడా మన మీద చాలా ఉంది. మీరందరూ కూడా దయచేసి మీ మీ నియోజకవర్గాల్లో రివ్యూ చేయాలని కోరుతున్నాను. మహిళల్లో కూడా చైతన్యం తీసుకురావాలని ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేసున్నాను. గౌరవ శాసన సభ్యులకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. సాధారణంగా అభివృద్ధి చెందిన దేశాల్లో చూసినట్లైతే ఇరవై శాతం మాత్రమే సిజేరియన్ ఆపరేషన్ చేసి, 80శాతం నార్మల్ డెలివరీలు చేయడం జరుగుతుంది. కానీ మన రాష్ట్రంలో, సమైక్య పాలనలో మనకు వచ్చిన అంటు రోగాలలో ఇదొకటి అధ్యక్షా. ఆరోజుల్లో ప్రభుత్వ ఆసుపత్రులను నిర్వీర్యం చేసి ప్రైవేటు ఆసుపత్రులను పెద్ద యెత్తున పరోక్షంగా ప్రోత్సహించడం వల్ల సి-సెక్షన్ రేటు దేశంలోనే చాలా ఎక్కువగా తెలంగాణ రాష్ట్రంలో ఉండేది. కానీ కేసీఆర్ కిట్ ప్రారంభించిన తరువాత ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈరోజు యాభైఆరు శాతం నార్మల్ డెలివరీలు చేస్తున్నాం. నలభైనాలుగుశాతం మాత్రమే సిజేరియన్ ఆపరేషన్స్ చేస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రులలో చూస్తే ఇప్పటికీ 78శాతం వారు సిజేరియన్ చేస్తున్నారు. కేవలం 22శాతం మాత్రమే నార్మల్ డెలివరీలు చేస్తున్నారు. మేము ఈ మధ్య రెగ్యులర్‌గా రెవ్యూ చేస్తూ, జిల్లా కలెక్టర్ల ద్వారా డియం అండ్ హెచ్ఓ లకు ఆదేశాలు ఇచ్చి ప్రైవేటు ఆసుపత్రులను కూడా రెవ్యూ చేయాలని, కఠినమైన చర్యలు తీసుకుని నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని ప్రభుత్వం తరపున గట్టి నిర్ణయం తీసుకున్నాము. నేను గౌరవ శాసన సభ్యులను కోరేదేమంటే ఈరోజు ఆ తల్లికి అనుసరంగా ఆపరేషన్ చేయడం వల్ల ముప్పై ఐదు, నలభై సంవత్సరాల వయస్సు వచ్చేసరికి బరువైన పనులు చేసుకోలేక ఆ తల్లులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

అంతేకాకుండా బిడ్డ పుట్టగానే మొదటి గంటలో తల్లిపాలు తాగితే ఆ పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చురుకుదనం ఉంటుంది. పిల్లల ఎదుగుదల కూడా బాగా ఉంటుంది. కానీ ఆపరేషన్ చేయడం వల్ల మొదటి గంటలో పిల్లలు తల్లి పాలకు దూరం అవుతున్నారు. దీని వల్ల తల్లికి నష్టం జరుగుతోంది. పిల్లలకు కూడా నష్టం జరుగుతోంది. అందువల్ల గౌరవ శాసన సభ్యులు ఎప్పుడైనా ఎక్కడైనా ప్రజాప్రతినిధుల సమావేశం జరిగినా, ఆసుపత్రులను రెవ్యూ చేసినా మహిళా సంఘాలతో మీటింగ్ పెట్టినా దీని ప్రాధాన్యతను వారికి వివరించండి, మనం కూడా అభివృద్ధి చెందిన దేశాల దిశలో, మనం కూడా దీని యొక్క సంఖ్యను గణనీయంగా తగ్గించి నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మేము ప్రభుత్వం తరపున చాలా సీరియస్‌గా డ్రైవ్ చేస్తున్నాం. గౌరవ ముఖ్యమంత్రిగారి యొక్క సూచనలు, సలహాలతో అన్ని ఆసుపత్రులలో కూడా ఎస్ఎన్‌సీయు పెట్టాము, న్యూ బార్న్ బేబి కేర్ సెంటర్స్ పెట్టాము, యంసిహెచ్ వసతులు పెంచాము. గైనకాలజిస్ట్‌లను గానీ, చిన్నపిల్లల డాక్టర్లు గానీ, మత్తు డాక్టర్లను, అవసరమైన పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చాము. మీ రివ్యూలో ఎక్కడైనా చిన్న చిన్న లోపాలు ఉంటే మా దృష్టికి తీసుకురండి తప్పకుండా సరిచేద్దాము. ప్రభుత్వం యొక్క మొదటి ప్రాధాన్యతగా తీసుకుని గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన మేరకు అన్ని వసతులు కల్పిస్తున్నాం. మనందరం కలిసి మన రాష్ట్రంలో సి-సెక్షన్ రేటును తగ్గించి తల్లుల ఆరోగ్యాన్ని, పుట్టబోయే పిల్లల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యతను అందరం కలిసి నిర్వర్తించుదాము. ఆ విషయంలో ఇప్పటికే కేసీఆర్ కిట్ తరువాత దాదాపు యాభైఐదు శాతం మార్పు వచ్చింది. దానిని డైబ్భైఐదు శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ప్రైవేటు ఆసుపత్రులలో దీనిని తగ్గించాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ఆ దిశగ మీ అందరి సహకారం ఉండాలని ప్రభుత్వం తరపున మేము ప్రయత్నం

చేస్తున్నాము. మీరు ప్రజలలో చైతన్యం తీసుకురాగలిగితే దీనిని మరింత ముందుకు తీసుకువెళ్లవచ్చని తమరి ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తూ, బ్యాంక్ అకౌంట్ల గురించి సభ్యులు ఆనంద్‌గారు చెప్పారు. త్వరలోనే దీనిని గురించి రివ్యూ చేసి బ్యాంకర్స్‌కి డైరెక్షన్ ఇచ్చి మినిమం బ్యాలెన్స్ అనేటటువంటి ఇబ్బందులు లేకుండా వాటిని కూడా తొలగిస్తావని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

సింగరేణి కాలరీస్ సంస్థ ప్రైవేటీకరణ

ప్రశ్న నెం.923(9) సర్వశ్రీ బాల్కసమన్, కోరుకంటి చందర్, గండ్ర వెంకట రమణారెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, శ్రీమతి హరిప్రియ బానోత్, సర్వశ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క మల్లు, పొడెం వీరయ్య, కోమటిరెడ్డి రాజ్‌గోపాల రెడ్డి , తూరుపు జయప్రకాశ్‌రెడ్డి, శ్రీమతి దన్సారి అనసూయ.. ఎమ్మెల్యేలు:–

గౌరవనీయులైన ఇందన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌ను ప్రైవేటుపరం చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా;

బి) సింగరేణి ప్రాంతంలో ఉన్నట్టి నాలుగు బొగ్గు బ్లాకులను వేలం వేయాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవలే నిర్ణయించిన విషయం కూడా వాస్తవమేనా?

సి) అయితే, సింగరేణి కంపెనీని పరిరక్షించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి;

డి) ఆ వివరాలేమిటి?

ఇంధన శాఖ మంత్రి (శ్రీ జి.జగదీష్ రెడ్డి):– ఎ) లేదండీ. ఈ విషయంలో ఎటువంటి సమాచారం లేదు.

బి) అవునండీ.

(సి మరియు డి) 2015 ఎంఎండిఆర్ చట్టం తర్వాత, ఎంఎండిఆర్ చట్టంలోని 17ఎ విభాగం క్రింద తెలంగాణ రాష్ట్రంలో బొగ్గు కలిగిన ప్రాంతాలు (గోదావరి వ్యాలీ బొగ్గుక్షేత్రాలు) రిజర్వేషన్ కోసం కేంద్ర ప్రభుత్వ బొగ్గు గనుల మంత్రిత్వ శాఖను ఎస్‌సిసిఎల్ కోరింది. కాని బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ అంగీకరించలేదు. ఆ తరువాత, కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం బొగ్గు ఉత్పత్తులను పెంపొందించడానికి గాను, ఒకసారి ఈ బ్లాకులను ఎస్‌సిసిఎల్‌కి కేటాయించిన తర్వాత సుమారు 13 నుండి 15 సంవత్సరాల జీవితకాలంతో కంపెనీ ఇప్పటికే నిర్వహిస్తున్న లోతుగల గనుల విస్తరణ ప్రాంతంలో ఈ బ్లాకులు అధికంగా ఉన్నందున, రెండు నుండి మూడు సంవత్సరాలలోపు ఉత్పత్తిని త్వరగా పెంచవచ్చని బొగ్గు గనుల మంత్రిత్వ శాఖకు తగు విధంగా తెలుపుతూ 2015, ఎంఎండిఆర్ చట్టంలోని 11ఎ విభాగం క్రింద గుర్తించినట్టి కొన్ని సాధ్యాసాధ్యతలు గల బొగ్గు బ్లాకులను కేటాయించవలసిందిగా ఎస్‌సిసిఎల్ కోరింది. కాని ఎస్‌సిసిఎల్ విజ్ఞాపనలు పరిగణించలేదు.

సదరు బొగ్గు గనులు ఎస్‌సిసిఎల్ నిర్వహణ ప్రాంతంలో ఉన్నాయి. బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ వేలం జాబితాలో కూడా ఉన్నాయి. ఎస్‌సిసిఎల్ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులతో పాటు అన్ని ట్రేడ్ యూనియన్లు ఈ గనులను ఎస్‌సిసిఎల్‌కి కేటాయించవసిందిగా కోరుతున్నాయి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ బొగ్గు బ్లాకులను ఎస్‌సిసిఎల్‌కికేటాయించాలని కేంద్ర ప్రభుత్వ బొగ్గు గనుల మంత్రిత్వ శాఖను కోరింది.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:-అధ్యక్షా, ఈరోజు గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాధానం చూస్తే కేంద్ర ప్రభుత్వం సింగరేణి కాలరీస్‌కి సంబంధించి ప్రైవేటీకరణ చేయడం లేదన్నారు. అధ్యక్షా, మనందరికీ తెలుసు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఓ పక్షాన ఆత్మనిర్భర్ భారత్ అని, బేచో ఇండియా అనే కార్యక్రమాలను మొదలుపెట్టింది. దానిలో భాగంగానే ఎల్ఐసీని, ప్రభుత్వ రంగ సంస్థలను, ఎయిర్ ఇండియాలాంటి ప్రధానమైన సంస్థను ..... ఆ క్రమంలో బేచో ఇండియా భాగంలోనే నిన్న గౌరవ మంత్రిగారు చెబుతున్నట్లుగా దేశంలో ఉన్న ఇద్దరు పారిశ్రామికవేత్తలకి మొత్తం భారతదేశాన్ని అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. మా గౌరవ సభ్యురాలు కూడా చెబుతున్నారు, మనందరికీ కూడా తెలుసు అదానీ, అంబానీ. ఈ బేచో ఇండియాలో భాగంగా ఆనాడు 2015వ సంవత్సరంలో గౌరవ మంత్రిగారు వారి సమాధానంలో చెప్పారు. ఎంఎండిఆర్ యాక్ట్ అమెండ్‌మెంట్

చేసినప్పుడు 2015వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం రిక్వెస్ట్ కూడా పక్కన పెట్టి ఈరోజు మన రాష్ట్రంలోని కోయగూడెం బ్లాక్–3, సత్తుపల్లి బ్లాక్–3, శ్రావణ్‌పల్లి గని, కళ్యాణ్‌ఖని బ్లాక్–6 వేలం వేయడానికి కోల్ మినిస్ట్రీ ఆఫ్ ఇండియా టెండర్లు పిలవడం జరిగింది. బిడ్‌కి సంబంధించిన అంశం వచ్చేసరికి సాంకేతిక ఇబ్బందులు వచ్చి దానిలో చాలా మంది పాల్గొనలేదు. ఈరోజు ఆ బిడ్‌లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. మరొక్కమారు మూడు గనులను టెండర్లు పిలిచే కార్యక్రమంలో ఉన్నట్లు వేమము పత్రికల ద్వారా తెలుసుకున్నాము. మన రాష్ట్రంలో ఈ మూడు బొగ్గు గనులలో దాదాపు 361.11 మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఈరోజు మన సింగరేణి సంస్థ లాభదాయకమైన సంస్థ. కమర్షియల్ ఎంటర్‌ప్రైజెస్ కూడా చాలా సక్సెస్‌గా ముందుకు పోతున్న తరుణంలో, మన రాష్ట్రం తరపున అడిగాము, పత్రికల్లో కూడా చూశాము, గౌరవ ముఖ్యమంత్రిగారు, ఈ ప్రభుత్వం మొత్తం నాలుగు బొగ్గు గనులను సింగరేణి కంపెనీకి ఇవ్వాలని కొరడం జరిగింది. సింగరేణి గనులను ప్రైవేటీకరణకు సంబంధించిన అనేక అంశాలు ఉన్నప్పటికి ఈరోజు మన రాష్ట్రానికి సంబంధించిన ఒక ప్రధానమైన సంస్థకు సంబంధించి ఈ సింగరేణి గనుల నిర్వాహణలో ఎంతో సక్సెస్‌గా నడిపిస్తూ ముందుకు పోతున్న తరుణంలో, కేంద్ర ప్రభుత్వంలో ఉన్న మోడీ గారు, గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం అక్కడున్న మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కి ఆ ప్రాంతంలో ఉన్న బొగ్గు గనులను ఇవ్వాలని కోరడంతో వెంటనే గుజరాత్‌కు సంబంధించి అక్కడున్న మైనింగ్ డైవలప్‌మెంట్ కార్పోరేషన్‌కి ఆ గనులను అప్పజెప్పడం జరిగింది.

11.40 ఉ. సింగరేణి గనుల ప్రైవేటీకరణకు సంబంధించి ఈ రాష్ట్ర ప్రభుత్వం విషయంలో మాకు అనేక సంశయాలు ఉన్నప్పటికీ మన రాష్ట్రానికి చెందిన ఈ సింగరేణి గనుల నిర్వహణను ఎంతో సక్సెస్‌ఫుల్ నడిపిస్తూ ముందుకు పోతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వంలో ఉన్న మోడీగారు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడున్న మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కు ఆ ప్రాంతంలో ఉన్న బొగ్గు గనులను ఇవ్వాలని కోరిన వెంటనే ఆ గుజరాత్‌కు సంబంధించి అక్కడున్న మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కు గనులను అప్పజెప్పడం జరిగింది. సింగరేణిలో మన రాష్ట్రవాటా కింద 51శాతం ఉన్న తరుణంలో ఈ రాష్ట్ర ప్రభుత్వంతోబాటు పార్టీలకు అతీతంగా మనందరం కోరుతున్నదేమంటే సింగరేణి గనులు ప్రైవేటీకరణ కాకుండా ఆ క్రమంలోనే ఈరోజు ఐడెంటిఫై చేసిన బొగ్గు గనులన్నింటినీ సింగరేణి సంస్థకే ఇవ్వాలని మనందరం కోరుతున్నాము.

ఎందుకంటే కేంద్ర ప్రభుత్వ వ్యూహం మనందరికీ అర్థమవుతున్నది. ప్రభుత్వ రంగసంస్థలను బలహీనపర్చడమే వారి ధ్యేయంగా ముందుకు నడుస్తున్నారు. ఒకవేళ నష్టమొచ్చిందంటే దానికి క్రమేణా ఒక సొల్యూషన్ తీసుకొచ్చారంటే అర్థముంటుంది గానీ ఈరోజు సింగరేణి బొగ్గు గనులు లాభదాయకంగా నడుస్తున్నాయి. కాబట్టి మిగతా మూడు గనులు కూడా సింగరేణి సంస్థకు ఇస్తే ఇంకా మెరుగైన రీతిలో సింగరేణి సంస్థ పనిచేస్తుందని ఇక్కడున్న కార్మిక సోదరులకు, కార్మిక సోదరులతోబాటు సింగరేణి సంస్థలో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులకు సంబంధించిన పనితీరుకు ఉదాహరణగా నిలబడుతున్న తరుణంలో సదరు అంశం గురించి ఈ శాసనసభలో ఒక తీర్మానం చేసి మన రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్న దరఖాస్తు సింగరేణికి ఇవ్వాలని, ఆ దరఖాస్తుకు సంబంధించి కోల్ మినిస్ట్రీ ఐడెంటిఫై చేసిన నాలుగు బ్లాకులను కూడా సింగరేణి సంస్థకు ఇచ్చే విధంగా ఈ శాసనసభలో తీర్మానం చేయడంతోబాటు గౌరవ ముఖ్యమంత్రి గారు అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లి కేంద్ర కోల్ మినిస్టర్‌ని గాని లేదంటే ప్రధాన మంత్రిగారిని గాని కలిసి సింగరేణి సంస్థకే ఈ బొగ్గు గనులను అప్పజెప్పే విధంగా చర్యలు చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మేం సింగరేణి సంస్థకే ఈ బొగ్గు గనులను ఇవ్వాలని అడుగుతున్నాం కానీ ఈ మధ్య కాలంలో పత్రికలలో చూసిన దాని ప్రకారం సింగరేణి సంస్థకు సంబంధించి ఒరిస్సాలో ఉన్న నైనీ బ్లాక్ టెండర్స్ కూడా పిలవడం జరిగింది. టెండర్లను ట్రాన్స్‌పరెన్సీగా "ఈ" టెండర్లు లేవని రాష్ట్రంలో ఉండే ప్రభుత్వం కూడా మరలా సదరు సంస్థకే ఇవ్వాలని ఆలోచన చేస్తున్నట్లు పత్రికలలో వచ్చిన మాట వాస్తవమా అని అడుగుతున్నాను.

(గౌరవ సభ్యులు బాల్క సుమన్ గారి నుంచి అంతరాయం) వాస్తవం కాకపోతే కాదని చెప్పండి సుమన్ గారూ. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఒక ప్రధానమైన సంస్థకు బొగ్గు గనులు ఇవ్వాలని మనందరం చెబుతూనే రిలయన్స్ వాళ్లకు ఇవ్వొద్దు, అంబానీకి ఇవ్వొద్దని మనం ఇంకొకమైపు చెబుతున్నాం కాబట్టి మరలా తిరిగి వాళ్లకే ఇచ్చే ప్రయత్నం చేయకూడదనేదే మా భావన, మా ఆవేదన, మా ఆందోళన. పత్రికలలోచూసిన విషయాన్నే నేను చెబుతున్నాను. I stand corrected if I am wrong. పత్రికలలో వచ్చిన విషయం కరెక్టా కాదా అనే దాని గురించి మంత్రి గారిని అడుగుతున్నాను. అన్ని పార్టీలకు అనుగుణంగా ఉన్న అన్ని ట్రేడ్ యూనియన్‌లు, కార్మికులు కూడా స్ట్రైక్ చేశారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అధికారులతో సహా ప్రతి ఒక్కరూ కోల్ బ్లాకులను సింగరేణికే ఇవ్వాలి, భవిష్యత్తులో కూడా ఇక్కడ పనిచేస్తున్న సింగరేణి సంస్థను పూర్తిస్థాయిలో ప్రైవేటీకరణ చేసి ఒకరిద్దరి చేతుల్లో పెట్టే ప్రమాదమున్నదని ట్రేడ్ యూనియన్స్ స్ట్రైక్ చేయడం జరిగిందనే విషయాన్ని నోటీసులోకి తీసుకెళుతున్నాం. ఇప్పటికే రెయిజింగ్ కాంట్రాక్టు, మైనింగ్ ఆపరేటింగ్ కాంట్రాక్టుతోబాటు అన్ని వ్యవస్థలను ప్రైవేటీకరణ చేసే ప్రయత్నం చేస్తున్న తరుణంలో నేను మరొక్కసారి గౌరవ మంత్రి గారిని కోరేదేమిటంటే మన రాష్ట్రానికి సంబంధించిన ఒక ప్రధాన సంస్థ గురించి ఈ శాసనసభలో తీర్మానం చేద్దాం, అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లి మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులన్నింటినీ సింగరేణి సంస్థ ద్వారానే నడిపించాలనే తీర్మానాన్ని మనందరం చేసి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేయాలని కోరడంతోబాటు బిజెపి పార్టీకి చెందిన సభ్యులు సభలో లేరు గానీ వారిని కూడా దీంట్లో పాత్రధారులను చేసి తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ముఖ్య ఖనిజాలను కాపాడుకునే ప్రయత్నం చేయాలి. 2015లో అమెండ్‌మెంట్ తీసుకొచ్చినప్పుడు ప్రస్తుతమున్న గౌరవ శాసనసభ్యులు అప్పుడు పార్లమెంటు సభ్యులుగా ఉన్నారు.

(గౌరవ సభ్యులు బాల్క సుమన్ గారి నుంచి అంతరాయం) దాని తదుపరి రెప్రజెంటేషన్ ఇచ్చినప్పటికీ భారతీయ జనతా పార్టీ అప్పుడు మిత్రపక్షంగా ఉన్నందుకు వినలేదు. ఈ మధ్యలో పోరాటం చేస్తున్నారు. కాబట్టి ఆ పోరాటాన్ని గట్టిగా చిత్త శుద్ధితో చేద్దామని చెబుతున్నాను. సింగరేణి సంస్థకు ఐడెంటిఫై కాబడిన నాలుగు బొగ్గు గనులను సింగరేణి సంస్థకే ఇప్పించే విధంగా మనందరం పోరాటం చేయడంలో భాగంగా ఈ శాసనసభలో తీర్మానం చేసి గౌరవ ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారికి, ప్రభుత్వానికి నాద్వారా విన్నపమేమంటే ఒకవైపేమో బొగ్గు గనులను సింగరేణి సంస్థకే ఇవ్వాలని మనందరం కోరుకోవడంలో న్యాయం ఉన్నది. తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున సింగరేణి సంస్థను కాపాడుకునేందుకు మనం కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాం. అదే కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకిచ్చిన నైనీ కోల్ బ్లాక్ ఏదైతే ఒరిస్సా రాష్ట్రంలో ఉన్నదో అది చాలా మంచి మైన్. ఇప్పుడు 1:14 సిప్పింగ్ రేషియోలో ఓవర్ బర్డెన్‌తో వర్కు నడుస్తుంటే అక్కడ 1:2 సిప్పింగు రేషియోలో ప్రాఫిటబుల్‌లో ఉన్నదంటే అది మన తెలంగాణ రాష్ట్రానికే పెద్ద అస్సెట్ అవుతుంది. అటువంటి కోల్‌బ్లాక్‌కు ఈ మధ్యనే టెండర్ అయింది. దాని పక్కనే ఉన్న కోల్ ఇండియా కేంద్ర ప్రభుత్వం పిలిచిన టెండర్లలో ఇంతకంటే డబుల్ కెపాసిటీ ఉన్న మైన్ డెవలపర్స్ టెండర్లు లాంగ్ టర్మ్ కింద అంటే 25 సంవత్సరాలకు పిలిచినప్పుడు కాంపిటీషన్‌ను ఎంకరేజ్ చేసేటందుకు, ప్రభుత్వానికి లాభమొచ్చేందుకు ఎంత సులభతరమైన క్రైటేరియా పెట్టి పిలిస్తే సింగరేణి పక్కన టెన్ మిలియన్ పర్ ఇయర్ ఈ మధ్యనే పిలిచారు. నైనీ బ్లాక్ సింగరేణి సంస్థ వారు చెయ్యరంట. మైన్ డెవలపర్స్‌ను 25 సంవత్సరాలకు ఇతరులకు ఇచ్చేస్తారట. ఏదో ఒక పెద్ద కంపెనీకి అప్పజెప్తారట. ఎటువంటి పారదర్శకత లేకుండా కేవలం కొందరు వ్యక్తులను దృష్టిలో పెట్టుకొని టెండరు క్వాలిఫికేషన్ ఎలా పెట్టారంటే అంతకంటే పక్కనే డబుల్ కెపాసిటీతో ఉన్న దానికి టెండర్ ప్రక్రియ రెండు నెలల కిందట అయింది. దీనికి మాత్రం ఎక్కడ లేని క్వాలిఫికేషన్, క్రైటేరియా పెట్టారు. సింగరేణిలో 20 సంవత్సరాల నుంచి కాంట్రాక్టరుగా పనిచేస్తున్న ఏ ఒక్కరు కూడా క్వాలిఫై కారు. ప్రభుత్వానికి లాభం, తెలంగాణకు లాభం .....

(గౌరవ సభ్యులు బాల్క సుమన్ గారి నుంచి అంతరాయం) మన సింగరేణి సంస్థకు 20వేల కోట్ల రూపాయల నష్టం వచ్చే విధంగా ఈ మధ్యనే రాష్ట్రప్రభుత్వం టెండరును పిలిచింది. దీని వలన మన తెలంగాణ ప్రజలకు, సింగరేణి సంస్థకు ..... (గౌరవ సభ్యులు బాల్క సుమన్ గారి నుంచి అంతరాయం)

శ్రీ బాల్క సుమన్:-అధ్యక్షా, సింగరేణి సంస్థ అనేది తెలంగాణకు కొంగు బంగారం. వాస్తవానికి ప్రశ్న ఒకటైతే సభ్యులు సదరు ప్రశ్నను డీవియేట్ చేసి మాట్లాడుతున్న తీరు మరొక రకంగా ఉన్నది. సింగరేణి సంస్థ అనేది తెలంగాణకు కొంగు బంగారం. ఆనాడు తెలంగాణ ఉద్యమ సందర్భంలో తెలంగాణ రాష్ట్రసాధన కోసం జరిగిన పోరాటంలో .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- సుమన్ గారూ, ఒక నిమిషం కూర్చోండి. రాజగోపాల్‌రెడ్డి గారూ మీ ప్రసంగాన్ని ఒక్క నిమిషంలో ముగించండి.

11.50 ఉ. శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి :- అధ్యక్షా, మీకు నాలెడ్జ్ లేదు, నాలెడ్జ్ ఉన్నవారు చెబితే వినరు, ఆఫ్ నాలెడ్జ్ అని మమ్మల్ని తిడుతారు. అధ్యక్షా, రూ. 20,000 కోట్లు నష్టం....

శ్రీ బాల్క సుమన్ :- అధ్యక్షా, ప్రజా సంపద, ప్రభుత్వ పరమైన ఆస్తులు దొబ్బిపోయే నాలెడ్జ్ మాకు లేదు. మా ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం, లక్ష్యం స్పష్టం. సంపద పెంచుతాం, ప్రజలకు పంచుతాం. కానీ, గత ప్రభుత్వ హయాంలో సంపద పెరగలేదు, ఉన్నటువంటి సంపదను కూడా కొద్దిమంది చేతుల్లో పెట్టినటువంటి వాళ్లు ఈరోజు మా ప్రభుత్వం మీద మాట్లాడటం విడ్డూరం తప్ప, ఇంకోటి కాదు. సింగరేణి అనేటి సంస్థ తెలంగాణకు కొంగు బంగారం. గతంలో తెలంగాణ రాష్ట్రసాధన ఉద్యమం జరిగిన సందర్భంలో సింగరేణి కార్మికులు ఆనాడు పెద్దఎత్తున సమ్మె చేశారు. కెసిఆర్ గారు ఆమరణ నిరాహార దీక్ష చేసినటువంటి సందర్భంలో గానీ, సకల జనుల సమ్మె సందర్భంలో గానీ చాలా పోరాటాల్లో సింగరేణి కార్మికులు రాష్ట్రం రావాలని చెప్పి మా జీతాలకంటే తెలంగాణ ప్రజల జీవితాలు ముఖ్యమని తెలంగాణ ఉద్యమంలో ఆనాడు మమేకమై రాష్ట్రసాధన కోసం పోరాటం చేశారు. అందుకనే సింగరేణి సంస్థ అంటే దానిని ఒక సంస్థ లాగ చూడం. సింగరేణి సంస్థను టిఆర్ఎస్ పార్టీ ఒక జీవన విధానంగా చూస్తుంది. సుమారు 14, 15 శాసనసభ నియోజకవర్గాల్లో అక్కడి కార్మికులు గానీ, అక్కడి ఉద్యోగులు గానీ, అక్కడి ప్రజల జీవితాలతో ఈ సంస్థ పూర్తిస్థాయిలో సమ్మిళితం అయిపోయి, కలిసిపోయి పంద ఏండ్లకు పైగా చరిత్ర కలిగినటువంటి ప్రభుత్వరంగ సంస్థగా ఉన్నటువంటి సంస్థ సింగరేణి సంస్థ. అలాంటి సింగరేణి ప్రాంతం నుండి వచ్చినటువంటి శాసనసభ్యుడిగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వాన్ని మీద్వారా రెండు, మూడు అంశాలు అడగాలని అనుకుంటున్నాను.

కేంద్ర ప్రభుత్వం నాలుగు బొగ్గు బ్లాకులను వేలం వేసింది. అందులో రెండు బొగ్గు బ్లాకులు నా చెన్నూరు శాసనసభ నియోజకవర్గంలోని మందమర్రి డివిజన్ లోనివి. కెకె-6 మైన్ మరియు శ్రావణ్‌పల్లి ఓపన్ కాస్ట్. మిగతా రెండు కోయగూడెం, సత్తుపల్లి.. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించినవి. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు వ్యతిరేకంగా ఉంది, అది మాకు అర్థం అవుతూనే ఉంది. Gujarat Mineral Development Corporation వారు Lignite Mines మాకు కావాలని లేఖ వ్రాస్తే, కేంద్ర ప్రభుత్వం అవి వారికి ఇచ్చింది. మా గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ కె. తారక రామారావు గారు కేంద్రానికి లేఖ వ్రాసినా మా బొగ్గు బ్లాకులు సింగరేణి సంస్థకు ఇవ్వకుండా వేలానికి పెట్టారు అంటేనే అది సింగరేణి సంస్థ మీద వారు కక్ష కట్టినట్లుగా అర్థం అవుతోంది. దాదాపు రూ.58,000కోట్లతో ఇప్పటికే ఈ నాలుగు బొగ్గు బ్లాకులకు సంబంధించిన ఎక్స్‌ప్లొరేషన్ పనులు ప్రారంభించినటువంటి సింగరేణి సంస్థకు, ఆ భూమి సింగరేణి ప్రాంతానికి సంబంధించినది. వేరేవాళ్లది కాదు, సింగరేణి ఆస్తి అది. అయినప్పటికీ కూడా సింగరేణికి ఇవ్వకుండా వేలం పెట్టారు అంటేనే, అది సింగరేణి మీద కక్ష కట్టినట్లుగా మాకు అర్థం అవుతుంది. కాబట్టి, తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే. ఇటువంటి తరుణంలో రాష్ట్ర ప్రభుత్వంగా

తీసుకుంటున్నటువంటి చర్యలు ఏమిటి? సింగరేణిని కాపాడటానికి, సింగరేణిని బ్రతికించడానికి, సింగరేణికే బొగ్గు బ్లాకులు వచ్చేవిధంగా సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దిశా నిర్దేశం ఏమిటీ? ఆ దిశగా తీసుకుంటున్న చర్యలేమిటి అని నేను మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

ఎందుకంటే, ఈ నాలుగు బొగ్గు బ్లాకులతోనే అయిపోదు. మళ్లీ అదే వరుసలో ఇంకో 14 బొగ్గు బ్లాకులున్నాయి. ఈరోజు ఈ నాలుగు బొగ్గు బ్లాకులు మనకు దక్కకపోతే మళ్లీ వచ్చే 14 బొగ్గు బ్లాకులు కూడా మనకు దక్కనటువంటి పరిస్థితి ఉంటుంది. అదే జరిగితే సింగరేణి ఘోరంగా నష్టపోతుంది. కాబట్టి, దానిగురించి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో తెలపాలని తమరి ద్వారా కోరుతున్నాను.

అదేవిధంగా పెద్దఎత్తున కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను అమ్మకానికి పెడుతోంది. అందుకొరకు సింగరేణి ప్రాంత ప్రజలకు, ప్రజాప్రతినిధులుగా మాకు ఈరోజు భయం అవుతుంది. పొరుగు రాష్ట్రం అయినటువంటి ఆంధ్రప్రదేశ్‌లో మనం గమనిస్తే, పక్క రాష్ట్రంలో ఉన్నటువంటి ఐరన్ ఓర్ మైన్స్ మాకు కావాలని చెప్పి విశాఖ స్టీల్ ప్లాంట్ అధికారులంతా కలసి 27సార్లు దరఖాస్తులు పెట్టుకున్నా, వారికి ఐరన్ ఓర్ మైన్స్ ఇవ్వకుండా దానిని నష్టాల బాట పట్టించి ఈరోజు ఆ విశాఖ స్టీల్ ప్లాంట్‌ని అమ్మకానికి పెట్టారు. మరీ, ఇక్కడ సింగరేణి సంస్థకు చెందిన బొగ్గు బ్లాకులను కేటాయించకుండా నష్టాలపాలు చేసి దీనిని కూడా అమ్మకానికి పెడుతారా ఏమిటి అని మాకు అనుమానం వస్తుంది. కేంద్రం యొక్కవిధానమే ప్రభుత్వరంగ సంస్థలను అమ్మడం. కాబట్టి, దీని విషయంలో సింగరేణి సంస్థను కాపాడటానికి, సింగరేణిని బ్రతికించడానికి ప్రభుత్వం తీసుకుంటున్నటువంటి చర్యలు ఏమిటీ? సింగరేణి కార్మికుల కోసం రాబోయే రోజుల్లో ప్రభుత్వం తీసుకునేటువంటి చర్యలు, ఇప్పటివరకు ఈ ఏడు సంవత్సరాల కాలంలో సింగరేణి అభివృద్ధికి సంబంధించి ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్నటువంటి చర్యలు ఏమిటో తెలియజేయాలని తమరిద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

అదేవిధంగా సింగరేణికి సంబంధించి ఇంకొక ముఖ్యమైన అంశం. సింగరేణి సంస్థకు మా ప్రాంతంలో దాదాపు 100 సంవత్సరాల చరిత్ర ఉంటుంది. సింగరేణికి సంబంధించి కూడా మా ప్రాంతంలో పెద్దఎత్తున యాక్టివిటీస్ జరుగుతున్నాయి. కాబట్టి, సింగరేణి ప్రాంతం నుండి వచ్చేటువంటి డిఎంఎఫ్ (District Mineral Fund-DMF) నిధులు ఉంటాయి. ఆ నిధులని మా సింగరేణి కోల్ బెల్ట్ ఏరియాలోనే ఖర్చు చేయాలని చెప్పి, గతంలో కొన్ని సందర్భాల్లో ఇతర ప్రాంతాల్లో ఖర్చు చేసినప్పటికీ ఇప్పటికైనా సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియా నుండి వచ్చే డిఎంఎఫ్ మాగ్జిమం నిధులు మా ప్రాంతంలోనే ఖర్చు చేసేవిధంగా రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

సింగరేణి సంస్థను బ్రతికించుకోవడం అంటే, ఖచ్చితంగా తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడుకోవడం. తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవడం, తెలంగాణను కాపాడుకోవడం అని నేను భావిస్తున్నాను. ఈ తెలంగాణ కోణం కాంగ్రెస్ పార్టీకి, భారతీయ జనతా పార్టీకి ఇది అర్థం కాదు. ఇవ్వాళ్ల సింగరేణి సంస్థ మన రాష్ట్రం దాటి ఇతర రాష్ట్రాలకు విస్తరిస్తే దానిమీద చెత్త ఆరోపణలు చేస్తున్నారు వారి రాష్ట్రఅధ్యక్షుడు. మొత్తం నైనీ బొగ్గు బ్లాకు వ్యాల్యూయే రూ.50,000కోట్లు ఉండదు. దానిని పట్టుకొని వారి అధ్యక్షుడు రూ.50,000కోట్ల కుంభకోణం జరిగిందని చెప్పి మాట్లాడుతారు. దానిని వీరు సమర్థిస్తూ మాట్లాడుతున్నారు. కాబట్టి, సభను తప్పుదోవ పట్టించే విధంగా వారు మాట్లాడటం కరెక్ట్ కాదు, సెట్ చేసుకోవాలి, రైట్ చేసుకోవాలని కోరుతున్నాను.

ఇంతకుముందు గౌరవ సభ్యులు శ్రీ డి.శ్రీధర్‌బాబు గారు మాట్లాడుతూ, వారు ఒక మాట అన్నారు. 2015లో ఆక్షన్‌కి సంబంధించినటువంటి బిల్లు ఆనాడు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో తీసుకువచ్చిందని అన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా ఆనాడు నేను లోక్‌సభలోనే ఉన్నాను. ఆనాడు కేంద్ర ప్రభుత్వం 2015లో ఈ బ్లాకుల ఆక్షన్‌కు సంబంధించి, మైన్స్‌కి సంబంధించినటువంటి ఆక్షన్స్ పెట్టుకోవచ్చని బిల్లు తెచ్చినప్పుడు టిఆర్ఎస్ పార్టీగా అక్కడమేము వ్యతిరేకించడం జరిగిందని చెప్పడానికినేను గర్వపడుతున్నాను. ఎందుకంటే,

దేశ ప్రజల హితం దృష్ట్యా, మైన్స్ అనేటివి దేశ ప్రజల ఆస్తి. వీటిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పేటువంటి విషయంలో ఆనాటి టిఆర్ఎస్ పార్టీ స్టాండ్ గానీ, ఈనాటి టిఆర్ఎస్ పార్టీ స్టాండ్ గానీ వెరీ క్లియర్. అందుకే సింగరేణిని కాపాడుకోవడానికి మేము గట్టిగా మాట్లాడుతున్నాం. వారు కాంట్రాక్టర్లతో చేతులు కలిపి గతంలో ఏమేమి చేశారో అదే మేము ఇప్పుడు చేస్తున్నామని వారు అనుకుంటున్నారు. అది తప్పు, అటువంటి ఆలోచనలు వారు మానుకోవాలి. వారి అధ్యక్షుడికి ఉండే ఆలోచనలు, వారికి ఉండే ఆలోచనలు మాకు ఉన్నాయని అనుకుంటున్నారు. అది తప్పు. వారంతా పెట్టుబడిదారులు, మేమంతా ఉద్యమకారులం. వారికి, మాకు బాగా తేడా ఉందని తెలియజేస్తూ, నేను అడిగిన ప్రశ్నలకు గౌరవ మంత్రివర్యులు సమాధానం ఇస్తారని ఆశిస్తూ ముగిస్తున్నాను.

శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి :- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా కార్మికులు ఉండేటువంటి సంస్థ సింగరేణి సంస్థ. సింగరేణి సంస్థ గోదావరి పరివాహక ప్రాంతంలోని అనేక నియోజకవర్గాల్లో విస్తరించి ఉంది. నా నియోజకవర్గమైన భూపాలపల్లి నియోజకవర్గంలో కూడా సింగరేణి కాలరీస్ ఉన్నాయి. సింగరేణి కాలరీస్‌లో ప్రత్యక్షంగా 55,000 మంది కార్మికులు, పరోక్షంగా మరో 30,000 మంది కార్మికులు పని చేస్తున్నారు. ఈయొక్క సంస్థ భవిష్యత్తులో ఇంకా బాగా విస్తరించాలంటే దానియొక్కముఖ్య ఉద్దేశ్యమే బొగ్గును వెలికితీయడం, దానిద్వారా అనేక సంస్థలకు బొగ్గును అందించడమే దానియొక్క లక్ష్యం. అలాంటిది నాలుగు బ్లాకులను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేసేటువంటి కుట్రను కేంద్ర ప్రభుత్వం చేయడం ఏదైతే ఉందో, పరోక్షంగా సింగరేణిని ఒక రకంగా దెబ్బతీయాలనే కుట్ర దీనిలో కనబడుతోంది. కాబట్టి, తక్షణమే ఆయొక్క బొగ్గు బ్లాకుల వేలాన్ని అడ్డుకునేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రప్రభుత్వం తరఫున లేఖలు వ్రాసినా, విజ్ఞప్తి చేసినా పెడచెవిన పెడుతూ, కొంతమంది వ్యక్తులకు ధారాదత్తం చేసే ప్రయత్నం ఏదైతే జరుగుతుందో దాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తూ ఉంది.

కార్మికులు కూడా రోడ్లమీదకు వచ్చి చాలా రోజులు సమ్మెలో కూడా పాల్గొనడం జరిగింది. కాబట్టి, దీని విషయంలో కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన ఒత్తిడి తీవ్రతరం చేయాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వ విధానమే ప్రభుత్వరంగ సంస్థలను అమ్మడం, పెట్టడం. ప్రభుత్వరంగ సంస్థలను మొత్తంగా నిర్వీర్యం చేయాలనే కుట్ర చేస్తుంది. ఇందులో 49శాతం కేంద్ర ప్రభుత్వ వాటా ఉంది. కాబట్టి, భవిష్యత్తులో మళ్లీ దీనిని ఏదైనా చేస్తారు. కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వం అవసరమైతే కేంద్ర ప్రభుత్వం వద్ద నుండి వాటాను కూడా తీసుకునే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా అని మీద్వారా అడుగుతున్నాను.

కేంద్ర ప్రభుత్వం కుట్ర చూస్తుంటే, ఇంతకుముందు మా మిత్రులు చెప్పినట్లుగా, విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ప్రారంభమైన విశాఖ ఉక్కును దానికి ఐరన్ ఓర్ కేటాయించకుండా ఏ రకంగానైతే దానిని అమ్మడానికి పెట్టారో అలాగే భవిష్యత్తులో కూడా సింగరేణి కాలరీస్‌ను ఇలాంటి ప్రయత్నం చేసే అవకాశం ఉంటుంది. కాబట్టి, సింగరేణి సంస్థ ఒక దూరదృష్టితో ఇప్పటికే 1200మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన కేంద్రాన్ని నడిపిస్తోంది. మరొక 800మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన కేంద్రాన్ని ప్రారంభించడానికి కార్యక్రమాలు మొదలయ్యాయి. అట్లాగే సోలార్ రంగంలో కూడా సింగరేణి విస్తృత ప్రయత్నం చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని కాపాడుకోవాలి.

12.00 మ. సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రానికి ఒక తల మానికంగా ఉంది. దాన్ని కాపాడుకోవాలి. సింగరేణి రాకముందు నా నియోజకవర్గం ఒక కుగ్రామం. ఈరోజు అది లక్ష జనాభా కలిగి జిల్లా స్థాయికి ఎదిగింది. భవిష్యత్తులో సింగరేణికి ఏదైనా ప్రమాదం జరిగితే ఆ ప్రాంతం అంతా ఇబ్బందిపడే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ఈ ప్రైవేటీకరణను అడ్డుకోవడానికి ప్రభుత్వం ద్వారా ఒత్తిడి తీసుకొచ్చి, ప్రైవేటీకరణను విరమించుకునేలా చేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సండ్ర వెంకటవీరయ్య:- అధ్యక్షా, ఇది సందర్భంకాకపోయినాగానీ, సింగరేణి సంస్థలో కొంతమంది

కాంట్రాక్టు కార్మికులు ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగస్తుల జీతాలను పెంచి, దానికనుగుణంగా ఒక జి.ఒ విడుదల చేసింది. కానీ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెరగలేదు. కాబట్టి ఒక మానవీయకోణంలో ఆలోచించి సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచే విధంగా నిర్ణయం తీసుకోవాలని సింగరేణి యాజమాన్యానికి, ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్.దివాకర్ రావు :- ధన్యవాదాలు అధ్యక్షా. బిజెపి ప్రభుత్వం, సింగరేణి సంస్థతోపాటు మరో నాలుగు గనులను ప్రైవేటీకరణ చేసే సందర్భంలో యావత్ సింగరేణి కార్మికులు, తెలంగాణ బొగ్గు గనుల కార్మికుల సంఘాలు, జాతీయ సంఘాలు డిసెంబరు నెలలో వరుసగా 9,10,11 తేదీలలో సమ్మె చేసి ఒక్క బొగ్గు ముక్క కూడా బయటకి రాకుండా చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కొన్ని సంస్థలను ప్రైవేటీకరణ చేసిన సందర్భంలో ఈ సింగరేణిని కూడా ప్రైవేటీకరణ చేసే అవకాశం ఉంది. మోదీగారి ప్రభుత్వం అది ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే కార్యక్రమాన్ని ఉపసంహరించుకోవాలి. ఈ రోజు సింగరేణి సంస్థవల్ల పెద్ద ఎత్తున పవర్ జనరేషన్ జరుగుతుంది. ఆనాడు సింగరేణి కార్మికులు తెలంగాణ ఉద్యమంలో 56 రోజులు సకల జనుల సమ్మె చేసి ఢిల్లీ పీఠాలు కూడా కదిలించారు. బిజెపి ప్రభుత్వం సింగరేణి కార్మికుల విషయంలో వివక్ష చూపిస్తుంది. తక్షణమే ఈ ప్రైవేటీకరణ ఆలోచనను విరమించుకోవాలి. సింగరేణి కార్మికుల విషయంలో ఏదైనా పొరపాట్లు జరిగితే క్షమాపణ చెప్పాల్సిన బాధ్యత మోడీగారిమీద ఉంది. గోదావరి పరీవాహక ప్రాంతంలో ఉన్న ఆ నాలుగు బ్లాకులను సింగరేణి సంస్థకు అప్పగించే విధంగా మీరు అసెంబ్లీలో తీర్మానం చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కోరుకంటి చందర్ :- అధ్యక్షా, సింగరేణి కార్మికుడి బిడ్డగా, సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం మాట్లాడే అవకాశం నాకు కల్పించినందుకు ధన్యవాదాలు. తెలంగాణా కొంగు బంగారం సింగరేణి. దక్షిణ భారతదేశ ఆర్థిక వ్యవస్థకు,తెలంగాణా ఆర్థిక వ్యవస్థకు జీవనాడి. లక్షలాది మందికి ఉద్యోగ ఉపాధి కల్పిస్తున్నటువంటి కల్పతరువు సింగరేణి. నాలుగు బొగ్గు బ్లాకులను వేలం వేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

సమైక్య పాలనలో సింగరేణి సంస్థలో వారసత్వ ఉద్యోగాలను తీసివేసినటువంటి పరిస్థితులలో, తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు వారసత్వ ఉద్యోగాలను పునరుద్ధరణ చేసి సింగరేణి సంస్థ ద్వారా 16,000 మంది కార్మికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఈ సంస్థ టర్నోవర్ రూ.15,500 కోట్లు ఉండేది. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఈ సంస్థ మీద ప్రత్యేక దృష్టి పెట్టి రూ.24,000 కోట్ల టర్నోవర్ వచ్చే విధంగా చేశారు. లాభాల బాటలో ఉన్న సింగరేని సంస్థను చూసి ఓర్వలేని కేంద్రప్రభుత్వం కుట్రపూరితమైన ఆలోచనతో ఈ నాలుగు ప్లాంట్లను వేలం వేస్తున్నటువంటి తరుణంలో తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి అన్ని పార్టీలు, అన్ని సంఘాలు ఒక్కతాటిపైకి వచ్చి సమ్మె చేయడం జరిగింది. కార్మిక వర్గం ఆకాంక్షలను నెరవేర్చడం కోసం ఆ ప్రాంత ఆస్తులను పరిరక్షించడం కోసం తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా తప్పకుండా తీర్మానం చేయాలని కోరుకుంటున్నాను.

12.10 మ. **శ్రీ సండ్ర వెంకటవీరయ్య** :- అధ్యక్షా, ఈరోజు ఖమ్మం జిల్లా, నా సత్తుపల్లి నియోజకవర్గం, అదేవిధంగా ఇల్లందు నియోజకవర్గం కోయగూడెం ..ఈ రెండు బ్లాకులను కూడా వేలం వేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. సింగరేణి సంస్థ ప్రభుత్వ ఆధీనంలో ఉంది కాబట్టే రైతులు త్యాగం చేసి బహిరంగ మార్కెట్‌లో రూ.50.00లక్షలు విలువ చేసే ఈ భూములను ఇవ్వడం జరిగింది. ఈరోజు ప్రభుత్వ రంగంలో ఉన్నది కాబట్టే రిజర్వేషన్లు వర్తిస్తున్నాయి. అదేవిధంగా సామాజిక భద్రత క్రింద DMF నిధులు, CSR నిధులు వస్తున్నాయి. అదే ప్రైవేటు రంగం వస్తే త్యాగం చేసిన రైతులకు ఏ మాత్రం న్యాయం జరగదు. మా సత్తుపల్లి ప్రాంతంలోని రైతులు మూడు పంటలు పండే సస్యశ్యామలమైన భూములను తక్కువ ధరకే ఈరోజు సింగరేణికి ఇవ్వడం జరిగింది. పారిశ్రామికాభివృద్ధి కోసం రైతులు త్యాగం చేయడం

జరిగింది. అట్లాంటి నిర్వాసితులు, దేశభక్తులను కించపరిచే విధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈరోజు వేలం వేయడమంటే రైతులను అవమానించడమే. రిజర్వేషన్లు కూడా పోగొట్టే విధంగా, సామాజిక అభివృద్ధిని కూడా పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం యొక్క చర్యలున్నాయి. అందుకే అసెంబ్లీలో ఉన్న అన్ని పార్టీలు కేసీఆర్ గారి నాయకత్వంలో పార్లమెంటులో అసెంబ్లీ వేదికగా మనం పోరాడి ఈ యొక్క నాలుగు సింగరేణి ప్రైవేటీకరణను ఆపడమే కాకుండా భవిష్యత్తులో సింగరేణిని వేలం వేసే ప్రమాదం, కబళించే ప్రమాదం ఉంది కాబట్టి ఆ రైతుల యొక్క త్యాగాలను గుర్తించైనా సింగరేణి సంస్థని పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే ప్రైవేటీకరణను ఉపసంహరించుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అందరికీ అవకాశం రావాలనేది మా బాధ కాబట్టి ఏదైనా సబ్జెక్ట్ మీద అవకాశమిచ్చినప్పుడు ఒకటే నిమిషంలో మాట్లాడాలి.

శ్రీ దుర్గం చిన్నయ్య:- ధన్యవాదాలు అధ్యక్షా. సింగరేణి సంస్థ తెలంగాణ కొంగు బంగారం లాంటిది. కోల్ మైన్స్ కాదు తెలంగాణ గోల్డ్ మైన్. మా బెల్లంపల్లి నియోజకవర్గంలో సామన్‌పల్లి అనే బ్లాక్ కూడా ఈ నాలుగు బ్లాక్‌లలో ఒకటిగా ఉంది. దాన్ని కూడా ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. సింగరేణిని ప్రైవేటీకరణ చేస్తే వారసత్వ ఉద్యోగాలు పోతాయి. ప్రైవేటు సంస్థల చేతుల్లోకి వెళితే గనులు మూతపడటం, కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగించే ప్రమాదం, అలాగే సింగరేణి కార్మికుల హక్కులు,లాభాలు వంటి అవకాశాలు పోతాయి. 18 శాతం ఉన్న లాభాల వాటా ఇవ్వాళ 28 శాతానికి వచ్చింది. మన ముఖ్యమంత్రి గారు చాలా కార్యక్రమాలు తీసుకువచ్చారు. అందులో ఒకటి, రెండు చెబుతాను. కార్మికుల తల్లిదండ్రులకు కూడా కార్పొరేట్ సంస్థలో వైద్యం అందించే విధంగా ఒక గొప్ప కార్యక్రమం, అలాగే అధికారులకు ఏవిధంగానైతే ఏసి పెట్టుకునే విధంగా ఇండ్లల్లో అవకాశముంటుందో, అలాగే కార్మికులకు కూడా ఏసి సౌకర్యాన్ని కల్పించిన గొప్ప నాయకుడు మన ముఖ్యమంత్రి గారు. ఈ విధంగా ఎన్నో లాభాల్లో నడుస్తున్న సింగరేణి సంస్థను కేంద్ర ప్రభుత్వం కుట్ర చేసి ప్రైవేటు వ్యక్తులకు, మోడీ గారి అనుచరులకు ముట్టజెప్పే కార్యక్రమాన్ని చేస్తే, ఇవ్వాళ కార్మికులు ఊరుకునే ప్రసక్తి లేదు. బొగ్గుబాయి నుంచి ఢిల్లీ దాకా పోరాటం చేయడానికి సిద్ధమవుతున్నారు. మొన్నటికి మొన్న మూడు రోజులు సమ్మె చేశారు. ఇవ్వాళ కార్మికులందరూ ఏకమవుతున్నారు. తప్పకుండా ఈ బొగ్గుబాయి నుంచి ఢిల్లీ దాకా పోరాటం చేస్తాం. మొన్న మనం చూశాం, ఒక నెల క్రిందట నిరుద్యోగాలకు ఉద్యోగాల పేరిట బిజెపి నాయకులు దొంగ దీక్షలు చేశారు. ఇవ్వాళ సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ చేస్తే ఈ ప్రాంతంలో ఉన్న యువకులు కూడా నిరుద్యోగులయ్యే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం దీన్ని నిరమించుకునేలా ఇటు ప్రభుత్వం, ప్రభుత్వంలో ఉన్న పెద్దలు, అటు కార్మికులు, సబ్బండ వర్గాల ప్రజలు కోల్ మైన్స్ ఏరియాలో ఉన్న అందరం కూడా ప్రయత్నం చేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. వారసత్వ ఉద్యోగాలలో 35 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలకు అనేది ఒక్కటి మిగిలిపోయింది. కాబట్టి తమరి ద్వారా ముఖ్యమంత్రి గారు ఆలోచన చేయాలని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

మా బెల్లంపల్లిలో శాంతిగనిఅనే ఒక మైన్‌లో ప్రైవేటీకరణ చేస్తే ఎంత నష్టం జరుగుతుందనేది ఒక ఉదాహరణగా చెబుతాను. మా బెల్లంపల్లిలోని శాంతిఖని అనే మైన్‌లో JMS అనే ప్రైవేటు కంపెనీ వాళ్లకు బొగ్గు తీయడానికి కాంట్రాక్టు ఇచ్చింది. అది బీహార్ కంపెనీ అధ్యక్షా. 80 శాతం బీహార్ వాళ్లని తీసుకువచ్చి ఇక్కడ ఉద్యోగాలలో పెట్టారు. ఒక 20 శాతం యువకులను పెట్టారు. దయచేసి మా ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులకు తప్పకుండా అందులో ఉద్యోగాలు ఇచ్చే విధంగా ప్రయత్నం చేయాలని నేను మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు మా బెల్లంపల్లి వచ్చిన సందర్భంలో సింగరేణి ప్రాంతంలో నివాసముంటున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని చెప్పడం, అలాగే సింగరేణి అధికారులకు ఆదేశాలిస్తే, వారు సుమారు 2700 ఇండ్ల స్థలాలను ప్రభుత్వానికి అప్పజెప్పడం జరిగింది. కాని దురదృష్టవశాత్తు ఆ ఫైల్ మా సిఎస్ దగ్గర నాలుగు సంవత్సరాల నుండి పెండింగులో ఉంది. కాబట్టి దయచేసి మంత్రి గారు వెంటనే చొరవ తీసుకుని వారికి

పట్టాలు ఇప్పించే విధంగా ప్రయత్నం చేయాలని మనవి చేస్తూ, నాకు ఈ అవకాశమిచ్చినందుకు తమరికి చేతులు జోడించి నమస్కరిస్తున్నాను. జై తెలంగాణ.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అధ్యక్షా, సింగరేణి సంస్థ కేవలం కోల్‌మైన్‌కి సంబంధించిన వ్యవస్థే కాదు, ఈ రాష్ట్రానికి ఆత్మ వంటిది. ఈ ఆత్మని కాపాడుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉన్నది. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు, ఈ దేశ సంపద అంతా కొద్ది మంది చేతుల్లోకి పోకుండా ఉండాలనే ఆలోచనతో మిశ్రమ ఆర్థిక విధానాలతో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు నవభారత నిర్మాణం చేయడం కోసం అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ఈ దేశంలో పెట్టి, ఆ ప్రభుత్వ రంగ సంస్థలలో ఉన్న ఉద్యోగాలను అనేక మంది పేద వాళ్లకు పంచడం కోసం ప్రయత్నం చేశారు. ఈరోజు భారతదేశాన్ని పరిపాలిస్తున్న భారతీయ జనతా పార్టీ ఈ దేశానికి సంపదను పోగేస్తున్న అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మేసి కొద్ది మంది చేతుల్లో పెట్టాలని ప్రయత్నంలో భాగంగా ఈరోజు సింగరేణి సంబంధించి ఆ పరిసర ప్రాంతాల్లో ఆపరేషన్ ఏరియాలో ఉన్న కోల్‌బ్లాక్స్ సింగరేణి అడుగుతున్నప్పటికీ కూడా వేలం వేసి ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలని దుర్మార్గమైన ఆలోచన చేస్తున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనుకునే వారు, సింగరేణిని రక్షించుకోవాలని అనుకుంటున్న వారు అందరూ ఈరోజు కలిసి రావలసిన అవసరముంది. ఒక పక్కన గుజరాత్ రాష్ట్రం వాళ్లు అడిగితే వాళ్లకు ఇస్తారా, తెలంగాణ రాష్ట్రం అడిగితే ఇవ్వరా? ఏంటి ఈ వివక్ష, ఏం పాపం చేసింది ఈ తెలంగాణ? ఈరోజు సింగరేణిలో అనేక మంది పేదవాళ్లు పనిచేస్తున్నారు. వాళ్ల జీవితాలు దీంతో పెనవేసుకుని ఉన్నాయి. ఈరోజు భారతీయ జనతాపార్టీ సింగరేణిని ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పాలనే ఆలోచన చేస్తున్నది. దీన్ని ఇలాగే చూస్తూ ఊరుకుంటే ఈరోజు సింగరేణిని అప్పచెబుతారు, రేపు పొద్దున బిహెచ్ఇఎల్‌తోపాటు బిడిఎల్‌ని కూడా ప్రైవేటు వాళ్లకు అప్పచెబుతారు. ఈరోజు హైదరాబాద్‌లో ఉన్న అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వారికి అప్పజెప్పితే, ఆ ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా ఇక్కడ ఏర్పాటు చేసుకున్న అనేక సంస్థలు ఏం కావాలి? వాటిలో పని చేస్తున్న ఉద్యోగులు ఏం కావాలి? కాబట్టి ఈ కోల్‌మైన్స్ అన్నింటి మీద ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరముంది. శ్రీధర్‌బాబు గారు చెప్పినట్లు, ఈ రాష్ట్ర సంపద మాకు కావాలి, సింగరేణి కాలరీస్‌లో మైనింగ్ చేయగలిగే efficiency ఉంది, కావలసినంత టెక్నాలజీ ఉంది, కావలసినంత నాలెడ్జ్ ఉంది కాబట్టి మాకు ఇవ్వండి అని ఈ సభలో అందరం ఏకగ్రీవ తీర్మానం చేద్దాం. ఇది కేవలం ఒక్క రాష్ట్రానికే కాదు కేంద్రానికి కూడా వాటా ఉంది. కాబట్టి ఈ సంపదను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఇరువురికి పంచుదాం తద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచుదామని మీద్వారా తెలియజేస్తున్నాను. అదే స్థాయిలో నేను రాష్ట్రప్రభుత్వానికి కూడా చెబుతున్నాను. అయ్యా, ఈ సింగరేణికి సంబంధించిన కోల్‌మైన్స్‌ని తెచ్చుకోవడమే కాదు, తెచ్చుకున్న కోల్‌మైన్స్‌ని కూడా సింగరేణి కాలరీస్‌తోనే ఆపరేట్ చేయిద్దాం. మనం కూడా ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చే ఆలోచన చేయొద్దని మీద్వారా రాష్ట్రప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. చాలా చోట్ల పత్రికల్లో చదువుతున్నాం, ఇది వాస్తవమో, కాదో మాకు తెలియదు దీని గురించి సభకు, ఈ రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉన్నదని నేను మీద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

12.20 మ. ఒరిస్సాలో ఉన్న నైనీ అనే బ్లాక్‌ను ఆక్షన్ చేయబోతున్నారని తెలిసింది ఇది వాస్తవమా కాదో తెలియదు ఇది భ్రమ కూడా కావచ్చు, నా దగ్గర కరెక్ట్ సమాచారం లేదు. నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. వాస్తవమైతే వాస్తవమని చెప్పండి, లేదు మేము రాష్ట్రానికే ఉంచుతున్నాము కాపాడుతున్నామంటే సంతోషిస్తాము. కాపాడుతున్నారని మేము కూడా భావించి ప్రభుత్వానికి మద్ధతునిస్తాము. ఆస్తులను సంరక్షించే బాధ్యతలో భాగంగా మనమందరం కలిసి ముందుకు పోదాము. రాష్ట్ర సంపదను ఎవ్వరు కొల్లగొట్టినా, ధనవంతులకు మరెవరికైనా అప్పజెప్పాలని ప్రయత్నం చేసినా ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని మీ ద్వారా చెబుతూ ఈ సంపదను కాపాడాల్సిందిగా కాపాడడం కోసం సభ ఏకగ్రీవంగా తీర్మానం చేయాల్సిందిగా, అవసరమైతే ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లి, నైనీ బ్లాక్ సింగరేణి కాలరీస్‌కు ఉండేట్లుగా

చేయాల్సిన పోరాటమంతా చేద్దామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ జి.జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీధర్‌బాబుగారు, రాజగోపాల్‌రెడ్డిగారు, బాల్కసుమన్‌గారు, గండ్రా వెంకటరమణారెడ్డిగారు, దివాకర్‌రావుగారు, కోరుకంటి చందర్‌గారు, సండ్ర వెంకటవీరయ్యగారు, చిన్నయ్యగారు, భట్టి విక్రమార్కగారు గౌరవసభ్యులందరూ కూడా మంచి విషయాలను లేవనెత్తారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సింగరేణి కాలరీస్‌కు సంబంధించి గత ఎనిమిది సంవత్సరాలుగా ఎటువంటి చర్యలు తీసుకుంది, సింగరేణి కార్మికుల సంక్షేమం కొరకు ఎటువంటి చర్యలు తీసుకున్నది, సింగరేణి కంపెనీకి వస్తున్న ప్రమాదం ఏదైనా ఉందా ఒకవేళ ఉంటే దాని నుంచి సింగరేణి తనను తాను కాపాడుకోవడానికి చేస్తున్న ప్రయత్నం ఏమిటి, రాష్ట్రప్రభుత్వం అందుకు తీసుకుంటున్న చర్యలేమిటి అనే అంశంపై చాలా ఆందోళనను, ఆత్రుతను వ్యక్తం చేసినందకు గౌరవసభ్యులందరికి ధన్యవాదాలు.

ఎస్‌సిసిఎల్‌ను కేంద్రప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తుందా అనే ప్రశ్నను అడిగారు. ఎస్‌సిసిఎల్‌ను ప్రైవేటీకరణ చేసే హక్కు కేంద్రానికి లేదు. ఎస్‌సిసిఎల్ తెలంగాణ రాష్ట్రప్రభుత్వ కంపెనీ. రాష్ట్ర ప్రభుత్వ వాటా 51శాతం, 49శాతం వాటా కేంద్రప్రభుత్వానిది ఉన్నది. ఇంకా అందులో సుమారు పాయింట్ జీరో ఫోర్ శాతం ఇతర వ్యక్తులు ఉన్నారు. ప్రత్యక్షంగా ఎస్‌సిసిఎల్‌ను ప్రైవేటీకరణ చేసే అవకాశం లేక ఆగిపోయారు. వాస్తవానికి సభ్యుల ఆందోళన నిజం. దేశం మొత్తంలో ప్రతి సంస్థను ప్రైవేటీకరణ చేస్తున్న విషయం మనకు తెలుసు. ఇక్కడ సమస్యేమంటే మన ఎస్‌సిసిఎల్ ప్రాంతంలో గోదావరి వ్యాలీ, కోల్ బెల్ట్ ప్రాంతంలో ఆనవాయితీగా మన హక్కుగా వస్తున్న బొగ్గు గనులను ప్రైవేటు వాళ్లను కూడా రమ్మని చెప్పి కేంద్రప్రభుత్వం ఆక్షన్ చేసిందనే విషయంపై ఇప్పుడు చర్చ చేశారు. అది నిజమా కాదా అని సభ్యులు అడుగుతున్నారు. సత్తుపల్లి బ్లాక్-3, కోయగూడెం బ్లాక్-3, శ్రావణ్‌పల్లి బ్లాక్ అండ్ కళ్యాణ్‌ఖని బ్లాక్-6 ఈ నాలుగింటిని కూడా ఓపెన్ టెండర్‌లో ఓపెన్ ఆక్షన్ చేస్తూ కేంద్రప్రభుత్వం పిలిచింది. వాస్తవానికి గతంలో కోల్‌కు సంబంధించిన వ్యవహారాలన్నీ ఎమ్ఎమ్‌డిఆర్ యాక్ట్ -1957 ప్రకారం జరిగేవి. దాని ప్రకారం మన రాష్ట్ర ప్రభుత్వమే ఈ రాష్ట్ర పరిధిలో ఉన్న బొగ్గు గనుల ఏరియాలను ఎస్‌సిసిఎల్ కేటాయించేది. అందులో ట్రైపార్టియేట్ అగ్రిమెంటు ఉండేది. ఎస్‌సిసిఎల్‌కు, రాష్ట్రప్రభుత్వానికి, కేంద్రప్రభుత్వం ముగ్గురు కలిసి ఒప్పందం చేసుకుని సిఇఏ గైడ్‌లైన్స్ ప్రకారం సింగరేణి త్రవ్వకాలు జరుపుతుంది. దురదృష్టవశాత్తు కేంద్రప్రభుత్వం ఎమ్ఎమ్‌డిఆర్ యాక్ట్‌ను 2015వ సంవత్సరంలో ఒక సవరణ తీసుకొచ్చి దాని ప్రకారం మూడు విధాలుగా ఈ బొగ్గు బ్లాకులను కేటాయించవచ్చని చెప్పడం జరిగింది. ఆ మూడు విధానాలు ఏమంటే ఒకటి రిజర్వేషన్ విధానం ద్వారా, రెండవది రాష్ట్ర ప్రభుత్వాల కోరిక మేరకు ప్రభుత్వ రంగ సంస్థలకు కేటాయించడమనేది, మూడవది ఓపెన్ ఆక్షన్ విధానం. ఇక్కడ మొదటిది ప్రత్యక్షంగా కేంద్రప్రభుత్వమే రిజర్వేషన్ చేసే ఎవరికైనా ఇవ్వవచ్చు. రెండవది రాష్ట్ర ప్రభుత్వాలు కావచ్చు ఇతర ప్రభుత్వ రంగ సంస్థలకు వాళ్ల డిమాండ్ మీద కేటాయించవచ్చు, మూడవది ఓపెన్ ఆక్షన్, మన సింగరేణి కాలరీస్ ప్రస్తుతం ఎక్కడైతే త్రవ్వకాలు చేస్తున్నదో ఆ ప్రాంతంలోనే ఇప్పుడు నేను చెప్పిన నాలుగు గనులు ఉన్నాయి. ఈ నాలుగు గతంలో ఉన్న చట్టం ఎమ్ఎమ్‌డిఆర్ యాక్ట్-1957, సెక్షన్ 11 -ఎ ప్రకారం వీళ్లు వీళ్ల ప్రాంతంలో ఉన్న బొగ్గు నిక్షేపాలను కనుగొనడానికి కొన్ని చర్యలు తీసుకోవచ్చు. దాని ప్రకారం ఈ నాలుగు ఏరియాలలో కూడా మన సింగరేణి కొన్ని ప్రయత్నాలు మొదలుపెట్టి అక్కడ ఉన్న బొగ్గు లభ్యత ఏమిటి, ఏ రకంగా ఉంటుంది అనే విషయానికి సంబంధించి కొంత చర్యలు తీసుకుని పని చేసి ఈ నాలుగింటిని మాకు కేటాయించమని చెప్పి సింగేణి కాలరీస్ లిమిటెడ్ కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

దాని తరఫున రాష్ట్ర ఇంధనశాఖ సెక్రటరీగారు కూడా కేంద్ర సెక్రటరీగారికి ఉత్తరాలు రాయడం జరిగింది. ఆ తర్వాత వారు సరిగా స్పందించడం లేదని గౌరవ ముఖ్యమంత్రిగారే స్వయంగా కేంద్ర మంత్రిగారికి ఉత్తరం రాయడం జరిగింది. వారు అందుకు స్పందించకపోగా, ఓపెన్ ఆక్షన్‌లో పిలిచారు. మొదటిరెండు విధానాలు ఉన్నా కూడా రెండు విధానాలు అవలంబించకుండా రాష్ట్రప్రభుత్వ విజ్ఞప్తిని

కూడా పట్టించుకోకుండా ఓపెన్ ఆక్షన్‌లో పిలిచిన సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రిగారే స్వయంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీగారికి ఉత్తరం రాశారు. ఈ విధానం సరైనది కాదు చట్టంలో ప్రొవిజన్ ఉంది మీరు తెచ్చిన ఎమ్ఎమ్‌డిఆర్ యాక్ట్-2015 సవరణ చట్టం ప్రకారం కూడా మీరు డైరెక్టుగా సింగరేణికి కేటాయించవచ్చు ఆ ప్రొవిజన్ చట్టంలో ఉంది అన్నీకూడా ఓపన్ ఆక్షన్‌కు వెళ్లాలని లేదు, దీని ప్రకారం మీరు 2015సంవత్సరం తరువాత ఈ చట్టాన్ని ఆసరాగా చేసుకుని గుజరాత్ ప్రభుత్వానికి సంబంధించిన కంపెనీ కొన్ని బ్లాకులు ఇవ్వమని అడిగితే మీరు ఏవిధంగా అయితే కేటాయించారో ఆ తర్వాత దాదాపు 118 బ్లాకులను కేంద్రప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌టిపిసికి ఏ విధంగా అయితే సింగరేణికి కాకుండా కోల్ ఇండియాకు ఏ విధంగా అయితే కేటాయించారో ఆ పద్ధతుల్లో ఎస్‌సిసిఎల్‌కు కూడా ఇవ్వండని స్వయంగా గౌరవ ముఖ్యమంత్రిగారు లేఖరాశారు. అయినప్పటికీ వారి నుంచి స్పందన లేదు. ఇక్కడ రాష్ట్రప్రభుత్వంగా మన ఆందోళనను, అభ్యంతరాన్ని తెలియజేశాము. మన ట్రేడ్ యూనియన్లు, కార్మికసంఘాలందరూ కూడా అందుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు కూడా చేశారు. ఇవన్నీ జరుగుతున్నాయి. ఎమ్మెల్యేలు దీక్షలు చేశారు. రాష్ట్రప్రభుత్వం ఈ విషయంలో సీరియస్‌గా ఉంది. అందులో సందేహం లేదు. డిజిన్వెస్ట్‌మెంట్‌కు సంబంధించి మిత్రులు కొన్ని అనుమానాలు వ్యక్తం చేశారు. సభ్యులు వెంకటవీరయ్యగారు, సుమన్‌గారు మరొక ప్రత్యేక సమస్యను లేవనెత్తి కొన్ని అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. దీన్ని ప్రైవేటీకరణ చేయడం ద్వారా రిజర్వేషన్‌లో వచ్చే ఉద్యోగాలకు కూడా ఇబ్బంది వస్తుందని చెప్పారు. వారు అడిగిన ప్రశ్న చాలా న్యాయమైనది. దీనికి సంబంధించి పార్లమెంటులో ఒకరిద్దరు పార్లమెంటు సభ్యులు కేంద్రమంత్రిని కూడా అడిగారు.

12.30 మ. ప్రభుత్వ రంగ సంస్థలను మీరు డిస్‌ఇన్వెస్ట్‌మెంట్ చేయాలనుకుంటున్నారు అందులో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తులు ఎంతమంది ఉన్నారు, రేపు వారి పరిస్థితి ఏంటి అని ఒకరిద్దరు పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రిని అడిగారు. స్వయంగా కేంద్ర మంత్రి గారు ఇచ్చిన సమాధానం ఏమిటంటే, ఇప్పటి వరకు దాదాపు 9 లక్షల పైన ఉద్యోగస్తులు ఉన్నారు. దాంట్లో లక్ష 60 వేల మంది ఎస్సీ ఉద్యోగస్తులు, దాదాపు 99 వేల మంది ఎస్టీ ఉద్యోగస్తులు, లక్ష 90 వేలకు పైగా ఒబీసీ ఉద్యోగస్తులందరూ ఉన్న మాట నిజమే కాని ఒక్కసారి డిస్‌ఇన్వెస్ట్‌మెంట్ ప్రక్రియలో వచ్చేసి ప్రభుత్వ రంగ సంస్థలుగా వాటి ఉనికి కోల్పోయిన తర్వాత దాంట్లో రిజర్వేషన్‌లు ఉండవు అనే మాటను చెప్పడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పనితీరు గురించి మిత్రులు శ్రీధర్‌బాబు గారు, భట్టివిక్రమార్క గార్లు మాట్లాడారు. కేంద్రప్రభుత్వం అన్నీ అమ్ముతూ, చివరికి దేశాన్ని అమ్మే పరిస్థితికి వచ్చింది ఇది వంద శాతం నిజం అధ్యక్షా. జాతీయత పేరు చెప్పి అధికారంలోకి వచ్చి మొత్తం జాతినే ఖతం చేసే పనులు చేస్తున్నారు అందులో సందేహం లేదు. ఇవ్వాళ ఈ డిస్‌ఇన్వెస్ట్‌మెంట్ ప్రక్రియలో భాగంగా ఒక ప్రత్యేకమైన మినిస్ట్రీని సృష్టించి ఈ సంవత్సరం దాదాపుగా 6 లక్షల కోట్ల రూపాయలను ఈ ప్రక్రియ ద్వారా ఈ దేశ ప్రజల రక్త మాంసాలను ఒలిచి, వారి శ్రమతో సంపాదించుకున్న ఆస్తులను ప్రభుత్వ ఆస్తులుగా ధైర్యంతో నిర్వహించు కుంటున్నారు. లక్షలాది మందికి భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల ద్వారా ఉద్యోగాలు పొందుతూ, అంబేద్కర్ గారి ఆశయాన్ని నిజం చేసి చూపిస్తున్న ఇంత గొప్ప ప్రభుత్వ రంగ సంస్థలను, లాభాల్లో ఉన్న వాటిని కూడా.. నిజంగా మిత్రులు అన్నట్లు ఎక్కడో ఒక చోట నష్టంలో ఉంది, దీన్ని మనం చేయలేక పోతున్నాం అనుకుంటే, అక్కడ ఒకటి, రెండు చోట్ల ఇతరులను ఆహ్వానించవచ్చు. కాని ఈ దేశం స్వాతంత్ర్యం పొందిన నాడు ఆనాటి మహానుభావులు ఏ లక్ష్యానితో అయితే ఈ దేశంలో ప్రజలకు రక్షణ కావాలి, ఈ దేశంలో ఉండే బీద ప్రజలైన దళితులు, గిరిజనులు, బీసీ వర్గాల ప్రజలకు రక్షణ ఉండాలి, ప్రైవేటు సంస్థలు దోపిడీ చేస్తూ ముందుకు పోకుండా దానికి కొంత చెక్ బ్యాలెన్స్ ఉండాలని ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేశారు. ఆ లక్ష్యాన్ని మొత్తం నిర్వీర్యం చేస్తూ ఇవ్వాళ కేంద్రం దారుణంగా ప్రవర్తిస్తుందనే విషయంలో ఎటువంటి సందేహం లేదు. ఇక్కడ ఒకటి, రెండు కాదు అధ్యక్షా దాదాపు వందకు పైగా ప్రభుత్వ రంగ సంస్థల్లో నవరత్నాలు అని మనం ఎంతో గొప్పగా చెప్పుకుంటున్న సంస్థలు బిహెచ్ఇఎల్ కావచ్చు, ఎల్ఐసి కావచ్చు. అసలు భారతదేశంలో ఇన్స్యూరెన్స్ అంటే

ప్రజలకి తెలిసేది ఎల్ఐసి మాత్రమే. ఇంకొక సంస్థ పేరే తెలియదు. ఎల్ఐసి అంటే ప్రజలకు ఒక ధైర్యం ఉంటుంది. అటువంటిది ఇవ్వాళ లాభాల్లో ఉండి, ప్రభుత్వానికి ఏమైనా ఆపద వచ్చినప్పుడు ఆదుకుంటున్న సంస్థ, అప్పు రూపంలో ఇంకో రూపంలో డబ్బులు ఇస్తూ ఆపత్కాలంలో కేంద్ర ప్రభుత్వాన్ని ఆదుకుంటున్న సంస్థ అది. లేదా ఇతర రాష్ట్రాలు ఎక్కడైనా అవసరం ఉండి మాకు లోన్ కావాలంటే సహాయం చేస్తున్న సంస్థ, మంచి ఆరోగ్యకరంగా, అద్భుతంగా ముందుకు పోతున్న సంస్థ.

దానితోపాటు రైల్వే, ఈ దేశంలో బీద ప్రజానీకానికి ఉన్న ఏకైక ట్రాన్స్‌పోర్ట్ సిస్టం. అతి చౌకలో పేద ప్రజలు వందల కిలోమీటర్లు పోగలిగిన మన సాధనం రైల్వేస్. చివరికి రోడ్లు, రైల్వేలు, ట్రాన్స్‌మిషన్, పవర్ జనరేషన్, గ్యాస్ పైపులైన్‌లు, ప్రొడక్ట్ పైపులైన్‌లు, టెలిఫోన్‌లు, వేర్‌హౌజింగ్, మైనింగ్ ఇలా ఏ ఒక్కరంగాన్ని కూడా వదిలిపెట్టకుండా మొత్తం ప్రైవేటైజేషన్ చేస్తూ, ప్రైవేటు వ్యక్తులకు కట్టపెడుతూ లక్షలాది మంది ఉద్యోగులను నిరుద్యోగులుగా మారుస్తూ ఈ దేశ ప్రజానీకాన్ని ఒక భయంలోకి నెట్టుతూ, భవిష్యత్తును అంధకారం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను మనందరం చూస్తున్నాం.

సింగరేణి కాలరీస్‌కి సంబంధించి ఎప్పుడో 130, 150 సంవత్సరాల క్రితం బ్రిటీష్ హైదరాబాద్ డెక్కన్ కంపెనీగా ప్రారంభించిన సింగరేణి గ్రామంలో ఆ తర్వాత దాన్ని పూర్తిగా మన డబ్బులతో కేవలం తెలంగాణకు సంబంధించి ఆనాటి నిజాం రాష్ట్రప్రభుత్వ సంస్థగా లండన్‌లో బిడ్‌లో పాల్గొని పూర్తి తెలంగాణ డబ్బులతో కొని ప్రభుత్వ సంస్థగా దానిని ఇంతకాలం నిలుపుకుంటూ వచ్చారు. అది 1969 సంవత్సరం వరకు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ సంస్థ. 1969 తర్వాత కేంద్ర ప్రభుత్వం మెల్లమెల్లగా బొగ్గు ఖనిజం అనేది జాతీయ సంపద అని, ఈ దేశంలో కేవలం 7 రాష్ట్రాల్లోనే బొగ్గు గనులున్నాయి, కాని దేశం మొత్తానికి అవసరముంటుందని బొగ్గు గనులను జాతీయం చేస్తూ, అదే సందర్భంలో అన్ని ప్రభుత్వ కంపెనీలలో కూడా కేంద్ర ప్రభుత్వానికి కొంత వాటా కావాలని కోరుకుని మెల్లమెల్లగా 20 శాతంతో మొదలుపెట్టి 1978 సంవత్సరం వరకు 49 శాతానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొవడం జరిగింది. ఇవ్వాళ 51 శాతం మన రాష్ట్రవాటాగా ఉండి సింగరేణిని నడిపిస్తున్నాం. మన ముఖ్యమంత్రి గారికి సింగరేణి పైన ఉన్న ప్రేమ ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ప్రత్యేకించి సింగరేణి కార్మికులకు, సింగరేణి ప్రాంత ప్రజలకు ఇంకా బాగా తెలుసు. కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా వచ్చిన మరు క్షణం నుంచే దానిపైన ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని ప్రతి రోజు ఒకసారి సమీక్ష చేసి, ఏం జరుగుతుంది, దానిని ఎట్లా జరిపించాలని వారు ఒక డైరెక్షన్ ఇస్తూ రోజు రోజుకు దాన్ని బ్రహ్మాండమైన లాభాల్లోకి తీసుకురావడం జరిగింది. ఆ వచ్చిన లాభాలన్నీ కూడా కార్మికుల శ్రమతోనే వస్తున్నాయి కాబట్టి వచ్చిన లాభాలను కూడా కార్మికులకే పంచాలని ఏ ఏటికి ఆ ఏడు వాళ్లకు లాభాల బోనస్‌ను పెంచుతూ 2014 సంవత్సరం నుంచి 18 శాతం ఇస్తూ 2021 సంవత్సరంలో 29 శాతం బోనస్‌ను కార్మికులకు ఇచ్చిన ఏకైక ప్రభుత్వ రంగ సంస్థగా భారతదేశంలో సింగరేణిని నిలబెట్టడం జరిగింది. సింగరేణి కార్మికులకు ఉండే రక్షణ చర్యలు భారతదేశంలో ఏ కంపెనీకి కూడా లేవనే విషయాన్ని కూడా నేను సగర్వంగా తెలియజేస్తున్నాను. సింగరేణి కార్మికులకు ఏదైనా చిన్న ప్రమాదం జరిగినా ఈ దేశంలో ఏ ప్రైవేటు కంపెనీ ఉద్యోగస్తులకు, ఏ సిఇఒలకు రానటువంటి ఎక్స్‌గ్రేషియాలు ఇస్తూ, కార్మికుల సంక్షేమం కోసం కట్టుబడిన ప్రభుత్వంగా, కట్టుబడిన నాయకుడిగా సింగరేణి కాలరీస్‌ను రక్షించుకోవడం కొరకు ముఖ్యమంత్రి గారు తీసుకోని చర్య లేదు అధ్యక్షా. మిత్రుల ఆందోళన నాకు కూడా అర్థమైంది. తప్పకుండా తీర్మానం చేయాలా, ఏ పక్షాలను తీసుకుపోవాలి ఇలా అన్ని విషయాల్లో ముఖ్యమంత్రి గారికి స్పష్టమైన అవగాహన ఉంది. ఈ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నంతకాలం కేసీఆర్ గారి కంఠంలో ప్రాణం ఉన్నంతకాలం SCCL ను ప్రైవేటీకరణ చేయడం ఎవడి వల్ల కాదనే విషయాన్ని నేను గౌరవ సభకు, సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి, సింగరేణి కార్మిక లోకానికి కూడా తెలియజేస్తున్నాను.

12.40 మ. ఈ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నంత కాలం, కె.సి.ఆర్. కంఠంలో ప్రాణం ఉన్నంత కాలం సింగరేణి కాలరీస్ కంపెనీని ప్రైవేటుపరం చేయడం ఎవడివల్ల కాదనే

విషయాన్ని నేను గౌరవ సభకు సభ ద్వారా సింగరేణి కార్మికులకు, రాష్ట్రప్రజానీకానికి తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడానికి ఉద్యమం చేసినట్లుగానే, అంతకంటే రెట్టింపు ఉద్యమాన్ని చేసైనా సరే సింగరేణి సంస్థను కాపాడుకోవడంలో గౌరవ ముఖ్యమంత్రిగారికి ఉండే చిత్తశుద్ధి నిబద్ధత తిరుగులేనిదనే విషయాన్ని తెలియజేస్తున్నాను. దేశంలో అదాని, అంబానీలు ఉన్నట్లుగానే, రాష్ట్రంలో వ్యాపారస్థులు రాజకీయం చేసి, రాజకీయాలు చేసే వారు వ్యాపారస్థులైనారు. కొంతమంది బ్లాక్ మెయిల్ చేసే వారు కూడా ఉన్నారు. కాంట్రాక్టుల కొరకు బ్లాక్‌మెయిల్ రాజకీయం చేస్తారు తప్పా మరొకటి ఉండదు.

(ఈ సందర్భంలో మైక్ లేకుండా .... కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వారి పేర్లు చెప్పాలని కోరారు)

సార్, ఈ రాష్ట్రంలో కొంత మంది చిల్లర వ్యక్తులు మోపైనారు. చిల్లర పనులు, చిల్లర వేషాలు, వారి బ్రతుకంతా రాజకీయాలను అడ్డం పెటుకుని కాంట్రాక్టులు చేయాలని కొంత మంది దుర్మార్గులు ఈ రాష్ట్రంలో కూడా తయారైనారు. వారు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి వంత పాడుతూ, అధికార పార్టీకి వంత పాడుతూ, కాంట్రాక్టులే వారి బ్రతుకులు తప్పా, ప్రజల బ్రతుకులు వారికి అక్కరలేదు. వారి బ్రతుకుదెరువు కొరకు ఎవరినైనా బ్లాక్‌మెయిల్ చేస్తారు. కాంట్రాక్టుల కొరకు ఎవరినైనా బ్లాక్ మెయిల్ చేస్తారు. ఎవరినైనా మోసం చేస్తారు. వారికి ఉండే పదవిని అడ్డం పెట్టి బేరం పెట్టే బేరగాళ్లు ఈ రాష్ట్రంలో తయారైనారు.

ఇక వైనింగ్ విషయానికి వస్తే ఓ.బి. రిమూవల్‌కి ఎక్కడైనా సరే టెండర్లను ఆహ్వానిస్తారు. గతంలో మాదిరిగానే, ఈసారి కూడా ఆ వర్కు కొరకు మేము ఓపెన్ టెండర్లను ఆహ్వానించాము. ఈ విధానం ప్రారంభించింది కూడా వాళ్ల హయాంలోనే. వారి హయాంలో మామూలు వారిని రాకుండా భయపెట్టి, దౌర్జన్యంగా కాంట్రాక్టులు పొందిన కొంతమంది దుర్మార్గులు ఇవ్వాళ కూడా అదే జరుగుతోందని అనుకుంటున్నారు. ఇక్కడ మాట్లాడే సభ్యులలో కూడా ఒకరు అవతల ఇదే పని చేస్తారు. వారికి రావట్లేదనే దుగ్ధతో, వారు దానిలో పోటీపడలేక, గతంలో మాదిరిగా జరుగుతుందనుకుంటున్నారు. మా ప్రభుత్వంలో ఎప్పుడు కూడా అటువంటిది జరుగదు. మా ప్రభుత్వం చాలా పారదర్శకంగా ఈ దేశంలోనే అద్భుతంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం మాది. జెన్‌కో నుంచి నిర్మించే ప్రతి ప్లాంట్‌ను కూడా బిహెచ్ఇఎల్‌కి ఇచ్చాము. కేంద్ర మంత్రే స్వయంగా వద్దని చెప్పినా సరే మా గౌరవ ముఖ్యమంత్రిగారు బిహెచ్ఇఎల్ అనేది ప్రభుత్వ రంగ సంస్థ, దానిలో లక్షలాది మంది కార్మికులు ఉన్నారు, వారు కూడా బ్రతకాలంటే బిహెచ్ఇఎల్‌ని బ్రతికించాలని, బిహెచ్ఇఎల్‌కి పారదర్శకంగా వేలాది కాంట్రాక్టులను ఇచ్చిన ప్రభుత్వం మా ప్రభుత్వం అధ్యక్ష. ఈ దేశంలో అన్ని ప్రాంతాల్లో జరుగుతున్న పద్ధతుల్లో ఈ రాష్ట్రంలో గత ముప్పై, నలభై, యాభై సంవత్సరాలుగా వారు ప్రారంభించిపోయిన పద్ధతులలో టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. మేము చాలా పారదర్శకంగా టెండర్లు పిలుస్తున్నాము. ఒక వేళ మీరు ఎవరైనా పాల్గొనదలచుకుంటే దానిలో పాల్గొనవచ్చు, మాకేమి అభ్యంతరం లేదు. వాళ్ల కంపెనీలు ఉంటే పాల్గొనవచ్చు, టెండర్లలో పాల్గొనవద్దని మేమేమి దౌర్జన్యం చేయలేదు. మీలాగా రౌడీయిజం చేసి, దౌర్జన్యం చేసి వారిని పిలిచి, భయపెట్టించి చేసే అలవాటు మాకు లేదు. మేము అదే గనుక చేస్తే మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఇక్కడ అరిచే ఒకాయన కాంట్రాక్టులు చేసిండు, ఎలా చేసిండు అధ్యక్షా, ఈయనకు కూడా కాంట్రాక్టులు వచ్చాయి. మా ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తోంది. లక్ష రూపాయల టెండరు నుంచి పదివేల కోట్ల టెండర్లైనా చాలా పారదర్శకంగా ముందుకు పోతుంది. ఇక్కడ కూడా అదే జరుగుతుంది. కొంత మంది చిల్లరగాళ్లు చేసే ప్రయత్నాలకు, వారు చేసే బ్లాక్‌మెయిల్స్‌కి భయపడేవాళ్లం కాదు. తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడడంలో, సింగరేణి హక్కులను కాపాడడంలో, సింగరేణి సంస్థను కాపాడడంలో మా ప్రభుత్వ చిత్తశుద్ధిని ఎవ్వరూ శంకించలేరు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి కంఠంలో ప్రాణం ఉండగా సింగరేణి సంస్థను ప్రైవేటు పరం ఎవ్వడి వల్ల కాదనే విషయాన్ని సభ ద్వారా మరొక్కసారి సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. చర్చలో పాల్గొన్న సభ్యులకు సింగరేణి కార్మికుల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తు సెలవు తీసుకుంటున్నాను.

MR.DY.SPEAKER:- Now, Question Hour is over. All the remaining questions are postponed. We will take up Second day voting of Demands for Grants for 2022-2023. Now, moving of Demands for Grants.

I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move Demand No. V (5) – Revenue, Registration and Relief.

SRI VEMULA PRASHANTH REDDY (MINISTER FOR LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER):- Speaker Sir, on behalf of the Hon'ble Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.2,407,37,43,000/- under Demand No.V (5) – Revenue, Registration and Relief."

MR.DY. SPEAKER:- I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move Demand No. VII (7) – Commercial Taxes Administration.

SRI VEMULA PRASHANTH REDDY (MINISTER FOR LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER):- Speaker Sir, on behalf of the Hon'ble Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.313,68,67,000/- under Demand No.VII (7) – Commercial Taxes Administration."

MR.DY. SPEAKER:- I request the Minister for Prohibition & Excise, Sports & Youth Services, Tourism & Culture and Archaeology to move Demand No.VI (6) –Excise Administration.

SRI V. SRINIVAS GOUD (MINISTER FOR PROHIBITION & EXCISE, SPORTS & YOUTH SERVICES, TOURISM & CULTURE AND ARCHAEOLOGY):- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.457,85,86,000/- under Demand No.VI (6) – Excise Administration."

MR.DY. SPEAKER:- I request the Minister for Transport to move the Demand No.VIII (8) – Transport Administration.

SRI PUVVADA AJAY KUMAR (MINISTER FOR TRANSPORT):- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1,637,07,52,000/- under Demand No.VIII (8) – Transport Administration."

MR.DY. SPEAKER:- I request the Minister for Home, Prisons and Fire Services to move the Demand No.X (10) – Home Administration.

SRI MAHMOOD ALI (MINISTER FOR HOME, PRISONS AND FIRE SERVICES):- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.9,315,46,28,000/- under Demand No. X (10) – Home Administration."

MR. DY. SPEAKER:- I request the Minister for Agriculture, Cooperation & Marketing) to move the Demand No.XXVII (27) – Agriculture.

SRI SINGIREDDY NIRANJAN REDDY (MINISTER FOR AGRICULTURE, COOPERATION & MARKETING) :- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.18,941,70,91,000/- under Demand No. XXVII (27) – Agriculture "

"That the Government be granted a sum not exceeding Rs.129,56,56,000/- under Demand No. XXX (30) – Co-operation "

MR.DY. SPEAKER:- I request the Minister for Animal Husbandry, Fisheries, Dairy

Development and Cinematography to move the Demand No.XXVIII (28) – Animal Husbandry and Fisheries.

SRI TALASANI SRINIVAS YADAV (MINISTER FOR ANIMAL HUSBANDRY AND FISHERIES):- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.2,733,65,04,000/- under Demand No. XXVIII (28) – Animal Husbandry and Fisheries. "

MR. DY. SPEAKER:- I request the Minister for BC Welfare, Food & Civil Supplies and Consumer Affairs to move the Demand No.XXXVIII (38) – Civil Supplies Administration.

SRI GANGULA KAMALAKAR (MINISTER FOR BC WELFARE, FOOD & CIVIL SUPPLIES AND CONSUMER AFFAIRS):- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1,858,52,20,000/- under Demand No. XXXVII (38) – Civil Supplies Administration. "

DEMAND NO. V - REVENUE, REGISTRATION AND RELIEF

37. Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,407,37,43,000/- for Revenue Registration and Relief by. Rs. 100/-.

వివిధ ప్రాజెక్టుల మూలంగా భూములను కోల్పోయిన భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపులో జరుగుతున్న జాప్యానికి.

38. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,407,37,43,000/- for Revenue Registration and Relief by. Rs. 100/-.

ధరణి పోర్టల్ తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందుతున్నందుకు నిరసనగా.

39. Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,407,37,43,000/- for Revenue Registration and Relief by. Rs. 100/-.

మాజీ సైనికులు, స్వాతంత్ర్య సమరయోధులకు ఇచ్చిన భూములు ధరణిలో నిషేధిత జాబితాలో ఉన్నప్పటికి, తగిన చర్యలను తీసుకోనందుకు.

40. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,407,37,43,000/- for Revenue Registration and Relief by. Rs. 100/-.

ధరణి పోర్టల్ మిస్సింగ్ సర్వే నంబర్లకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించనందుకు.

41. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,407,37,43,000/- for Revenue Registration and Relief by. Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక రెవెన్యూ కార్యాలయాల్లో మౌలిక సదుపాయాల కొరత ఉన్నప్పటికీ ఎటువంటి చర్యలను తీసుకోనందుకు.

DEMAND NO. VI - EXCISE ADMINISTRATION

42. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 457,85,86,000/- for Excise Administration by. Rs. 100/-.

రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం షాపుల ఏర్పాటుకు అనుమతులను ఇస్తున్నందుకు నిరసనగా.

43. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 457,85,86,000/- for Excise Administration by. Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక చోట్ల దేవాలయాలు, పాఠశాలల సమీపంలోని మద్యం షాపులు ఏర్పాటు చేసినందుకు.

44. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 457,85,86,000/- for Excise Administration by. Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక చోట్ల బెల్టు షాపుల ఏర్పాటు నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

45. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 457,85,86,000/- for Excise Administration by. Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక చోట్ల కల్తీ కల్లు విక్రయాలను నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

46. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 457,85,86,000/- for Excise Administration by. Rs. 100/-.

మద్యం అమ్మకాల పెంచె లక్ష్యంగా మద్యం విక్రయదారులకు ప్రోత్సాహకాలను ఇస్తున్నందుకు నిరసనగా.

DEMAND NO. VII - COMMERCIAL TAXES ADMINISTRATION

47. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 313,68,67,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

No action taken on the officials who have indulged in Rs. 400 Crore rupees scam in Bodhan of Nizamabad District.

48. Sri Bhatti Vikramarka Mallu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 313,68,67,000/- for Commercial Taxes Administration by by. Rs. 100/-

After introduction of GST in place of single Tax, it is mandatory to create job chart. But Government has not created the job chart.

49. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 313,68,67,000/- for Commercial Taxes Administration by by. Rs. 100/-

Commercial Taxes Department authorities are harrasing the small & petty shops there by indulging into corrupt practices.

50. Sri Bhatti Vikramarka Mallu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 313,68,67,000/- for Commercial Taxes Administration by by. Rs. 100/-

Commercial Taxes Department officials are failing in collecting Taxes from various commercial shops and in some cases the collected Tax is not deposited to the Government exchequer.

51. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 313,68,67,000/- for Commercial Taxes Administration by by. Rs. 100/-

Incorrect levy of Taxes at five percent instead of at 14.5 percent on mobile phones resulted in short levy of Tax.

DEMAND NO. VIII - TRANSPORT ADMINISTRATION

52. Sri Bhatti Vikramarka Mallu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,637,07,52,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

R.T.C. కార్మికులకు సకాలంలో వేతనాలను చెల్లించనందుకు.

53. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,637,07,52,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

రాష్ట్రంలో ప్రైవేటు బస్సుల అక్రమ రవాణాను నియంత్రించలేక పోతున్నందుకు.

54. Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,637,07,52,000/- for Commercial Taxes Admini- stration by by. Rs. 100/-

రాష్ట్రంలలోని అనేక గిరిజన గ్రామాలకు ఆర్.టి.సి. బస్సు సౌకర్యాన్ని కల్పించనందుకు.

55. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,637,07,52,000/- for Commercial Taxes Admini- stration by by. Rs. 100/-

హైదరాబాద్–సికింద్రాబాద్ పరిధిలో డబుల్ డెక్కర్ బస్సులను ప్రవేశ పెట్టడంలో జాప్యం జరుగుతున్నందుకు.

56. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,637,07,52,000/- for Commercial Taxes Admini- stration by Rs. 100/-

కరోనా కాలంలో రద్దు చేయబడిన బస్సు సర్వీసులను పూర్తి స్థాయిలో పునరుద్ధరించనందుకు.

DEMAND NO. X - HOME ADMINISTRATIOIN

57. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9,315,46,28,000/- for Home Administration by. Rs. 100/-

రాష్ట్రంలో మాదక ద్రవ్యాల రవాణా మరియు వాడకాన్ని నియంత్రించలేక పోతున్నందుకు.

58. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9,315,46,28,000/- for Home Administration by. Rs. 100/-

రాష్ట్రంలో మహిళల పై వేధింపులను, దాడులను అరికట్టలేకపోతున్నందుకు.

59. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9,315,46,28,000/- for Home Administration by. Rs. 100/-

హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో పలు జంక్షన్‌లలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించలేక పోతున్నందుకు.

60. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9,315,46,28,000/- for Home Administration by. Rs. 100/-

హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో పబ్‌లు, క్లబ్‌లు సమయ వేళలను పాటించనప్పటికి వారిపై చర్యలు తీసుకోనందుకు.

61. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9,315,46,28,000/- for Home Administration by Rs. 100/-

రాష్ట్రంలో అనేక చోట్ల పిల్లల అపహరణ ఘటనలను నియంత్రించలేక పోతున్నందుకు.

DEMAND NO. XXVII - AGRICULTURE

62. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 18,941,70,91,000/- for Agriculture by Rs. 100/-

Government forcibly order not cultivate paddy if cultivated Government will not procure the paddy.

63. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 18,941,70,91,000/- for Agriculture by Rs. 100/-

Chief Minister assured free supply of fertilizers to the Farmers but till today it has not implemented.

64. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 18,941,70,91,000/- for Agriculture by Rs. 100/-

Large number of farmers committed suicides, Government has not provided any Ex-gratia to the family members.

65. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 18,941,70,91,000/- for Agriculture by Rs. 100/-

మిర్చి పంటకు సోకిన తెగులు కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునే చర్యలను చేపట్టనందుకు.

66. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 18,941,70,91,000/- for Agriculture by Rs. 100/-

గత సంవత్సరం చివరి రెండు నెలల కాలంలో అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లింపు చర్యలను చేపట్టనందుకు.

DEMAND NO. XXVIII- ANIMAL HUSBANDRY AND FISHERIES

67. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,733,65,04,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

రాష్ట్రంలో ఆవులకు, బర్రెలకు ఇంజెక్షన్స్ ఇచ్చి ఎక్కువ పాలను ఉత్పత్తి చేసి, పశువులను చంపుతున్నందుకు.

68. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,733,65,04,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

ప్రభుత్వం సరఫరా చేసిన చేపలు పెరుగుట లేవు మరియు చాల వరకు చనిపోతున్నాయి.

69. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,733,65,04,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

రాష్ట్రంలో గొర్రెల పంపిణీలో తీవ్ర అవకతవకలు జరుగుతున్నా, ఇచ్చిన గొర్రెలనే తిరిగి ఇంకొక లబ్ధిదారునికి ఇస్తున్నారు.

70. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,733,65,04,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

రాష్ట్రంలో పాల కల్తీ విపరీతంగా జరగుతున్నది కానీ అధికారులు ఏ చర్యలు తీసుకోవటం లేదు.

71. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,733,65,04,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

పశువైద్యశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేక, చాలా మంది తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు.

DEMAND NO. XXXVIII - CIVIL SUPPLIES ADMINISTRATION

72. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,858,52,20,000/- for Civil Supplies Administration by Rs. 100/-

Regarding the failure of the Government in controlling the price rise of essential commodities.

73. Smt. Anasuya Dansari :- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,858,52,20,000/- for Civil Supplies Administration by Rs. 100/-

Congress Government supplied 9 items to the poor through Ration Shops, but the TRS Government is supplying only one item i.e., rice.

74. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,858,52,20,000/- for Civil Supplies Administration by Rs. 100/-

Ration shops in the state are not functioning properly.

75. Smt. Anasuya Dansari :- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,858,52,20,000/- for Civil Supplies Administration by Rs. 100/-

Large scale irregularities are taking place in PDS, but Enforcement Authorities are not acting accordingly.

76. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,858,52,20,000/- for Civil Supplies Administration by Rs. 100/-

There are thousands of poor families who have not been provided with white Ration Cards.

DEMAND NO. XXX- CO-OPERATION

77. Smt. Anasuya Dansari :- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 129,56,56,000/- for Co-operation by Rs. 100/-

నష్టాల్లో ఉన్న రాష్ట్రంలోని అనేక సహకార సంఘాల ఆర్థిక పరిపుష్టికి చర్యలను తీసుకోనందుకు.

78. Sri Turupu Jayaprakash Reddy :- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 129,56,56,000/- for Co-operation by Rs. 100/-

సహకార సంఘాల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను విక్రయించడంలో వైఫల్యం చెందుతున్నందుకు.

79. Smt. Anasuya Dansari :- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 129,56,56,000/- for Co-operation by Rs. 100/-

అనేక సహకార సంఘాల్లో సకాలంలో అడిట్ కార్యక్రమాలను పూర్తిచేయనందుకు.

80. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 129,56,56,000/- for Co-operation by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక సహకార సంఘాల పని తీరు లోపాల మయంగా ఉన్నప్పటికి సరైన చర్యలను తీసుకోనందుకు.

81. Smt. Anasuya Dansari :- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 129,56,56,000/- for Co-operation by Rs. 100/-

వ్యవసాయ పనుల్లో సహకారాన్ని అందించే విషయంలో అనేక సహకార సంఘాలు విఫలమవుతున్నందుకు.

MR. DY. SPEAKER:- Demands are moved. Cut Motions from 37 - 81 are deemed to have been moved.

వాయిదా ప్రతిపాదన

శ్రీ భట్టి విక్రమార్కమల్లు గారు మరియు ఇతరులు.... నిత్యావసర వస్తువులు, పెట్రోలు, డీజిల్ మరియు వంట గ్యాస్ ధరల పెరుగుదల గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

Now, I adjourn the House for Tea Break.

(The House then adjourned at 12.48 P.M., for Tea Break)

(The House re-assembled at 1.46 P.M with the Hon'ble Deputy Speaker in the Chair.)

2022-2023 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెట్)

MR.DEPUTY SPEAKER:- Discussion on Demands for Grants for the year 2022-2023.

جناب محمد معظم خاں (JANAB MOHD.MOAZAM KHAN): جناب ڈپٹی اسپیکر صاحب! آج کے جو ڈیمانڈس ہیں، وہ Revenue, Registration and Relief, Excise Administration, Commercial Taxes Administration, Transport Administration, Home Administration, Animal Husbandry and Fisheries, Cooperation and Civil Supplies Administration ہیں۔ میں سب سے پہلے یہ کہنا چاہتا ہوں کہ ایم آئی ایم کا ایک پرانا مطالبہ ہے۔ ہم ہمیشہ یہ کہتے آئے ہیں کہ نوٹری کے دستاویزات کو رجسٹرڈ دستاویزات کی طرح ماننا چاہئے۔ پرانے شہر اور نئے شہر کے کئی علاقے ہیں جہاں کئی آبادیاں بسی ہوئی ہیں۔ جتنے بھی Notarized Documents ہیں، آپ سے مطالبہ ہے کہ آپ ان سارے دستاویزات کو رجسٹرڈ کیجئے۔ پچھلے سال کے بجٹ سیشن میں ٹھہر کر جناب اکبرالدین اویسی صاحب نے یہ مطالبہ کیا تھا تو سی ایم صاحب نے یقین دیا تھا کہ ہم ضرور اس پر غور کریں گے اور وہ کام کروائیں گے۔ ایک اور چیز یہ ہے کہ ایم آئی ایم نے اسمبلی کے پچھلے کئی سیشنس میں آپ کے سامنے متعلقہ منسٹر صاحب سے گزارش کی کہ بنڈلہ گوڑہ میں ایک سرکاری زمین موجود ہے۔ وہاں پر رجسٹریشن آفس نہیں ہے۔ حکومت کی جانب سے ایک مثبت جواب ملا تھا کہ وہاں پر رجسٹریشن آفس قائم کیا جائے گا۔ ایک اور اہم چیز یہ ہے کہ شہر حیدرآباد میں آج جتنے بھی رجسٹریشن آفسس ہیں، تقریباً 70% آفسس پہلی منزل پر ہیں۔ جو معمرین رجسٹری کروانے کے لئے آتے ہیں، ان کے لئے ان عمارتوں میں لفٹ کی سہولت نہیں ہے۔ یہ ہمارا ایک پرانا مطالبہ ہے۔ جتنے بھی رجسٹریشن آفسس ہیں، آپ اگر سرکاری زمین دیکھیں یا جی ایچ ایم سی کی زمین دیکھیں اور گراؤنڈ فلور پر رجسٹریشن آفیسس بنائیں تو بڑی عمر کے لوگوں کو کافی سہولت ہوگی۔ کئی رجسٹریشن آفسس ہیں جہاں پر نہ بیٹھنے کے لئے جگہ نہیں ہے اور نہ باتھ روم کی سہولت ہے۔ آپ اس چیز کو دھیان میں رکھئے اور فوری ان کاموں کو کروائیے۔

میں ایکسائز ڈپارٹمنٹ ریشن کے بارے میں آپ سے کہنا چاہتا ہوں کہ ایم آئی ایم پارٹی کی جانب سے ہمیشہ ایک مطالبہ رہا کہ جتنے بھی رہائشی علاقے ہیں، مساجد ہیں، مناور ہیں، چرچس ہیں اور گردوارے ہیں، ان کے سومیٹرس کے اطراف شراب کی دکانیں نہیں ہونی چاہئیں۔ آج آپ جا کر کئی کالونیز میں دیکھتے ہیں تو معلوم ہوتا ہے کہ رہائشی علاقوں میں بھی شراب کی دکانیں ہیں۔ ایسے ہی مساجد کے قریب شراب کی دکانیں ہیں۔ عوامی نمائندوں نے شراب کی ان دکانات کو وہاں سے منتقل کرنے کے لئے نمائندگی کی، مگر آج تک بھی اس پر عمل نہیں کیا گیا ہے۔ میں خاص طور پر آپ سے گزارش کرتا ہوں کہ آپ ان چیزوں کو بھی دیکھئے۔ دوسری چیز یہ ہے کہ شراب کی ان دکانوں کے لئے ایک وقت متعین ہونا چاہئے۔ شراب کی دکان والا صبح اپنی دکان کھولتا ہے اور جب جی میں آئے بند کرتا ہے۔ ایسے ہی پچھلے چار پانچ سالوں سے ہم دیکھ رہے ہیں کہ شراب کی دکان کے بازو ایک خالی ملکیت میں پرمٹ روم بنایا جا رہا ہے۔ وہ پرمٹ روم سڑک پر ایک تماشا بنا ہوا ہے۔ شراب خریدنے والوں کو پرمٹ روم کے اندر بیٹھ کر شراب پینا چاہئے، لیکن فٹ پاتھ پر ٹھہر کر شراب پی جا رہی ہے جبکہ وہاں سے عوام گزر رہی ہے اور سب کو تکلیف ہو رہی ہے۔ پینے والا شخص کوئی شریف ہوتا اور کوئی بدمعاش ہوتا۔ اس طرح سے عوام کو تکلیف دی جا رہی ہے۔

ٹرانسپورٹ ڈپارٹمنٹ ریشن کے بارے میں میں کہنا چاہتا ہوں کہ 2014ء میں شہر حیدرآباد میں 3,800 آر ٹی سی بسیں تھیں۔ آپ کو سن کر تعجب ہوگا کہ ان کی تعداد کم ہوتے ہوتے آج 2,800 آر ٹی سی بسیں رہ گئی ہیں۔ اس طرح سے 1,000 آر ٹی سی بسیں کم کی گئی ہیں۔ ہر سال آبادی بڑھتی جا رہی ہے۔ حکومت کو چاہئے کہ وہ عوام کو ایک سلوگن دے کہ وہ پبلک ٹرانسپورٹ استعمال کرے۔ آج پبلک ٹرانسپورٹ کو آگے بڑھانے کے بجائے آر ٹی سی بسوں کی کیا حالت ہے، آپ دیکھ سکتے ہیں۔ 3,800 کی جگہ 2,800 آر ٹی سی بسیں رہ گئی ہیں۔ پچھلے دو سالوں سے کووڈ کی وجہ سے تعلیمی ادارے اور سرکاری دفاتر بند تھے جس کی وجہ سے آر ٹی سی بسوں میں کمی کی گئی تھی۔ آج ڈیمانڈ بڑھ چکا ہے۔ اس کے باوجود آر ٹی سی بسوں میں اضافہ نہیں کیا گیا ہے جس کی وجہ سے عوام کو تکلیف ہو رہی ہے۔ اسی طرح شہر حیدرآباد میں جتنی بھی پرانی بستیاں ہیں جیسا کہ پرانے شہر میں حلقہ بہادر پورہ ہے، چندرائن گٹہ میں حافظ بابا نگر ہے، یاقوت پورہ ہے، ملک پیٹ ہے، صنعت نگر ہے، ایرا گڈہ ہے، کاروان اور ٹولی چوکی ہے، یہ سب بائی لینس کے علاقے ہیں۔ یہاں پر آر ٹی سی کی جانب

ہوتی دروازہ سے چار مینار تک تھی، وہ بھی منسوخ ہو چکی ہے، گولکنڈہ سے مہدی پٹنم تک تھی، وہ بھی منسوخ ہو چکی ہے ریاست نگر سے چار مینار تھی، وہ بھی منسوخ ہو چکی ہے، چار مینار سے باغ جہاں آرا اور یاقوت پورہ تک منی بسیں چلائی جاتی تھیں، وہ بھی منسوخ ہو چکی ہیں اور سکندرآباد سے بارکس تک تھی، وہ بھی منسوخ ہو چکی ہے۔

صاحب! اب میں ہوم اڈمنسٹریشن پر آنا چاہ رہا ہوں۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ کہنا چاہ رہا ہوں کہ شہر حیدرآباد میں جرائم کافی حد تک بڑھ رہے ہیں۔ آج آپ دیکھ سکتے ہیں کہ کھلے طور پر فائرنگ کے واقعات ہو رہے ہیں اور جرائم پر کنٹرول نہیں کیا جا رہا ہے۔ میں ایم آئی ایم کی جانب سے آپ سے کہنا چاہ رہا ہوں کہ آپ جرائم پر قابو پانے کے لئے موثر اقدامات کیجئے۔ دوسری چیز یہ ہے کہ شہر میں چاہے لا اینڈ آرڈر کے پولیس اسٹیشنس ہوں یا ٹرافک پولیس اسٹیشنس ہوں، وہاں پر اسٹاف کی کمی ہے جس کو بڑھانے کی ضرورت ہے۔ ایک اور چیز یہ ہے کہ آج سائبر کرائم سب سے زیادہ بڑھ رہا ہے۔ یہ سوشیل میڈیا ایسا آ چکا ہے کہ اس میں کئی دھوکہ بازیاں کی جا رہی ہیں۔ محکمہ پولیس اور حکومت کی جانب سے بنجارہ ہلز روڈ نمبر 12 پر سائبر کرائم کی روک تھام کے لئے ایک بہت بڑا ادارہ بنایا گیا ہے۔ اس کے لئے میں میری پارٹی کی جانب سے حکومت کو مبارکباد دیتا ہوں کہ حکومت ایک اچھے کام کو لے کر آگے بڑھ رہی ہے۔ ایسے ہی ہوم گارڈس کی ایک پنشن اسکیم ہے، اس کو دیکھنے کی ضرورت ہے۔

میں سیول سپلائیز اڈمنسٹریشن کے بارے میں کہنا چاہتا ہوں کہ پچھلی حکومت نے اعلان کیا تھا کہ عوام نئے راشن کارڈس کے لئے درخواست دیں۔ شہر حیدرآباد اور تلنگانہ میں لاکھوں لوگ راشن کارڈ کے لئے درخواست دئے۔ تقریباً 70% فیصد لوگوں کو راشن کارڈ مل چکا ہے جبکہ 30% لوگوں کو معلوم بھی نہیں ہے جو اپنے گھروں میں انکوائری کا انتظار کر رہے ہیں۔ جب کوئی نہیں آیا تو راشن کارڈ کے آفس کو جا کر معلوم کیا تو ان سے کہا گیا کہ آپ کی انکوائری ہو چکی ہے اور آپ مسترد ہو چکے ہیں۔ گھر پر انکوائری کے لئے نہ کوئی آفیسر آیا اور نہ کوئی اور آیا۔ ایسے کئی لاکھ لوگ ابھی بھی باقی ہیں جن کو راشن کارڈ ملنا ہے۔ آپ فوری ان چیزوں پر بھی عمل کروائیے۔ آج آبادی بڑھ رہی ہے اور اس کے لحاظ سے راشن شاپس کم ہیں۔ ہر راشن کی دکان پر ڈھائی ہزار سے ساڑھے تین ہزار تک راشن کارڈ ہولڈرس ہیں۔ اس طرح سے ان دکانوں پر ہجوم زیادہ ہو جا رہا ہے۔ اس کے لئے آپ کو راشن کی دکانوں میں اور اضافہ کرنا چاہئے جس سے ان پر بوجھ کم ہو۔ آج مہنگائی کا زمانہ ہے۔ پہلے راشن کارڈ پر چاول، گیہوں، تیل، شکر وغیرہ کئی چیزیں دی جاتی تھیں لیکن آج راشن کی دکانوں سے ان چیزوں کو نہیں دیا جا رہا ہے۔ آج صرف چاول دیا جا رہا ہے۔ اس مہنگائی کے زمانہ میں غریب کہاں جائے؟ نہ اس کی سکت تیل خریدنے کی ہے، نہ شکر خریدنے کی ہے اور نہ چاول خریدنے کی ہے۔ آج حکومت کی جانب سے راشن کارڈ پر صرف چاول دئے جا رہے ہیں۔ میری پارٹی کی جانب سے یہ مطالبہ ہے کہ آپ راشن کی دکانوں سے دی جانے والی چیزوں کو بڑھائیے۔

میں آخر میں یہی کہوں گا کہ ایم آئی ایم نے آج جتنے بھی مطالبات رکھے ہیں، ان سارے مطالبات پر غور کیا جانا چاہئے اور ان پر فوری عمل آوری کی جانی چاہئے۔ شکریہ۔

سے منی بسیں چلائی جاتی تھیں۔ آج منی بسوں کو منسوخ کر دیا گیا ہے۔ کسی بھی جگہ منی بسیں نہیں چلائی جا رہی ہیں۔ ان بائی پاس میں لوگ اپنے گھروں سے نکل کر منی بسوں میں سفر کرتے تھے، وہاں سے بھی منی بسیں ختم کر دی گئی ہیں۔ میں آپ سے کہنا چاہتا ہوں کہ حکومت نے آر ٹی سی کے لئے ایک سپیشل فنڈ جاری کرنے کا وعدہ کیا تھا۔ آپ فوری اس فنڈ کو جاری کروائیے۔ اب موسم گرما شروع ہو رہا ہے۔ شہر حیدرآباد میں 80% سے زیادہ جگہوں پر بس شلٹرس نہیں ہیں۔ آپ کو سن کر تعجب ہوگا کہ اے سی کے بس شلٹرس کہاں بنائے جا رہے ہیں؟ جوبلی ہلز، مادھاپور اور ہائی ٹیک سٹی وغیرہ میں بنائے جا رہے ہیں۔ کیا وہاں کی عوام بسوں میں سفر کرتی ہے؟ بس میں سفر کرنے والا غریب آدمی اور مڈل کلاس کا آدمی ہوتا ہے۔ وہ سفر کرتا ہے یاقوت پورہ میں، چار مینار میں، بہادر پورہ میں، چنور رائن گلہ میں، کاروان میں، صنعت نگر میں اور دوسرے علاقوں میں۔ ان علاقوں میں اے سی کے بس شلٹرس تو چھوڑیئے، عام بس شلٹرس بھی نہیں ہیں۔ آج موسم گرما شروع ہو چکا ہے، بڑے بوڑھے لوگ اور طلبہ ہیں جو دھوپ میں بسوں کا انتظار کر رہے ہیں، وہ کہاں پر کھڑے رہتا؟ اسی طرح چیلہ برج میٹرو ہاسپٹل ہے جس کے سامنے ایک بس اسٹانڈ ہے۔ وہاں آپ جا کر دیکھئے، وہاں پر کوئی شیڈ نہیں ہے۔ حاملہ خواتین جو وہ اخانہ سے باہر نکلتی ہیں، وہ دھوپ میں کھڑے ہو کر بسوں کا انتظار کر رہی ہیں۔ میں آپ سے یہ بھی کہنا چاہ رہا ہوں کہ 2013ء کے پی آر سی کے بعد اگاپی آر سی 2017ء میں قائم کیا گیا تھا۔

It has been more than five years PRC was announced. Telangana R.T.C. employees are waiting for the PRC. They expected that their salaries would grow along with the State Government employees. But it did not happen. In December, 2020 the Chief Minister saheb announced in the Assembly that salaries of R.T.C. employees would be increased on par with the Government employees but the same has not been given till now. Sir, in the year 2014, Telangana State R.T.C. had 10,600 buses including 1,500 private buses, but now only 9,600 buses are available including 3,200 private buses. In the year 2014, the R.T.C. had 3,800 buses but now they are decreased to 2,800. Instead of enhancing the number of buses, they have reduced 1,000 buses from the Old City.

(Panel Chairman Sri Manchireddy Kishan Reddy in the Chair.)

ایسے کئی روٹس ہیں جن کی تفصیل میں میں نہیں جانا چاہتا۔ آج ان ڈیمانڈس مکمل کرنے کے لئے کئی ارا کین کو وقت دیا جانا ہے۔ تو مختصراً میں آپ سے کہنا چاہتا ہوں جیسا کہ پرانا شہر ہو یا نیا شہر، آر ٹی سی بسیں مختلف روٹس پر چلائی جاتی تھیں۔ لیکن آج کئی روٹس کو بند کر دیا گیا ہے۔ عوام کو اتنی تکلیف ہے جسے بیان نہیں کیا جا سکتا۔ پہلے فرسٹ لانسر احمد نگر سے ایک بس روٹ تھی، وہ منسوخ کی جا چکی ہے، گولکنڈہ سے چار مینار تک تھی، وہ بھی منسوخ کی جا چکی ہے، عنبر پیٹ سے چار مینار تک تھی، وہ بھی منسوخ کی جا چکی ہے، گولکنڈہ سے افضل گنج تک تھی، وہ بھی منسوخ ہو چکی ہے، ٹولی چوکی سے چار مینار تک تھی، وہ بھی منسوخ ہو چکی ہے، تالا گڈہ سے چار مینار تک تھی، وہ بھی منسوخ ہو چکی ہے

2.00 మ. **శ్రీ ఎ. జీవన్‌రెడ్డి (ఆర్మూర్)**:- అధ్యక్షా, రైతు కుటుంబం నుంచి వచ్చిన నాకు రైతులపై, వ్యవసాయం పై మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు, అదేవిధంగా రైతుబంధు పథకం ద్వారా రైతులకు బంధువు అయినటువంటి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి పాదాభివందనాలు తెలియజేసుకుంటున్నాను. వ్యవసాయంలోనే సాయం ఉంది. వ్యవ+సాయం, అగ్రికల్చర్‌లో అగ్రి+కల్చర్ ఉంది. రైతులకు వెన్నంటే ఉండి ఈ రెండిటినీ రైతులకు ఇస్తున్నటువంటి మన కేసీఆర్ లాంటి నేత దేశంలో మరెక్కడా ఉండడు. ఈరోజు కేసీఆర్‌గారంటేనే ఒక కొత్త చరిత్ర రాయడం. ప్రతిపక్ష నాయకులుగానీ, దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్, బిజెపి నాయకులు గానీ ఎలక్షన్లు రాగానే రైతే రాజు, రైతే దేశానికి వెన్నుముక, రైతు లేనిదే రాజ్యం లేదు అంటారు. కానీ స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలుపైన అయినప్పటికీ రైతుల వెన్నుమును విరుస్తూనే ఉన్నాయి ఈ జాతీయ పార్టీలు.

రైతు ఏడిస్తే రాజ్యం బాగుండదు, ఎద్దేడిస్తే వ్యవసాయం బాగుండదని మాకు ఉద్యమ సమయంలో కేసీఆర్‌గారు చాలా సార్లు చెప్పారు. ఏ రాజ్యంలో అయితే రైతు బాధ పడతాడో ఆ రాజ్యం వర్ధిల్లదు. ఏ రాజ్యంలో ఐతే రైతు సుఖ సంతోషాలతో ఉంటాడో అలాంటి రాజ్యం బాగుంటుంది అని చాలా సార్లు ఆయన చెప్పారు. దేశానికి వెన్నెముక రైతులైతే, ఆ రైతులకు వెన్నెముక మన ముఖ్యమంత్రి కేసీఆర్‌గారని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. రైతుల గురించి మాటల్లో చెప్పాలంటే –

"రైతన్నా

అందరూ ఊర్లల్లో బ్రతికితే – నువ్వు మట్టిలో బ్రతుకుతావు,

జనం తమతమ కోసం బ్రతికితే – నువ్వు మా అందరికోసం బ్రతుకుతావు,

అందరూ రాయిని దైవంలా కొలిస్తే – నీవు మాత్రం మట్టిని దైవంలా కొలుస్తావు,

నువ్వు పండించే పంటను ప్రాణంలా భావిస్తావు,

నీ అమూల్యమైన చెమట చుక్కతో నేలను తడుపుతూ ఆ నేల నుండి సిరులను పండిస్తావు,

రోజుల తరబడి వాన చుక్కల కోసం పడిగాపు కాస్తావు,

ఎండనకా, వాననకా, కష్టసుఖాలను లెక్కచేయకుండా పంటను పండిస్తావు,

నిరంతరం కత్తులతో యుద్ధం చేస్తావు,

నీవు పండించిన పంటకు సరైన ధర వస్తదో, రాదో అని రోజూ భయపడతావు, బాధపడతావు రైతన్నా"

యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా నుంచి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఆర్మూరు వరకు రైతన్న మనుగడ లేనిదే మనం బ్రతకలేము. అధ్యక్షా మీకు, ఈ సభలో ఉన్న మనందరికీ, ఈ దేశ ప్రధాని మోదీగారికి కూడా అన్నం పెట్టేది ఆ రైతన్న.

సమైక్య రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఎట్లుండేది. రైతు ఎవరికీ కూడా సబార్డినేట్ కాదు, ఒక్క ప్రకృతికి తప్ప. అలాంటి రైతులతో కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఆటలాడుకున్నాయి. వ్యవసాయాన్ని ఒక జూదంలా మార్చాయి. ఒక్కరోజు అన్నం పెడితే అన్నదాతా సుఖీభవ అంటాము. అలాంటిది ప్రతినిత్యం అన్నం పెట్టే రైతులు బాగుండాలి అని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తున్నారు.

బిజెపి పార్టీకి రైతులంటే గిట్టదు. మనమేమో కాళేశ్వరం కట్టి– కారు గుర్తు ఉన్న టిఆర్ఎస్ పార్టీ రైతులను కార్లలో ఎక్కిస్తే, రైతులను కార్లతో తొక్కిస్తున్న పార్టీ కమలం పార్టీ అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కారు పార్టేమో కాళేశ్వరం కట్టి కార్లలో ఎక్కిస్తే, కమలం పార్టేమో కార్లను రైతులపై ఎక్కిస్తావున్నదని మరొక్కసారి తెలియజేస్తున్నాను. కాంగ్రెస్, బిజెపిలకు ఎలక్షన్లు వచ్చినపుడు మాత్రమే రైతులు గుర్తుకు వస్తారు. రైతులే రాజులంటారు, రైతులేనిదే రాజ్యం లేదంటారు. రైతే దేశానికి వెన్నెముక, రైతే దేశ ప్రగతికి మూలం అంటారు. జైకిసాన్ అంటారు. ఎలక్షన్లు అయిపోగానే నైకిసాన్ అంటారు. ఇదీ వారియొక్క ప్రత్యేకత. ఓట్లు వేయించుకుని నైకిసాన్ అంటారు.

రైతుకంట కన్నీరు దేశానికి అరిష్టం అంటారు. రైతు కడుపు కొట్టిన ఏ దేశం బాగుండదని గౌరవ ముఖ్యమంత్రిగారు ఉద్యమ సమయంలో చెప్పేవారు. కాంగ్రెస్, బిజెపిల

దిక్కుమాలిన పాలనలో రైతు బతుకు ఆగం అయిపోయింది. ఈ రెండు జాతీయ పార్టీల యొక్క పాపాలు రైతులకు శాపాలు అయ్యాయి అధ్యక్షా. రైతును పట్టిచ్చుకున్న పాపాన పోలేదు. జై కిసాన్‌ను జైలు పాలు చేశారు. కరెంటు చార్జీలను తగ్గించమంటే, కరెంటుకోసం ధర్నాలు చేస్తే బషీర్‌బాగ్‌లో కాల్చి చంపారు. ఆదుకోమని అడిగిన పాపానికి, ఆర్మూరు ఎర్రజొన్న రైతుల గురించి మా ప్రశాంత్‌రెడ్డిగారు, మేము మా నిజామాబాద్ జిల్లాలో రైతుల కోసం పోరాటం చేస్తే ఎర్రజొన్న రైతుల కడుపుల్లో బుల్లెట్లు దించిన ప్రభుత్వాలు ఆ ప్రభుత్వాలు. కల్తి పురుగుమందులతో కడుపు కొట్టారు, నకిలీ విత్తనాలతో నడ్డివిరిచారు. విత్తనాలు, ఎరువుల కోసం కిలోమీటర్ల కొద్దీ లైన్లు కట్టిచ్చారు, లాఠీలతో కొట్టిచ్చారు, రైతులను పోలీస్ స్టేషన్‌లో పెట్టిచ్చారు. కాంగ్రెస్, టిడిపి హయాంలో నీళ్ళు లేని బావులు, ఎండిపోయిన బోర్లు, పూడిపోయిన చెరువులు. కరెంటు లేని తీగలు. తమరికి మొత్తం తెలుసు అధ్యక్షా.

2.10 మ. మీరు కూడా ఒకరైతు కుటుంబం నుండి వచ్చినవారే కాబట్టి, గత ముప్పై, నలభై సంవత్సరాల కాలంలో పరిస్థితులు మీకు కూడా తెలుసు అధ్యక్షా. కాలిపోయిన మోటర్లు, ఆకలి చావులు, అంబలి కేంద్రాలు. అంజుమన్ బ్యాంకుల వాళ్లు అప్పుల వసూళ్ల కొరకు గ్రామాల్లో మా ఇళ్ల మీదకు వచ్చేవారు. నేను అప్పుడు పదో తరగతి చదువుకుంటున్నాను అధ్యక్షా. అంజుమన్ బ్యాంకు వాళ్లు మహేంద్ర జీపు వేసుకుని, నలుగురు పహిల్వాన్లను వెంటబెట్టుకుని వచ్చేవారు. రైతులకు ఇచ్చిన అప్పుల వసూళ్ల కొరకు ల్యాండ్ మార్ట్‌గేజ్ బ్యాంక్, అంటే ఎల్ఎండి అని ఒకటి ఉండేది. వాళ్లు అప్పుల వసూళ్ల కొరకు రైతులను సతాయించేవాళ్లు అధ్యక్షా. భట్టి విక్రమార్కగారికి కూడా పేలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల గురించి తెలుసు. ఆనాడు హద్దు,పద్దు లేని విద్యుత్తు కోతలు, ఎరువులు బరువై, కూలీలు కరువై, లేని కరెంటుకు బిల్లుల వాతలు, జనరేటర్ల మోతలు, ఎండిన పంటలు, చేతికొచ్చిన కొద్దిపాటి పంటలకు కూడా గిట్టుబాటు ధరలు లేక మంటల్లో పంటలు కాలబెట్టిన సంఘటనలు తమరు చూశారు అధ్యక్షా.

ఇంత ఘోరమైన పరిస్థితుల్లో ఈ రాష్ట్ర రైతాంగం గతంలో ఉండేది అధ్యక్షా. చివరికి రైతుల ఆత్మహత్యలు. చీకటి చట్టాలు తెచ్చి, రైతుల మెడకు ఉరి బిగించాలని చూశారు. రైతులు తిరగబడితే, చెంపలేసుకున్నారు. ఇది అన్యాయమని రోడ్డెక్కిన రైతులను కేంద్ర మంత్రులే కార్లతో తొక్కించి, రైతులు 15 నెలల కాలం పాటు ఢిల్లీలో ధర్నాలు, రాస్తారోకోలు చేశారు. ఆ పాపం కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోడీగారికి చుట్టుకుంటుంది. రైతులతో గోక్కున్నోడు ఎవరూ నిలబడలేదు అధ్యక్షా. ఈ రాష్ట్రంలో గూడా రైతులతో గోక్కున్న చంద్రబాబు నాయుడుగారు, అదే విధంగా ఎర్ర జొన్న రైతులతో గోక్కున్న కాంగ్రెస్ వాళ్లు కూడా ఖతం అయిపోయారు అధ్యక్షా. ఇప్పుడు కొత్తగా దేశంలో మోడీగారు రైతులతో గోక్కుంటున్నారు. రానున్న రోజుల్లో రైతులతో పెట్టుకున్న వాళ్లెవరూ ఉండరని ఈ సందర్భంగా నేను తెలియజేసుకుంటున్నాను.

వారి పరిపాలనలో రైతులు బాధపడుతూ ఉన్నారు. రైతులు కష్టాల్లో ఉన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడదు అని తెలుసుకోవలసిన అవసరం ఉంది. రైతులకు పంట పెట్టుబడి కావాలి, వారు అప్పులలో ఉన్నారు, కరెంటు బిల్లులు కట్టుకోలేకుండా ఉన్నారు, ఎరువులు కొనుక్కోలేకుండా ఉన్నారు, ట్రాక్టర్లలో డీజిల్ పోయించుకోలేని స్థితిలో ఉన్నారు ఆఖరికి కూలీలకు డబ్బులు ఇవ్వలేని పరిస్థితిలో ఈ రాష్ట్ర రైతాంగం ఉంది. సమైక్య రాష్ట్రంలో రైతులంతా బాధపడ్డారు. అన్నం పెట్టే రైతులకు సున్నం పెట్టిన ఈ రెండు ప్రభుత్వాలకు చరమగీతం పాడాలని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు రైతులకు ఎంత డబ్బు ఖర్చయినా సరే పెట్టుబడిగా నేనిస్తా, ఎన్ని వేల కోట్లయినా నేనిస్తా అని చెప్పి, రైతులకు రైతుబంధు పథకం ద్వారా అర్హులైన మూడు లక్షల మందికి రూ.50,164 కోట్ల రూపాయలు ఇచ్చినటువంటి మనసున్న మారాజు–దమ్మున్న ముఖ్యమంత్రి మా ముఖ్యమంత్రి, మన ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు. యాభైవేల కోట్లు అధ్యక్షా. మా సభ్యులు చప్పట్లు తక్కువగా కొడుతున్నారు అధ్యక్షా. మా ప్రతిపక్ష నాయకులు భట్టి విక్రమార్కగారికి, శ్రీధర్‌బాబుగారికి ఉన్నదే ఆరుగురు పాపం. ముగ్గురు బయటకు పోయారు. రైతులకు డైరెక్టుగా మనీ

ట్రాన్స్‌ఫర్ అయితుంటే కనబడడం లేదా అధ్యక్షా? ఆ పెట్టుబడి గురించి వారు హేళన చేస్తున్నారు అధ్యక్షా. యాభై వేల కోట్లతో రైతులు ఎరువులు కొనుక్కోలేరా అధ్యక్షా. ఆనాడు ట్రాక్టర్లలో డీజిలు పోసుకోలేని పరిస్థితి కదా అధ్యక్షా? నేడు అంజుమన్ బ్యాంకులు మూతపడలేదా అధ్యక్షా? నేడు రైతులు రుణాలకి ఎక్కడికీ పోవడం లేదు. ఎకరానికి ఐదువేలు, రెండు ఎకరాలుంటే పదివేలు, పది ఎకరాలుంటే యాభై వేలు పెట్టుబడి సాయం క్రింద ప్రభుత్వం నుండి వస్తున్నాయి. రైతు అంటే రాముడా, రహీమా, రాబర్టా అని చూడడం లేదు. అందరూ ఒకటే అని భావించి, అందరికి పెట్టుబడి సహాయం అందిస్తున్న ప్రభుత్వం మాది. రైతులకు కులం, మతం లేదు అధ్యక్షా. భట్టిగారికి, శ్రీధర్‌బాబుగారికి ఎన్ని ఎకరాలుంటే అన్ని ఐదువేల చొప్పున డబ్బులు ఇస్తుంటే, విమర్శలు చేస్తున్నారు. జెలసీగా ఫీలవుతున్నారు అధ్యక్షా. కళ్లలోంచి రక్తం కారుతోంది అధ్యక్షా. మేము ఏది ఎస్ అన్నా వాళ్లు నో అంటారు. దయచేసి వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. No కాదు శ్రీధర్‌బాబుగారూ, Know about the subject of Agriculture. Know about the C.M. KCR. నో కాదు, వారి గురించి తెలుసుకోండి. మేము ఏది ఎస్ అంటే వాళ్లు నో అంటారు. ఇంత గొప్ప పథకం ఇస్తుంటే వారు అంటారు- పెద్ద రైతులకు ఇస్తున్నారు, వందల ఎకరాలు, వేల ఎకరాలు ఉన్నవారికి ఇస్తున్నారు అని చెబుతున్నారు. వాళ్లకి చాలా డౌట్లున్నాయి అధ్యక్షా.

తమరి ద్వారా కాంగ్రెస్ నాయకులకు, బిజేపి నాయకులకు, బయట ఉండే టిడిపి నాయకులకు తెలియజేస్తున్నాను. ఎకరంలోపు భూమి కలిగి ఉన్న రైతులు 17 లక్షల 98 వేల 60 మంది ఉన్నారు. రెండు ఎకరాలలోపు భూమి కలిగి ఉన్నవారి సంఖ్య 14 లక్షల, 34 వేల, 187 మంది. మూడు ఎకరాలలోపు ఉన్న రైతుల సంఖ్య 23 లక్షల 40 వేలమంది ఉన్నారు. ఈ లెక్కన మనం యాభై వేల కోట్ల రూపాయలు ఇచ్చినాగాని, ప్రతిపక్ష నాయకుల కళ్లకు కనబడడం లేదు. వారి కళ్లలో కారం పోసుకుంటున్నారు అధ్యక్షా. నా ఆవేదన అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఐదు ఎకరాలలోపు ఉన్న వారి సంఖ్య 19 లక్షల, 99 వేల మంది ఉన్నారు. పది ఎకరాల లోపు ఉన్న వారి సంఖ్య 29 లక్షల అరవై నాలుగు వేల మంది ఉన్నారు. అధ్యక్షా, మీరు నాకు కొంత సమయం ఇవ్వాలి. వీరంతా నన్ను డిస్టర్బ్ చేస్తున్నారు సార్. మా మంత్రిగారు నాకు మొదలే చెప్పారు-జీవన్ నువ్వు చాలా విపులంగా, కూలంకషంగా చెప్పాలి. వారి యొక్క పర్మిషన్‌తోనే చెబుతున్నాను అధ్యక్షా. రైతుల కోసం మా ముఖ్యమంత్రిగారు చేసిన పనులను చూస్తుంటే నిజంగా ఆధునిక, అభినవ దేవుడు. ఈ దేశంలో ఎక్కడా లేని విధంగా, ఏ ప్రభుత్వమూ ఖర్చు చేయనంత ఎక్కువ డబ్బుని ఖర్చు చేస్తున్న మహానుభావుడు ఆయన. 28 రాష్ట్రాల్లో ఎక్కడా ఇన్ని డబ్బులివ్వలేదు అధ్యక్షా. రైతులంటే అన్నదాతలు. వారి కోసం ఇంత డబ్బు ఆయన ఖర్చుపెడుతున్నారు. చెబితే రామాయణమంత వింటే మహాభారతమంత. టైం సరిపోదు అధ్యక్షా. అర్థం చేసుకోండి.

15 ఎకరాలలోపు ఉన్న రైతుల సంఖ్య 8 లక్షల, 12 వేల మంది. అంతకంటే ఎక్కువ భూమి కలిగిఉన్న వారు కేవలం ఐదు శాతం మాత్రమే ఉన్నారు. కాంగ్రెసు నాయకులు దయచేసి నోట్ చేసుకోండి సార్. మా అధికారుల ద్వారా మీకు ఈ నివేదికలు కూడా పంపిస్తాము. ఇది అఫిషియల్ రిపోర్టు అని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. ఇంత పెట్టుబడి ఇస్తున్న రాష్ట్రం దేశ చరిత్రలో ఎక్కడా లేదు. నేను బీజేపి, కాంగ్రెసు నాయకులకు ఛాలెంజి విసురుతున్నాను తమరి సాక్షిగా. ఎందుకంటే బయట చెబితే లెక్క ఉండడం లేదు. అసెంబ్లీలో చెబితే ఆన్ రికార్డులో ఉంటుంది. బిజేపి, కాంగ్రెసు నాయకులకు దమ్ముంటే యాభై వేల కోట్లు ఒక్క స్కీముకు, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో ఉన్న రైతులకుగాని, యునైటెడ్ స్ట్రీట్స్ ఆఫ్ ఆర్మూర్‌లో ఉన్న రైతులకుగాని ఏ ఒక్క దమ్మున్న మొనగాడు ఇచ్చిన సందర్భాలుంటే చూపించమని అడుగుతున్నాను. లేకపోతే వెంటనే చప్పట్లు కొట్టాల్సిందిగా కాంగ్రెస్, బిజేపి నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలా ఎంతో డబ్బు ప్రజల కొరకు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం ఇది. కేవలం నేను ఒక్క పథకం గురించే చెప్పాను ఇంతవరకు. 63 లక్షల మంది రైతులంటే రెండున్నర కోట్లమంది ప్రజలు అధ్యక్షా. ఇది ఎంత ఆశ్చర్యము. ఇది జరిగే విషయమా? ఇది ఆచరణలో సాధ్యం కానే కాదు అన్నారు. మా ముఖ్యమంత్రిగారు ఏ స్కీం చేపట్టినా అలాగే కామెంట్ చేస్తారు. తెలంగాణ తెస్తానంటే, ఆయన వల్ల అవుతుందా,

అది సాధ్యమేనా, కానే కాదు అన్నారు. రైతుబంధు ప్రకటిస్తే ఆయన ఇవ్వగలుగుతాడా, అది సాధ్యమయితదా, యాభై వేల కోట్లు ఎక్కడనుండి తీసుకువస్తాడు అన్నారు. దళితబంధు ఇస్తామంటే నమ్మలేదు. అందుకొరకు ఈ బడ్జెట్‌లో రూ.17 వేల కోట్లు కేటాయించడం జరిగింది.

కాంగ్రెస్, బిజేపి నాయకులకు నేను తెలియజేస్తున్నాను. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే కేసీఆర్ యొక్క ప్రత్యేకత. The impossible word says. Yes, it is possible అని మా ముఖ్యమంత్రిగారు చాలాసార్లు చెబుతుంటారు. కొత్త చరిత్ర రాయడం ఆయనకు తెలుసు. అసలు కేసీఆర్ అంటేనే ఒక చరిత్ర. కేసీఆర్ అంటే ఒక హిస్ట్రీ. కేసీఆర్ అంటే కాల్వలు, చెరువులు, రిజర్వాయర్లు. కేసీఆర్ అంటేనే కొలువులు, చదువులు, రూపాయలు. మా ట్యాగ్‌లైనోని నీళ్లు, నిధులు, నియామకాలు.. అందులో మొట్టమొదటిది నీళ్ల గురించే చెప్పారు. ఆ నీళ్ల గురించే కదా కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది. అధ్యక్షా, ఆరేళ్లపుతుంది మేము బోరు బండిని చూసి. అంతకుముందు మా బాల్కొండ, నిజామాబాద్ జిల్లాలో ఏ గల్లీలో చూసినాగాని కర్నాటక నుంచి, మహారాష్ట్ర నుండి బోరు బండ్లు వచ్చేవి. అట్లాంటిది గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు 87 వేల కోట్ల రూపాయలతో ప్రతి ఎకరానికి నీళ్లు ఇస్తూ, ప్రతి రైతు కంట్లో సంతోషం చూడాలని చెప్పి బృహత్తరమైన కాళేశ్వరం ప్రాజెక్టుని కట్టించారు అధ్యక్షా.

2.20 మ. కాంగ్రెస్ బిజేపీ పార్టీ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. శ్రీధర్‌బాబుగారు సభలో ఉన్నారు కాబట్టి వారికి కూడా చెబుతున్నాను. గూగుల్ కొట్టండి world largest, biggest lift irrigation scheme ప్రపంచంలో ఏదైనా ఉందంటే అది కాళేశ్వరం ప్రాజెక్టు అని తెలియజేస్తున్నాను. తమరు, సభ్యులందరితోపాటు, కాంగ్రెస్, బిజేపీ నాయకులు ఇండ్లలో కూర్చొని గూగుల్ కొట్టి చూసుకోవచ్చు. ఇది మేము చెప్పే కట్టుకథ కాదు. ఇవి నమ్మలేని నిజాలని కాంగ్రెస్ సభ్యులకి తెలియజేస్తున్నాను. పురాణాల్లో నీరు పల్లమెరుగు నిజం దేవుడెరుగు అని చెప్పారు. కానీ చరిత్రను తిరగరాసిన వ్యక్తి మా దమ్మున్న ముఖ్యమంత్రి, మనసున్న మహారాజు మా కేసీఆర్‌గారని తెలియజేస్తున్నాను. వారు ఏమి చెప్పారంటే నీళ్లు ఎదురు కూడా వచ్చును, నిజం కేసీఆర్‌కు తెలుసునని చెప్పారు. నీరు పల్లమెరుగు నిజం దేవుడెరుగు అనేది పాత సామెత అయితే కొత్తగా నీళ్లు ఎదురు కూడా వచ్చును నిజం కేసీఆర్‌కు తెలుసునని మార్పు చేసి ఎస్ఆర్ఎస్పి నుంచి రివర్స్ పంపింగ్ ద్వారా మాకు కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అత్యంత ఎత్తయిన ప్రదేశానికి నీళ్లు ఎక్కించడం జరుగుతున్నది. గతంలో సమైక్య రాష్ట్రంలో 20లక్షల ఎకరాలు నీళ్లు ఇస్తే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 85.45 లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చే విధంగా ప్రయత్నం చేసి యావత్ తెలంగాణలో, దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఈ దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రాన్ని చేసిన గొప్ప వ్యక్తి మా దమ్మున్న లీడర్, మా మనసున్న మహారాజు, మా రైతులకే రాజు, రాజులకే అధిపతి ముఖ్యమంత్రి కేసీఆర్‌గారని తెలియజేస్తున్నాను. ఇది ఇంకా అంతం కాలేదు ఇది ఆరంభం మాత్రమే, రెండు పథకాల గురించి మాత్రమే చెప్పాను. మొత్తం 87పథకాలు ఉన్నందున 50శాతం డిస్కౌంట్ పోయి కనీసం 50శాతం పథకాల గురించి అయినా మాట్లాడనివ్వండి. శ్రీధర్‌బాబుగారు ఇంట్రస్ట్‌గా వింటున్నారు. తమరు మాత్రం బెల్ కొడుతున్నారు.

దేశానికి వెన్నెముక రైతులు. ఆ రైతులకే వెన్నెముక మన ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు. గతంలో రైతుల కోసం విద్యుత్తు కావాలని మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అడిగినప్పుడు, అప్పుడు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి రైతుల కోసం విద్యుత్తు కావాలని అడిగితే బషీర్‌బాగ్‌లో కాల్పులు జరిపి బుల్లెట్లు దించారు. తమరికి ఈ విషయం బాగా తెలుసు. ఆ ముఖ్యమంత్రి చంద్రబాబుగారు. మరొక ముఖ్యమంత్రిగారు ఇదే శాసనసభలో సమైక్యరాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం వస్తే కరెంటు రాదు, మీకు చేతకాదు, ఉన్న సమస్యలు ఎక్కువవుతాయి, మీరు అంధకారంలో ఉంటారు, రైతులకు పంటలు పండవు, బోర్లు ఆగిపోతాయని చెప్పారు. ఆయన ఎవరోకాదు ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌గారు. ఈ విషయం కూడా తమరికి తెలుసు. నేను ఎమ్మెల్యే అయిన తర్వాత మూడవసారి జానారెడ్డిగారు కూడా ఇదే విధంగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగారు అయ్యా రాష్ట్రంలో 7700మెగావాట్లు

విద్యుత్తు మాత్రమే ఉంది. 16000మోగావాట్లకు ఆ విద్యుత్తును పెంచి రాష్ట్రంలో ఉన్న రైతులందరికి ఉచిత విద్యుత్తును ఇస్తానని మా ముఖ్యమంత్రిగారు, మా రైతుల పాలిట దేవుడు, మా అభినవ దేవుడైన కేసీఆర్‌గారు అధికారపక్షంలో ఉండి చెబితే ప్రతిపక్షంలో ఉన్న పెద్దలు జానారెడ్డిగారు ఏమన్నారంటే, చంద్రశేఖరరావుగారూ.. ఒకవేళ మీరు విద్యుత్తును 24 గంటలు అందిస్తే నేను అసెంబ్లీలో ఉండనని చెప్పారు. వారు కూడా ఉండకుండానే వెళ్లిపోయారు. వారు సభలో లేరు కాబట్టి వారి పేరు తీసుకోకూడదు. ఈ బాధలన్నీ చెప్పాలంటే వారి పేరు తీసుకోక తప్పదు. ఈ విధంగా విద్యుత్తు విషయంలో ఇంత ఘోరంగా మాట్లాడారు. దేశంలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోడీగారు నేను కరెంటు బావులకు మోటార్లు పెడతాను, మీకు మీటర్లు ఫిక్స్ చేస్తాను, మీ అంతు చూస్తానని రాష్ట్ర ప్రభుత్వాన్ని బెదిరిస్తారు. మొన్నటి సభలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక్కటే చెప్పారు. నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ఈ రాష్ట్రంలో మోటర్లకు మీటర్లు పెట్టము, 24గంటల విద్యుత్తును ఉచితంగా సరఫరా చేస్తాము, అది ఎన్ని వేల కోట్లు అయినా సరే ఇస్తాము, రూ.41400కోట్లతో ఇప్పటికే ఉచిత విద్యుత్తును అందిస్తున్నాము, ఇంకా కూడా ఇస్తామని చెప్పిన నాయకుడు, మొండి లీడర్ మా నాయకుడు కేసీఆర్‌గారని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు మొండిపట్టు పడతారు, వారు ఏదైనా ఇస్తానంటే ఆకాశం క్రింద మీద అయినా సరే ఇచ్చి తీరుతాడు. వారు అన్న మాట కచ్చితంగా నెరవేరుతుంది. తెలంగాణ ట్యాగ్‌లైన్ అయిన నీళ్లు, నిధులు, నియామకాలు ఇప్పటికే ఇవ్వడం జరిగింది. ఆ విషయం మీఅందరికి తెలుసు.

ప్యానెల్ ఛైర్మన్ (శ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి) :- జీవన్‌రెడ్డిగారూ, త్వరగా పూర్తి చేయండి. ఇప్పటికే ఐదు నిమిషాల సమయం ఎక్కువగా ఇచ్చాను.

శ్రీ ఎ.జీవన్‌రెడ్డి :- అధ్యక్షా, మరో పదమూడు నిమిషాల ఇరవై సెకన్లు మాట్లాడుతాను. విద్యుత్తు విషయంలో 7770మెగావాట్లు విద్యుత్తును16670మెగావాట్లకు పెంచి రాష్ట్రంలో ఎంత మంది రైతులు ఉన్నా, ఎన్ని ఎకరాలు పారుకంలో ఉన్నా వారందరికి ఉచితంగా నాణ్యమైన విద్యుత్తును ఇస్తాను, పేలిపోని ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ఇస్తానని మా ముఖ్యమంత్రి చెప్పారు. 28 రాష్ట్రాలలోని 18 రాష్ట్రాలలో బిజేపీ పాలిత రాష్ట్రాలలో మీరు ఈ విధంగా ఇవ్వగలుగుతారా? మా టిఆర్ఎస్‌పార్టీ మేనిఫెస్టోను ఫాలో అయి ఉత్తరప్రదేశ్‌లో ఉచిత విద్యుత్తును ఇస్తామని ఎన్నికలకు వెళ్లిన ప్రభుత్వాలు బిజేపీ ప్రభుత్వాలని తెలియజేస్తున్నాను. అన్నింటిలో మన రాష్ట్రాన్ని కాపీ అండ్ పేస్ట్ చేస్తున్నారు. మన రాష్ట్రంలో రైతు బంధును ఇస్తుంటే రైతు బంధు పథకాన్ని కాపీ అండ్ పేస్ట్ చేస్తున్నారు. మా రాష్ట్ర ఐఏఏస్‌ల పథకం గురించి రాసి మా ముఖ్యమంత్రిగారు నిర్మాణం చేసినప్పుడు దానిని ఇతర రాష్ట్రాల వాళ్లు కాపీ అండ్ పేస్ట్ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం చిన్న రాష్ట్రం 24గంటల విద్యుత్తును ఏ విధంగా ఇవ్వగలుగుతున్నదనే ఆశ్చర్యానికి లోనవుతున్నారు. ప్రధానమంత్రి మోడీగారికి కూడా మళ్లీ మా ముఖ్యమంత్రిగారు చెప్పారు. కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు అవసరమైతే చావడానికి అయినా సిద్ధమే కానీ రైతుల మోటర్లకు మీటర్లు పెట్టనివ్వమని చెప్పారు. దాని గురించి మా మంత్రివర్యులు పెద్దలు నిరంజన్‌రెడ్డిగారు బ్రహ్మాండంగా చెబుతారు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ఒకటే చెప్పారు. నా రాష్ట్రం నాకు ముఖ్యం. నాకు ప్రాణం. ఇక్కడ నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు మోటర్లకు మీటర్లు పెట్టేదేలేదని చెప్పిన ఏకైక దమ్మున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌గారని తెలియజేస్తున్నాను.

2014వ సంవత్సరంలో తలసరి విద్యుత్తు వినియోగం 1110యూనిట్లు ఉంటే, 2021లో 2012యూనిట్ల విద్యుత్తు తలసరి వినియోగం ఉన్నది. అంటే సుమారు రెండింతలు అయింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇంత గొప్పగా విద్యుత్తు మీద పెద్దమొత్తంలో నిధులు ఏ రాష్ట్రంలో పెట్టలేదు. రూ.41,670కోట్లు తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్తు వినియోగానికి ఖర్చు పెట్టడం జరిగింది. ప్రతిపక్షాలు అధికారపక్షంలో ఉన్నప్పుడు కూడా విద్యుత్తును ఇచ్చారు. భట్టివిక్రమార్కగారు అధికారపార్టీలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌గారు ఉన్నప్పుడు 9గంటలు విద్యుత్తు ఇస్తామని చెప్పి ఆరుగంటలు ఇచ్చి బంద్ చేసేవారు. వారి

కాలంలో నేను పదవతరగతి చదువుతుండే వాడిని, ఊళ్లో గాంధీవిగ్రహం వద్దకు కావలి పోతుండేవాడిని. అప్పుడు కరెంటు ఎప్పుడు పోయేదో, ఎప్పుడు వస్తుందో అనేది ఎవరికి తెలియకపోయేది. అలాంటి విద్యుత్తును వాళ్లు ఇచ్చారు. అలాంటి విద్యుత్తు గురించి రాత్రి పూట మైకుల్లో పలికేవారు. సభ్యులందరి ఊర్లల్లో కూడా పలికే ఉంటారు. రెండు ఫేజ్‌ల కరెంటు పోయింది, మూడు ఫేజ్‌ల కరెంటు వచ్చిందని మైకుల్లో చెప్పేవారు. మైకుల లేని చోట్ల కరెంటు లేకపోతే దండోరా ద్వారా రెండు ఫేజ్‌ల కరెంటు పోయింది, మూడు ఫేజ్‌ల కరెంటు వచ్చిందని చాటింపు వేసేవారు. ఆ విధంగా గతంలో కరెంటు ఎప్పుడొస్తుందో, ఎప్పుడుపోతుందో ఎవ్వరికి తెలిసేదికాదు. చీకట్లో పొలాలకు పోతుంటే పోతూపోతూ ఒడ్డు మీద పాము కుడుతుందో, తేలు కుడుతుందో తెలియదు. పొలానికి వెళ్లిన మనిషి వాపస్ వస్తాడో రాడో ఎవ్వరికి తెలియదు. వెళ్లేటప్పుడు లారీ గుద్దుతుందో, టిప్పర్ గుద్దుతుందో ఎవరికి తెలియదు. గతంలో ఆ విధంగా ఉన్న విద్యుత్తును తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రైతులు వద్దనేంతవరకు 24గంటలు ఉచితంగా రూ. 41,670 కోట్లుతో ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రిగారు కేసీఆర్‌గారని తెలియజేస్తున్నాను. ఇది వాస్తవం కాదా. గతంలో వాళ్లు ఏ రకంగా డప్పులతో, మైకులతో పలికింది వాస్తవం కాదా. అందుకు నేను, మాసభ్యులే సజీవ సాక్ష్యం. వేరేవాళ్లు ఎవ్వరూ అవసరం లేదు. ఇప్పుడు ఇంట్లో ఉండి కంప్యూటర్ల ద్వారా స్విచ్ ఆన్ చేసి రైతులు పంటలు పండించుకుంటున్నారు. ఆన్‌లైన్‌లో సెల్‌ఫోన్ ద్వారా మోటర్లు ఆన్,ఆఫ్ చేస్తున్నారు.

మిషన్ కాకతీయ ద్వారా విచిత్రంగా భూమిలో నీళ్లు బోర్లు లేకుండా భూమిపైకి వస్తున్నాయి. ఇది ఎంత మహత్యం అంటే పాలకులు మంచోళ్లు అయితే పంటలు మంచిగా పండుతాయి. ప్రకృతి మంచిగా ఉంటుంది. వర్షాలు మంచిగా పడుతాయి. చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వర్షాలు పడలేదు. కిరణ్‌కుమార్‌రెడ్డిగారు, రోశయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో వర్షాలు లేవు. మా ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన తర్వాత నేను జనవరి 14వతారీఖునాడు ఆర్మూర్‌లో ఉన్నప్పుడు సంక్రాంతి పండుగ రోజు ఫుల్‌గా వర్షం పడింది. అంటే పాలకులు మంచోళ్లు, దేవుళ్లు అయితే ప్రకృతి వరిస్తుంది, కాలం మంచిగా అయ్యి పంటలు బాగా పండుతాయి. పంటలు బాగా పండినందుకు బిజేపీ వాళ్లు పారిపాయ్యారు. 50వేల కోట్ల పెట్టుబడిని ఇచ్చాము, రూ.41,670కోట్లతో విద్యుత్తును ఇచ్చాము. రూ.80వేల పైచిలుకు కోట్లతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 8వేల కొనుగోలు కేంద్రాలలో మా మంత్రులంతా ఎక్కడికక్కడ వ్యవసాయశాఖ మంత్రి ఆదేశాల మేరకు ప్రతి జిల్లాలో ఎక్కడికక్కడ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. 2010-11సంవత్సరంలో సమైక్య రాష్ట్రంలో పదేళ్లల్లో రూ.996కోట్లు పెట్టి వడ్లు కొన్నారు.

2.30 ప.మ. ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 2014-15లో రూ.3,382కోట్లు, 2015-16లో రూ.3,391కోట్లు, 2016-17లో రూ.8,089కోట్లు, 2017-18లో రూ.8,535కోట్లు, 2018-19లో రూ.13,630కోట్లు, 2019-20లో రూ.20,884కోట్లు, 2020-21లో 25,000కోట్లు, ఆ విధంగా దాదాపు ఒక లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి రైతుల దగ్గర వడ్లు సేకరించిన దమ్మున్న ముఖ్యమంత్రి రైతుల పాలిట దేవుడు మా కేసీఆర్ సార్. అంతకుముందు ఒక గవర్నర్ గారు చెప్పారు. మీ కేసీఆర్ ..కారణజన్ములయ్యా, ఆయన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కాదు, కాళేశ్వరం చంద్రశేఖర్ రావు గారు అని చెప్పారు. గవర్నర్ అంటే మా మనిషి కాడు కదా సార్. గవర్నర్లు కూడా మా గురించి చెప్పారు. దీంట్లో కూడా మా పైసలు ఇచ్చాం, కేంద్రానివే కొనుగోలు కేంద్రాలు అన్ని తప్పుడు ప్రచారాలు, గోబెల్స్, వాట్సాప్ యూనివర్సిటీ ప్రచారం చేస్తుంటారు. బిజెపి వాళ్లు డబ్బాల్లో రాళ్లేసి డబ డబ డబా అని ఒర్లడం చేస్తుంటారు. ఈరోజు టింగ్ టింగ్ టింగ్‌మని రైతుబంధు రూపంలో రైతుల ఖాతాలలో జమ అయిన రూ.50,000 కోట్లు కూడా మావే అని కొన్ని వాట్సాప్ యూనివర్సిటీల్లో చెబుతున్నారు. అందుకోసమే మా ముఖ్యమంత్రి బాధతో, ఆవేదనతో ఆ మాట అన్నారు. 'అన్నమో రామచంద్ర' అనే దగ్గరి నుంచి ఈ దేశానికి అన్నం పెట్టి, ఈ దేశాన్ని సాదే నాలుగు రాష్ట్రాల్లో ఒక రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రానికి సంపదను తెచ్చి పెట్టడం జరిగింది. అందుకు కర్త, కర్మ, క్రియ, స్క్రీన్‌ప్లే,

డైరెక్షన్, సూపర్ హీరో, సూపర్ స్టార్ మా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కాదా అధ్యక్షా. హాలీవుడ్‌లో గాని, బాలీవుడ్‌లో గాని, టాలీవుడ్‌లో గాని కొంత మంది హీరోలు ఉంటారు. కాని తెలంగాణలో ఒకే ఒక్క హీరో మా కేసీఆర్ గారు. ఇక్కడ అభివృద్ధి సాధిస్తున్నంతగా దేశంలో ఎక్కడా లేదు.

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ప్రకారం గతంలో ఈ రాష్ట్రంలో 17000 పైచిలుకు రైతుల ఆత్మహత్యలు జరిగితే, ఈనాడు 383కి పడిపోయింది. అయినాగాని ఈ 383 ఆత్మహత్యలు ఉండకూడదు, వారి కుటుంబాలు రోడ్డు మీదికి రావద్దు, వాళ్ల పిల్లలు బాగుండాలి, వారి పిల్లలకు చదువుండాలి, వారు సుఖ సంతోషాలతో ఉండాలి, అటువంటి ఇబ్బంది జరిగే సందర్భాల్లో మేము మీకు తోడుగా ఉంటామని రైతు బీమా క్రింద రూ.3,571కోట్ల ప్రీమియం చెల్లించి 71,433 రైతులకు రైతు బీమా 48 గంటల నుంచి 5 రోజుల్లో ఇచ్చిన దమ్మున్న ముఖ్యమంత్రి మా ముఖ్యమంత్రి. కాంగ్రెస్ హయాంలో గతంలో కూడా రైతులు చనిపోయినప్పుడు వారి ఇంటికి వెళ్లి పది వేలో, ఇరవై వేలో ఇస్తూ పేపర్లో ఫొటోలు వేసుకుని వచ్చేది. అట్లాంటిది ఈరోజు 71,433 రైతులను ఆదుకొని రూ.3,571కోట్లు ఇచ్చిన గొప్ప ముఖ్యమంత్రి, మా లీడర్ కేసీఆర్ గారు.

రైతులు రుణ విముక్తులు కావాలి, రుణాల నుంచి మేల్కొవాలి, రైతులకు రుణాలు ఉండకూడదు, రైతు సుఖ సంతోషాలతో బాగుండాలి, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడదు అని, ఆ రైతులకు రూ.16,124 కోట్ల రుణ మాఫీ చేసిన మా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. సుమారు 35 లక్షల మంది రైతులకు రుణ మాఫీ చేయడం జరిగింది. ఈ దేశ చరిత్రలో ఎక్కడా లేని రిజర్వేషన్లు మార్కెట్ కమిటీలలో కూడా రిజర్వేషన్లు ఇవ్వడం జరిగింది. అలాగే రైతులందరూ ఒక దగ్గర కూర్చోవాలి, ఐక్యంగా ఉండాలి, వారిలో తేడాలు ఉండొద్దు, రైతులంతా బాగుండాలని రూ.572కోట్లు పెట్టి 2,601 రైతు వేదికల నిర్మాణం చేయడం జరిగింది. మా వ్యవసాయ శాఖ మంత్రి ఎస్. నిరంజన్‌రెడ్డి గారు ఒక నిజమైన రైతుగా, ఒక లక్ష్మీ పుత్రుడుగా దగ్గర ఉండి రైతు వేదికల నిర్మాణం చేస్తున్నారు. అదేవిధంగా రాష్ట్ర జిఎస్‌డిపిలో వ్యవసాయ రంగం నుంచి వచ్చేది 20 శాతం. ఏ విధంగా ఈ డబ్బులొస్తున్నాయి, గౌరవ ముఖ్యమంత్రి గారు ఏ విధంగా పని చేస్తున్నారు అని దేశమంతా ఇటు వైపే చూస్తోంది. ప్రపంచంలోని రైతాంగం కూడా అమెరికా లాంటి దేశంలో రైతులకు ఇవ్వలేని డబ్బులు ఈ దేశంలో ఏకకాలంలో ఇన్ని డబ్బులు ఎట్లా ఇస్తున్నారని చూస్తున్నారు. మిషన్ కాకతీయ ద్వారా రూ.25,000కోట్లు పెట్టి చెరువుల్లో పూడిక తీస్తే రెండు రకాలుగా లాభం జరిగింది. ముఖ్యమంత్రి గారు చెబుతుండేది. మా చిన్నప్పుడు పెళ్లిళ్లకు పిల్లను చూడబోతే మా ఊర్లోని చెరువులో నీళ్లు ఉన్నాయా, లేదా చూసేది. ఊర్లోని చెరువులో నీళ్లు ఉంటేనే రైతులు మంచిగా ఉంటారు, కొద్దిగా ధనవంతులుంటారు, పంటలు పండుతాయి, ఆ ఊరికి పిల్లనిస్తే, ఆ పిల్ల సుఖ సంతోషాలతో భర్తతో సంసారం చేస్తుందని చూసేది. అట్లాంటి చెరువులు కాకతీయుల కాలంలో రాణి రుద్రమదేవి కాలంలో రైతుల రాజ్యంగా వర్ణించారు. మేము చెబుతున్నాం అధ్యక్షా. ఇవ్వాళ రైతుల రాజ్యం, రైతుల స్వర్ణయుగం అది కేవలం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పాలన ఆరంభమైన తర్వాతనే జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

కాకతీయుల స్వర్ణయుగం, గుప్తుల స్వర్ణయుగమని హిస్టరీలో విన్నాను. ఇప్పుడు కేసీఆర్ స్వర్ణయుగం చూస్తున్నాం. రైతుల పాలిట తెలంగాణ రాష్ట్రం ఇవ్వాళ తెలంగాణ స్వర్ణయుగంగా మారింది. అధ్యక్షా, ఈరోజు పుస్తకాలలో ఏవిధంగానైతే బిఫోర్ క్రైస్ట్, ఆఫ్టర్ క్రైస్ట్ అని చెబుతామో, ఆ విధంగానే తెలంగాణ రాష్ట్రంలో బిఫోర్ కేసీఆర్, ఆఫ్టర్ కేసీఆర్ అని పుస్తకాల్లో పెట్టాలని నేను డిమాండు చేస్తున్నాను. 130 సంవత్సరాల ఇండస్ట్రీ కాంగ్రెస్ ఇండస్ట్రీ. కాంగ్రెస్ వాళ్ల చరిత్ర, మా చరిత్ర చూడండి. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు అవుతుంది. ఈ 8 సంవత్సరాలు ఒక 80 సంవత్సరాల చరిత్రగా ఒక అల్లావుద్దీన్ అద్భుతదీపం లాగా జరిగిపోయినట్లుగా ఉంది. ఇది నమ్మే వాళ్లకు నమ్మశక్యంగా లేదు. ఆన్ రికార్డ్ ఎందుకు మాట్లాడుతున్నానంటే అసెంబ్లీలో మాట్లాడితేనే అది నిజమవుతుంది కాబట్టి ఉన్నది ఉన్నట్లుగా చెబుతున్నాను.

అప్పుడు నేను ఎమ్మెల్యే కాలేదు. 2009 సంవత్సరంలో ఎర్రజొన్న రైతులు మద్దతు ధర లేక ఆగమైపోయి రోడ్ల మీద ధర్నాలు చేస్తే 9 రోజులు వారికి మద్దతుగా నేను ధర్నా చేయడం జరిగింది. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎర్రజొన్న రైతులకు డబ్బులు ఇస్తామని చెప్పడం జరిగింది. వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి గారు మొదటి పర్యటనగా దేశంలో ఆదర్శ గ్రామమైన అంకాపూర్‌కి వచ్చి రూ.13 కోట్లు ఇవ్వడం జరిగింది. ఆనాడు ఎర్రజొన్న రైతుల మీద కాల్పులు జరిపారు. ఆర్మూర్‌లో రైతులతో గోక్కున్న చంద్రబాబు గారు లేరు, కాంగ్రెస్ వాళ్లు కూడా లేరు, ఖతమైపోయారు. హిస్టరీ అధ్యక్షా, అక్కడి నుండి నేను రెండవ సారి గెలిచి వచ్చాను. మన ముఖ్యమంత్రి గారు అడిగింది ఇస్తారు, అడగనిది ఇస్తారు. మ్యానిఫెస్టోలో ఉన్నవి ఇస్తారు, మ్యానిఫెస్టోలో లేకున్నా దళితబంధు ఇస్తారు. కాని ఈ రాష్ట్రంలో కొంత మంది దుర్మార్గులున్నారు. మా నిజామాబాద్ జిల్లా ఎంపి అరవింద్ బాండ్ పేపర్ రాసి ఇచ్చాడు. (ఒక పేపర్‌ను సభలో చూపించారు) నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎన్నికల్లో నన్ను గెలిపించిన తర్వాత 5 రోజులకే పసుపు బోర్డు తీసుకువస్తాను, ఒకవేళ తీసుకురాని యెడల నా పదవికి రాజీనామా చేసి రైతు ప్రజా ఉద్యమంలో పాల్గొంటాను ఇట్లు ధర్మపురి అరవింద్, నిజామాబాద్ ఎంపి. బాండ్ పేపర్ అంటే ఒక నిబద్ధత, ఒక రియాల్టీ, డబ్బులు అధ్యక్షా. తెలంగాణలో ఒక బాండ్ పేపర్ అంటే క్యాష్ ఇన్ హ్యాండ్ ఉన్నట్లు ఫీలవుతారు. అటువంటిది బాండ్ పేపర్ మీద రాసి ఇచ్చి, మాట తప్పిన దౌర్భాగ్యపు ఎంపి. Fake, false and fraud ఎంపిలు ఇక్కడ ఉన్నారు. మాకు ఎంత బాధ కలుగుతుందంటే, అసలు ఈ మాటలు అనకూడదు అధ్యక్షా. ఆన్ రికార్డ్‌లో ఉండాలని నాకు తెలిసి కూడా అంటున్నాను. తప్పడం లేదు. అలాగే గౌరవ సభ్యులు శ్రీనివాస్ యాదవ్ గారు లక్ష లేదా లక్ష పది వేల రూపాయలతో అర్హత కలిగిన ప్రతి యాదవ కుటుంబానికి 20 గొర్రెలు ఇవ్వడం జరిగింది. ఈ బడ్జెట్‌లో దానికోసం రూ.1000కోట్లు ప్రతిపాదించడం జరిగింది.

2.40 మ. తెలంగాణ రాష్ట్రంలో ముందుగా గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా యూనిట్‌కి లక్షా ఇరవైఐదు వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. అవి సరిపోవడం లేదంటే లక్షా డెబ్భై ఐదువేల రూపాయలకు పెంచడం జరిగింది. ఒక వ్యక్తికి ఇరవై గొర్రెలు, ఒక పొట్టేలు ఇస్తున్నాము. ఉద్యమ సమయంలో మా ప్రశాంత్ అన్న మేము కామారెడ్డి నుంచి ఆర్మూరు వరకు వెళుతుంటే ఎక్కడ చూసినా ధర్నాలు, రాస్తారోకోలు జరుగుతుండేవి. కానీ ఇప్పుడు ఎక్కడ చూసినా మా గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన గొర్రెలే కనబడుతున్నాయి. సాయంత్రం బయటకు వెళితే అరగంట ఆలస్యం అవుతోంది. ఎందుకు ఆలస్యంగా వస్తున్నారని మా మంత్రులను అడిగితే, ఏ ఊరికి వెళ్లినా గొర్రెలు అడ్డువస్తున్నాయి అని చెబుతున్నారు. ఒక గొర్రెకు మూడు పిల్లల చొప్పున సంతానం కలిగితే మొత్తం ఆరు లక్షల గొర్రెలు అవుతాయి. కాబట్టి మా నియోజకవర్గానికి అంత మొత్తంలో గొర్రెలు పంపిణీ చేసిన మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా మిషన్ కాకతీయ పథకంతో చెరువులను పునరుద్ధరించుకున్నాము. మా ఇంటికి వచ్చే కార్యకర్తలు చేపలు, రొయ్యలు తీసుకుని వస్తున్నారు. విపరీతమైన చేపలు, వాటి ద్వారా తెలంగాణ రాష్ట్రంలో పింక్ విప్లవం, పింక్ అంటే కారు పార్టీ కాదు. గతంలో మాంసం దిగుమతులు చేసుకునేది. అలాంటిది ఈరోజు గొర్రెల పెంపకం ద్వారా మాంసాన్ని ఎగుమతి చేసి పింక్ విప్లవం వచ్చింది. పంజాబ్‌లో హరిత విప్లవం అంటే మేము పుస్తకాలలో చదువుకున్నాము. తెలంగాణ రాష్ట్రంలో ఒక పింక్ విప్లవమే కాదు, ఒక క్షీర విప్లవం, ఒక వైట్ విప్లవం, ఒక నీలి విప్లవం, హరిత విప్లవం. ఎక్కడ చూసిన కూరగాయలు తక్కువ చేపలు ఎక్కువ. చేపలు పౌష్టికాహారం. ఎల్లో విప్లవం ఉన్నదని మా మిత్రులు సుమన్‌గారు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్లవాలలో ఒక చరిత్ర సృష్టించింది. ఇది మాములు విషయం కాదు. దీనితోపాటు సంక్రాంతి సమయంలో కూడా వర్షాలు కురుస్తున్నాయి. ఎండాకాలంలో కూడా వర్షాలు, మా ఊరిలో గుండ్ల చెరువు ఉంటుంది, దానికి ట్యాంక్‌బండ్ ఇచ్చారు. ఆ చెరువు ఎనిమిది సంవత్సరాల నుంచి ఎప్పుడు చూసిన ఒక్క ఇంచు నీళ్లు కిందకి తగ్గడంలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రత్యేక దృష్టివల్ల వారి యొక్క ప్రత్యేకమైన పూజల వల్ల, వారి దయవల్ల, వారే స్వయంగా రైతు బిడ్డగా

ఉండడం వల్ల, వారి యొక్క చండీయాగాల వల్ల ఇతర అన్ని కారణాల వల్ల తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడూ వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయి.

అటువైపు కూర్చున్న వారిది (కాంగ్రెస్ పార్టీ) ఎండాకాలం, ఎండుడు కాలం. మా కాలం పండుడే పండుడు. రెండు కోట్ల పన్నెండు లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించి భారతదేశానికి అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం మారింది. దానికి కర్త, కర్మ, క్రియ మా గౌరవ ముఖ్యమంత్రిగారు. మా గౌరవ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి గారు బాగా పనిచేస్తున్నారు. అదే విధంగా ఈ బడ్జెట్‌లో 24వేల పైచిలుకు కోట్ల రూపాయలు, దేశ చరిత్రలో వ్యవసాయం కోసం కేంద్రంలో కూడా ఇంత పెద్ద బడ్జెట్‌ను ఎప్పుడూ పెట్టలేదు. మొత్తం రైతుల కోసం గౌరవ ముఖ్యమంత్రిగారు ఖర్చు పెట్టింది, కాళేశ్వరం ప్రాజెక్టుకు 87 వేల కోట్ల రూపాయలు, రైతుబంధు పథకం కోసం యాభైవేల నూట అరవైనాలుగు కోట్ల రూపాయలు, రైతులకు ఇరవై నాలుగు గంటల నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసినందుకు కరెంటు బిల్లులు 41వేల కోట్ల రూపాయలు, రైతు రుణమాఫి 17వేల కోట్ల రూపాయలు, కొనుగోలు కోసం లక్ష కోట్ల రూపాయలు, యాంత్రీకరణకోసం మూడువేల కోట్ల రూపాయలు. ఏ ఊరిలో చూసినా కేసీఆర్ గారు ఇచ్చిన ట్రాక్టర్లే కనబడుతున్నాయి. దళితులకు వందశాతం ఉచితంగా సబ్సిడి ఇస్తున్నాం. వరి కోత మిషన్లు, ట్రాక్టర్లు, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పాలీహౌస్, ఆయిల్‌పామ్ కొరకు వెయ్యి కోట్ల రూపాయలు ఈ బడ్జెట్‌లో పెట్టారు. ఈ విధంగా మొత్తం బడ్జెట్ ఇరవైనాలుగువేలా నాలుగువందల యాభై పైచిలుకు కోట్ల రూపాయలు కేటాయించారు. దీనితో అనుబంధ రంగాలకు 29 వేల 172 కోట్ల కేవలం వ్యవసాయ రంగానికి కేటాయించారు. కేంద్రంలో ఉన్న బిజేపీ ప్రభుత్వం అన్నం పెట్టే రైతులకు సున్నం పెడితే, మా గౌరవ ముఖ్యమంత్రిగారు అన్నం పెడుతున్న రైతులకు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మూడున్నర లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఈ బడ్జెట్‌లో కూడా దాదాపుగా ముప్పైవేల కోట్ల రూపాయలు కేటాయించారు. ప్రతిపక్షాలకు పని లేదు. తెలంగాణ ట్యాగ్‌లైన్ అయిన నీళ్లు తెచ్చి రైతుల కన్నీళ్లు కడిగాము, రెండు లక్షల యాభై ఆరు కోట్ల రూపాయలతో నిధులు తీసుకువచ్చాము. ఈ సంపదను పేద, బడుగు, బలహీన వర్గాలకు, తెలంగాణ ప్రజలకు, తెలంగాణ ఉద్యమంలో పని చేసిన ప్రజలందరికీ పంచిపెడుతున్నాము. ఈరోజు ఇంత గొప్పగా పంచిపెడుతున్నాం. ఇప్పుడు రాష్ట్రంలో సాగునీటి సమస్య తీరిపోయింది. దాని తరువాత తాగునీరు తెచ్చి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ నివారణ చేసి నల్లగొండ ఫ్లోరైడ్ బాధితుల సమస్య తీర్చినందుకు మా గౌరవ ముఖ్యమంత్రిగారికి పాదాభివందనం చేస్తున్నాను. 91 వేలా 164 ఉద్యోగాలకు ఈ సభలో ప్రకటన చేసి ఈ దేశ చరిత్రలో కేసీఆర్ అంటే కొత్తగా చరిత్ర రాయడమని నిరూపించారు. చాలా మంది నాయకులు మాట్లాడుతూ 91 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేస్తారా, ఒకవేళ వేస్తే ముక్కు నేలకు రాస్తామన్నారు. నియామకాల సబ్జెక్టు అయిపోయింది. వైద్యం కూడా అయిపోయింది.

విద్య గురించి మా గౌరవ మంత్రివర్యులు మా సబితక్క గారు "మన ఊరు - మన బడి" గురించి చాలా స్పష్టంగా చెప్పారు. ప్రతిపక్షాలకు పని లేక వారు ఆగమైపోయి ఫ్రస్ట్రేషన్లో వారు ఏం మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదు. ఇంత గొప్పగా వ్యవసాయానికి సంబంధించిన పరిపాలనను గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతు బాగుంటే మనమంతా బాగుంటాము, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడదని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చాలా సందర్భాలలో చెబుతుంటారు. అది సాక్ష్యాత్తూ నిజమైందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తారు. తెలంగాణ రాష్ట్రప్రజలు కోరుకున్నవన్నీ ఇచ్చిన తరువాతనే బంగారు తెలంగాణ నిర్మాణం కాబోతుందని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు నిరూపిస్తున్నారు. ఇంత గొప్పగా రైతులను ఆదుకున్నటువంటి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి అవకాశం ఇచ్చిన తమరికి ధన్యవాదాలు. గౌరవ మంత్రివర్యులు ప్రశాంత్‌రెడ్డి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు మరియు వ్యవసాయ శాఖామాత్యులకు, గౌరవ సభ్యులందరికి, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు (మంథని) :- అధ్యక్షా, ఈరోజు రెవెన్యూ, రిజిస్ట్రేషన్, ఆబ్కారీ నిర్వహణ, రవాణా నిర్వహణ, హోం పాలన, వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధన, మత్స్య పరిశ్రమ మరియు పౌర సరఫరాల నిర్వహణకు సంబంధించిన డిమాండ్స్‌పై చర్చలో పాల్గొనే అవకాశం ఇచ్చినందుకు డెప్యూటీ స్పీకర్‌గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రధానంగా నేను డెప్యూటీ స్పీకర్‌గారి దృష్టికి ఒక విషయాన్ని తీసుకురాదలచుకున్నాను. అదే విధంగా గౌరవ శాసనసభ వ్యవహారాల మంత్రివర్యుల దృష్టికి కూడా తీసుకురాదలచుకున్నాను. ఇంతకు ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు సభలోలేని గౌరవ పార్లమెంట్ సభ్యుల గురించి మాట్లాడినప్పుడు వారికి నోటిసులు ఇవ్వాల్సి ఉండేది. Let us maintain the sanctity of the House. నేను కాదనడం లేదు, ఈ సభ హాస్యాస్పదంగా కావద్దనేది మా ఉద్దేశం. గౌరవ అధికార పార్టీ సభ్యులు చెప్పిన ప్రతి అంశాన్ని తప్పకుండా వింటాము. గౌరవ సభ్యులు జీవన్ రెడ్డిగారిని ప్రతిరోజు టీవీల్లో చూస్తుంటాము. రాష్ట్ర గౌరవ మంత్రులు బడ్జెట్ సమావేశాల మొదటి రోజు నుంచి ఇప్పటి వరకు అనేక సందర్భాలలో గత ప్రభుత్వాలు, గత ప్రభుత్వాలు అని అంటున్నారు. We appreciate it. 2014-2018 వరకు తెలంగాణ ప్రభుత్వం ఉంది, అది కూడా గత ప్రభుత్వమే అనుకుని మాట్లాడుతున్నారా?

2.50 మ. గత ప్రభుత్వాలకు సంబంధించిన అంశం వచ్చినప్పుడు అదొక చర్చ పెట్టాలని కోరుతూ ఆ చర్చలో భాగంగా మాకు కూడా సరైన సమయం ఇస్తే తప్పనిసరిగా మేం రిప్లై ఇస్తాము. కొత్తగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది కాబట్టి రాష్ట్రానికి కావలసిన డైనమిక్ ప్రాసెస్ అంటే గతంలో ఉన్న బడ్జెట్ ఎంత, అప్పుడున్న అవసరాలేంటి, అప్పుడున్న జనాభాకు సంబంధించి అప్పుడున్న బడ్జెట్ ఎంత అనే దాని గురించి మాట్లాడాలి ....

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :-అధ్యక్షా, మేం గత ప్రభుత్వాల గురించి తప్పనిసరిగా ప్రస్తావిస్తాం. గడచిన ఏడున్నర సంవత్సరాలుగా మా ప్రభుత్వం చేసిందేమిటి, మా కంటే ముందున్న ప్రభుత్వాలు చేసిందేమిటి అన్నది తప్పనిసరిగా ఈ సభ ముందు, సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు ఫిగర్స్‌తోబాటు ప్రతి ఒక్క సబ్జెక్టును తప్పనిసరిగా వివరిస్తాము. మేము ప్రస్తావించడాన్ని తప్పు పట్టడం భావ్యం కాదండీ. మీ ప్రభుత్వం చేసినవేమైనా ఉంటే తప్పనిసరిగా మీరూ చెప్పండి, మేం కాదనం. ఉదాహరణకు గురుకుల పాఠశాలల సబ్జెక్టు మాట్లాడినప్పుడు గత ప్రభుత్వ హయాంలో ఇన్ని పాఠశాలలుంటే ఇప్పుడు మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఇన్ని గురుకుల పాఠశాలలను కొత్తగా ఏర్పాటు చేసుకున్నాం, మాకంటే ముందు గత ప్రభుత్వం ఎంతమందికి పెన్షన్‌లు ఇచ్చింది, మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఎంతమందికి పెన్షన్‌లు ఎంత మొత్తంలో ఇస్తున్నదనేది తప్పనిసరిగా మేం చెప్పుకోవడం ప్రజాస్వామ్యంలో మా హక్కు. అధికార పార్టీకి చెందిన వారం కాబట్టి మేం అధికారంలోకి వచ్చిన తరువాత ఏం చేశామనేది చెప్పాల్సి ఉంటుంది. మేం చేసింది చెప్పుకోవడానికి గత ప్రభుత్వాలు చేసినదానితో కంపారిజన్ చూస్తేనే కదా ఎవరు మంచి, ఎవరు చెడు, ఎవరు తక్కువ, ఎవరు ఎక్కువ అనేది ప్రజలకు అర్థమవుతుంది. కాబట్టి మా హక్కుకు భంగం కల్గించొద్దని తమరి ద్వారా శ్రీధర్‌బాబు గారిని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- అధ్యక్షా, శాసనసభ వ్యవహారాల మంత్రిగారు చెప్పిన దానిని తప్పకుండా మేం గౌరవిస్తాము. కానీ మేం ఏమంటున్నామంటే అధికార పార్టీ ఏదైనా చర్చ చేసినప్పుడు ఆ చర్చకు సంబంధించి మా ప్రభుత్వంపై ఆరోపణ చేసినప్పుడు మాకు కూడా మాట్లాడటానికి అవకాశమిచ్చినప్పుడే అది కరెక్ట్ లెజిస్లేటివ్ డిబేట్ అవుతుంది. కానీ కేవలం అధికారపక్ష సభ్యులు మాట్లాడేదే బయటికి వెళుతుంటే ఎలా? ఇందాక జీవన్‌రెడ్డి గారు కష్టపడి ఏదేదో చెప్పేశారు. కాబట్టి దానికి సంబంధించిన అంశాలు మేం చెప్పకపోతే ఎలా? ఈరోజు నేను గౌరవ శాసనసభ ఉపసభాపతి గారి అనుమతితో సభ దృష్టికి తీసుకొచ్చే ప్రధానమైన అంశం ధరణి. రెవెన్యూకి సంబంధించిన ధరణి అనే ఒక కొత్త పాలసీ నిర్ణయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టడం జరిగింది. అది సర్వ రోగ నివారణిలాగ రెవెన్యూకు సంబంధించిన సమస్యలను ఒక ధరణి పోర్టల్ పరిష్కారం చేస్తుందని అనేక సందర్భాలలో వారు చెప్పారు. ప్రస్తుతం ఏడాదిన్నర గడుస్తున్నా ధరణికి సంబంధించిన అనేక

సమస్యలు ఈరోజు శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. ధరణి పోర్టల్‌ను ప్రవేశపెట్టి ఏడాదిన్నర గడుస్తున్నా అనేక మంది రైతులు, సామాజిక ప్రజానీకానికి సంబంధించిన సమస్యలు తీరడం లేదు. ఇప్పటికి కూడా లక్షలాది ఎకరాల పట్టా భూములు ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ లిస్టులో ఉన్నాయి. ధరణి పోర్టల్ ద్వారానే దాదాపు 5 లక్షల అర్జీలు ప్రభుత్వ పరిష్కారం కోసం ఉన్నాయి. కానీ ధరణిలో వాటికి అవసరమైన మాడ్యూల్స్ లేకపోవడం వలన కలెక్టర్లు, తహశీల్దార్లు చేతులెత్తేశారు.

ఉదాహరణకు ఇప్పటివరకు మీ నియోజకవర్గానికి సంబంధించిన ప్రజలు ఒకరో, ఇద్దరో ధరణికి సంబంధించి ఫలానా తహశీల్దారుతో మాట్లాడండి, ఫలానా కలెక్టర్‌తో మాట్లాడమని ప్రతిరోజూ వస్తున్న విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. ఇక్కడున్న గౌరవ సహచర శాసనసభ్యులు కూడా ఈ సమస్యను ఎదుర్కొంటున్నారా లేదా అనేది అడిగితే అర్థమవుతుంది. ఈ సమస్యలు పరిష్కారం చేయడానికి ప్రభుత్వం దృష్టికి వచ్చినప్పుడు కేబినెట్ సబ్ కమిటీ వేసిందని, ఆ కేబినెట్ సబ్ కమిటీ రెండు, మూడు సందర్భాలలో సమావేశమై తీసుకున్న నిర్ణయాలు ఇప్పటికీ అమలు కాలేదు. పట్టాదారు పాస్‌పుస్తకంలో వచ్చిన సర్వే నంబర్లు ధరణి పోర్టల్‌లో కనిపించనందున ఆ సమస్య అలాగే ఉన్నది. మరొకవైపు 35వేల మంది అర్జీలు పెట్టుకున్నారు. వీటి కోసం ప్రతిరోజూ కలెక్టర్ మరియు తహశీల్దార్ ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తున్నది. కలెక్టర్లు గాని తహశీల్దార్లు గాని ధరణిలో ఈ ప్రొవిజన్ లేదు, ఈ ఫెసిలిటీ లేదని చెప్పడంతో వారు తిరిగి వెళ్లిపోతున్నారు.

ఇక పోడు భూములకు సంబంధించి ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిర్ణయం తీసుకోలేదు. ప్రభుత్వానికి సుమారు రెండున్నరలక్షల దరఖాస్తులొస్తే ఆ భూములకు సంబంధించి వారు అనుకరించాల్సిన మార్గదర్శకాలను కూడా ఇప్పటివరకు ప్రకటించలేదు. దీనికి సంబంధించి కూడా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నదేమిటంటే నిషేధిత ఆస్తుల జాబితా నుంచి సర్వే నంబర్లను తొలగించడం జరిగింది. మిస్సింగ్ సర్వే నంబర్లు యాడ్ కానందున పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ చేయలేదు కాబట్టే సదరు పాస్ పుస్తకాలలో తప్పులు, పెండింగు మ్యుటేషన్‌ల వంటి వివిధ రకాల సమస్యలపై దరఖాస్తులు ప్రభుత్వానికి వచ్చాయి. మేం కూడా ప్రతిరోజూ దీని గురించి మాట్లాడుతుంటాం. Grievance related to land matters moduleలో 2లక్షలా 42వేల లక్షల అర్జీలున్నాయి. ల్యాండ్ మ్యాటర్స్ స్టేటస్‌లో చూస్తే Grievance addressed by Collector అనేది ఒక ఫేజ్ ఉంటుంది. Grievance rejected అనేది రెండవ ఫేజ్ ఉంటుంది. ఈ రెండు విషయాలు ధరణి వెబ్‌సైట్ ఓపెన్ చేస్తే తెలుస్తుంది. Grievance addressed by Collector అనే సమాధానం వచ్చిన తరువాత పెట్టుకున్న అర్జీలు ఎటు పోయాయి, ఏ రకంగా పరిష్కారం చేస్తున్నారనేది దరఖాస్తుదారులకు తెలియడం లేదు. అంటే ఈ ప్రభుత్వం ఎంచుకున్న సాఫ్ట్‌వేర్ పరంగా పూర్తిస్థాయిలో అర్జీ పెట్టుకున్న దరఖాస్తుదారుడికి కలెక్టర్ సదరు అర్జీని రిజెక్ట్ చేస్తే అది ఏ కారణాల వలన రిజెక్ట్ చేయబడింది, ఏ కారణాల వలన దానికి పరిష్కార మార్గం చూపెట్టి ఎక్కడ ఉన్నదనేది చెప్పడం లేదు. అర్జీల రిజెక్షన్‌కు సంబంధించి నిషేధిత జాబితా దుర్వినియోగంలో అనేక సమస్యలు వస్తున్నాయి. రెవెన్యూ చట్టం క్లాస్-22 (ఎ) పరంగా ఈరోజు ఉన్న కన్ఫ్యూజన్ ద్వారా దుర్వినియోగం కాబడుతున్నది. ప్రతి గ్రామంలో 25 నుంచి 30 శాతం వరకు నిషేధిత జాబితాలో చేర్చడం వలన వారికి రైతుబంధు రావడం లేదు, బ్యాంకు రుణాలు రావడం లేదు, అవసరానికి ఆ భూమిని అమ్ముకుందామంటే అమ్ముకునే అవకాశం లేదు. విత్తన సబ్సిడీ అందడం లేదు. చివరికి పండించిన పంటను అమ్మాలంటే సర్వే నంబరు, ఆధార్ నంబరుతో అనుసంధానం చేయడం వలన కేంద్రంలో ఆ పంటలను కొనుగోలు చేయడానికి కూడా తిరస్కరిస్తున్నారు. కాబట్టి దీనిని తప్పనిసరిగా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లాలి. నిషేధిత జాబితాకు సంబంధించి ఆజాబితాలో సర్వే నంబర్లు లేకుంటే కొన్ని ప్రాంతాలలో కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి కాబట్టి వెంటనే సమస్య పరిష్కరించాలి.

మా ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 22లక్షలా 52వేల 340 ఎకరాలు అసైండ్ భూములుంటే 15 లక్షలా 87వేల మంది పేద రైతులకు భూమి కేటాయింపు చేయడం జరిగింది.

3.00 మ. పేద రైతులకు భూమి కేటాయించారు. వారికి పట్టాదారు పాస్‌బుక్ ఉంది. చాలావరకు అసైన్డ్ భూములను నిషేధిత జాబితాలో చేర్చారు. ఇలా చేర్చిన దాంట్లో 98,000 ఎకరాలు, I stand to be corrected, ఎందుకంటే ప్రభుత్వం కూడా లిస్ట్ తీసుకోవచ్చు. 98,000 ఎకరాల భూములు, దళిత రైతులకు అసైన్డ్ చేసిన భూములు లాంటివి. ఇవన్నీ సీలింగ్‌లో పోయినాయో, ఇతరత్రా అంశాల మీద పోయినాయో తెలియదు. ఇలా పోయినవి, తిరిగి ధనికులకో, ఇతరత్రా వారి చేతులకో వెళ్లాయి. వీటన్నింటికి సంబంధించిన అంశాలు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తాం, అలాగే లిస్ట్‌ను కూడా ప్రభుత్వానికి అందజేస్తాను.

స్వాతంత్ర్య సమర యోధులకు సంబంధించిన భూముల విషయంలో కూడా ఆలోచిస్తే – Ex-Service Menకి సంబంధించిన భూములను కూడా ప్రొహిబిటెడ్ లిస్ట్‌లో పెట్టారు. ఈ Ex-Service Men భూముల విషయంలో రెవెన్యూ అధికారుల వద్దకు వెళ్లి అడిగినప్పుడు, మాకు ఇంకా కూడా ధరణి పోర్టల్ ఫెసిలిటీ లేదు అని చెబుతున్నారని తెలిసింది. ఉదాహరణకు ఇదే శాసనసభలో పని చేసిన శ్రీ పి.ఎన్. మూర్తి గారని స్వాతంత్ర్య సమర యోధుడు ఉండేవారు. వారు సియల్‌పి కార్యాలయంలో 1952 నుండి పని చేస్తుండేవారు. అతని స్థానంలో ఇప్పుడు వారి అబ్బాయి పని చేస్తున్నాడు. వారి సమస్యను గౌరవ మంత్రివర్యులు శ్రీ ప్రశాంత్ రెడ్డి గారి దృష్టికి అలాగే గౌరవ ముఖ్యమంత్రి గారి కార్యాలయం దృష్టికి తీసుకువెళితే, ముఖ్యమంత్రి గారి కార్యాలయం నుండి ఈ సమస్యను అడ్రస్ చేయాలని సంబంధిత కలెక్టర్ గారికి ఆదేశాలిచ్చినప్పటికీ, మేము కూడా గద్వాల్ కలెక్టర్ గారితో స్వతహాగా మాట్లాడాము, అయినప్పటికీ కలెక్టర్ గారి కార్యాలయం నుండి సిసిఎల్‌ఏ కార్యాలయానికి ఎటువంటి రిపోర్ట్ తిరిగి పంపించలేదు. అంశం ఏమిటంటే ఫ్రీడం ఫైటర్ భూమి ప్రొహిబిటెడ్ లిస్ట్‌లో వచ్చిందని, దానిని తిరిగి తొలగించాలని దరఖాస్తు చేసుకోవడం జరిగింది. సంబంధిత ఫ్రీడం ఫైటర్ మన మధ్యలో లేరు. కనుక వారి సతీమణి పెట్టుకున్న అర్జీని పక్కనపెట్టడం జరిగింది. ఇలాంటి కేసులు చాలా ఉన్నాయని, వీటిని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాను.

అలాగే మ్యుటేషన్స్ పోర్టల్‌లో పూర్తిగా నమోదు కాలేదు. కొన్నింటిలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ అయినప్పటికీ, రెవెన్యూ రికార్డులో మాత్రం కొత్తవారి పేర్లు ఉన్నాయి. కొన్ని చోట్ల సర్వే నెంబర్‌లో ఉన్నటువంటి భూమికి మించిన రిజిస్ట్రేషన్స్ ఉన్నాయి. కార్డ్ డేటా ఒకలా ఉంటే, ధరణీ డేటా మరోలా ఉంది. Computer-Aided Administration of Registration Department (CARD) software లో ఒక డేటా ఉంటే, ధరణీ పోర్టల్‌లో ఇంకో డేటా ఉంటుంది. ధరణీ పోర్టల్ అందుబాటులోకి రావడానికి ముందు మన వ్యవసాయ భూములను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకునేవాళ్లం. ఇలాంటి భూములు రెవెన్యూ రికార్డుల్లో నమోదు కాకపోవడం వల్ల కొనుగోలుదారు వద్ద రిజిస్ట్రేషన్ పేపర్లు ఉన్నా, రెవెన్యూ రికార్డులు పరిశీలిస్తే పాత యజమానుల పేర్లు లేదంటే ఇతరత్రా వారి పేర్లు కనిపిస్తున్నాయి. రెవెన్యూ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనో, లేదంటే confusion వల్లనో మ్యుటేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. కొంతమంది తెలియక ప్రొహిబిటెడ్ లిస్ట్‌లో ఉన్నటువంటి ప్రాపర్టీస్‌ని కొనుగోలు చేస్తున్నారు. అందుకొరకు అటువంటివి భవిష్యత్తులో జరగకుండా ప్రభుత్వం తరఫున పబ్లిసిటీ ఎలా చేయాలో ఆలోచించాలి. ఇలాంటి ప్రాపర్టీస్‌ని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేసినప్పటికీ ధరణీలో మాత్రం మ్యుటేషన్ కావడం లేదు. ఈ అంశంలో తప్పకుండా సవరణ చేస్తారని ఆశిస్తున్నాను.

చాలామందికి కొత్త పాస్‌బుక్‌లు ఇవ్వలేదు. పాత పాస్‌బుక్‌లు ఉన్నటువంటి లక్షల మంది రైతులకు కొత్త పాస్‌బుక్‌లు చాలా సందర్భాల్లో జారీ కాలేదు. Re-settlement Register (RSR) లో తేడాలు కనబడుతున్న సందర్భంలో ఒకే సర్వే నెంబర్‌లోని భూమిని బై నెంబర్స్ వారిగా భూమిని ఎంత విభజించినా అందులోని అసలు భూమి విస్తీర్ణాన్ని మించకూడదు. ఉదాహరణకు ఒక సర్వే నెంబర్‌లో 20 ఎకరాల భూమి ఉంటే, 30 ఎకరాల భూమి ఉన్నట్లు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. వీటన్నింటిని సవరించాలనే ఒక ఉద్దేశ్యంతోనే ధరణి వచ్చిందని ప్రభుత్వం చెబుతోంది. కానీ, అది జరగడం లేదు. ఇలాంటి భూములకు ధరణి ద్వారా పాస్‌బుక్‌లు జారీ చేయడం జరుగుతోంది. 20

ఎకరాల భూమి ఉంటే, 20 ఎకరాలకే పాస్‌బుక్‌లు జారీ చేయడం అనే అంశం ఇంకా కూడా అమలు కావడం లేదు.

మిస్సింగ్ అవుతున్న అనేక సర్వే నెంబర్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. రెవెన్యూ రికార్డులో ఉండే సర్వే నెంబర్లు, ధరణి పోర్టల్‌లో కనబడటం లేదు. లక్షలాది సర్వే నెంబర్లు కనిపించకపోవడం వల్లనే ఈ పొరపాటు జరుగుతోందని రెవెన్యూ అధికారులే చెబుతున్నారు. ఈ సర్వే నెంబర్లు మా మాన్యువల్ రికార్డులో ఉన్నాయి కానీ, ధరణిలో కనబడడం లేదని అధికారులే చెబుతున్నారు. Either feeding ఇచ్చేటప్పుడో, Data Entry అప్పుడో జరిగిన తప్పిదాల వల్ల అనేకమంది అమాయకులు ఇబ్బంది పడుతున్నారు, నష్టపోతున్నారు. ప్రభుత్వం కొత్త మ్యాడ్యూల్స్ ఇచ్చామని చెబుతోంది. కానీ, ఆ కొత్త మ్యాడ్యూల్స్ ఇప్పటివరకు అందుబాటులోకి రాలేదు. గౌరవ మంత్రి వర్యులు శ్రీ టి. హరీష్ రావు ఛైర్మన్‌గా ఈ క్యాబినెట్ సబ్ కమిటీ వేసిన తరువాత నవంబర్ 12న మొదటిసారి సమావేశం అయినప్పుడు తహసీల్దార్ గానీ, ఆర్డీఓ గానీ, కలెక్టర్స్ గానీ సుమారు 20 నుండి 22 రకాల సమస్యలు సబ్ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. ఉదాహరణకు ఇప్పుడు నేను చెప్పినటువంటి సర్వే నెంబర్ల మిస్సింగ్, యాజమాన్య పేర్ల తప్పులు, ఒకరికి బదులు మరొకరి పేర్లు ఇటువంటి సమస్యలన్నింటినీ కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని తెలియజేస్తున్నాను.

ఇటువంటి తప్పిదాల వలన డబుల్ రిజిస్ట్రేషన్స్ కావడం జరుగుతోంది. ప్రధానంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చెల్ మరియు యాదాద్రి జిల్లాల్లో, ఎందుకంటే ఇక్కడ ఉన్నటువంటి రియల్ ఎస్టేట్‌కు సంబంధించిన అంశం వచ్చినప్పుడు ఇలాంటివి అనేకం వెలుగులోకి వస్తున్నాయి. నాలా కన్వర్షన్ చేయకుండా ప్లాట్లుగా చేసి అమ్మిన భూములకు వ్యవసాయ భూములుగానే పాత ఓనర్లకు పట్టా రావడంతో వారు ఇతరుల పేరిట జిపిఏ లేదా రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. చేస్తే వారు మరొక్కసారి ఫామ్ ల్యాండ్స్‌గా అమ్మి ధరణి ద్వారా రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ధరణిలో చెక్ చేస్తే డేటా కనబడటం లేదు. తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ, రిజిస్ట్రేషన్ అవుతున్నా కొనుగోలు దారుడుకి కూడా అనేక ఇబ్బందులు, అనుమానాలు కలిగి రిజిస్ట్రేషన్ సమయంలో రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన డేటా కూడా చెక్ చేసుకోవాలే అని ఆలోచన లేకుండా తహసిల్దార్ ఇవన్నీ పట్టించుకోకుండా పోవడంతో అనేకమంది ఇబ్బంది పడుతున్నారు.

Positive aspectలో, constructive criticismగా తీసుకోవాలని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ధరణి విషయంలో అనేకమంది ఇబ్బందులు పడుతున్న సందర్భాల్లో చాలామంది రైతులు ఆత్మస్థైర్యం కోల్పోయి, కొద్దిమంది అయితే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎందుకు చెబుతున్నానంటే, నా నియోజకవర్గంలోని కమాన్‌పూర్ మండలంలో, మండల కేంద్రంలో మొన్న 15 రోజుల క్రితం శ్రీ మీరాల కిషన్ అనే ఒక రైతు సోదరుడు, అతని రెండు ఎకరాల భూమి ప్రొహిబిటెడ్ లిస్ట్‌లో పోయిందని భయాందోళనతో ఎన్నిమార్లు కలెక్టర్ చుట్టూ, వారి కార్యాలయాల చుట్టూ తిరిగి, తిరిగి ఇక నా భూమి నాకు రాదు, నాకున్న అప్పులు నేను తీర్చే ఆస్కారం లేదని అతను ఆత్మహత్య చేసుకున్నాడు. అతడు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ధరణి వల్లనే చనిపోయాడని ఆ ప్రాంతానికి సంబంధించిన ప్రజలు అనుకోవడం వల్ల, ఈరోజు ఇంకొకరు కూడా ఆత్మవిశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, ఈ విషయాన్ని నేను మచ్చుకే చెప్పడం జరిగింది. ఇంకా ఇలాంటివి అనేక విషయాలు ఉన్నాయి. ధరణికి సంబంధించిన అంశం విషయంలో ఆత్మస్థైర్యం కోల్పోయి ఆత్మహత్యలతోపాటు మర్డర్స్ కూడా జరిగాయి.

3.10 మ. ధరణి పోర్టల్‌ను ప్రవేశ పెట్టినపుడు, కొన్ని లీగల్ హర్డిల్స్ వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి మరొక్క సారి సవరణ చేసుకుందామని మేము గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొస్తే, ముఖ్యమంత్రిగారు లీగల్ హర్డిల్స్ వచ్చినపుడు చూద్దాం అని చెప్పారు. సవరణలు చేయకపోవడం వల్ల ఈరోజు లీగల్‌గా కూడా అనేక సమస్యలు ఎదుర్కొన్నాము. వాటిని సరిచేసుకోవడానికి దాదాపు ఆరు నెలలు సమయం పట్టింది.

ధరణి పోర్టల్ నిర్వాహణకు సంబంధించిన అంశం వచ్చినపుడు- ఇటీవల ఈ అంశం పేపర్లో కూడా రావడం

జరిగింది. ధరణి పోర్టల్ యొక్క ఇండియా లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్‌ల నిర్వహణను ఓ ఫిలిప్పైన్ కంపెనీకి ఇవ్వడం జరిగింది. మన ప్రజలకు సంబంధించిన డేటా ఒక ప్రైవేటు కంపెనీకి అదికూడా మొన్ననే bankrupt గా డిక్లేర్ కాబడిన ఐ.ఎల్.ఎఫ్.ఎస్‌కు (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్) ఇవ్వడం జరిగింది. మన రాష్ట్ర ప్రజలకు సంబంధించి ఇంతపెద్ద డేటా ఉన్నప్పుడు, భవిష్యత్తులో ఆ డేటాకి సంబంధించి ఏవైనా ఇబ్బందులు రావడం, లేదా కొంత మంది హ్యాక్ చేసే ప్రయత్నాలు చేయడానికి అవకాశం ఉంటుంది. మనకు సంబంధించిన డేటా మన చేతుల్లోనే ఉండాలి. బ్యాక్-ఎండ్ సర్వర్‌తోపాటూ, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన డేటా సర్వర్లను కూడా మనదగ్గరే పెట్టుకుని ఉంటే బాగుంటుంది. ఈ డేటా కరెక్టుగా ఎంటర్ కాకపోతే దాన్ని ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేసే అవకాశం కూడా ఉంటుంది. ఫిలిప్పైన్స్ కంపెనీకి ఈ ధరణి డేటాని ఇవ్వడం సరియైంది కాదు. ఈ పోర్టల్‌లో కబ్జాదారుల కాలమ్ తీసివేయడంలో, మాన్యువల్ రికార్డు లేకుండా చేయడంలో ఏదైనా కుట్ర ఉందా? మాన్యువల్ రికార్డు లేకుండా చేస్తే, మీరు ఎంట్రీ చేసే డేటా సరైంది అని చెప్పడానికి సాక్ష్యం ఏముంటుంది. కాబట్టి ఇలాంటి ఇల్లీగల్ క్లెయిమ్స్‌కి ధరణి పోర్టల్‌లో అవకాశం ఉండకుండా చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

తెరాస ప్రభుత్వం భూదాన్ బోర్డును రద్దు చేసింది. దానిపై భూదాన్ బోర్డు హైకోర్టును ఆశ్రయిస్తే, హైకోర్టు భూదాన్ బోర్డును తిరిగి ఏర్పాటు చేయాలని జడ్జ్‌మెంట్ ఇచ్చింది. ప్రభుత్వం దాన్ని ప్రక్కన పెట్టింది. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 78,094 ఎకరాలు భూదాన్ భూములు ఉన్నాయి. ప్రత్యేకించి కరీంనగర్‌లో ఉన్న 2,241 ఎకరాలు భూదాన్ భూములు ఉన్నాయి. ఈ భూదాన్ భూములకు సంబంధించి ఒక విధానపరమైన నిర్ణయం తీసుకుని, ఆ నిర్ణయాలు ప్రతి ఒక్కరికీ ఉపయోగపడేలా చేయాలని మీద్వారా కోరుతున్నాను.

సేత్వారులో జహీరాబాద్‌కు రైతుసోదరులకు సంబంధించిన దాదాపు 1500 ఎకరాల భూమి వక్ఫ్ భూములుగా ఎంటర్ అయిందనే విషయం జహీరాబాద్ రైతు సోదరులు గౌరవ మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి దృష్టికి తీసుకువచ్చారు. వార్తాపత్రికల్లో కూడా ఈ వార్త వచ్చింది.

దీపం ఉన్న దగ్గర చీకటి కనపడదు, కానీ చీకటి కనపడే సందర్భాన్ని కూడా చెపుతున్నాను. 24.09.2018న వార్తాపత్రికల్లో కూడా ఈ వార్త వచ్చింది. గౌరవ ముఖ్యమంత్రిగారి ఫాంహౌస్‌కు దగ్గరలో ఉన్న ఇటిక్యాల రెవెన్యూ గ్రామంలో తాత ముత్తాతలు తరతరాలుగా సాగుచేసుకుంటున్న దాదాపు 500 ఎకరాలకు సంబంధించిన డేటా ధరణిలో కనపడకపోవడం వల్ల వాళ్ళు ఆందోళన చెందుతున్నారు. అధ్యక్షా మీద్వారా గౌరవ మంత్రిగారికి ఈ సమాచారాన్ని పంపిస్తున్నాను.

ధరణి పోర్టల్ ప్రతిఒక్కరికీ కూడా న్యాయం చేసే విధంగా ఉండాలి, ధరణి వెబ్‌సైట్‌గానీ, ధరణి సాఫ్ట్‌వేర్‌గానీ కొంతమందికే ఉపయోగపడటానికి ఆస్కారం లేకుండా ఒక ఫూల్ ప్రూఫ్ సిస్టంని తీసుకువస్తే బాగుంటుందని మా మనవి.

కమర్షియల్ టాక్స్‌కు సంబంధించి – గత సమావేశాల్లో కూడా మేము వారికి తెలియజేశాము. కమర్షియల్ టాక్స్‌లో తెలంగాణాలో జి.ఎస్.టి టర్నోవర్ పరిమితిని రూ. 20 లక్షలుగా పెట్టారు. కానీ ఇతర రాష్ట్రాలు, యూనియన్ టెరిటరీస్‌లో కూడా చిన్న వ్యాపారులకు సులువుగా ఉండటానికి ఈ పరిమితిని రూ. 40 లక్షలుగా పెట్టారు. మన రాష్ట్రంలో కూడా రూ.20 లక్షల నుండి రూ.40 లక్షల పరిమితికి తీసుకురావడానికి ఆస్కారం ఉంది కాబట్టి తీసుకురండి అని అడిగాము. ఇది రాష్ట్రాలు చేయవలసిన అంశం అని అడిగితే తప్పకుండా చూస్తాం అని ఆరోజు మంత్రిగారు చెప్పారు. అదేవిధంగా జి.ఎస్.టికి (సెక్షన్ 16కు) సంబంధించి కూడా మేము ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేశాము. సార్, ఇది చాలా సీరియస్ అంశం. చిన్న వ్రికేతలకు సంబంధించిన అంశం. ప్రధానంగా అర్బన్ ప్రాంతాలలో ఉంటున్న చిరు వ్యాపారులకు సంబంధించిన అంశం. కొనుగోలుదార్లు, విక్రయదారులపై నియంత్రణ ఉండొద్దు. మనం సరుకులను కొన్నప్పుడు జి.ఎస్.టిని చెల్లిస్తాము. విక్రయదారు ఆ సేల్స్‌టాక్స్‌ను (జి.ఎస్.టిని)

ప్రభుత్వానికి కట్టకుండా ఉంటే, కొన్నవాడిపై ఫైను వేసే ప్రయత్నం చేస్తున్నారు, రిజిస్ట్రేషన్ రద్దుచేస్తాం అని చెప్తున్నారు. ఈరోజు కొనుగోలుదారుని ఐ.టి.సిని తిరస్కరించడం సరికాదు. మేమేమంటున్నామంటే - ఎవరిదగ్గరైతే కొన్నారో ఆ విక్రయదారు కట్టకుండా ఉంటే ఈ చిరు వ్యాపారిపై తిరిగి ఫైను కట్టిచ్చే ప్రయత్నం చేస్తున్నారు. అసలు ఎవరైతే అమ్మారో వారిపైన చర్య తీసుకునే ప్రయత్నం జి.ఎస్.టికి సంబంధించిన అధికారులు చేయడం లేదు. దానివల్ల ఇబ్బంది పడుతున్నారు. దీని ప్రస్తావన జి.ఎస్.టి కౌన్సిల్‌లో చేయాల్సిన అవసరం ఉంది. సెక్షను 129,130లకు చేయవలసిన సవరణల గురించి గతంలో కూడా చెప్పాము. వేబిల్లులో పొరపాటు ఉంటే దాన్ని సరిచేయొచ్చు, కానీ చిన్న చిన్న పొరపాట్లు ఉంటే పేరు తప్పుబడ్డా, చిరునామా తప్పున్నా, దానికి కూడా 200 శాతం పెనాల్టీ వేస్తున్నారు. దానివల్ల చాలామంది ఇబ్బంది పడుతున్నారు, వేధింపులకు గురవుతున్నారు. ఒకవేళ జి.ఎస్.టి పన్ను చెల్లించకపోతే వడ్డీ 18% వేస్తున్నారు. చిరువ్యాపారులపై 18% వడ్డీ వేయడం సరికాదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం మన వంతు బాధ్యతగా జి.ఎస్.టి కౌన్సిల్ సమావేశాలలో ఆ వడ్డీని తక్కువ చేయమని ఇప్పటివరకు చెప్పలేదు. చెప్పాలని కోరుకుంటున్నాము. సెక్షను 129,130 లకు చేయవలసిన సవరణల గురించి కూడా జి.ఎస్.టి కౌన్సిల్ సమావేశాలలో ప్రస్తావించాలని చెప్పాము.

చివరగా కమర్షియల్ టాక్స్‌కు సంబంధించి, టర్నోవర్ రిటర్న్స్ గడువు ప్రతినెలా 20వ తారీఖు లోపల అప్‌లోడ్ చేయాలి. మేము అప్‌లోడ్ చేయలేకపోతున్నాము అనేక ఇబ్బందులు ఉంటున్నాయి అని న్యాయస్థానానికి కూడా వెళ్ళారు. న్యాయస్థానం కూడా వీరి తరఫున కొద్దిగా వెసులుబాటు ఇచ్చింది. కొన్ని సాంకేతిక కారణాల వల్ల అప్పుడప్పుడు జి.ఎస్.టి పోర్టల్ పనిచేయడంలేదు. దానివల్ల టర్నోవర్ రిటర్న్స్ అప్‌లోడ్‌లో కొంత ఆటంకం కలుగుతావుంది కాబట్టి జి.ఎస్.టి కౌన్సిల్‌లో ఈ విషయం కూడా ప్రస్తావన తీసుకువచ్చి 30వ తారీఖు వరకు వీరికి వెసులుబాటు ఇచ్చేట్లు జి.ఎస్.టి కౌన్సిల్‌లో మాట్లాడాలని చెపుతున్నాము.

3.20 మ. జీఎస్టీకి సంబంధించి వందలాది నోటిఫికేషన్లు వస్తుంటాయి. వందలాది సర్క్యులర్లు వస్తుంటాయి. జీఎస్టీకి సంబంధించిన ఏ అంశం చూసినా అత్యంత క్లిష్టంగా ఉంటుంది. ఇది సాధారణ డీలర్లకు చాలా ఇబ్బందికరంగా ఉంది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందడానికి అనేక షరతులు విధించారు. ఇది సింపుల్ ట్యాక్స్ కాదు. కాంప్లికేటెట్ ట్యాక్స్. సరళీకృతమైన ట్యాక్సుగా ఆనాడు దీనిని మన ముందుకు తీసుకువస్తే, ఇది కాంప్లికేటెడ్ ట్యాక్స్‌గా మారే ప్రమాదం కనబడుతున్నది.

రాష్ట్ర ఖజానాకు కీలకమైన లిక్కర్ విషయానికి వచ్చినట్లయితే మనం చూస్తే రెవెన్యూ ఆదాయంలో ఐదవ వంతు లిక్కర్ సేల్ ద్వారానే వస్తున్నది. దాదాపు రూ.37,200 కోట్లు సమకూర్చుతున్నట్లు బడ్జెట్ లెక్కల్లో ప్రస్తావన చేయడం జరిగింది. మన రాష్ట్రఖజానా లిక్కర్ కిక్కుపైనే నడిచే ప్రయత్నం జరిగింది. మద్యం షాపులకు సంబంధించిన విషయం వచ్చినప్పుడు ఈ మధ్యనే వైన్ షాపుల టెండర్లు పిలిచారు. ఇందులో ఎంతమంది, ఎంత పెద్ద ఎత్తున టెండర్లలో పాల్గొన్నారో చెప్పాలంటే దాని డిపాజిట్ రుసుము ఒక లక్ష రూపాయలుంటే రెండు లక్షల రూపాయలకు పెంచారు. ఆ విధంగా దాదాపు రూ.1,500 కోట్ల ఆదాయం వచ్చే కార్యక్రమం చేశారు. కేవలం దరఖాస్తుల ద్వారా మాత్రమే. It is between Rs.1300 crores – Rs.1500 crores. 67,849 వైన్ షాపుల కోసం టెండర్లు పిలిస్తే, అందులో వేలాదిమంది పాల్గొన్నారు. అందులో రంగారెడ్డి జిల్లా, ఖమ్మం జిల్లాల నుండి అత్యధికంగా అప్లికేషన్లు వచ్చాయని ఈరోజు మేం పేపర్లో చూశాం అధ్యక్షా.

ఈరోజు వైన్‌షాపులు, బార్లకు సంబంధించి ఇష్టారాజ్యంగా, అడ్డగోలుగా పర్మిషన్లు, లైసెన్సులు ఇవ్వడం వలన, మన రాష్ట్ర ప్రజానీకం ఆరోగ్యం పై దృష్టి పెట్టకుండా, కేవలం రెవెన్యూ పై దృష్టి పెట్టే కార్యక్రమం జరుగుతా ఉంది. I want to go on record అధ్యక్షా. ఈరోజు కేవలం రెవెన్యూ ఏ విధంగా పెంచాలి, ఎంతమందికి తాగించాలి, ఎంతమందికి రోజూ తాగిస్తున్నాము, ఈరోజు వంద మందికి తాగిస్తే, రేపు రెండు వందల మందికి తాగిద్దాం..నేను వాస్తవం చెబుతున్నాను. సార్ రోజుకి 84 కోట్ల రూపాయలు, నెలకు

2,500 కోట్ల రూపాయల అమ్మకాలు జరుగుతా ఉన్నాయి ఈ రాష్ట్రంలో. మద్యం ఏరులై పారుతా ఉంటే, ఆరోజు నేను చెప్పాను. అశోకుడు వేసిన రోడ్డుమీద అటువైపు, ఇటువైపు చెట్లుంటే, ఈరోజు ఏం జరుగుతా ఉంది? ఈ రాష్ట్రప్రభుత్వం పని తీరు.....

(అంతరాయం)

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- అధ్యక్షా, వారి హయాంలో పేకాట క్లబ్బులు, గుడుంబా, అక్రమ మద్యం, వారి నాయకులకు ఎవరికన్నా అసంతృప్తి ఉంటే నువ్వు స్టాంపు వేసుకుని, అమ్ముకోమని అప్పజెప్పేది. క్లబ్బులు అలాగే అప్పగించేవారు. వాళ్లు అటువంటి అక్రమాలు చేయించారు. ఈరోజు వాటిని మేము కట్టుదిట్టం చేశాము. గుడుంబా నివారణ చేసి, అన్నింటిని పకడ్బందీగా చేసినందుకు సేల్స్ పెరిగినయి. ఆ డబ్బులు మొత్తం గవర్నమెంటుకు వస్తున్నాయి. ఆనాడు నాయకులకు వెళ్లినాయి. అదీ తేడా అధ్యక్షా.

గతంలో ఇసుక ద్వారా రాష్ట్రానికి మూడు, నాలుగు కోట్ల రూపాయల ఆదాయం వస్తే, ఈరోజు వందల, వేల కోట్లు ఎట్లయితే వస్తున్నాయో, అదే విధంగా ఇది కూడా అధ్యక్షా.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- అధ్యక్షా ఎవరు ఎవరిని దోచుకున్నారో, ఏ విధంగా దోచుకున్నారో ప్రత్యక్షంగా కనబడుతున్నది. నేను గౌరవ ఎక్సైజ్ మంత్రిగారిని కోరేది ఒక్కటే. ఆరోగ్య తెలంగాణ కూడా రావాలి. రెవెన్యూ పరంగా మన జీఎస్‌డిపి పెరుగుతున్నది. సంక్షేమ పథకాల క్రింద మీరు రెండు వేలో, మూడు వేలో పింఛను ఇస్తే ఆ కుటుంబానికి సంబంధించిన సగటున ప్రతి సంవత్సరం నలభై నుండి యాభై వేల రూపాయలు ఆసుపత్రుల్లో ఖర్చు చేస్తున్నారు. మీరు అది ఆలోచన చేయడం లేదు. దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాను. బెల్ట్ షాపుల విషయానికి వస్తే అధ్యక్షా తమరి నియోజకవర్గంలో ప్రతి పాన్ షాపు బెల్ట్ షాపు. ప్రతి కిరాణా షాపు బెల్టు షాపు. అన్యాయం కదా సార్? ఎందుకంటే మీరు రెండు లక్షల రూపాయలు రుసుము పెట్టిన తరువాత ఆ వైన్ మర్చంటు....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- గతంలో నేను కూడా ఎక్సైజ్ మినిస్టర్‌గా చేశాను. హైదరాబాద్ సిటీలో ఎక్కడా బెల్ట్ షాపులు లేవు. ఒక్క బెల్ట్ షాపు కూడా లేదు– హైదరాబాద్‌లో. ఇక్కడ కూర్చుని నేను ఇదంతా చెప్పకూడదు కాని, నాకున్న అనుభవంతో చెబుతున్నాను. జిల్లాల్లో ఎలా ఉంటుందంటే మండలంలో ఎక్కడో ఒక చోట ఈ రకంగా జరుగుతూ ఉంటుంది. అయితే మీరన్నట్లు ప్రతి గ్రామంలో అన్ని కిరాణాషాపులు బెల్టు షాపులుగా మారాయన్నది కరెక్టు కాదు.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- శ్రీధర్‌బాబు గారూ, మీరు చాలా సీనియర్ సభ్యులు. ఏదంటే అది ఉత్తగా మాట్లాడ్డం కాదు. ఈ సభనుండి మనం బయలుదేరుదాం. మీరు ఏ పాన్ షాపంటే ఆ పాన్‌షాపుకి వెళదాం. వంద పాన్‌షాపులు తిరుగుదాం. ఏ ఒక్క పాన్‌షాపులో మద్యం దొరికినా వారు చెప్పినట్లే చేద్దాం అధ్యక్షా. ఉట్టిగా ఏదంటే అది మాట్లాడితే ఎట్లా అధ్యక్షా? వారి హయాంలో ఎవరైనా నాయకులు అసంతృప్తిగా ఉంటే ఒక కాంట్రాక్టు సృష్టించేది. లేకపోతే భూములు అప్పజెప్పేది. వైన్‌షాపులు అప్పజెప్పేది లేదా ఒక కంపెనీ అప్పజెప్పేది. ఆ రకంగా ఆరోజు దందా నడిచింది. దాని వల్ల చాలామంది చనిపోయారు. ఈరోజు అలాంటి అక్రమ మద్యంగాని, ఇతర దందాలు లేవు. ఒక పద్ధతి ప్రకారం నడుస్తున్నది. దాని వల్ల సేల్స్ పెరిగినట్లు కనబడుతున్నది. ఆనాడు నాయకుల జేబుల్లోకి పోతే, ఈరోజు డబ్బు ప్రభుత్వ ఖజానాకు పోతున్నది. పాన్‌షాపుల్లో మద్యం అమ్ముతున్నారని వారు చెప్పిన ఆ మాటకు కట్టుబడి ఉండమని చెప్పండి. వారు ఆ మాటకు కట్టుబడి ఉన్నట్లయితే, ఇక్కడి నుండే వెళదాం అధ్యక్షా. వెళ్లి, వంద షాపులు చూద్దాం అధ్యక్షా. ఏ మాటకు ఆ మాట ఛాలెంజ్ అధ్యక్షా.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- అధ్యక్షా, మంత్రిగారు ఇదంతా వారి సమాధానంలో చెప్పొచ్చు కదా? మాకు మీరిచ్చే సమయమే ఐదు, పది నిమిషాలు. ఈరోజు నేను స్టాటిస్టిక్స్ ప్రకారం చెబుతున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:- ఇప్పటికే మీకు నలభై నిమిషాలు ఇవ్వడం జరిగింది.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- అధ్యక్షా, ఈరోజు దేశవ్యాప్తంగా సామాజికమంత్రిత్వ శాఖ 2019లో నిర్వహించిన ఒక స్టడీలో రాష్ట్రవ్యాప్తంగా 59 లక్షల, 13 వేల, 600 మంది మద్యం వినియోగిస్తా ఉన్నారు. వీరిలో 6 లక్షల, 33 వేల, 600 మంది

బానిసలుగా మారినట్లు ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఒక నివేదికలో వచ్చింది అధ్యక్షా. ప్రజలను బానిసలుగా మార్చకండి. Take it in a positive spirit. ఒక కేంద్ర మంత్రిత్వ శాఖ ఇచ్చిన రిపోర్టు సైంటిఫిక్ కాదంటే మనం ఈ సభలో ఎందుకు కూర్చోవాలి అధ్యక్షా? Please try to take it as a constructive criticism. నేను ఏమంటున్నాను. కేవలం రెవెన్యూ గురించి ఆలోచన చేయకండి. ఈ రోజు అసిస్టెంటు కమీషనర్‌గారు, సూపరింటెండెంట్‌గారు, ఎక్సైజ్ సిఐగారికి సంబంధించి .....

(అంతరాయం)

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- సార్, శ్రీధర్‌బాబుగారు పద్దుపైన మాట్లాడ్డం స్టార్ట్ చేసి 45 నిమిషాలు అవుతున్నది. ఎప్పుడైనా వారి ప్రభుత్వంలో ప్రతిపక్షాలకు ఇంత సమయం కేటాయించారా? ఇప్పటికి 45 నిమిషాలు అవుతున్నది సార్ ఆయన మాటాడబట్టి. సబ్జెక్టు లేక, చెప్పిందే నాలుగు సార్లు చెబుతున్నారు. మాట్లాడటానికి ఏమీ లేక చెప్పిందే చెబుతున్నారు. తమరేమో అలాగే అలా చేస్తున్నారు. మనకు ఇంకా పద్దులున్నాయి. ఇంకా మాట్లాడేవాళ్లున్నారు. మినిస్టర్స్ రిప్లై ఇవ్వాలి. ఇంకా ఆరుగురు మంత్రులు సమాధానం చెప్పవలసి ఉంది. సార్, ఆయన చెప్పిందే చెబుతున్నాడు. దయచేసి చెప్పిందే చెప్పకండి. ఆయన డిస్టర్బ్ చేస్తున్నారంటున్నారు కదా. స్టాప్ వాచ్ పెట్టి చూద్దాం. ఆయన 45 నిమిషాలు మాట్లాడారు.

3.30 మ. **శ్రీ డి. శ్రీధర్‌బాబు** :- అధ్యక్షా, మేము ఎంత సమయం మాట్లాడామో, సబ్జెక్ట్‌కు సంబంధించిన అంశం మాట్లాడామా, లేదా అనేది అందరూ చూస్తున్నారు. నేను పాజిటివ్ స్పిరిట్‌తో చెబుతున్నాను. రెవెన్యూపైనే దృష్టి పెట్టకండి. తెలంగాణ ప్రజల ఆరోగ్యంపై కూడా మీరు దృష్టి పెట్టండి. త్రాగుడుకు బానిసలను చేస్తే ఎలా? ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ revenue earning department. ఏ డిపార్ట్‌మెంట్‌లోనైనా longest serving Officials ఒకే స్థానంలో ఉండకూడదు. కానీ ఈ డిపార్ట్‌మెంట్‌లో ఐదున్నర సంవత్సరాలుగా ట్రాన్స్‌ఫర్స్ లేవు. ఆ అధికారికి మోటివేషన్ ఏముంటుంది. కానిస్టేబుల్, ఎస్.ఐ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గత సంవత్సరం 66మంది సంబంధిత అధికారులకు డిపిసి అప్రూవ్ చేసి 12మందికే పోస్టింగులు ఇచ్చారు. మిగతా మూడు సంవత్సరాల నుంచి సూపరింటెండెంట్, అసిస్టెంట్ కమీషనర్, డెప్యూటీ కమీషనర్, జాయింట్ కమీషనర్లకు సంబంధించిన అంశం విషయంలో పోస్టింగు ఇవ్వలేదు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంటు చాలా ప్రధానమైన డిపార్ట్‌మెంటు. దానికి సంబంధించి రెగ్యులర్‌గా డెప్యూటీ కమీషనర్లు ఎంత మంది ఉన్నారనే విషయం తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. మీరు చేస్తున్నది మంచి కార్యక్రమని తప్పకుండా చెబుతున్నాను. ఊర్లల్లో గుడుంబా నిషేధంకు సంబంధించి definitely we appreciate. We are not saying anything against it. ఆ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు సంబంధించి give them the proper teeth. మేము ఈ విషయాన్ని మీ దృష్టికి పదేపదే తీసుకొనిరావడానికి కారణం ఏమంటే, మనము ఎక్సైజ్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి ఒక రెవెన్యూ ఎర్నింగ్ డిపార్ట్‌మెంట్‌తోపాటు కేవలం రాష్ట్ర బడ్జెట్‌లో 1/5 వ వంతు వాటా రెవెన్యూ సోర్స్‌గా రాబోయే కాలంలో 1/4లవంతు చేద్దాము, నగం చేద్దామనే కార్యక్రమం చేయకుండా చూడాలి. రవాణాశాఖ గురించి చెప్పాలంటే ప్రధానంగా ఆర్‌టిసికి సంబంధించి మనందరికి తెలుసు. ఆర్‌టిసి కార్మికులు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడానికి ప్రధానపాత్ర వహించారు. ఆ కార్మికుల సమస్యలు ఇంకా పరిష్కారం కావడం లేదు. ఆ కార్మికులు అనేక సందర్భాలలో ఉద్యోగ భద్రతకు సంబంధించి,వారి ఉద్యోగాలను రెగ్యులరైజేషన్ సంబంధించిన అంశాన్ని సవరణ చేయాలని కోరడం జరిగింది. పే స్కేల్ సంబంధించిన కార్యక్రమంతోపాటు వారికి రావల్సిన ఆరు డి.ఏలు కూడా ఇప్పటివరకు ప్రభుత్వం ఇవ్వలేదు. కార్మిక సోదరులు అనేక అంశాలు ప్రభుత్వ దృష్టికి అనేక సందర్భాలలో తీసుకొచ్చారు. సకలజనుల సమ్మె సమయంలో వారికి చెల్లించాల్సిన వేతనాలు ఇప్పటికి రాలేదు. ఆర్‌పిఎస్ 2013కి సంబంధించి .....

శ్రీ బాల్క సుమన్ :- అధ్యక్షా, వారు సభను తప్పుదోవపట్టిస్తున్నారు.

శ్రీ డి.శ్రీధర్‌బాబు :- అధక్ష్యా, రవాణాశాఖ మంత్రిగారు చెప్పే రిప్లై కూడా సుమన్‌గారే చెబుతారా?

(అధికారపార్టీపక్ష శాసనసభ్యుడు శ్రీ బాల్కసుమన్ అంతరాయం చేయసాగారు)

105 మంది సభ్యులు ఉన్నా, ఒక్కరు ఉన్నా సభ్యులందరూ సమానం. మీరు ఇచ్చిన 40 నిమిషాలలో 25 నిమిషాలు వాళ్లే అంతరాయం కలిగించారు. మేము ఏమి మాట్లాడుతాము. డెప్యూటీ స్పీకర్ చైర్‌లో మీరందరికి న్యాయం చేయాలని చూస్తే 25 నిమిషాలు వాళ్లే మాకు మాట్లాడనివ్వకుండా అంతరాయం కలిగిస్తున్నారు.

శ్రీ బాల్క సుమన్ :- అధ్యక్షా, సభ్యులుగా వారు పొలిటకల్ స్టేట్‌మెంట్స్ ఇవ్వకుండా, ఫాల్స్ అలిగేషన్స్ చేయకుండా మాట్లాడటానికి మీరు అవకాశం ఇచ్చారు. వారికి ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేసుకుని ప్రభుత్వాన్ని ఆపాదిస్తూ తప్పుడు సమాచారాన్ని ఇస్తూ మాట్లాడుతున్నప్పుడు మీరు కూడా 50 నిమిషాలు, గంటసేపు వారిని మాట్లాడిస్తే ఎలా? మేము 105 మంది సభ్యులము ఉన్నాము. మాకు మాత్రం ఒక్కో సభ్యుడు మాట్లాడటానికి 45 నిమిషాలు సమయం ఇస్తున్నారు. కాంగ్రెస్ పార్టీసభ్యులు ఆరుగురు మాత్రమే ఉన్నారు. వాళ్లకు ఒక్కొక్కరికి 50 నిమిషాలు, గంటసేపు సమయం ఇస్తే ఎలా? దయచేసి మీరు కూడా ఆలోచించండి. మా సభ్యులు కూడా అందరూ మాట్లాడాలి కదా. మంత్రులు సమాధానం ఇవ్వాలి, ఇప్పటికే సమయం అయింది. ఇంకా చాలా అంశాల మీద మాట్లాడాల్సి ఉన్నది.

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- అధ్యక్షా, ఆర్‌టిసి ఉద్యోగులకు సంబంధించిన అనేక అంశాలు గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకొచ్చాము. రాష్ట్ర రవాణాకి సంబంధించి ఇతర రాష్ట్రాల నుంచి వాహనాలను తీసుకొచ్చి తిరిగి ఆ వాహనాల రిజిస్ట్రేషన్ ఫీజు మన రాష్ట్రానికి సంబంధించిన సుంకం ప్రకారం కట్టకపోవడంతో మనకు, మన రెవెన్యూకు నష్టం జరుగుతున్నది, అరకొరగా ఉన్న రవాణాశాఖకు కూడా నిధులు రావడం లేదు. దానిని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఎవరైతే ఇతర రాష్ట్రాల నుంచి వాహనాలు తీసుకొస్తున్నారో మన రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారో వాళ్ల దగ్గర నుంచి ట్యాక్స్ కలెక్షన్ చేసే కార్యక్రమం చేయాలని కోరుతున్నాను. నిరుపయోగంగా ఉన్న ఆర్‌టిసి కాంప్లెక్స్‌లను లీజుకు ఇస్తున్నారు. కమర్షియల్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేసుకుని ఆర్‌టిసికి లీజు కట్టడం లేదు. దాని వల్ల ఆర్‌టిసికి కూడా నష్టం వాటిల్లుతున్నది. ఆర్‌టిసికి రావాల్సిన రాబడి రావడం లేదు. I can quote. నాదగ్గర ఉన్న ఆర్‌టిఐ సమాచారం ప్రకారమే నేను చెబుతున్నాను. వీటి విషయంలో కూడా దృష్టిసారించాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

హోమ్ అడ్మినిస్ట్రేషన్‌కి సంబంధించి బడ్జెట్‌లో గత సంవత్సరం బడ్జెట్ కంటే 31శాతం నిధులు పెంచడం జరిగింది. రాష్ట్ర డిజిపిగారి నివేదిక చూస్తే అడ్మినిస్ట్రేషన్‌కి కావాలసినవి అదేవిధంగా ఈ రోజు అవుట్‌కమ్ బడ్జెట్‌లో ఇచ్చిన ప్రతి అంశాన్ని కూడా మేము పరిశీలన చేయడం జరిగింది. మన రాష్ట్రంలో నేరాలు పెరిగిపోతున్నాయి. ఇది మేము చెప్పడం లేదు. రాష్ట్ర డిజిపి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లోనే 2021 మార్చి 31వతేదీ నాడు నేరాల పెరుగుదల శాతం 4.6 పెరిగిందని ఉన్నది. ఏ విధంగా నేరాలు పెరిగాయాయి, ఎస్.సి, ఎస్‌టి అత్యాచారాలు కానీ, పోక్సో చట్టం క్రింద కానీ, హత్యలు, కిడ్నాప్‌లు, రోడ్డు ప్రమాదాలకు, షీ టీమ్స్ ఏర్పాటు చేసినా మహిళలపై ఆకృత్యాలు జరుగుతున్నాయి. పోలీసుల యంత్రాంగం క్రింది నుంచి హోమ్‌గార్డు, కానిస్టేబుల్ దగ్గర నుంచి మొదలుపెడితే డిజిపి వరకు కూడా వాళ్లు స్వతంత్రంగా, స్వేచ్ఛగా పని చేయాలని మేము కోరుతున్నాము. పోలీసుశాఖ కూడా ఒక పార్టీకి సంబంధించిన విభాగంగా పని చేయకుండా ఉండేలా చూడాలని మేము కోరుతున్నాము. ఎందుకంటే అలాంటివి రెండు, మూడు సందర్భాలను దృష్టిలో పెట్టుకుని ప్రధానంగా ఈ రాష్ట్రంలో నెలకొల్పిన పరిస్థితులను బట్టే నేను చెబుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- క్రాంతిగారు మాట్లాడండి. శ్రీధర్‌బాబుగారు మీరు అయిదు నిమిషాల్లో పూర్తి చేస్తామన్నారు. పది నిమిషాలైన ఇంకా పూర్తి చేయడం లేదు.

శ్రీ చంటి క్రాంతికిరణ్ :- అధ్యక్షా, నాకు మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- శ్రీధర్‌బాబుగారు పూర్తి చేయండి.

శ్రీ డి.శ్రీధర్‌బాబు :- అధ్యక్షా, నేను మిమ్మల్ని కోరేదేమంటే, నేడు జరుగుతున్న ఉదంతాలను దృష్టిలో పెట్టుకుని మా ప్రాంతంలో జరిగిన ఒక హత్య వెనకాల ప్రజానీకం ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో చూసి మేము ఆవేదనతో చెబుతున్నాను.

3.40 మ. | మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- (సభ్యులు శ్రీధర్ బాబు గారిని ఉద్దేశించి) మీకు కావలసిన సమయం ఇచ్చాను. అయినా మీరు ఉపయోగించుకోవడం లేదు. ఇచ్చిన సమయాన్ని సద్వినియోగం చేసుకోండి. క్రిటిసైజ్ చేసుకుంటూ సమయం అంతా వృథా చేసుకుంటున్నారు. తొందరగా ముగించండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, ఈరోజు వ్యవసాయానికి సంబంధించి మేము అనేక సందర్భాల్లో రైతుబంధు అంశం గురించి గౌరవ మంత్రి గారిని కూడా కోరాము. ఈరోజు ఈ రాష్ట్రంలో 12 నుండి 15 లక్షల మంది కౌలు రైతులున్నారు. వ్యవసాయ పెట్టుబడికి సంబంధించి రైతుబంధు వ్యవసాయం చేసుకునే వారికి ఇస్తే బాగుంటుంది. ఆ కౌలు రైతుల గురించి పరిశీలన చేయమని కోరుతున్నాను. మిర్చి పంటకు తెగుళ్లు వచ్చి రైతులు నష్ట పోతే, మొన్న వరంగల్ అర్బన్ ప్రాంతాలకు గౌరవ మంత్రి గారు వెళ్లడం జరిగింది. అదేవిధంగా మా మహదేవ్‌పూర్ మండలానికి సంబంధించిన మిర్చి రైతులు ఈ కొత్తరకం తెగుళ్లు వచ్చి నష్టపోవడం జరిగింది. గోదావరి నది ఒడ్డున ఉన్న ప్రతి ఒక్క మిర్చి రైతు దీనివల్ల నష్టపోయారు. ఆ నష్టపోయిన రైతు సోదరుడికి ఇన్‌పుట్ సబ్సిడి ఇవ్వలేదు కాబట్టి ఆ ఇన్‌పుట్ సబ్సిడి ఇచ్చే కార్యక్రమం చేయాలని కోరుతున్నాను. జనవరి 2022వ తేదీ లోపల రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని నవంబరు, 2019లో నష్టపోయిన రైతు సోదరులకు హైకోర్టు ఒక జడ్జిమెంట్ ఇచ్చింది. అంత మంది రైతు సోదరులకు ఇచ్చే నష్టపరిహారం అంశానికి సంబంధించి ఈ బడ్జెట్ సమావేశాల్లో లేదు.

మేము అడుగుతున్నాం. సోదరుడు సుమన్ గారి నియోజకవర్గంలో, నా నియోజకవర్గంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి అధిక వర్షం వల్ల, నీళ్లు లిఫ్ట్ చేయడం వల్ల వరదలు వచ్చి రైతు సోదరులకు పంట నష్టం జరిగింది. అటువంటి పరిస్థితి రేపు రాకుండా ఉండాలంటే భూసేకరణ చేయాలి. రెండవది, పంట నష్టపోయిన రైతాంగ సోదరులకు ఇన్‌పుట్ సబ్సిడీ గాని లేదా నష్టపరిహారం గాని ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నాను. ఋణ మాఫీకి సంబంధించి కూడా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ఈ బడ్జెట్‌లో పూర్తి స్థాయిలో ఋణ మాఫీ ఇచ్చే కార్యక్రమం చేయాలి. పెద్దలు శ్రీనివాస్ యాదవ్ గారి యానిమల్ హస్బెండ్రీ అండ్ ఫిషరీస్‌కి సంబంధించి గొర్రెల పథకానికి ఈసారి బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించారు. ఆ డబ్బులు సరిపోవు. దానికి సంబంధించి దాదాపు రూ.6000కోట్లు అవుతుందని అంచనాలున్నాయి. దానికి సంబంధించి కూడా తిరిగి సవరణ చేసి బడ్జెట్ కేటాయింపులు అధికంగా చేయాలని కోరుతున్నాను. కో-ఆపరేటివ్ బ్యాంకులకు సంబంధించి పౌల్ట్రీ ఫార్మ్స్ పెట్టుకునే వారికి లోన్ ఇస్తే 6 శాతం రీయింబర్స్‌మెంట్ చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఈరోజు దాని విషయంలో ప్రస్తావన లేదు.

అలాగే సివిల్ సప్లైస్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి ఆనాడు మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రేషన్ షాపులో 9 వస్తువులు ఇచ్చే వాళ్లం. ఈరోజు ఒక్క బియ్యం మాత్రమే ఇస్తున్నారు. అది బియ్యం షాపు అయిపోయింది. అక్కడ రేషన్ షాపులో డీలర్లకు సంబంధించి ప్రతి క్వింటాల్‌కు వారికి ఇచ్చే 70 రూపాయల కమీషన్ సరిపోవడం లేదు కాబట్టి ఆ కమీషన్‌ను పెంచాలని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. చత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా వంటి రాష్ట్రాలలో రేషన్ షాపు డీలర్లకు వంద రూపాయలు ఇస్తున్నారు. మన దగ్గర కూడా వంద రూపాయలు ఇవ్వాల్సిన అవసరముంది. ఈరోజు ఎమ్మెల్యేస్ పాయింట్ నుండి రేషన్ షాపు డీలర్ దగ్గరికి 50 కేజీల బస్తా వస్తే, దాంట్లో 48 కేజీలే రావడం వలన లబ్ధిదారులకు కూడా అదేవిధంగా తక్కువ చేసి ఇవ్వడం జరుగుతోంది. దీనివల్ల లబ్ధిదారులు నష్టపోతున్నారు. ఈరోజు మనం టెక్నాలజీని ఉపయోగిస్తున్నాం కనుక ఆ రేషన్ షాపు డీలర్ కూడా నష్టపోతున్నాడు. ఈరోజు 18 వేల పైచిలుకు మంది వరకు రేషన్ షాపు డీలర్లు ఉన్నారు. వారి సమస్యలను కూడా దృష్టిలో పెట్టుకొని పరిష్కారం చేయవలసిందిగా

మీద్వారా కోరుతున్నాను. సబ్జెక్టు పరంగా లేని ఏదైనా అంశం ఉంటే, మీరు రికార్డులో నుంచి తొలగించండి. మేము మాట్లాడేది, ఈ బడ్జెటులో ప్రతీ పైసా సరైన విధానంలో ఉపయోగించుకోవాలి, అది కూడా constructive criticism తో మేము చెప్పిన మాటలు తప్పు అనిపిస్తే, మీరు రికార్డులో నుంచి తొలగించవచ్చని మేము గట్టిగా చెబుతున్నాం.

శ్రీ చంటి క్రాంతికిరణ్(ఆంథోల్):- అధ్యక్షా, నాకు ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నీళ్లు, నిధులు, నియామకాలే ట్యాగ్‌లైన్‌గా సాగిన తెలంగాణ ఉద్యమ మానసపుత్రిక ఈ ప్రభుత్వం. కొన్నాళ్ల పాటు వలస పాలకుల క్రింద వివక్షకు గురై నలిగి పోయిన తెలంగాణ కేసీఆర్ గారి నాయకత్వంలో ఇప్పుడిప్పుడే పునరుజ్జీవనం పొందుతుందని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. ఆనాడు ఆంధ్ర పాలకులు మన నీళ్లను వాడుకొని మోసం చేశారు. మన పంట పొలాలను బీడుగా మార్చారు. ఈనాడు కేసీఆర్ గారు కాళేశ్వరం ద్వారా మొత్తం తెలంగాణ ప్రాంతాన్ని సాగులోకి తీసుకు రావడం జరిగింది. అట్లాగే మన నిధులను సమర్థవంతంగా పేద ప్రజలకు, వెనుకబడిన వర్గాలకు ఉపయోగిస్తూ, పాలన సాగిస్తూ, నిన్న మన నియామకాలకు సంబంధించిన కీలక నిర్ణయం తీసుకుని, ఎవరైతే తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసారో, ఏ లక్ష్యం కోసమైతే తెలంగాణ ఉద్యమంలో చనిపోయారో వారందరి కోసం ముఖ్యమంత్రి గారు ఉద్యోగ ప్రకటన చేసినందుకు వారికి నేను శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నాను.

70 ఏళ్ల స్వాతంత్ర్యం తరువాత కటిక దరిద్రంలో ఉంటూ ఇంకా అదే జీవితాన్ని అనుభవిస్తున్న దళితుల జీవితాలలో వెలుగులు నింపాలని దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ఒక దళిత బిడ్డగా, దళిత ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి గారికి జీవితకాలం రుణపడి ఉంటానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రపరిపాలన సజావుగా సాగితేనే శాంతిభద్రతలు సజావుగా సాగుతాయని మొదటి నుంచి ప్రతి ఒక్కరు భావిస్తున్నదే. సమైక్య రాష్ట్రంగా ఉన్నప్పుడు మన రాష్ట్రంలో ఎన్నో అరాచకాలు జరిగాయి. ఇంతకు ముందు శ్రీధర్‌బాబు గారు చెప్పినట్లు రాష్ట్రంలో హత్యలు, అరాచకాలు పెరిగిపోయాయి అని ఏ లెక్కలు చూసి చెబుతున్నారో తెలియదు గాని, అప్పటికీ ఇప్పటికీ బేరీజు వేసుకుంటే, రాష్ట్రంలో శాంతిభద్రతలు చాలా భేషుగ్గా అదుపులో ఉన్నాయని వందశాతం చెప్పవచ్చు. ఎందుకంటే మీడియాలో పనిచేసిన అనుభవం నాకు ఉంది. అప్పుడు జరిగిన క్రైమ్ రేట్‌కి, ఇప్పుడు చూస్తున్న క్రైమ్ రేట్‌కి మన కంటికి కనిపిస్తున్న క్రైమ్ రేట్‌కి చాలా తేడా ఉందని మనకు చాలా స్పష్టంగా కనిపిస్తుంది. శాంతిభద్రతల పరిరక్షణ సజావుగా సాగుతుంది కాబట్టే ఇక్కడ పెట్టుబడులు వస్తున్న వాస్తవాన్ని మనం ఇక్కడ చూస్తున్నాం. ఐటి రంగంలో కావచ్చు, పరిశ్రమల రంగంలో కావచ్చు రోజుకు అనేకవేల కోట్ల పెట్టుబడులు మన రాష్ట్రానికి వస్తున్నాయంటే ఇక్కడ తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య లేదు, ప్రశాంతమైన వాతావరణం ఇక్కడ ఉన్నది, లా అండ్ ఆర్డర్ అదుపులో ఉందని నమ్మి, ఇక్కడికి వస్తే మాకు భరోసా ఉంటుందనే ఒక నమ్మకంతో తెలంగాణకు వచ్చి పెట్టుబడులు పెడుతున్నారు. ఇక్కడ శాంతిభద్రతలు సరిగా లేవు, వివిధ రకాల నేరాలు, హత్యలు ఎక్కువగా జరుగుతున్నాయని చెబుతున్న ఆ నాయకులందరూ కూడా ఒక్కసారి గతాన్ని తెలుసుకుంటే బాగుంటుంది. ఒకప్పుడు మనం చూసినట్లయితే, ల్యాండ్ సెటిల్‌మెంట్‌లు, కిడ్నాప్‌లు, బలవంతపు వసూళ్లు, హైదరాబాద్ నగరంలో జరగని నేరమంటూ ఉండేది కాదు. వేరే రాష్ట్రాలు, నార్త్ ఇండియా, ఢిల్లీ నుంచి వచ్చిన క్రిమినల్స్, అలాగే రాయలసీమ నుంచి వచ్చే ఫ్యాక్షన్ ముఠాలు అందరికీ సెటిల్‌మెంట్ కేంద్రంగా హైదరాబాద్ ఉండి ఒకరికొకరు బాంబులు వేసుకునే వారు, ఒకొరికొకరు నరుక్కునే పరిస్థితి ఉండేది. అంతేకాకుండా మన హైదరాబాద్‌లోని పాతబస్తీలో అల్లర్లు వాళ్లే సృష్టించే వాళ్లు. ఈరోజు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని అదుపులోకి వచ్చి, ఇప్పటి వరకు కర్ఫ్యూ అనే పదమే మనకు వినపడకుండా, కనబడకుండా చేశారంటే అది మన పోలీసుల సమర్థత, కేసీఆర్ గారి ప్రభుత్వం చేయగలిగిందని చాలా గర్వంగా చెబుతున్నాను. మా కంటే ఎక్కువ హైదరాబాద్‌లో కర్ఫ్యూను అనుభవించిన మీకు తెలుసు. మీ తరువాత మా జనరేషన్, మా తరువాత వచ్చే జనరేషన్‌కి కర్ఫ్యూ అంటే ఎట్లా ఉంటుంది అనే పరిస్థితి ఇవ్వాళ శాంతిభద్రతల పరిరక్షణ

మూలంగానే వచ్చిందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి, పోలీసులుకు కితాబునిస్తున్నాను.

అలాగే ప్రజల జీవితాల్లో చీకటి నింపే జూదాలు, క్లబ్‌లు, మట్కాలు వంటి వాటికి వ్యసనమై కొన్ని వేల మంది జీవితాలు నాశనం చేసుకున్న సంఘటనలు మన రాష్ట్రంలో ఉన్నాయి. కర్ణాటక శివారుకు వెళ్లి మట్కా ఆడేవాళ్లు, హైదరాబాద్‌లో క్లబ్‌లకు వెళ్లి తమ భూములను, ఆస్తులను తాకట్టు పెట్టుకొని ఆడేవాళ్లు. అటువంటి వారిలో కొందరు ఆత్మహత్యలు కూడా చేసుకునేది. ఈనాడు తెలంగాణ ప్రభుత్వం కొత్తగా వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక రెవ్యూ మీటింగు పెట్టి, వీటన్నింటిని నిషేధించి మొత్తం క్లబ్‌లు లేని హైదరాబాద్‌గా చేసిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

3.50 మ. అలాగే హైదరాబాదులో డ్రగ్స్ ఎక్కడ పడితే అక్కడ దొరికేది. దానిని కంట్రోల్ చేయడం ఎవరి తరం అయ్యేది కాదు. కానీ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పెట్టి గ్రామీణ స్థాయిలో దొరికే గంజాయి అమ్మకాలపై కూడా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్న ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానిది. ఎందుకంటే చాలా గ్రామీణ ప్రాంతాల్లో గంజాయినే అమ్ముకుంటూ వ్యాపారం చేసే పరిస్థితి ఉండేది. వాటన్నింటిని కట్టడి చేసి డ్రగ్స్ చలామణి చేస్తున్న వారందరిని కంట్రోల్ చేసిన ఘనత ప్రభుత్వానిదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. శాంతి భద్రతల నిర్వాహణలో ఇప్పటి వరకు ప్రభుత్వం చాలా కృషి చేసింది. మన హైదరాబాదు నగరంలో ట్రాఫిక్ బంపర్ టూ బంపర్ ఉండేది. కూకట్‌పల్లి నుంచి కోఠికి వెళ్లాలన్నా కనీసం గంటన్నర సమయం పడుతుండేది. కానీ ట్రాఫిక్ రెగ్యులేషన్ మూలంగా ఎక్కడిమంచైనా అరగంట సమయంలో చేరుకునే పరిస్థితి మన నగరంలో వచ్చిందంటే ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు చాలా సమర్థవంతంగా పనిచేస్తున్నారని అవగతమవుతోంది.

అలాగే నేరాలు చేసి తప్పించుకునే వాళ్లు గతంలో చాలా మంది ఉండేవారు. కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత దాదాపు 20 లక్షల సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో, ప్రతి గల్లీలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఆయా ప్రాంతాల్లో సంఘ విద్రోహశక్తుల కదలికల్ని ఎప్పటికప్పుడు పసిగడుతూ, నేరాలను కంట్రోల్ చేసే పరిస్థితి ఏర్పడింది. అంతే కాకుండా రాష్ట్రంలో ఉన్న సిసి కెమెరాలన్నింటిని కూడా ఒకే దగ్గర మానిటరింగ్ చేసే సెంట్రల్ కమాండ్ కంట్రోల్‌ను మన రాష్ట్రంలో నెలకొల్పడం జరిగింది. ప్రపంచంలోనే సింగపూర్ తరువాత భారత దేశంలో మన రాష్ట్రంలో ఉన్నదని ఈ సందర్భంగా గర్వంగా తెలియజేస్తున్నాను. శాంతిభద్రతలు చాలా బ్రహ్మాండంగా అమలు చేస్తున్నారు. పోలీసు అధికారులు కూడా జవాబుదారీతనంగా ఫ్రెండ్లీగా ఉంటున్నారు. ఇంతకు ముందు ఏదైనా సమస్య వస్తే ఫిర్యాదు చేయడానికి పోలీసు స్టేషన్‌కి వెళ్లితే నానా రకాలైన ఫార్మాలిటీస్ ఉండేవి. కనీసం ఫిర్యాదు ఇచ్చే వ్యక్తికి కనీస మర్యాద కూడా ఇచ్చే వారు కాదు. కానీ ఇప్పుడు ఆన్‌లైన్‌లో, ఫోన్లో ఫిర్యాదు చేసినా కూడా వెంటనే స్పందిస్తూ వారి ఫిర్యాదుని తీసుకుని, వారికి న్యాయం చేసే పరిస్థితి పోలీసు శాఖ చేస్తోందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. అంతే కాకుండా ఇంతకు ముందు ఏదైనా సంఘటన జరిగిన ప్రాంతానికి నేరుగా రావాలంటే కొన్ని గంటల సమయం పట్టేది. కానీ ఇప్పుడు పోలీసులకు నేరం జరిగిందని ఫోన్ చేస్తే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆ నేరస్తులను పట్టుకోవడం లేదంటే నేర తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని తెలియజేస్తున్నాను.

గతంలో ఎంత పటిష్టమైన పోలీసు వ్యవస్థ ఉన్నప్పటికీ మహిళలపై అఘాయిత్యాలు జరిగేవి. ఒంటరి మహిళ స్కూటర్‌పై వెళ్తున్నా, కారులో వెళ్తున్నా కూడా వాళ్లను కిడ్నాప్ చేయడం, వేధించడం వంటి సంఘటనలు నిత్యం కనిపించేవి. కానీ షీ-టీమ్ యాప్ వచ్చిన తరువాత, వాళ్ల మొబైల్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఎటువంటి సంఘటన జరిగినా వెంటనే యాప్‌లో అప్‌లోడ్ చేయడంతో కొన్ని క్షణాల్లో పోలీసులు వారి యోగక్షేమాలు తెలుసుకోవడం, వెంటనే ట్రాక్ చేసి వారిని క్షేమంగా తీసుకురావడం లాంటి వందల సంఘటనలు జరిగాయని మనవి చేస్తున్నాను. ఇప్పటి వరకు పోలీసులకు దాదాపు ఎనిమిది లక్షలా యాభైవేల కాల్స్ రాగా పోలీసులు రెస్పాండై ఆదుకున్నవి దాదాపు ఎనిమిది లక్షలు. పోలీసు అధికారులు సమర్థవంతంగా పనిచేస్తున్నారు. లాఠీతో

బెదిరించి నేరాన్ని ఒప్పించాలనే విధంగా కాకుండా ఫ్రెండ్లీగా ఉంటూ నేరస్తులలో పరివర్తన తీసుకొస్తున్నారు. తెలంగాణ పోలీసు వ్యవస్థ భారతదేశానికే ఆదర్శంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబుగారు రాష్ట్రంలో హత్యలు పెరిగిపోయాయని చెప్పడం జరిగింది. ఇలాంటి రాజకీయ స్టేట్‌మెంట్లు తప్ప, ప్రాక్టికల్‌గా చూస్తే బాగుంటుంది. ప్రజలందరూ హాయిగా నిద్రపోయే పరిస్థితి వచ్చింది. మేము కూడా 20,30 సంవత్సరాల నుంచి హైదరాబాదులో ఉంటున్నాము. సమ్మర్ వచ్చిందంటే రాత్రిపూట దొంగలు డోర్స్ పగలగొట్టి ఇంట్లోకి వచ్చిన సంఘటనలు ఉండేవి. వారిని పోలీసులు వెంబడించి ఎన్‌కౌంటర్ చేసిన సంఘటనలు మనం అనేకం చూశాము. ఎవరైనా ఇంటికి తాళం వేసి ఊరికి వెళితే తెల్లారేసరికి ఆ ఇల్లు మొత్తం ఖాళీ అయిపోయే పరిస్థితి గతంలో ఉండేది, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఎవరైనా బయటికి వెళ్లేటప్పుడు పోలీసులకి సమాచారం ఇచ్చి వెళితే, వారు తిరిగి వచ్చే వరకు ఎటువంటి దొంగతనాలు జరగకుండా చూసుకునే పరిస్థితి ప్రస్తుతం నెలకొన్నదంటే, పటిష్టమైన పోలీసు వ్యవస్థ, ఎంత పటిష్టమైన నిఘా వ్యవస్థ మన దగ్గర ఉందనేది మనం అర్థం చేసుకోవచ్చు. రాజకీయాల కోసం ఎంత మాట్లాడినా సరే, మన పోలీసు వ్యవస్థ నేరాల తగ్గింపులో, నేరాలను అరికట్టడంలో, నేరస్థులను వెతికి పట్టుకోవడంలో దేశంలో అందరి కంటే ముందు ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. పోలీసుల వ్యవస్థ అంత పటిష్టంగా ఉన్నప్పటికీ మారుతున్న కాలంలో సోషల్ మీడియా వచ్చిన తరువాత కఠిన చర్యలు తీసుకోవడంలో పోలీసులు వెనకబడ్డారని అనిపిస్తోంది. ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రిగారిని, కుటుంబ సభ్యులను, శాసన సభ్యులను, మంత్రులను వ్యక్తిగతంగా కించపరుస్తూ రోజూ అబద్ధాలతో ప్రచారం చేసే సైట్లు ఎక్కువ అవుతున్నప్పటికీ పోలీసులు దాని పట్ల కఠినంగా వ్యవహరించడం లేదనే అభిప్రాయం మాలో ఉంది. తెలంగాణ ఇప్పుడిప్పుడే పునరుజ్జీవం పొందుకుంటూ మంచి వాతావరణంలో ఉన్నందున ఈ వాతావరణాన్ని కలుషితం చేసే శక్తులు, సోషల్ మీడియాని అడ్డంపెట్టుకుని అల్లకల్లోలం సృష్టించే పరిస్థితి ఏర్పడుతున్నందున వాటిని కట్టడి చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని తెలియజేసుకుంటూ, అన్ని విభాగాల్లో పోలీసులు సమర్థవంతంగా పనిచేస్తున్నందుకు పోలీసు శాఖను అభినందిస్తున్నాను. వీటన్నింటిని గొప్ప మార్గదర్శకంగా, విజన్‌తో నడుపుతున్న గౌరవ ముఖ్యమంత్రిగారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పోలీసు శాఖకు సంబంధించిన పద్దుకు నేను సమ్మతం తెలుపుతూ ఈ పద్దుపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి, తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. జై తెలంగాణ.

డా. ఎం. సంజయ్ (జగిత్యాల):- అధ్యక్షా, రెవెన్యూ పరిపాలనా సంస్కరణలపై మాట్లాడే అవకాశం కల్పించిన శాసన సభా వ్యవహారాల మంత్రిగారికి, తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎన్నో సంస్కరణలు గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకురావడం జరిగింది. దానిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పది జిల్లాలను ముప్పై మూడు జిల్లాలుగా చేయడం జరిగింది. దానితోపాటు 43గా ఉన్న రెవెన్యూ డివిజన్లను 73 రెవెన్యూ డివిజన్లుగా, 459 మండలాలను 590గా, రెండు పోలీసు కమిషనరేట్‌లను తొమ్మిదిగా, 139 సబ్ డివిజన్లు 163గా, 680 సర్కిల్స్‌ను 715 గా చేయడం జరిగింది. అదేవిధంగా 8,690 గ్రామ పంచాయతీలను 12,750 గ్రామ పంచాయతీలుగా చేయడం జరిగింది. ఈ విధంగా ఎన్నో సంస్కరణలు తీసుకురావడం జరిగింది. దానిలో భాగంగా ఎవరూ చేయని సాహసం- ఎప్పుడో 1931వ సంవత్సరంలో దాదాపు 88 సంవత్సరాల క్రితం భూ రికార్డుల ప్రక్షాళన జరిగింది. అప్పటి నుంచి ఎవరూ చేయని సాహసాన్ని మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు భూ రికార్డుల ప్రక్షాళన చేసి, ధరణి వెబ్‌సైట్ ద్వారా దాదాపు 99శాతం మంది ప్రజలకు పక్కా పాస్‌పుస్తకాలు అందించడం జరిగింది. అలా చేసిన సందర్భంలో సీనియర్ శాసన సభ్యులు శ్రీధర్‌బాబుగారు దానిలో ఉన్నటువంటి లోసుగులు సర్వే నెంబరు మిస్సింగ్‌లు, కొన్ని అసైన్డ్ భూముల విషయం గురించి మాట్లాడి మొత్తం ఫెయిల్యూర్ అయినట్లు మాట్లాడం జరిగింది, ఇది బాధాకరం. గౌరవ ముఖ్యమంత్రిగారు భూ రికార్డుల ప్రక్షాళన

చేయడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో మొత్తం ఎన్ని ఎకరాల భూమి ఉంది, దానిలో వ్యవసాయ భూమి ఎంత, వ్యవసాయేతర భూమి ఎంత, అటవీ భూములు ఎన్ని, కుంటలు, చెరువులు ఎన్ని అనేవి పూర్తి స్థాయిలో తెలియజేసే విధంగా చేయడం జరిగింది. గతంలో ఒక జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే దాదాపు 200 కిలోమీటర్లు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది.

4.00 సా. గతంలో ఉన్న పది జిల్లాలను 33 జిల్లాలు చేసిన తరువాత ఏ జిల్లా కేంద్రానికైనా ఒక మూల నుంచి ఒక మూలకు గంట సమయంలోనే పోగల్గుతున్నాము. ఒకప్పుడు ఒక జిల్లా అంటే 30 నుంచి 35 లక్షల జనాభా ఉండేది. కానీ ఇప్పుడు 5 నుంచి పది లక్షల జనాభాతో జిల్లాలు ఏర్పడ్డాయి. ఉదాహరణకు నేను జగిత్యాల జిల్లా హెడ్‌క్వార్టర్ నుంచి గౌరవ ముఖ్యమంత్రి గారి దయతో శాసనసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నాను. ఇవ్వాళ మా జిగిత్యాల జిల్లా ఒక బతుకమ్మ మాదిరిగా ఉన్నది. ఎటు వెళ్లాలన్నా 50 కిలోమీటర్లకంటే ఎక్కువ దూరం లేదు. ఒకప్పుడు కరీంనగర్‌కు వెళ్లాలంటే వంద కిలోమీటర్లు వెళ్లాల్సిన ప్రాంతం. ఇవ్వాళ జిల్లాకు సంబంధించిన వ్యవసాయ అధికారి కావచ్చు, విద్యాధికారి కావచ్చు, పశు వైద్యాధికారి కావచ్చు, ఈ రకంగా సుమారు అరవై శాఖల అధికారులు జిల్లా కేంద్రాలలో ఉంటున్నారు. జిల్లా అనగానే కలెక్టరు వచ్చిండు, ఇంకొకరు వచ్చిండు అన్నట్లుగా కాకుండా ఈ పరిపాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాలు ఏర్పడటంతో కొత్త రెవెన్యూ డివిజన్‌లు కూడా వచ్చాయి. మా జిల్లాకు సంబంధించి కొత్త రెవెన్యూ డివిజన్ కోరుట్లకు వచ్చింది. అదే విధంగా కొత్త మండలాలు, కొత్త గ్రామాలు కూడా వచ్చాయి. వీటి వలన పరిపాలనా సౌలభ్యం ఏర్పడటమే కాకుండా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నది. ఇటువంటివన్నీ గౌరవ ముఖ్యమంత్రి గారు చేస్తుంటే ప్రతిపక్ష నాయకులకు కనబడకుండా ఏవో కొన్ని విషయాలలో విమర్శలు చేయడం తప్ప ప్రభుత్వం చేస్తున్న ఒక్క మంచి పని గురించైనా ఈ సభలో వారు చెప్పడం లేదు.

భూ రికార్డుల ప్రక్షాళనకు సంబంధించి ధరణి వెబ్‌సైట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. రాష్ట్రంలోని ఏ రైతయినా ఒక మండల కేంద్రానికి వెళ్లి స్లాట్ బుక్ చేసుకుంటే చెప్పిన టైంకు తహశీల్దారు గారు అక్కడ ఉండి రిజిస్ట్రేషన్ చేసి ఇ-పాస్ పుస్తకాన్ని అప్పటికప్పుడు అందిస్తున్నారు. ఆ తరువాత వారం రోజుల లోపల పాస్‌పోర్టు ఇంటికి వచ్చినట్లుగా పాస్ పుస్తకం ఇంటికి వస్తున్నది. ధరణి పోర్టల్ ద్వారా కంప్యూటరైజ్ అయిన భూములకు సంబంధించిన పరిస్థితిని ఇక్కడి వారే కాకుండా విదేశాలలో ఉంటున్న మనవాళ్లు కూడా ఎప్పటికప్పుడు చూసుకునే పరిస్థితి కొత్తగా ఏర్పడింది.

నేను డాక్టరును అయినప్పటికీ నేను కూడా గ్రామీణ వ్యవస్థ నుంచి వచ్చినవాడినే. నాకు కూడా భూములున్నాయి, ఈ సభలో భూములున్నవారు ఉన్నారు. గతంలో భూములకు సంబంధించి ఎన్నో సమస్యలను మనం చూశాం. నేను రాజకీయాలకు వచ్చిన తరువాత ఒక టర్మ్ ఓడిపోయినా ప్రజా జీవితంలోనే ఉన్నప్పుడు నా దగ్గరికి ఎంతో మంది వచ్చి సార్ నాపేరు మూడు, నాలుగు సంవత్సరాల క్రితం పహాని కాలమ్‌లో ఉండేది కానీ ఇప్పుడు తీసేశారని అడిగేవారు. ఇంకొకరు వచ్చి నాపేరు తీసేసి ఇంకొకరి పేరు పెట్టారని చెప్పేవారు లేదంటే సర్వే నంబర్లు తప్పు రాశారని చెప్పేవారు. కానీ మన గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న ఈ ధరణి పోర్టల్ నిర్ణయం వల్ల ఎవరూ ట్యాంపర్ చేసే అవకాశం లేకుండా చేయడమనేది చాలా హర్షనీయమైనదని ఈ సభ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రకంగా ఎన్నో రకాల భూ సంస్కరణలు, భూసేకరణ చట్టం వంటివి తీసుకురావడం వలన కాలువలు, చెరువులు, ప్రాజెక్టుల ద్వారా ఎవరైతే భూ నిర్వాసితులైతున్నారో వాళ్లకు చాలా సులభంగా నష్టపరిహారంతోబాటు రీహ్యాబిలిటేషన్‌ను కల్పించే విధంగా ఎన్నో చట్టాలను మన ముఖ్యమంత్రిగారు తీసుకొచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అదే విధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత దేశంలో ఎక్కడా లేని విధంగా "రైతుబంధు" పథకాన్ని టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. "రైతుబంధు" ఇవ్వాలంటే పక్కాగా భూ రికార్డులు ఉండాలి. సదరు భూ రికార్డులు ప్రతీది కంప్యూటరైజ్డ్ కావడం వలన "రైతుబంధు" డబ్బుకు సంబంధించి ఒకసారి హైదరాబాదులో మీటు నొక్కితే మన

ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా టింగ్, టింగ్‌మని దాదాపు 63 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి ఒక్కరోజులోనే దాదాపు 15వేల కోట్ల రూపాయలు జమ అవుతున్నాయి. ఇప్పటివరకు మొత్తం కలిపి చూస్తే 50వేల కోట్ల రూపాయల వరకు మన అకౌంట్లలో జమ అయ్యాయంటే అది మన ముఖ్యమంత్రి గారి గొప్పతనమని తెలియజేస్తూ, ఇన్ని రకాల సంస్కరణలు తీసుకొచ్చి ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.DEPUTY SPEAKER :- Discussion on Demands for Grants is over. I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to give reply to the Demands for Grants on Revenue, Registration and Relief.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ):- అధ్యక్షా, ఈరోజు రెవెన్యూ పద్దుపై గౌరవ సభ్యులు మౌజంఖాన్ గారు, జీవన్‌రెడ్డి గారు, శ్రీధర్‌బాబు గారు, క్రాంతికిరణ్ గారు మరియు డా.సంజయ్ గారు మాట్లాడటం జరిగింది. వారు మాట్లాడుతూ కొన్ని విలువైన సూచనలు మరియు వారి అభిప్రాయాలు కూడా తెలియజేసినందుకు వారికి నా ధన్యవాదాలు.

ఈ రెవెన్యూ పద్దును నేను ఇవ్వాళ గౌరవ ముఖ్యమంత్రి గారి తరఫున ప్రవేశపెట్టడం జరుగుతున్నది. రెవెన్యూ శాఖ మన రాష్ట్ర ప్రభుత్వానికి నోడల్ డిపార్ట్‌మెంట్ అట్లాగే ఇదొక ఓల్డెస్ట్ అడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్‌మెంటు. ఇది గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అంటే స్పెసిఫిక్‌గా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నెట్‌వర్క్ కలిగి ఉండి దాదాపు 10వేలా 942 రెవెన్యూ గ్రామాలు, 594 మండలాలు, 74 రెవెన్యూ డివిజన్‌లతో నెట్‌వర్క్ కలిగి ఉన్నది రెవెన్యూ డిపార్ట్‌మెంటు. మన గౌరవ ముఖ్యమంత్రిగారు కొత్త రెవెన్యూ చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చిన తరువాత రెవెన్యూ డిపార్ట్‌మెంటు మండల స్థాయిలో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్‌లు, క్రయ, విక్రయాలు, మ్యుటేషన్‌లు, నక్సెషన్స్, పాస్ పుస్తకాలు జారీ చేయడం, భూసేకరణ పనులు చూడటం, ప్రభుత్వం తలపెట్టిన అనేక ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్స్ ఏవైతే ముఖ్యమైన ప్రోగ్రామ్స్ ఉన్నాయో అవి మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, డబుల్ బెడ్రూం ఇండ్లు, హరితహారం వంటి కార్యక్రమాలను అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు కావడానికి కృషి చేయడం జరుగుతున్నది. అట్లాగే ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలకు రిలీఫ్ మెజర్స్‌ను అందుబాటులోకి తేవడం, అట్లాగే ప్రజా ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారం కోసం కృషి చేయడం, ఏ రకమైన ఎన్నికలు వచ్చినా ఆ ఎన్నికలను సజావుగా కండక్ట్ చేయడం వంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ ఇతర శాఖలకు ఏమైనా అలాట్ చేయనివి ఉంటే అవి కూడా చేస్తూ, పౌర సేవలకు సంబంధించి కూడా దాదాపు 5వేలా 433 మీ-సేవ సెంటర్ల అజమాయిషీని ఈ రెవెన్యూ శాఖనే చేస్తున్నది. మీ-సేవ సెంటర్ల ద్వారా 74 రకాల సేవలను పౌరులకు అందించడం జరుగుతున్నది.

4.10 సా. అధ్యక్షా, 2021-22 సంవత్సరంలో మీసేవ ద్వారా పౌర సేవలకు గాను, పౌరులు తమకు ఈ సేవలు కావాలని 40,22,000 దరఖాస్తులు పెట్టుకుంటే ఈ సంవత్సరం 30,36,000 దరఖాస్తులను క్లియర్ చేయడం జరిగింది. అట్లాగే కుల ధృవీకరణ పత్రాలు 11,37,000 జారీ చేయడం జరిగింది. ఆదాయ పత్రాలు 17,54,000 మీసేవా సెంటర్స్ ద్వారా జారీ చేయడం జరిగింది. అలాగే ease of doing business లో భాగంగా ప్రతి మండల కార్యాలయాల్లో భూమి యొక్క వివరాలు అంటే, సర్వే నెంబర్స్ మరియు పాస్‌బుక్‌ల నెంబర్లతో వాటి ఆధారంగా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు వెరిఫై చేసే విధంగా ఆన్‌లైన్‌లో పెట్టాం. Village Revenue Maps కూడా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి. అట్లాగే ఒక ప్రాపర్టీ మనం కొనాలనుకుంటే దాని చరిత్ర తెలుసుకోవాలంటే, ఇంతకుముందు ఆ ప్రాపర్టీ ఎవరెవరి పేరు మీద ఉందనేది తెలుసుకోవడానికి ఇ.సి. అని ఉంటుంది. అలాంటి ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్స్ వివరాలు ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో అందుబాటులో పెట్టడం జరిగింది. దానివల్ల confusion లేకుండా, అవినీతిరహితంగా కార్యక్రమాలు జరగడానికి వీలు అవుతుంది.

అట్లాగే, ఇంకొక సామాజిక స్పృహ కలిగినటువంటి కార్యక్రమం. గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్నటువంటి ఒక అద్భుతమైన కార్యక్రమం. పేదింటి ఆడబిడ్డ పెళ్లైతే కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ కింద వారికి రూ. 1,01,116/- అందించే కార్యక్రమం ఏదైతే ఉన్నదో ఆ కార్యక్రమానికి దరఖాస్తు స్వీకరించడం నుండి క్షేత్ర స్థాయిలో పరిశీలించి లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం వరకు మొత్తం కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖనే చూస్తోంది. మనకు తెలుసు ఇంతకుముందు భూముల క్రయ-విక్రయాలు తెల్ల కాగితాల మీదనే జరిగేది. బ్యాంకులో లోన్ కొరకు వెళ్లినప్పుడు అవి పనికిరాకపోయేవి. ఆ భూముల వివరాలు రికార్డుల్లో లేక రైతులు ఇబ్బందుల పాలు అయ్యేవారు. పొజీషన్‌లో ఉంటారు గానీ, రికార్డుల్లో వారి పేరు ఉండదు. ఈయన దగ్గర తెల్ల కాగితం ఉంటుంది, రికార్డుల్లో పాత ఆయనే ఉంటడు. అట్లా చాలా గొడవలు. ఒక భరోసా, ఒక ధైర్యం అనేది రైతులకు లేని పరిస్థితి ఉండేది. గౌరవ ముఖ్యమంత్రి గారు రైతు పక్షపాతి కాబట్టి, అది తీసేయాలని, ఏదైతే ఈ తెల్ల కాగితాల మీద ఉన్నాయో వాటిని తీసివేసి రైతులకు భరోసాగా ఉండాలని, వాటిన్నింటినీ తీసుకొని క్రమబద్ధీకరించి రికార్డులోకి ఎక్కించే విధంగా కార్యక్రమం తీసుకోవడం జరిగింది. తేది. 3-6-2016 నాడు ఈ కార్యక్రమాన్ని ఒక డ్రైవ్‌లాగా తీసుకోగా, అందులో దాదాపు 11,19,111 దరఖాస్తులు వస్తే 6,18,000 దరఖాస్తులను సాదాబైనామా క్రమబద్ధీకరణ చేయడం జరిగింది. అదేవిధంగా దరఖాస్తుల స్వీకరణ కొరకు ఇంకా కొంత సమయం కావాలని గ్రామ స్థాయిల నుండి డిమాండు వస్తే, ఆ గడువును పెంచి మళ్లీ దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. అలా రెండు దఫాలుగా గడువు పెంచడం వల్ల దాదాపు 9,00,000 దరఖాస్తులు మళ్లీ రావడం జరిగింది.

ఆ ప్రాసెస్ చేస్తుండగానే, కోర్టులో కేసులు వేయడం వల్ల కోర్టు ఆ ప్రక్రియను హోల్డు చేసి పెట్టింది. కోర్టు క్లియరెన్స్ రాగానే ఆ ప్రక్రియను కూడా పూర్తి చేస్తాము. అలాగే కొత్త రికార్డ్స్ కాకుండా, ఉన్న రికార్డులనే పక్కాగా చేస్తే రైతుకు భరోసా ఉంటుంది. ఎందుకంటే, రైతుకు ఆ భూమి అన్నా, అ మట్టి అన్నా దానిమీద ఒక విధమైన అటాచ్‌మెంట్ ఉంటుంది. నేను కూడా రైతు బిడ్డనే, ఇక్కడ ఉన్నవారందరు కూడా రైతు బిడ్డలే. భూమిపై ఉన్నంత అటాచ్‌మెంట్ రైతుకు మరోదానిపైన అంత అటాచ్‌మెంట్ ఉండదు. అది తక్కువదైనా, ఎక్కువదైనా ఆ భూమిని తన ప్రాణంలా చూసుకుంటాడు రైతు. అదో సైకలాజికల్ అటాచ్‌మెంట్. దానిమీదనే నాకు హక్కులు లేవు, నా రికార్డ్స్ కరెక్ట్ లేవు అనేది ఉంటే ఆయనకు అది నైట్‌మేర్‌గా ఉంటుంది. ఎన్నో రాత్రులు నిద్రలేమి రాత్రులుగా రైతు గడుపుతా ఉంటడు. కాబట్టి, ఆ బాధ తీసేయాలనే ఉద్దేశ్యంతో , సాధారణంగా అలాంటి ధైర్యం ఎవరు చేయరు, గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ధైర్యం చేసి Land Records Upgradation Programme అని చెప్పి, భూ రికార్డుల ప్రక్షాళన అని చెప్పి, 2017లో ఆ కార్యక్రమాన్ని తీసుకొని 2,48,000,00(రెండు కోట్ల నలభై ఎనిమిది లక్షల) ఎకరాల భూ రికార్డులను వెరిఫై చేయడం జరిగింది. అందులో 1,63,000,00(ఒకకోటి అరవై మూడు లక్షల) ఎకరాలు వ్యవసాయ భూమి ఉందని తేల్చడం జరిగింది. అందులో 1,48,000,00(ఒక కోటి నలభై ఎనిమిది లక్షల) భూమి రికార్డులను వెరిఫై చేసి, సరిదిద్ది కొత్త పాస్‌బుక్‌లు కూడా ఇవ్వడం జరిగింది. దానిని బేసిస్‌గా తీసుకొని ఈ భూమి క్రయ విక్రయాల్లో కూడా రైతులు ఇబ్బంది పడకూడదని చెప్పి, ముఖ్యంగా వ్యవసాయ రైతుల భూమిని తీసుకొని ధరణి అనే పోర్టల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.

భూ ప్రక్షాళన కార్యక్రమాల్లో సరి చేసిన రికార్డులు, తరువాత ఇచ్చిన పాస్‌బుక్‌లు వీటన్నింటి వివరాలు ఆన్‌లైన్‌లోకి తీసకువచ్చి, వాటిన్నింటిని ధరణి పోర్టల్‌తో అనుసంధానం చేసి, ఈ ధరణీ పోర్టల్ ద్వారా రైతులకు పారదర్శకమైన సేవలు అందజేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారి ముఖ్యమైన ఉద్దేశ్యం.

ఇది చాలా గొప్ప ఉద్దేశ్యం. అయితే మొదలు నేను దానిగురించి పోకుండా, ఇంతకుముందు నేను చెప్పినట్లు 2,48,000,00(రెండు కోట్ల నలభై ఎనిమిది లక్షల) ఎకరాల భూమిలో, అందులో 1,63,000,00(ఒకకోటి అరవై మూడు లక్షల) ఎకరాలు వ్యవసాయ భూమి ఉందని LRUP Programme అప్పుడు తేల్చితే మళ్లీ ధరణీలోకి వచ్చిన తరువాత ఎవరికైనా గ్రీ అవెన్స్ ఉంటే, మళ్లీ వాటిని తీసుకొని వాటిని కరెక్ట్ చేసి వేటికైతే 1,48,000,00(ఒక కోటి నలభై

ఎనిమిది లక్షల) భూమి రికార్డులను సరియైనవని చెప్పి పాస్‌బుక్‌లు ఇచ్చామో, అవి కాస్తా ఇప్పుడు 1,52,000,00(ఒక కోటి యాభై రెండు లక్షల ఎకరాలకు)కు పెరిగింది. ఇలా మళ్లీ రైతులు ఇచ్చినటువంటి ఫిర్యాదులను స్వీకరించి సరిచేయడం వల్ల మరో 4 లక్షల రైతుల పాస్‌బుక్‌లు అందజేయడం జరిగింది. ఇంతకుముందు LRUP Programme అప్పుడు 60,000,00 రైతు ఖాతాలు ఉంటే, ధరణి తెచ్చిన తరువాత 66,000,00 రైతు ఖాతాలయ్యాయి. కోటీ అరవై మూడు లక్షల్లో, కోటీ యాభై రెండు లక్షల వరకు పూర్తయ్యాయి. మిగిలినటువంటివి కొన్ని కోర్టు కేసుల్లో ఉండవచ్చు, కొన్ని కుటుంబ వివాదాలలో ఉండవచ్చు. ఇంకా కొన్ని మిస్సింగ్ సర్వే నెంబర్స్ గానీ, ఇతరత్రా కారణాలతో పెండింగ్‌లో ఉన్నాయి.

కోటి యాభై రెండు లక్షల ఎకరాలు, అరవై ఆరు లక్షల రైతులకు క్లియర్‌కట్‌గా ధరణీ పోర్టల్‌లో రైతుల యొక్క వ్యవసాయ భూముల వివరాలు పొందుపరచడం జరిగింది. దాని ఆధారంగానే గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న ఇంకొక ఇన్నొవేటీవ్ కార్యక్రమం రైతుబంధు కార్యక్రమం. రైతులకు సాలీనా ఎకరాకు రూ.10,000 ఇవ్వాలని రైతుబంధు కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. మేజర్ డిస్టర్బెన్స్ ఏమీ లేవు అధ్యక్షా. సభ్యులు శ్రీధర్‌బాబు గారు నన్ను భయపెట్టినట్లుగా సమస్యలు గనుక ఉంటే, రైతుబంధు ద్వారా రైతులకు డబ్బులు చేరిన తరువాత, గ్రామాల్లో ఒకరి డబ్బులు ఇంకొకరికి పోతున్నాయని తెలిస్తే రైతులు ఒకరికొకరు కొట్టుకునే పరిస్థితి ఉంటుంది. అంతటి పరిస్థితులు మాత్రం లేవు. ఖచ్చితంగా పూర్తిగా లేవని చెప్పడం లేదు, కొన్ని ఉన్నాయి. వారడిన వాటికి వివరాలు చెబుతాను. ధరణీ కార్యక్రమం ఇదొక చారిత్రాత్మకమైన కార్యక్రమం, గొప్ప కార్యక్రమం, సాహసోపేతమైన కార్యక్రమం. ఇలా ఎవరూ సాహసం చేయరు. గౌరవ ముఖ్యమంత్రి గారు కేవలం రైతుల కోణంలో చూసే, రైతులు బాగుండాలి, రైతులు కళ్లనిండా నిద్రపోవాలని చెప్పి ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. రైతు తన భూమిని అమ్మినా, కొనుగోలు చేసినా గతంలో లాగా పట్వారీల చుట్టూ, మండల కార్యాలయాల చుట్టూ నెలల తరబడి, సంవత్సరాల తరబడి తిరగవద్దని ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది.

ఒకవేళ ఈ కార్యక్రమాన్ని తీసుకోకపోతే కూడా ఎవరూ మమ్మల్ని ఏమి అనేవారు కాదు. దీనిని ఏదో మాకోసం తీసుకోలేదు. కేవలం రైతు కోణంలో గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకోవడం జరిగింది. తేది. 29-10-2020లో కొత్తగా రెవెన్యూ యాక్ట్ తీసుకొని ధరణీ పోర్టల్‌ను ప్రారంభించుకోవడం జరిగింది. ఇందులో తేది. 02-11-2020 నుండి రిజిస్ట్రేషన్స్ ప్రారంభించుకోవడం జరిగింది. దీనిని తీసుకొని ఇప్పటికీ దాదాపు 16 మాసాలు అయింది.

ఇందులో మొత్తం రిజిస్ట్రేషన్స్, రైతు భూమి అమ్మినా, కొన్నా, మళ్లీ భూమి తన పేరుమీద మారాలన్నా, system driven ఉండాలని చెప్పి, అధికారులకు విచక్షణాధికారం ఉండవద్దు, discretion power ఉండవద్దు. విచక్షణాధికారం ఉన్న చోట మళ్లీ అవినీతికి ఆస్కారం ఉంటుంది. కాబట్టి, రైతు మొదలే ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకొని ఈరోజున నా రిజిస్ట్రేషన్ ఉందని, ఇది కూడా మీసేవా సెంటర్ల ద్వారా బుక్ చేసుకోవచ్చు.

4.20 సా. ప్రభుత్వ లెక్కలు, ధరలు ప్రకారం సిస్టమే ఫీజు కాలిక్యులేట్ చేస్తుంది. ఫీజు కట్టిన తరువాత మనకు ఏ రోజు అయితే స్లాట్ బుక్ చేస్తారో – శ్రీధర్‌బాబు, జగ్గారెడ్డి, సీతక్క గార్లు రిజిస్ట్రేషన్ కోసం వెళ్ళారో లేదో తెలీదు కానీ నేనయితే ఒక భూమి రిజిస్ట్రేషన్‌కు వెళ్ళాను. మా సొంత ఊర్లనే నేను భూమి రిజిస్ట్రేషన్ కోసం ధరణి పోర్టల్‌లో అప్‌లోడ్ చేసుకోవడానికి వెళ్ళాను. స్లాట్‌లో మనకు కేటాయించిన సమయానికి మన పాస్ బుక్కులతోపాటూ, మన దగ్గర భూమిని కోనేవారి పాసుబుక్కులు కూడా తీసుకుని వెళ్ళాలి. మన వివరాలన్నీ ధరణి పోర్టల్‌లో రిజిస్టర్ అయిన తరువాత అన్ని వివరాలు అప్‌డేట్ అయ్యి 15 నిమిషాలలోపే ఈ-పాసు పుస్తకం వచ్చేస్తుంది. ఇద్దరి పాసుపుస్తకాలు రిజిస్టరు ఆఫీసు వాళ్ళు తీసుకుని, అప్‌డేట్ చేసి 15 రోజులలో కొరియర్ ద్వారా పాసుబుక్కును ఇంటికి పంపించారు. నాకు ఎంత ఆశ్చర్యంగా అనిపించిందో అధ్యక్షా.

గతంలో రిజిస్ట్రేషన్ కావాలంటే వారం రోజులు తిరగాలి. రిజిస్ట్రేషన్ తరువాత కొనుక్కున్న భూమి మన పేరుమీదకి రావాలంటే మినిమం సంవత్సరం నుంచి రెండు

సంవత్సరాలు తిరిగేవారు రైతులు. అది జరగకూడదు అని ఈ ధరణి పోర్టల్ తీసుకువచ్చే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రిగారు చేశారు. This is the gist of this programme.

ఈరోజు 95 శాతానికిపైగానే వ్యవసాయ భూములకు సంబంధించిన క్లియర్ రికార్డులు ఆన్ లైన్‌లో, ధరణి పోర్టల్‌లో ఉన్నాయి. 95 శాతము వ్యవసాయదారుల భూముల క్రయవిక్రయాలు, మ్యుటేషన్‌లు ఒక్క స్టెప్‌తోనే జరుగుతున్నాయి. ఈ రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ భూముల క్రయవిక్రయాలు, మ్యూటేషన్లు 15 నిమిషాలలో జరుగుతున్నాయి. 95 శాతం వ్యవసాయదారులు ఈ కార్యక్రమం ద్వారా లాభం పొందుతున్నారు. 95 శాతంలో మిగిలిన ఐదు శాతం గురించి కూడా నేను శ్రీధర్‌బాబుగారికి చెపుతాను. కానీ నాబాధ ఏమిటంటే, ఇంత మంచి కార్యక్రమం జరుగుతున్నది అని దీని గురించి ఒక్కమాట కూడా శ్రీధర్ బాబు గారు చెప్పలేదు. ఎక్కడైతే సమస్య ఉందో దానినే పదేపదే చెపుతున్నారు తప్ప ధరణి గురించి మాట్లాడడానికి ధైర్యం చేయలేదు. ఇలాంటి కార్యక్రమం దేశంలోనే ఎక్కడా లేదు అధ్యక్షా. ఒక్క మన రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి కేసిఆర్‌గారు రైతుల కోసం ఇంత గొప్ప కార్యక్రమం తీసుకున్నారు. నిజంగా కూడా ఇది గొప్ప కార్యక్రమం. నేను అనుభవంతో చెపుతున్నాను. నాకు నిజంగా ఆశ్చర్యం వేసింది. రాజకీయాల్లోకి రాకముందు నేను కూడా 20-25 సం.లు రియల్ ఎస్టేట్ చేశాను. ఎన్ని నెలలు, ఎన్ని రోజులు తిరిగే వాడినో రిజిస్ట్రేషన్ కోసం. ఎవరెవరికి నమస్తేలు పెట్టేదో, ఎవరెవరికి ఏమేమి చేసేవాడినో ఆ భగవంతుడికి ఎరుక. అంత సమస్య ఉండేది. ఆ రికార్డు అంటాడు, ఈ రికార్డు అంటాడు. ఇప్పుడు ఏ రికార్డు లేదు అధ్యక్షా. ధరణి పోర్టల్ ఒకటే రికార్డు. ఏది అవసరం లేదు. కూర్చున్న దగ్గరే అన్నీ వివరాలు చూసుకోవచ్చు. 15 నిమిషాలలో రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటికిపోవచ్చు. అంతగొప్ప కార్యక్రమం ఇది. శ్రీధర్ బాబుగారికి ఈ విషయంలో క్లారిఫికేషన్లు ఉంటాయని నేను అనుకోను, ఒకవేళ ఉన్నాయని లేస్తే, ముందుగా ఈ కార్యక్రమం బాగుందని ఒకమాట చెపితే నేను చాలా సంతోషపడతాను.

ఈ కార్యక్రమంలో ఉన్న సమస్యల గురించి కూడా నేను చెపుతాను. చెప్పకుండా ఉండను. ఆయనచెప్పినా, నేను చెప్పినా, ఎవరు చెప్పినా this is all for the people. అయితే 95 శాతం మంచి జరిగిందని మాత్రం దయచేసి వారు (శ్రీధర్‌బాబు) ఒప్పుకోవాలని మీద్వారా వారికి మనవి చేస్తున్నాను.

దీనికి సంబంధించి 32 ట్రాన్జాక్షన్ మాడ్యూల్స్ ఉన్నాయి. అంటే సేల్‌డీడ్‌కి ఒక మాడ్యూల్, సేల్ అగ్రిమెంటుకు ఒక మాడ్యూల్ అట్లా ఉంటుంది. సాఫ్ట్‌వేర్ కాబట్టి ఆ మాడ్యూల్‌లోకి పోతేనే అవన్నీ జరుగుతాయి. అలా 32 రకాల ట్రాన్జాక్షన్స్ ఈరోజు ధరణి పోర్టల్ ద్వారా జరుగుతున్నాయి. 11 రకాల ఇన్ఫర్మేషన్ మాడ్యూల్స్ మనదగ్గర ఉన్నాయి. ఇప్పటికే ఇది మొత్తం పూర్తి అయింది. ఈ రాష్ట్రంలో 95 శాతం వ్యవసాయ భూములకు పీడ వదిలింది. ఒకసారి ఈ పోర్టల్‌లో ఎంటర్ చేయించుకుంటే ఇక బాధే లేదు. ఎవ్వరి ఏ బాధ, ఎప్పటికీ లేదు. అంత గొప్పగా ముఖ్యమంత్రిగారు ఈ కార్యక్రమాన్ని తీసుకున్నారు అధ్యక్షా.

అలాగే రిజిస్ట్రేషన్లు – ఇంతకు ముందు 141 సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులు ఉండేవి. ఇప్పుడు మండలాలు అయిన తరువాత ప్రతి మండల కార్యాలయాలలో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ జరగాలని భావించి, అక్కడ ఉన్న తహసీల్దార్లకే ఈ బాధ్యతను అప్పగించారు. ఇంతకు ముందు 141 రిజిస్ట్రార్ ఆఫీసులు ఉంటే ఇప్పుడు 715 రిజిస్ట్రార్ ఆఫీసులు ఈ రాష్ట్రంలో ఉన్నాయి. అంటే ప్రతిరైతు ఆయనకు సంబంధించిన మండలంలోనే ఈ రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన పనులన్నీ చేసుకోవచ్చు. ఇంతకుముందు ఎక్కడో ఉన్న తాలూకా కేంద్రాలకు వెళ్ళి చేసుకోవాల్సి వచ్చేది. ఇప్పుడు ఆయన ముంగిట్లకే వచ్చింది. దీనిద్వారా డీ-సెంట్రలైజ్ అయిపోయి రైతులకు చాలా సౌలభ్యం కలుగుతున్నది.

రెవెన్యూ డిపార్టుమెంటులో – రెవెన్యూ అంటేనే శ్రీధర్‌బాబు గారికి కోపం వస్తుంది. This is also third biggest department in the State. రాష్ట్రానికి రెవెన్యూని అందించే దానిలో మూడవ పెద్ద శాఖ రెవెన్యూ శాఖ. ప్రభుత్వానికి ఆదాయం వచ్చే డిపార్టుమెంటులకి

సంబంధించిన పద్దులే ఈరోజు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఆదాయం రావాలి కదా! పేద ప్రజలకు సౌకర్యాలు పెంచాలంటే, గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న కార్యక్రమాలన్నీ రైతులకు, పేద ప్రజలకు అందాలంటే ప్రభుత్వ ఆదాయం కూడా పెరగాలి. పెరగవలసిన శాఖల్లో పెంచుకోవాల్సిందే. గవర్నెన్సుల్లో ఒక భాగం అది. ప్రభుత్వం నడిపేవారికి ఆ విచక్షణ, ఆ అధికారం ఉంటుంది. ఆ ఆలోచన కూడా ఉండాలి. ఎక్కడైతే ఆదాయం వస్తుందో, ఆ ఆదాయం పెంచుకోవడానికి ప్రయత్నం చేయాలి. మాకు ఆదాయం వచ్చే అన్ని శాఖలపైన శ్రీధర్‌బాబుగారు అభ్యంతరం చెపుతున్నారు. జి.ఎస్.టి మీద కూడా అభ్యంతరం చెపుతున్నారు. అంటే ప్రభుత్వానికి ఏమీ ఆదాయం రావద్దని వారి ఉద్దేశ్యం అనుకుంట. మేము ప్రజలకు ఏమీ చేయొద్దని వారనుకుంటున్నారేమో బహుశ..

శ్రీ తూరుపు జయప్రకాశ్ రెడ్డి(సంగారెడ్డి) :- అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని కోరేది ఏంటంటే, గతంలో సీరియల్ నెం.54కి సంబంధించిన అస్సైన్డ్ ల్యాండ్‌ని పట్టా క్రింద చేయాలని జస్టిస్ నాగార్జున రెడ్డిగారి జడ్జిమెంటు ఉంది. అది ఎక్కడా కూడా అమలు జరగడం లేదు. ప్రభుత్వం దానిమీద ఏదైనా స్పష్టత ఇవ్వగలుగుతుందా?

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- తప్పకుండా రిజిస్ట్రేషన్‌లో, ట్రాన్స్‌పోర్టులో, కమర్షియల్ టాక్స్‌లో పెంచుకోవాలి. జి.ఎస్.టిలో పెంచుకోవాలి, సేల్స్‌టాక్స్‌లో పెంచుకోవాలి. ఇలా పెంచుకుంటేనే ప్రభుత్వం పేదలకు అన్ని కార్యక్రమాలు చేయగలుగుతుంది. పెంచుకోకపోతే ఆ గవర్నమెంటు ఫెయిల్ అయినట్టే. పెంచుకుంటేనే ఆ ప్రభుత్వం సక్సెస్ అయినట్టు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా పెంచుకోవడం లోనే ఆ ప్రభుత్వం యొక్క తెలివి ఆధారపడి ఉంటుంది. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు కూడా అదే కార్యక్రమంలో ఉన్నారని నేను భావిస్తున్నాను.

ఈ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటులో చాలా టెక్నాలజీని ఉపయోగించుకుంటున్నాము. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీని వాడుకుంటూ అందులో ఆధార్ మరియు పాన్ కార్డులను అనుసంధానం చేశాము. రెవెన్యూ, మునిసిపల్ శాఖలను కూడా అనుసంధానం చేశాము. డాక్యుమెంట్లు ఫోర్జరీ/డూప్లికేసీ కాకుండా అరికట్టగలిగాము. ఇందులో ఒక విషయాన్ని శ్రీధర్‌బాబుగారు గమనించాలి - గౌరవ ముఖ్యమంత్రిగారి జనరంజక పాలన, వారియొక్క దూరదృష్టితో, ఈ రాష్ట్రంలో అభివృద్ధి జరగాలి, ఆదాయం పెరగాలి అని ఏమైతే కార్యక్రమాలను చేపడుతున్నారో ఉదా: Law& Order, Infrastructure పెంచుకోవడం, పారిశ్రామిక వేత్తలను ఆకర్షించి పెట్టుబడులు ఇక్కడ పెట్టేలా చేయడం, ఈ రకమైన కార్యక్రమాలు చేయడం మూలంగా హైదరాబాదు సిటీ safe place for the investment అనే నానుడి దేశంలో వచ్చింది అధ్యక్షా. చాలా మంది నార్త్ ఇండియన్లు, ఢిల్లీలో ఉన్న మా స్నేహితులు కూడా వచ్చి ఇక్కడ విల్లాలు కొనుక్కోవడం, వారు ఇక్కడ పెట్టుబడి పెడతాము అనే స్థాయిలో ఒక మంచిపేరు వచ్చింది. ఇవన్నీ ముఖ్యమంత్రిగారి కృషి వల్ల జరిగాయి.

4.30 సా. ఇక్కడ ఉన్న ఎకో బాగా డెవలప్ అయింది. హైదరాబాద్‌లో గొడవలు ఉండవు. శాంతి భద్రతలు బాగుంటాయి. ఇరవై నాలుగ్గంటల విద్యుత్తు ఉంటుంది. కేటీఆర్‌గారి కృషివల్ల మంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పడింది. మంచి రోడ్లు, ఫ్లై ఓవర్స్, అండర్‌పాస్‌లు, డ్రింకింగ్ వాటర్ ఇట్లా ఇవన్నీ కేటీఆర్‌గారు డెవలప్ చేయడం జరిగింది. వీటన్నిటి సమాహారంగా ఇవ్వాళ Hyderabad is a best place for investment అన్న భావన ఏర్పడి, విపరీతమైన పెట్టుబడులు మన రాష్ట్రానికి వస్తున్నాయి.

2014-15లో తెలంగాణ ఏర్పడక ముందు తెలంగాణ ప్రాంతంలో 8 లక్షల 27 వేల ట్రాన్జాక్షన్స్ జరిగాయి రిజిస్ట్రేషన్ శాఖలో. అంటే అమ్మడం, కొనడాన్ని ట్రాన్జాక్షన్స్ అంటారు. వివిధ రకాల ట్రాన్జాక్షన్స్ ఉంటాయి. ప్రభుత్వానికి మూడు వేల కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. అదే 2021-22లో అంటే ఏడు సంవత్సరాల తరువాత చూసినట్లయితే 18 లక్షల ట్రాన్జాక్షన్స్ రిజిస్ట్రేషన్స్ డిపార్టుమెంట్లో జరిగాయి. ప్రభుత్వానికి సమకూరిన ఆదాయం పదకొండు వేల కోట్ల రూపాయలు. ఇంత గ్రోత్ ఏ నగరానికి, ఏ రాష్ట్రానికి కూడా లేదు అధ్యక్షా. ఇది తెలంగాణకు, గౌరవ ముఖ్యమంత్రిగారి పరిపాలన, వారి రాజనీతి, దక్షత వల్ల ఇది జరుగుతా ఉన్నది. డిపార్టుమెంటులో

పనిచేస్తున్న సిబ్బంది సంఖ్య కూడా కేవలం 2,184 మంది మాత్రమే పనిచేస్తూ, ఈ రాష్ట్రానికి పదకొండు వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని తీసుకువచ్చారని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను అధ్యక్షా.

అలాగే అక్టోబర్ 2021 నుండి, అంటే గత ఆరు నెలల కాలం నుండి ఏ విధంగానైతే వ్యవసాయ భూములను ఎవ్మార్వో ఆఫీసుల్లో అప్పుడే రిజిస్ట్రేషన్ చేసుకుని, ఇమ్మీడియట్‌గా మ్యుటేషన్ చేసుకుంటున్నామో, మన పేరు మీద, ఇంతకుముందు పట్టణాల్లో ఏం జరిగేదంటే ప్లాట్లుగాని, ఫ్లాట్లుగాని, ఇళ్లు గాని కొనుక్కుంటే, కొనుక్కోవడమేమో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో జరిగేది. కొనుక్కున్న తరువాత మళ్లీ ఆ డాక్యుమెంటును తీసుకుపోయి, మున్సిపాలిటీలో మ్యుటేషన్ చేసుకునే వారు. మన పేరు మీద మార్చుకోవాలంటే మున్సిపల్ ఆఫీసుకి వెళ్లి చేసుకోవాలి. కాని ఇప్పుడు ఆ అవసరం లేకుండా, 2021 అక్టోబర్ నుండి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులోనే ఈ మ్యుటేషన్ కార్యక్రమం చేసే విధంగా ఏర్పాటు జరిగింది. దీని వల్ల ప్రజలకు మున్సిపల్ ఆఫీసుల చుట్టూ తిరిగి, కష్టాలు పడే అవసరం లేకుండా ఈ కార్యక్రమం కూడా రిజిస్ట్రేషన్ డిపార్టుమెంట్‌లో చేయడం జరిగిందని చెప్పి తమరి ద్వారా సభకు, అట్లాగే ప్రజలకు తెలియజేస్తున్నాను.

అట్లాగే రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో Disaster Management and Relief అని మరొక విభాగం కూడా ఉంది అధ్యక్షా. ఇది సాధారణంగా సెంట్రల్ అండ్ స్టేట్ గవర్నమెంట్ కాంబినేషన్‌లో చేయవలసిన పని. ఎక్కడైతే ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తాయో లైక్ వరదలు కావచ్చు, భూకంపాలు కావచ్చు, ఇంకా మొన్నటి కరోనా కావచ్చు. ఇటువంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు State Disaster Response Fund, SDRF అని ఒకటి ఉంటుంది. ఇందులో 75 శాతం సెంట్రల్ గవర్నమెంటు ఇవ్వాలి, 25 శాతం మనం ఇవ్వాలి. ఇద్దరి డబ్బులతో కలిపి ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రజలను ఆదుకునే కార్యక్రమం చేయాలి. కాని దురదృష్టవశాత్తు, 2019 నుండి 2022 వరకు కరోనా వచ్చింది. హైదరాబాద్‌లో వరదలు రావడం వంటివి జరిగినాయి. ఇటువంటి సందర్భంలో, కరోనా వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం రూ.7,798 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసింది. కాని కేంద్ర ప్రభుత్వం నుండి మనకు వచ్చింది కేవలం రూ.1,125 కోట్లు. సపోజ్ పదివేల కోట్ల రూపాయలు ఖర్చయితే వాళ్లు రూ.7500 కోట్లు ఇవ్వాలి. కాని మనం 75 శాతం ఖర్చు పెట్టుకున్నాం. వాళ్లు 25 శాతం ఇచ్చారు. అటువంటి పరిస్థితుల్లో, అటువంటి సందర్భాల్లో సాయంగా ఉండి, పెద్దన్న పాత్ర పోషించాల్సినటువంటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు మొండి చేయి చూపించిందని చెప్పడానికి నేను బాధపడుతున్నాను.

అలాగే వరదలు వచ్చినప్పుడు మేము రెండు రకాలుగా రిలీఫ్ వాళ్లని అడిగాము. ఇళ్లలోకి నీళ్లు వచ్చి, ఇబ్బందిపడుతున్న వారిని ఆదుకోవడానికి మాకు ఇమ్మీడియట్ రిలీఫ్ క్రింద కొంత డబ్బు కావాలి, తరువాత నాలాలు బాగు చేసుకోవడానికి కొంత డబ్బు కావాలి. మేము లెక్కలు వేసి, ఎనిమిది వేల కోట్ల రూపాయల సహాయం కోరుతూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్‌గారు కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తే, వాళ్లు రూ.247 కోట్లు ఇస్తామని చెప్పారు. కాని నేటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు అధ్యక్షా. మనమే టెంపరరీ రిలీఫ్ పనుల క్రింద రూ.800 కోట్లు ఖర్చుపెట్టాము. వరదల వల్ల నష్టపోయిన ప్రజలను ఆదుకోవడానికి కొంతవరకు సహాయం చేసుకోగలిగాము. కాని ఇంకా కేంద్రం నుండి ఒక్కరూపాయి కూడా రాలేదు అధ్యక్షా.

ఓవరాల్‌గా రెవెన్యూ డిపార్టుమెంట్‌కి సంబంధించినది ఇది. గౌరవ సభ్యులు మోజం ఖాన్‌గారు, శ్రీధర్‌బాబుగారు, జగ్గారెడ్డిగారు పద్దుల మీద మాట్లాడారు. మోజం ఖాన్‌గారు మాట్లాడుతూ, నోటరైజ్డ్ డాక్యుమెంట్స్ గురించి అడిగారు. అది కన్సిడరేషన్‌లో ఉంది. లీగల్ అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. రేపు చట్టపరంగా ఎవరికీ ఇబ్బందులు రాకూడదని అన్ని కోణాల నుండి పరిశీలన జరుగుతున్నదని తెలియజేస్తున్నాను.

అలాగే బండ్లగూడలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు కావాలని అడిగారు. గత సెషన్‌లో కూడా వారు ఆ విషయాన్ని ప్రస్తావించారు. దానికి మేము ప్రతిపాదనలు పంపించాము. త్వరలోనే ఆ పనులు ప్రారంభమవుతాయని తమరి ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. తెలంగాణ వచ్చిన తరువాత ఇప్పటికే 22 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు కట్టుకున్నాము. ఇంకొక

17 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల పనులు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. సౌకర్యాలు కూడా బాగాలేవని మోజం ఖాన్‌గారు చెప్పారు. చాలా మటుకు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో వసతులు మెరుగు పరిచాము. ఇంకా కొన్ని చేయవలసి ఉంది. ఫస్ట్ ఫ్లోర్‌లో ఉన్న కార్యాలయాలకు లిఫ్ట్ లేక పెద్దవారు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. అటువంటి వాటిని కూడా పరిగణనలోకి తీసుకున్నాము. ఎక్కడెక్కడైతే వీలవుతుందో అక్కడ గ్రౌండ్ ఫ్లోర్‌లోనే ఈ ఆఫీసులు ఉండే విధంగా, ప్రజలు నేరుగా వచ్చి, రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మేము డిపార్ట్‌మెంట్‌కి ఆదేశాలిచ్చామని గౌరవ సభ్యులకు తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

అట్లనే శ్రీధర్‌బాబుగారు మాట్లాడుతూ, ఇబ్బందులు ఉన్న రెండు,మూడు ఇష్యూస్ గురించి చెప్పారు. 95 శాతం బాగున్నవాటి గురించి చెప్పలేదు. పెండింగ్ మ్యుటేషన్స్ గురించి వారు చెప్పారు. మొట్టమొదలు లేకుండె. మీరన్నది వాస్తవమే. పెండింగ్ మ్యుటేషన్స్‌కి మాడ్యూల్ లేకుండె. ధరణి రాకముందు రిజిస్ట్రేషన్ అయిన వాళ్లని, ధరణి వచ్చిన తరువాత ఏం చెయ్యాలి అనే మాడ్యూల్ లేకుండె. ఇప్పుడు ఆదేశాలు ఇచ్చాము. రిజిస్టర్డ్ డాక్యుమెంటు ఉన్నవాళ్లు ఇప్పుడు మళ్లీ వాళ్ల పేరు మీద చేసుకోవడానికి అవకాశం ఇచ్చే విధంగా ఆదేశాలు జారీచేశాము. ఆ మాడ్యూల్ కూడా ఇప్పుడు వర్కింగ్‌లోనే ఉన్నది శ్రీధర్‌బాబు గారూ. ఇప్పటికే లక్షా తొంభైవేల అప్లికేషన్స్ కూడా త్రూ అయినాయి. గతంలో కొంత ఇబ్బంది పడే పరిస్థితి ఉన్న మాట వాస్తవమే. కాని ఇప్పుడు లక్షా తొంభై వేల ఇష్యూస్ క్లియర్ అయినాయి.

అలాగే ప్రొహిబిటెడ్ ల్యాండ్స్‌లో కూడా, నిషేధిత జాబితాలో సమస్యల గురించి వారు అడిగారు. ఏం జరిగిందంటే అధ్యక్షా, సపోజ్ ఒక సర్వే నెంబర్ ఉంది. అది 100 అనుకుందాం. అందులో 20 ఎకరాల భూమి ఉంది. అందులోంచి ఒక 5 ఎకరాల భూమి రోడ్డు కొరకు పోయిందనుకుందాం..మేము గవర్నమెంటు ఆస్తులను లిస్ట్ ఔట్ చేసే క్రమంలో రోడ్డు పోయింది కాబట్టి, ఆ సర్వే నెంబర్‌ను గవర్నమెంటుదని చెప్పి, బోర్డు పెడతాము. దాని వల్ల ఐదు ఎకరాలు పోను, మిగిలిన 15 ఎకరాల వాళ్లకి ఇబ్బంది జరిగింది. ఆ విషయం కూడా ముఖ్యమంత్రిగారి దృష్టికి వెళ్లింది. దానికి కూడా ఒక మాడ్యూల్ ఇవ్వడం జరిగింది. జిల్లా కలెక్టర్‌గారికి అధికారం ఇచ్చినాం. అక్కడనే ఇప్పుడు క్లియర్ అవుతున్నాయి. జిల్లా కలెక్టర్ సుమోటోగా కూడా చేసే అవకాశం కల్పించాం. ఆవిధంగా ఏదైనా ప్రైవేట్ ల్యాండ్ ఉన్నట్లయితే వెంటనే క్లియర్ చేయమని చెప్పాం. సుమోటోగా కూడా ఇప్పుడు చేస్తా ఉన్నారు.

4.40 సా. ఎవరైనా పర్సనల్‌గా గ్రీవెన్స్ ఇచ్చి అప్లై చేసుకుంటే వెంటనే ఈ విషయం కూడా చేస్తాము. అదేవిధంగా missing survey numbers, అదే విధంగా ఎక్కడైనా టైప్ మిస్టేక్స్ జరిగినా, LRUP(Land Records Upadation Programme) చేసే క్రమంలో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే సమయంలో కొన్ని సర్వే నెంబర్లు అప్‌లోడ్ కాలేదు. కొందరి పేర్లు తప్పు పడడం, ఎక్స్‌టెంట్ తప్పుపడడం వంటి కొన్ని పొరపాట్లు జరిగాయి. వాటిని కూడా సరిచేయడానికి కొత్త మాడ్యూల్ ఒకటి తయారు చేయాలని ఇటీవల కేబినేట్ సబ్ కమిటీ ఆదేశాలు ఇచ్చింది. కొత్త మాడ్యూల్ తయారీకి ప్రాసెస్ జరుగుతున్నది. త్వరలోనే ఆ మాడ్యూల్ కూడా వస్తుంది. అది వస్తే ఆల్‌మోస్ట్ ఇప్పుడున్న ప్రాబ్లమ్స్‌లో సుమారు 90 శాతం క్లియర్ అవుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకి, అదే విధంగా రాష్ట్రప్రజలకు మనవి చేస్తున్నాను. ధరణి డేటా గురించి సభ్యులు మాట్లాడారు. ఈ సాఫ్ట్‌వేర్ ఒక ఫిలిప్పీన్స్ కంపెనీకి ఇవ్వడం మూలంగా దీని డేటా బేస్ మొత్తం వాళ్ల దగ్గర ఫిలిప్పీన్స్‌లో ఉంటే కష్టం కదా అనే మాటను సభ్యులు చెప్పడం జరిగింది. కానీ దీనికి సంబంధించిన డేటా బేస్ మాత్రం రాష్ట్ర ప్రభుత్వం డేటాబేస్‌లోనే ఉంటుంది. వాళ్ల దగ్గర ఉండదు. ఆపరేషనల్ పనులే ఆ ఏజెన్సీ చేస్తుందని తమరి ద్వారా గౌరవ సభ్యుడికి మనవి చేస్తున్నాను. మన డేటాకి వచ్చిన ఇబ్బందేమి లేదు. మన డేటా మన రాష్ట్రప్రభుత్వ డేటాలోనే సురక్షితంగా ఉంటుందని గౌరవ సభ్యులకి మనవి చేస్తున్నాను.

సభ్యులు ఒక ఫ్రీడం ఫైటర్‌కు సంబంధించిన స్పెసిఫిక్ కేసు గురించి చెప్పారు. ఫ్రీడం ఫైటర్ ల్యాండ్ ప్రొహిబిటెడ్ లిస్టులో పడిందని చెప్పారు. అన్ని ల్యాండ్స్ ఆ విధంగా లేవు. కొన్ని ల్యాండ్స్ ఆ విధంగా ఉన్నాయేమో, ఈ స్పెసిఫిక్ కేసును నాకు పంపించండి వెంటనే ఆ విషయంపై దృష్టి సారిస్తాము.

అదే విధంగా కలెక్టర్లకు ఆదేశాలు ఇస్తాము. సుమోటోగా కూడా ఎవరెవరి జిల్లాల్లో ఫ్రీడమ్ ఫైటర్ ల్యాండ్స్ ఏవైనా ఉండి ప్రొహిబిటెడ్ లిస్ట్‌లో పడితే అవి సుమోటోగా తీసేయండని ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. జహీరాబాద్‌లో Large extent wakf land లో ఉన్నదని చెప్పారు. ఇది కూడా స్పెసిఫిక్‌కేసు కాబట్టి దీన్ని ఒకసారి మేము ఎగ్జామిన్ చేస్తామని తమరి ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను. అసైండ్ ల్యాండ్స్‌లో సభ్యులు మాట్లాడుతూ, అసైండ్ ల్యాండ్స్ మళ్లీ తిరిగి ధనికుల చేతుల్లోకి వెళ్లాయని చెప్పారు. కలెక్టర్లు ఈ విషయంలో అదేశాలు ఇవ్వడం జరిగింది. ఇవన్నీ మళ్లీ రెజ్యూమ్ చేసుకుని వాళ్ల చేతుల్లోంచి తీసుకుని మళ్లీ అసైనర్స్‌కు ఇచ్చే విధంగా ఇదివరకే అదేశాలు ఇచ్చాము. అయినప్పటికీ మీరు చెప్పిన విషయాన్ని కరెక్ట్ చేసుకుంటామని తెలియజేస్తున్నాను. సభ్యులు అన్నట్లు కలెక్టర్లు వద్ద గ్రీవెన్స్ అప్లికేషన్లు రిజెక్ట్ అయితే రిజెక్ట్‌కు కారణాలు తెలియడం లేదని చెప్పారు. దీనికి కూడా కారణాలు చెప్పే విధంగా ఈ విషయాన్ని మళ్లీ ఒకసారి ఎగ్జామిన్ చేసి ఆ మాడ్యూల్‌లో ఇంకా ఏమైనా చేర్చవచ్చా అనే ఆలోచన చేస్తాము. జగ్గారెడ్డిగారు చెప్పినట్లు 1954 లావణిపట్టా ల్యాండ్స్ విషయంలో తప్పకుండా ప్రభుత్వం ఎగ్జామిన్ చేసి తమరికి సంబంధిత విషయం గురించి తెలియజేస్తాము. ఈ విధంగా అన్ని విషయాలపై క్లారిఫికేషన్ ఇచ్చానని నేను భావిస్తున్నాను. దయచేసి సభ్యులు ఏమైనా కట్‌మోషన్లు ఇచ్చి ఉంటే విరమించుకుని రెవెన్యూ పద్దుకి ఆమోదం తెలపాల్సిందిగా తమరి ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ తూరుపు జయప్రకాష్‌రెడ్డి :- అధ్యక్షా, పట్టాల్యాండ్‌కు డూప్లికేట్ డ్యాక్యుమెంట్ జరిగిన తర్వాత దానిని కూడా ప్రొహిబిటెడ్ లిస్టులో పెట్టడం జరిగింది. అసలు పట్టాదారు అలాగే తిరుగుతున్నాడు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్‌గారికి ఆదేశాలు ఇవ్వండి. ఆ ల్యాండ్‌ను ప్రొహిబిటెడ్ లిస్టులో నుంచి తీయాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- అధ్యక్షా, మొదటగా ఉపసభాపతిగారికి నేను ధన్యవాదాలు చెప్పలేదని చెప్పారు. వారికి నేను రెండవసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రశాంత్‌రెడ్డిగారు చాలా ఓపిగ్గా అన్ని విషయాలపై సమాధానం చెప్పే ప్రయత్నం చేశారు. ఎందుకంటే మేము కూడా రైతులకు సంబంధించిన సమస్యలను పరిష్కారం చేస్తామనే ఆలోచన చేస్తాము కానీ ధరణి వల్ల అనేక ఇబ్బందులు మీ దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేశాము. పూర్తిస్థాయిలో మీరు అనుకున్న లక్ష్యానికి చేరువలో ఉండి సమస్యలు లేకుండా ఉంటే definitely we are here to appreciate it. 11 Modules of information, 32 transaction Module గురించి చెప్పారు. ఫ్రీడమ్ ఫైటర్స్‌తోపాటు ఎక్స్‌సర్వీస్‌మెన్‌కి సంబంధించి కూడా చూడాలని కోరుతున్నాను. మంత్రిగారు చెప్పినట్లు మరో సమస్య కూడా ఉన్నది. ప్రొహిబిటెడ్ లిస్టు నుంచి తీసివేసినా కూడా transaction status లో it is marked as assigned lands అని చూపిస్తున్నది. అమ్మకానికి ఆ సందర్భంలో ఆ ల్యాండ్స్‌కి సంబంధించిన స్లాట్ బుక్ కావడం లేదు. ఇది చాలా తీవ్రమైన సమస్య. ఈ విషయంలో మంత్రిగారు దృష్టిసారించాలని కోరుతున్నాను.

నేను ఎంత సమయం మాట్లాడానో ఇప్పుడే తెలుసుకున్నాను. సుమారు 40 నిమిషాల సమయం మాత్రమే ఇచ్చారు. అందులో 20 నిమిషాలు అంతరాయమే కలిగింది. విఆర్ఏలు ఎంతో కాలం నుంచి ఎదురుచూస్తున్నారు, గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా వారికి హామీ ఇచ్చారు. పే స్కేలు వర్తింపచేయాలని, వాళ్ల సర్వీసు క్రమబద్ధీకరణ చేయాలని, వారి వారసులకు సంబంధించి కూడా అడుగుతున్నారు. ఎందుకంటే కొంతమందికి డైరెక్ట్ ఎంప్లాయిమెంట్ ఉంది, కొంతమంది వారసులకు సంబంధించి వారు ఉన్నారు, అదే విధంగా 57 సంవత్సరాలు వయస్సు నిండిన విఆర్ఏ వారసులకు సంబంధించి ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో తెలియజేయాలి. విఆర్ఏలకు ఎటువంటి ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు. కేవలం రూ.10,500లు ఇచ్చి వారికి జాబ్ స్పెసిఫికేషన్ చూపెట్టలేదు. వాళ్లను తిరిగి రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో పెట్టుకుంటారా , ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు పంపిస్తారా లేకపోతే వేరే ఇతర డ్యూటీలకు పంపిస్తారా అనే విషయాన్ని ప్రభుత్వం చెప్పాల్సిందిగా కోరుతున్నాను. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వారు అనేక రోజుల నుంచి ఎక్స్‌గ్రేషియా అడుగుతున్నారు. విధి నిర్వహణ సమయంలో చనిపోతే రూ.50లక్షల

ఎక్స్‌గ్రేషియా ఇవ్వమని అడుగుతున్నారు. Mutation లో కూడా ఒక వేళ తండ్రి చనిపోతే కొడుకుకి రావడం లేదు, ప్రత్యేకించి అప్పుడు అసైండ్ చేసిన ల్యాండ్స్‌లో ఎస్.సి అసైండ్ మ్యుటేషన్స్‌కు ఇంకా మాడ్యూల్ లేదు. These are all fundamental problems. అసైండ్ చేసిన భూములకు సంబంధించి 98వేల అప్లికేషన్లు వచ్చాయి. కొన్ని మ్యుటేషన్స్ వచ్చాయి, కొన్ని వేరే సమస్యల గురించి వచ్చాయి వాటి గురించి గౌరవ మంత్రిగారు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సండ్ర వెంకటవీరయ్య(సత్తుపల్లి) :- అధ్యక్షా, రెండు పాయింట్లు మంత్రిగారికి తెలియజేస్తాను. అసైన్‌మెంట్ కమిటీలు లేకపోవడం వల్ల గ్రామాల్లో ఇళ్లపట్టాలు సంబంధించి కొన్ని సమస్యలు ఉన్నాయి. ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లు ఖాళీగా ఉండి ఒకరు ఆక్రమించడం, తొలగించడం వంటివి జరుగుతున్నాయి. ఎక్కడైతే ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లు ఖాళీగా ఉంటే వాటికి పట్టాలు ఇచ్చే విధంగా కలెక్టర్లకు ఆదేశాలు ఇస్తే ప్రజలకు ఉపయోగంగా ఉంటుంది. మా దగ్గర కల్లూరు మండలం, హనుమతండా అనే ఒక గ్రామం ఉన్నది. 160ఎకరాలు గిరిజనుల చేతుల్లో 70సంవత్సరాల నుంచి ఉన్నాయి. ఆ ఎవాక్యూస్ ప్రాపర్టీ కి సంబంధించి గత శాసనసభ సమావేశాల సమయంలో అడిగాము. అది సిసిఎల్ఏ దగ్గర పెండింగులో ఉన్నది. గిరిజన రైతులు మా దగ్గర ఉండడం వల్ల ప్రభుత్వం ఏ రకంగా ఈ విషయంలో ఆలోచన చేస్తున్నదో తెలియజేయాలి.

విఆర్ఓలను ప్రభుత్వం పక్కన పెట్టడం వల్ల విఆర్ఏలకు ప్రమోషన్ ఛానెల్ దెబ్బతిన్నది. గత శాసనసభలో ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. ఎస్.సి, ఎస్‌టి నిరుపేదలు ఎక్కువగా ఉన్నారు. కొంతమంది విఆర్ఏలు సుమారు 70 ఏండ్లు ఉన్నందున వాళ్లు నడవలేని స్థితిలో ఉన్నారు. సి.ఎస్‌గారికి ముఖ్యమంత్రిగారు కూడా సభలోనే ఆదేశించారు. కానీ విఆర్ఏలు వారసులను పెట్టుకునే విధంగా సంబంధిత జి.ఓ రాలేదు. ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగారు కూడా అంగీకరించారు కాబట్టి విఆర్ఏలకు సంబంధించిన పేస్కేలు మరియు ఇతర సమస్యలు తీర్చాలి. కొంత మంది పబ్లిక్ సర్వీస్ కమీషన్ నుంచి నియమించబడి ఉన్నారు, ప్రమోషన్ ఛానెల్ లేకపోవడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వాళ్లు ప్రభుత్వానికి అనేక విజ్ఞాపనలు చేస్తున్నారు. విఆర్ఏలకు సంబంధించిన సమస్యలు తక్షణమే తీర్చాలని ఎందుకంటే అందరూ నిరుపేద ఎస్.సిలే ఎక్కువగా ఉన్నారు, వారి వారసులుగా వచ్చిన వాళ్లు ఉన్నారు కాబట్టి ఈ విషయంపై దృష్టిసారించాలని గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- అధ్యక్షా, గౌరవనీయులు శ్రీధర్‌బాబుగారు ఫ్రీడమ్ ఫైటర్స్‌తోపాటు, ఎక్స్‌సర్వీస్‌మెన్స్‌కు సంబంధించి కూడా ఎగ్జామిన్ చేయమన్నారు. ఇది నిజంగా న్యాయమైనది తప్పకుండా ఇద్దరిని కలిపి ఎగ్జామిన్ చేస్తాము. Transaction portal లో ప్రొహిబిటెడ్ నుంచి మారేటప్పుడు ఇంకా అసైన్‌మెంట్ ల్యాండ్ అనే వస్తుందని వారు చెప్పారు. మేము ఎగ్జామిన్ చేసి ఆ మాడ్యూల్‌ను డెవలప్ చేయడానికి వెంటనే ఆదేశాలు ఇస్తాము. ఎస్‌సిలకు సంబంధించి మ్యుటేషన్స్ 98వేలు అప్లికేషన్లు పెండింగులో ఉన్నాయని చెప్పారు. అది కూడా వెంటనే పరిశీలించి వాటిని కూడా డిస్‌పోజ్ చేసే ప్రయత్నం చేస్తాము. విఆర్ఏల విషయంలో సండ్రగారు కూడా అడిగారు. ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టం తేవడం మూలంగా రికార్డులన్నీ ప్రక్షాళన చేసి ఆన్‌లైన్‌లో పెట్టి ధరణి పోర్టల్ తీసుకొని రావడం జరుగుతుంది. బేసిక్‌గా రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో సిబ్బందికి గతంలో ఉన్నంత పని ఇప్పుడు లేదు.

4.50 సా. కాబట్టి వాళ్లకి ఖచ్చితంగా ఎక్కడో ఒక దగ్గర పని చేసే విధంగా అడ్జస్ట్ చేయాలని సిఎం గారు ఆదేశాలిచ్చారు. ఇంతకుముందు విఆర్ఏలకి ఎంత శాలరీ వస్తుందో, అంతే ఇస్తున్నాం. ఇక్కడ ఉన్న వాళ్లల్లో ఎక్కువ అయిన వాళ్లను వేరే శాఖలకు పంపించే విధంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశాలిచ్చారు. ఆ పని తొందరలోనే జరుగుతుంది. వారు అడిగిన దానికి ప్రస్తుతం నేను సమాధానం చెప్పలేకపోవచ్చు. విఆర్ఏలు కార్యాలయాలలో పని లేకుండా ఊరికే ఉన్నారన్న విషయంలో ఖచ్చితంగా వాళ్లకి పని కల్పించే ఏర్పాటు చేయబడుతుంది. అలాగే ప్రభుత్వం ఇచ్చే ఖాళీ స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నాయో, అక్కడ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సభ్యులు శ్రీ సండ్ర వెంకటవీరయ్య గారు అడిగారు.

ఆ విషయాన్ని ఖచ్చితంగా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళతామని తమరి ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను. హనుమాన్ తండాలో CCLA దగ్గర evacuee property పెండింగులో ఉందని సండ్ర వెంకటవీరయ్య గారు చెప్పారు. తొందరగా పర్యూ చేస్తానని తమరి ద్వారా వారికి తెలియజేస్తున్నాను. మళ్లీ మళ్లీ క్లారిఫికేషన్స్ ఇచ్చాను కాబట్టి దయచేసి ఈ పద్దును ఆమోదించవలసిందిగా తమరి ద్వారా సభ్యులందరినీ సవినయంగా కోరుతున్నాను. థాంక్యూ.

MR. DEPUTY SPEAKER :- I request the Minister for Animal Husbandry, on behalf of the Chief Minister to give reply to the Demands for Grants of Commercial taxes Administration and also I request the Minister for Animal Husbandry and Fisheries to give reply to the Demands for the Grants of Animal Husbandry and Fisheries.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్(సనత్‌నగర్):- ధన్యవాదాలు అధ్యక్షా. వాణిజ్య పన్నుల శాఖ విషయంలో మొన్న ఆర్థిక శాఖ మంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.313.68 కోట్లు Telangana VAT Appellate Tribunal కోసం గాని, జీతభత్యాల విషయంలో గాని మరియు ఇతరత్రా కార్యక్రమాల క్రింద చేపట్టడం జరిగింది. ప్రధానంగా వాణిజ్య శాఖ ఈరోజు భారతదేశంలోనే ఆదర్శంగా ఉండటమే కాకుండా మారుతున్న సమాజంలో టెక్నాలజీని కూడా పూర్తి స్థాయిలో ఉపయోగించుకొని బ్రహ్మాండంగా ముందుకు వెళుతున్న తరుణంలో ప్రతి సంవత్సరం మన రాష్ట్రం ఆర్థిక వృద్ధిలో ముందు ఉండటం జరిగింది. మధ్యలో ఆర్థిక మాంద్యం వచ్చినప్పటికీ మనం వాడే Information Technology and Data Analytics ద్వారా ఎంతో మార్పును తీసుకువచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మన రాష్ట్ర ఆదాయం కూడా బాగా పెరిగింది. రెండవది, Self Assessment అనే కార్యక్రమం చిరు వ్యాపారస్తులకు కొంత ఇబ్బంది కలిగిస్తుంది అనే విషయాన్ని మిత్రులు శ్రీధర్‌బాబు గారు చెప్పడం జరిగింది. రూ.20 లక్షల టర్నోవర్ వరకు ఉన్న చిన్న వ్యాపారస్తుల దగ్గరకు ఏరోజు కూడా అధికారులు తనిఖీలకు వెళ్లిన దాఖలాలు లేవు. మనం సెల్ఫ్ అసెస్‌మెంట్ చేసినప్పుడే చాలా వరకు వాలంటరీగా వాళ్లు చెప్పేది, ఇచ్చే సమాచారాన్ని చూస్తున్నాం. అటువంటి అంశాల విషయంలో వారు అపోహపడవలసిన అవసరం లేదు. ఈరోజు Service Provider, IIT Data Analytics ద్వారా బ్రహ్మాండంగా చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దీంట్లో చిన్న చిన్న కట్‌మోషన్స్ ఇచ్చారు. వాటిని దయచేసి విత్‌డ్రా చేసుకుని ఈ పద్దును ఆమోదించవలసిందిగా తమరి ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- అధ్యక్షా, ఇవ్వాళ అన్ని రాష్ట్రాల్లో ఈ జీఎస్‌టిలో చిరువ్యాపారస్తులకు సంబంధించి వాళ్ల టర్నోవర్ మొత్తాన్ని రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు పెంచుకోవడానికి అవకాశముంది. కాబట్టి ఈ అంశాన్ని పరిశీలన చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:- అధ్యక్షా, ఆల్‌రెడీ వారు చెప్పింది పరిశీలన చేస్తామని చెప్పడం జరిగింది. అటువంటి వేధింపులు ఏమి జరగడం లేదని కూడా మీ దృష్టికి తీసుకువచ్చాం. అది కూడా వెంటనే పర్యూ చేయమని ఇప్పుడే అధికారులకు ఆదేశాలివ్వడం జరుగుతుంది. కాబట్టి దయచేసి కట్‌మోషన్స్ విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను. ప్రధానంగా పశువులు మరియు చేపల మీద ఆధారపడిన కొన్ని లక్షలాది మంది జీవితాలను తీర్చిదిద్దడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని గొప్ప కార్యక్రమాలను తీసుకురావడం వల్ల ఈరోజు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైనది. అలాగే పశు సంవర్ధక శాఖ మరియు మత్స్య శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను చూసినట్లయితే సంచార పశు వైద్యశాల ఈ దేశంలో ఎవరూ ఊహించని కార్యక్రమం. ఈరోజు సుమారు ఒక వంద మొబైల్ వెహికిల్స్ ద్వారా విజయ డెయిరీ పాలు సేకరించే సందర్భంలో రైతులకు రూ.4/-లు ప్రోత్సాహకం ఇవ్వడం జరుగుతున్నది. అదేవిధంగా దానికి కావలసిన మందులు, పరికరాలు, ఇన్‌స్టిట్యూషన్స్‌తో పాటు గోపాలమిత్ర వేతనాలు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతున్నది.

ఈరోజు గోపాల మిత్ర వేతనాల విషయంలో రూ.8,500/-లు ఈ మధ్యకాలంలో గౌరవ ముఖ్యమంత్రి గారు పెంచడం జరిగింది. ఏ విధంగా ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలు ఇస్తున్నామో, అదే పద్ధతిలో ఇవ్వడం జరుగుతోంది. పశుగ్రాసం, పశు వైద్య భవనాలు, e-governance వంటి జంతు సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. గొర్రెల పెంపకం విషయంలో ఈ దేశంలోనే మనం ఆదర్శంగా నిలుస్తున్నాం. గతంలో దేశంలోని ఇతర రాష్ట్రాల్లో గొర్రెల పెంపకం పెద్ద ఎత్తున జరుగుతుండేది. ఈనాడు గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన తర్వాత దేశంలోనే నెంబర్‌వన్‌గా ఉన్న విషయాన్ని మొన్ననే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో అనౌన్స్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ఈ జీవాల మీద ఆధారపడిన సుమారు 70 లక్షల మంది జీవితాల్లో వెలుగు నింపడం జరిగింది. గతంలో సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు ఏ ప్రభుత్వం గాని మత్స్యకారుల విషయంలో గాని, అసలు మత్స్యశాఖ ఉన్న విషయాన్ని ఏరోజు కూడా పట్టించుకున్న దాఖలాలు లేవు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా ఈరోజు 365 రోజులు మన రాష్ట్రానికి నీళ్లు ఉండే విధంగా చేయడం జరిగింది. మత్స్య సంపదను పెద్ద ఎత్తున పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ఉచితంగా చేప పిల్లలను ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ దేశంలో ఎక్కడా ఈ విధంగా ఇవ్వడం లేదు.

5.00 సా. చేపల పంపిణీతోపాటు రొయ్యలు కూడా ప్రవేశ పెట్టడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన ప్రకారం చెరువులు, కుంటలున్న దగ్గర చేపలు పెంచాలనే ఆదేశాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించడం జరిగింది. ఆ కుటుంబాలు కూడా ఎంతో సంతోషిస్తున్నాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. నిరుద్యోగ మహిళలకు మత్స్యకార గ్రూపుల ద్వారా సంచార వాహనాలు ఇవ్వడం జరిగింది. ఈ మధ్య కాలంలో 150 వాహనాలు ఇవ్వడం జరిగింది. 2020-2021వ సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం బెస్ట్ ఇండియన్ స్టేట్‌గా మన ప్రభుత్వాన్ని గుర్తించడం జరిగింది. అవార్డు కూడా అందించడం జరిగింది. ఐయఫ్‌డియస్ ద్వారా చాలా కార్యక్రమాలను తీసుకుని ముందుకెళ్తున్నాం. కాబట్టి గొర్ల సంపద రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెంచడం జరిగింది. గౌరవ మిత్రులు శ్రీధర్‌బాబుగారు సెకండ్ ఫేజ్ కింద తీసుకున్న దానికి ఈ సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్ వెయ్యి కోట్ల రూపాయలు సరిపోవనే విషయాన్ని వారు చెప్పడం జరిగింది. ఆల్రెడీ మొదటి ఫేజ్ కింద ఎన్‌సీడీయస్ ద్వారా తీసుకోవడం జరిగింది. అవి కూడా పది, పన్నెండు రోజుల్లో అవి కూడా రావడం జరుగుతుంది. అంతవరకు సపోర్టుగా ఉండాలనే ఉద్దేశ్యంతో వెయ్యి కోట్ల రూపాయలు బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు స్కీమ్ చేపట్టినప్పుడు లక్షా 25వేల రూపాయలతో చేపట్టడం జరిగింది. దానిలో బీమా, పశుగ్రాసం మొదలైనవన్నీ పొందుపరచడం జరిగింది. కరోనా సమయంలో ఇమ్యూనిటీ పెంచడానికి బాగా తినాలని అన్నప్పుడు రేట్లు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తే లక్షా 75వేలకు పెంచడం జరిగింది. ఈ పథకాన్ని ప్రకటించిన తరువాత రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళుతున్నాము. ఎన్‌సీడీసీ లోన్ ద్వారా మొదటి ఫేజు పూర్తి చేసుకోవడం జరిగింది. రెండవ ఫేజు మొదలు పెట్టుకుని ముందుకు వెళుతున్నాము. ఎన్‌సీడీసీ లోన్ వచ్చే వరకు సపోర్టుగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇంత బ్రహ్మాండమైన కార్యక్రమాన్ని మన ప్రభుత్వం తీసుకోవడం జరిగింది కాబట్టి, దయచేసి చిన్న చిన్న అంశాలు పాల ఉత్పత్తి గురించి ఇతరత్రా చిన్న చిన్న విషయాల గురించి కట్‌మోషన్‌లు ఇవ్వడం జరిగింది కాబట్టి, కట్‌మోషన్స్ విత్‌డ్రా చేసుకుని పద్ధని ఆవోదించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ తూరుపు జయప్రకాశ్‌రెడ్డి :- అధ్యక్షా, చేపలు వదలడం ప్రభుత్వ పరంగా జరుగుతోంది, దానిలో ఎలాంటి అనుమానం లేదు. మహబూబ్‌సాగర్, సంగారెడ్డి చెరువులో చేపలు వదులుతున్నారు. అందులో డ్రెయిన్ నీరు రావడం వల్ల అంతా కలుషితం అయ్యింది, అలాంటి చెరువులను గుర్తించి పొల్యూషన్ వాటర్‌ని క్లియర్ చేసిన తరువాత చేపలు

వదిలినట్లైతే, వాటిని తినడానికి వెసులుబాటు ఉంటుంది కాబట్టి, ఇరిగేషన్ అధికారులతో కోఆర్డినేట్ చేసుకుని చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు తప్పకుండా చేస్తాము. ఈ మధ్యకాలంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశానుసారం ఇరిగేషన్ అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఎందుకంటే ఉన్న చెరువులే కాకుండా గతంలో మనకు కొన్ని వరకు ఉంటే రాష్ట్రంలోని అన్ని ఇరిగేషన్ చెరువులలో చేపలు పెంచే కార్యక్రమాన్ని చేపట్టమని ఆదేశించడం జరిగింది. గౌరవ సభ్యులు జగ్గారెడ్డిగారు చెప్పిన ప్రాంతమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా పొల్యూషన్ ఉన్న చెరువులను సీడ్ వేయకుండా, పొల్యూషన్ వాటర్ రాకుండ చూడడానికి తగిన మరమత్తులు చేసిన తరువాతనే ఆ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER:-I request the Minister for Excise to give reply to Demands for Grants on Excise Administration.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్(మహబూబ్‌నగర్):-అధ్యక్షా 2022-2023 డిమాండ్ నెం.6 ఆబ్కారీ నిర్వహణ క్రింద రూ.457,85,86,000/- లతో ప్రవేశ పెట్టడం జరిగింది. జీత భత్యాల నిర్వాహణ, ముఖ్యంగా గీత వృత్తిదారులకు ఎప్పడు లేని విధంగా 100 కోట్ల రూపాయలతో సంక్షేమం కోసం కేటాయించడం జరిగింది. భవన నిర్మాణ కార్మికులకు ఎక్స్‌గ్రేషియా రకరకాల కార్యక్రమాలపైన బడ్జెట్‌లో ప్రవేశ పెట్టడం జరిగింది. అధ్యక్షా, ఆబ్కారీ శాఖ అనగానే చాలా మంది వైన్‌షాప్స్, బార్‌షాపులు అని అనుకుంటారు. ఆబ్కారీ శాఖలో గీత కార్మికులు కూడా ఉంటారు. నీరా, కల్లు వారి సంక్షేమం ఉంటుందనే విషయాలను మాట్లాడలేకపోవడం, ముఖ్యంగా గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబు గీత కార్మికుల గురించి ఏమైనా సలహా ఇస్తారని అనుకున్నాను. కానీ వారి దృష్టి అంతా వైన్స్, బార్‌షాపులపై ఉంది. వాటిపైననే మాట్లాడారు. దయచేసి ఎప్పుడైనా అవకాశం వస్తే కార్మికుల గురించి కూడా మాట్లాడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అనేక కుల వృత్తులలో గీత కుల వృత్తి అనేది ఒక వృత్తి. వెయ్యి రెండువేల సంవత్సరాల క్రితం కరెంటు లేనప్పుడు, అప్పుడప్పుడే నాగరికత వస్తున్నప్పుడు, మనిషికి నాగరికత నేర్పినటువంటి వృత్తి అది. ఆరోజు వందల సంఖ్యలో కుటుంబం ఉంటే, ఒకరు బట్టలు ఉతికేది, ఒకరు గడ్డం చేసేది, ఒకరు వ్యవసాయం చేసేది. ఒకరు కుండలు చేసేది, ఒకరు చెట్టు ఎక్కి కల్లుగీసేది ఆరోజుల్లో. ఈనాడు చెట్లు పెంచక, కలుషితమై దానిని ఒక చీప్ డ్రింక్‌గా చిన్న చూపు చూస్తున్నారు. గొప్ప సంస్కృతి, గొప్ప ఆయుర్వేదికమైన డ్రింక్ అది. వెయ్యి, రెండువేల సంవత్సరాల క్రితం నాగరికత ఎలా ఉందనే దానిపై మొన్న ఈ మధ్య ఒక వైస్ ఛాన్స్‌లర్‌గారు ఒక ప్రదర్శన చేసి అన్ని వృత్తుల గురించి తీసుకువస్తూ, ఈ వృత్తి గురించి వచ్చినప్పుడు, నిజంగా ఇంత గొప్ప వృత్తి, ఇంత గొప్ప ఔషధ గుణాలున్న దానిపై ఎందుకు ఇంత చిన్న చూపు చూడడం జరిగింది, కల్లునే నిషేధించే స్థాయికి వెళ్లిందనేది చాలా బాధ కల్గింది. తిరుమల రావు గారు గొప్ప వైస్‌ఛాన్సలర్, పురాతనమైన వాటిపై అధ్యయనం చేస్తూ గొప్ప ప్రదర్శనలు చేస్తుంటారు. దేవతలు తాగే అమృతం అంటే ఏదోకాదు, దేవతలు తాగే అమృతం ఇదే అని చెప్పి రెండువేల సంవత్సరాల క్రితం వారు వ్రాసిన దానిని అధ్యయనం చేసి ప్రదర్శించారు. దేవతలందరూ కూడా మాకు రొటీన్ వర్క్ ఉంది, మాకు కొత్త దనం కావాలని దేవునికి ప్రార్థిస్తే చెట్టు పుట్టించినట్లు, ఆ చెట్టును ఈ కార్మికుడు గీసినట్లు, అది తాగిన తరువాత వారందరు కూడా అన్ని రకాలుగా అహ్లాదకరంగా కనిపించినట్లు వారు చూపించడం జరిగింది. మేము చిన్నగా ఉన్నప్పుడు ఊర్లలో ఒక పెద్ద రైతు ఉన్నాడంటే ఆరైతు పొలంలో మొత్తం ఈ చెట్లు పెంచేవాడు.

5.10 సా. రైతు తన చేను నాటేయించిన తరువాత ఆ నాటు వేసిన కూలీలకు కూడా కల్లు తాగమని ఇప్పించేవారు. ఎందుకంటే కష్టపడి పనిచేసిన తరువాత వారు కల్లు తాగి విశ్రాంతి తీసుకుంటేనే మరుసటి రోజున మళ్లీ వారు యాక్టివ్‌గా పనిచేయగల్గుతారని ఆ పెద్ద రైతు ఆలోచించి చెట్లు పెంచి ఈ కార్మికులను కాపాడుకునేవారు. మా చిన్నప్పుడు కూడా మా గ్రామంలో బోనాల పండగ సందర్భంగా గ్రామస్తులందరూ కల్లు తీసుకొచ్చి అమ్మవారి దగ్గర సాక పోసేవారు. అమ్మతల్లి

పోసిన వారికి కూడా కల్లు తాగించేవారు. చిన్న పిల్లలకు గ్రేప్ వాటర్‌లాగ తాగించేవారు. ఎన్నో ఔషధ గుణాలున్నటువంటి ఈ కల్లు, మనిషినాగరికత నేర్పిన వృత్తి అయినప్పటికీ చెట్లు పెంచకుండా నీరాను కలుషితం చేసి చీప్ డ్రింకుగా తరూరుచేసి, గీత కార్మికులను అవహేళన చేసేటట్లుగా వారి సంక్షేమం గురించి పట్టించుకోకుండా చేయడమే కాకుండా చివరకు హైదరాబాదులో కల్లు దుకాణాలు బంద్, ఆ తరువాత గ్రేటర్ హైదరాబాద్‌లో బంద్, ఆ తరువాత ఆనాటి సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్రవ్యాప్తంగా కల్లును నిషేధించి కేవలం వైన్ షాపులనే ప్రోత్సహించడం జరిగింది. గత పాలకులు ఆదాయాన్ని సమకూర్చుకోవాలి గాని గీత కార్మికులు ఏమైనా పరవాలేదు అనే విధంగా చేసిన పరిస్థితి మనందరికీ తెలుసు. తమరు ఈ జాతిలో పుట్టిన బిడ్డ కాబట్టి తమరికి తెలుసు(ఉప సభాపతి గారిని ఉద్దేశించి) ఈ వృత్తితో మీకు సంబంధం కూడా ఉన్నందున మీకు అన్ని విషయాలు తెలుసు.

సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఎలా ఉండేది, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత కేసీఆర్ గారి ఆధ్వర్యంలో గీత కార్మికుల సంక్షేమం పట్ల, వారికి అమలు చేస్తున్న అనేక కార్యక్రమాల పట్ల ఇప్పుడు ఏ రకంగా ఉన్నదనేది మనం ఆలోచన చేసుకోవాలి. ఈ దేశంలో ఏ వృత్తికి కూడా పన్ను ఉండదు. నిజాం ప్రభుత్వంలో కూడా ఒక గొప్ప ఆదాయాన్నిచ్చే వనరున్న వృత్తి గీత కార్మిక వృత్తి అన్నారు. ఆనాడు సర్దార్ సర్వాయ్ పాపన్న మహారాజ్ కొట్లాడి మేం కష్టపడి పనిచేస్తూ చెట్లకు పన్ను ఎందుకు కట్టాలని ఎదురించి, వారు రాజు అయిన తరువాత ఆ తదుపరి క్రమంలో కూడా మరలా పన్ను విధించే విధానం వచ్చింది, పన్ను చెల్లించలేదని దుకాణదారులను అవమానపర్చడమే కాకుండా కోర్టులకు ఈడ్చారు, ఇంకా అనేక రకాల ఇబ్బందులు పెట్టారు తప్ప ఈ వృత్తిని ఎవరూ కాపాడాలనే ప్రయత్నం మాత్రం చేయలేదు.

ఆనాడు సర్దార్ సర్వాయ్ పాపన్న మహారాజ్ పన్ను ఎందుకు కట్టాలని కొట్లాడినా మాఫీ చేయలేదు గాని కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత పన్నును మాఫీ చేయడం జరిగింది. ఉద్యమ సందర్భంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైతే ఎన్నెన్నో చేస్తామని చెప్పిన వాటిల్లో గీత వృత్తికి సంబంధించి కూడా చెప్పారు. నేతన్నలను కాపాడతాం, మత్స్యకారులను కాపాడతాం, గొల్ల కురుమలను కాపాడతాం, గీత కార్మికులను కూడా కాపాడతాం, హైదరాబాదు నగరంలో కల్లు దుకాణాలను మరలా తెరిపిస్తామని హామీ ఇచ్చిన ప్రకారంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హైదరాబాదు నగరంలో కల్లు దుకాణాలను తెరిపించడమే కాకుండా చెట్టు మీద నుంచి పడి చనిపోయిన గీత కార్మికుడికి ఏ రకమైన ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి, ఎలా ఇవ్వాలి, వారికి ఏ రకంగా సహాయపడాలని ఆలోచించి ఎన్నో రకాల కార్యక్రమాలు చేసిన సంగతి తమరికి తెలుసు.

తమరు గతంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా పనిచేస్తూ అనేక కార్యక్రమాలను చూశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో కావచ్చు అంతకు ముందు కావచ్చు ఆంధ్ర ప్రాంతంలో కొబ్బరి చెట్లు పడిపోతె కూడా గత పాలకులు పడిపోయిన ప్రతి చెట్టుకు డబ్బులు చెల్లించారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో చెట్ల మీద నుంచి పడి మనుషులు చనిపోతే కూడా పట్టించుకోకుండా కేవలం పది వేలు, ఇరవై వేలు లేదంటే యాభై వేలు దయా దాక్షిణ్యాలతో ఇచ్చినట్లుగా ఇచ్చేవారు తప్ప వారి ఆర్థిక పరిస్థితి ఏంటి అని ఆలోచించలేదు. ఒకవేళ చెట్టు మీద నుంచి కింద పడి అంగవైకల్యమైతే అతని కుటుంబాన్ని ఎలా పోషిస్తాడు అనే ఆలోచన ఎవరూ చేయలేదు. కేవలం గీత కార్మికులు ఆర్థికంగా, రాజకీయంగా బలపడుతున్నారనే ఉద్దేశంతో వారిని ఆర్థికంగా దెబ్బ తీయాలంటే గీత వృత్తిని ఏ విధంగా నాశనం చేయాలని ఆలోచించారు తప్ప గీత కార్మికుల వృత్తిని గౌరవించాలి, వందలు, వేల సంవత్సరాల నుంచి వచ్చిన ఈ వృత్తిని కాపాడుకోవాలనే ఆలోచన చేయలేదు. ఎన్నో రకాల జబ్బులు అంటే క్యాన్సర్ కావచ్చు, మధుమేహం కావచ్చు, కిడ్నీలకు కావచ్చు ఇంకా అనేక రకాల జబ్బులకు ఉపయోగపడే నీరా కల్తీ కాకుండా చెట్లు పెట్టి ఈ వృత్తిని ఎలా అభివృద్ధి చేయాలని గతంలో ఎవరూ ఆలోచన చేయలేదు. కేవలం గౌడలు ఆర్థికంగా బలపడుతున్నారనే కోపంతో ఆనాటి ప్రభుత్వాలు అణచివేయడానికి ప్రయత్నం చేశాయి తప్ప వృత్తిని బాగు చేయడానికి ప్రయత్నం చేయలేదు.

గౌరవ ముఖ్యమంత్రి గారు మనందరిని(గీత వృత్తికి చెందిన సభ్యులను) పిలిచి అంగ వైకల్యం పొందిన వారి

కుటుంబానికి ఎంత ఇవ్వాలని అడిగితే చనిపోతే ఎంత డబ్బు ఇస్తున్నామో శాశ్వత అంగవైకల్యం అయితే కూడా ఈ వృత్తి నుంచి బ్రతికే వానికి అయిదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను ఇచ్చి ఆ తరువాత అంగవైకల్యం ఉన్న వారికి కూడా ఎక్స్‌గ్రేషియాను పెంచి ముందుకు తీసుకుపోతున్నాము. ఇవే కాకుండా కేవలం చెట్టు మీద నుంచి పడిపోయి చనిపోయిన గీత కార్మికుడే కాకుండా మిగతా గీత కార్మికులను కూడా ఏ రకంగా మేలు చేయాలి అని ఆలోచించి "రైతు బీమా" ఏ రకంగా అమలు చేస్తున్నారో అదే మాదిరిగా ఏ కారణం చేత గీత కార్మికుడు చనిపోయినా వారిని కూడా ఏ రకంగా ఆదుకోవాలనేది అధ్యయనం చేయడానికి ఒక కమిటీ వేయడం జరిగింది. సదరు కమిటీలో ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు గారు, మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్ గారు, విద్యా శాఖ మంత్రి సబిత గారు మేము కలిసి రెండు సమావేశాలు కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది.

గీత కార్మికులు ఎవరైనా సరే నార్మల్ డెత్ అయితే వారికి ఏమైనా చేయడానికి అవకాశముంటుందా అన్నది అధ్యయనం చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. దాని మీద కూడా ఆలోచన చేయడమే కాకుండా గతంలో రెంటల్స్ కట్టలేదని దుకాణాలు బంద్ చేయించి కేసులు పెట్టడం వంటి కార్యక్రమాలు జరిగేవి. కానీ టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెంటల్ కట్టేదే లేదు అని చెప్పడంతోబాటు గతంలో ఉన్న బకాయిలను కూడా మాఫీ చేసి భవిష్యత్తులో కూడా రెంటల్స్ కట్టాల్సిన అవసరం లేకుండా కార్మికులందరూ సంతోషంగా బ్రతికే విధంగా చేయడం జరిగింది.

కంబోడియా, ఆఫ్రికా వంటి దేశాలలో నీరాపైన అధ్యయనం చేసి నీరాలో విటమిన్ – సి ఉండటం వలన క్యాన్సర్, మధుమేహం, జుట్టు రాలిపోవడం వంటి అనేక రకాల జబ్బులకు నీరాలో ఔషధ గుణాలున్నాయని చెప్పి ఈ మధ్యనే ఉస్మానియా యూనివర్సిటీలో కూడా ఒక నాయక్ గారు అమెరికాలో పది సంవత్సరాలు పరిశోధన చేస్తున్న తరుణంలో అనేక రకాల అధ్యయనాలలో భాగంగా నీరాలో క్యాన్సర్‌కు సంబంధించి అనేక రకాల ఔషధ గుణాలున్నాయని మొన్ననే దానిని సబ్‌మిట్ చేయడం జరిగింది. నీరాలో నైట్రోజన్, ఫాస్పరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి ఎన్నో పోషకాలు ఉంటాయని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రీషియన్ వారు కూడా సర్టిఫై చేయడం జరిగింది. మామూలుగా తమ్సప్, కోకకోలా లాంటివి తాగి చిన్న పిల్లల ఆరోగ్యాలు పాడవుతున్నాయి, నీరాలో గొప్ప ఔషధ గుణాలున్నాయని చెప్పి గౌరవ ముఖ్యమంత్రి గారికి అన్ని కులవృత్తుల పట్ల ఒక గొప్ప అవగాహన ఉన్నది, వారి గ్రామంలో కూడా ఈ యొక్క నీరాను స్వయంగా వారు చూశారు కాబట్టి ఖచ్చితంగా నీరా పాలసీని తీసుకొచ్చి ఈ దేశంలో ఎక్కడాలేని విధంగా కేవలం గీత కార్మిక వృత్తివారే నీరా అమ్మాలి, గీయాలి అని చెప్పి ఒక నీరా పాలసీని తీసుకొచ్చి హైదరాబాదు నగరంలో నడిబొడ్డున ఉన్న నక్లెస్ రోడ్డులో 12 కోట్ల రూపాయలతో నీరా కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నాం.

ఇదే కాకుండా భువనగిరి నందనంలో 7కోట్ల రూపాయలతో నీరా బెల్లం కావచ్చు, ఇంకా నీరా నుంచి వచ్చే అనేక రకాల ఉత్పత్తులను తయారుచేయాలని చెప్పారు. బయట తాటి బెల్లం అని అమ్ముతుంటారు. దాని కోసం ప్రజలు లైన్‌లో నిలబడి కొనుగోలు చేస్తుంటారు. చాలా మంది ఆయుర్వేద వైద్యులు కూడా తాటి బెల్లంలోనే మందు ఇస్తారు. కాబట్టి మనం ప్రభుత్వ పరంగానే తాటి బెల్లాన్ని తయారుచేసి ప్రజలకు అందించాలని ముఖ్యమంత్రిగారు నందనంలో 7కోట్ల రూపాయలతో టెండర్ ప్రక్రియను కూడా పూర్తి చేయడం జరిగింది. బై ప్రోడక్ట్స్‌ను తయారు చేయడానికి రాబోయే పదిహేను రోజుల్లోనే నీరా నుంచి బై ప్రోడక్ట్స్‌ను కూడా తయారు చేస్తాము. అదే మాదిరిగా మునిపల్లి, నర్వేల్, ముడ్విల్ లాంటి ప్రాంతాలలో నీరా కలెక్షన్ సెంటర్లను కూడా ఏర్పాటు చేశాం. తొందరలోనే 100 కోట్ల రూపాయలతో గీత కార్మికుల సంక్షేమానికి అవసరమైన వాటిని పైలట్ ప్రాజెక్టు కింద ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు కేటాయించడం జరిగింది. ఖచ్చితంగా తొందరలోనే అది చేస్తాము.

ఇవే కాకుండా రెండు వేల సంవత్సరాల క్రితం బీరు, బ్రాండి, విస్కీ లేనప్పుడు నీరా, కల్లు అనేవి ఉండేవి. కాని రాను రాను బీరు, బ్రాండి, విస్కీ వంటివన్నీ మార్కెట్లోకి వచ్చినందున మన ముఖ్యమంత్రి గారు గీత కార్మికులను

కాపాడాలనే ఉద్దేశంతో వైన్స్ షాపులలో కూడా 15శాతం రిజర్వేషన్‌ను ఇచ్చారు. ఎస్.సి, ఎస్.టిలకు కూడా 15శాతం రిజర్వేషన్ అంటే దాదాపు 30 శాతం రిజర్వేషన్‌లతో 2వేల 620 మద్యం దుకాణాలలో 397 గౌడ కులస్థులకు, ఎస్.సిలకు 262, ఎస్.టిలకు 131 దుకాణాలను కేటాయించి ఆర్థికంగా వారందరూ బలపడాలని కొత్తగా ఈ దేశంలో ఎక్కడా లేని విధంగా మద్యం దుకాణాలను కేటాయించడం జరిగింది.

5.20 సా. ఈ రాష్ట్రంలో కొత్త, కొత్త కార్యక్రమాలు చేపట్టి, ఆయా వర్గాలకు చేరవేయడమే గౌరవ ముఖ్యమంత్రి గారి లక్ష్యం. ఆర్థికంగా అందరూ బలపడాలని మద్యం దుకాణాలు కేటాయించడం జరిగింది. అదేవిధంగా హరితహారంలో భాగంగా గతంలో 56 లక్షల చెట్లు ఉండేటివి. అందులో కొన్నింటిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు సంవత్సరానికి వెయ్యి, రెండు వేలు కొట్టుకొంటూ, కొట్టుకొంటూ పోతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారికి గీత కార్మికులపైన నిజమైన చిత్తశుద్ధి ఉంది గనుక, గడచిన ఆరేడు సంవత్సరాల్లో నాలుగు కోట్ల ఆరువేల మొక్కలను హరితహారంలో భాగస్వామ్యం చేసి డ్రిప్ ఇరిగేషన్ ద్వారా, రక రకాల పద్ధతుల ద్వారా నీళ్లుపోసి ఆ చెట్లు పెట్టే కార్యక్రమం చేయడం జరిగింది. ఈ నాలుగు కోట్ల చెట్లు పెరిగాయంటే, భవిష్యత్తులో ఈ వృత్తులనేటివి శాశ్వతంగా మనుషులు ఉన్నంతవరకు ఉంటుంది. ఈ వృత్తి తరతరాలుగా వచ్చిన సంపద గనుక, పూర్వ కాలం నుండి, వందల ఏండ్ల సంవత్సరాల నుండి ప్రకృతి పరంగా వచ్చిన సంపద గనుక ఈ వృత్తిని కాపాడుకోవాలనే ఒక చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వం గనుక ఈరోజు నాలుగు కోట్ల చెట్లు పెట్టడం జరిగింది.

ఎక్సైజ్ భవనాలు గతంలో కిరాయి భవనాల్లో ఉండేటివి. ఎంత రెవెన్యూ వస్తుందని ఆలోచన చేశారే తప్ప, ఎక్సైజ్ కార్యాలయాలు ఎలా ఉండాలి, సిబ్బంది ఎలా ఉండాలని గత ప్రభుత్వాలేవి ఆలోచన చేయలేదు. ప్రతి పోలీస్ స్టేషన్‌కు ఒక కొత్త భవనం నిర్మించాలనే ఆలోచనతో కొన్ని స్టేషన్స్ నిర్మించడం జరిగింది. మరికొన్ని వివిధ నిర్మాణ దశలో ఉన్నాయి. త్వరలోనే వాటన్నింటిని పూర్తి చేయాలనే ఆలోచన చేస్తున్నాము. ఎక్సైజ్‌లో గుడుంబా కూడా ప్రధానమైనది. చాలామంది తాండాల్లో వెనుకటికి విప్ప పువ్వుతో తయారు చేసేవారు. చెట్లు పోయాయి, విప్పపూత పోయింది. తరువాత, తరువాత అక్రమ పద్ధతులని తెలియక రకరకాలుగా యూరియా పిండితో బెల్లంతో, రకరకాల రసాయనాలతో తయారయ్యేది గుడుంబా. తాండాలల్లో దానివల్ల అనేకమంది ఎస్టీలు చనిపోయారు. ఒకరోజు ముఖ్యమంత్రి గారు ఒక తాండాకు వెళ్లినప్పుడు చాలామంది ఆడవాళ్లకి బొట్టు కనిపించలేదు. ఏందమ్మా అని అడిగితే, వారి భర్తలు చనిపోయినట్లుగా తెలిసింది. ఇంత చిన్న వయసులో ఎలా చనిపోయారని అడిగితే, అందరు కూడా గుడుంబా తయారు చేసి తాగీ, తాగీ చనిపోయారని చెబితే ఆరోజు ముఖ్యమంత్రి గారు కండ్లకు నీళ్లు తెచ్చుకొని తెలంగాణ వస్తే ఖచ్చితంగా మీ జీవితాలు బాగు చేస్తానని చెప్పి గుడంబాని నిర్మూలించి రూ.157కోట్లు ఆర్థికసహాయం చేసి చాలామందికి పునరావాసం కల్పించడం జరిగింది. కొంతమంది ఇతర వృత్తులు చేసుకొని బ్రతకాలని ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్‌లో వాహనాలు కావచ్చు, ఇతరత్రా రకరకాల పద్ధతుల ద్వారా వ్యాపారాలు చేసుకోవాలని చాలామందికి అవకాశం కల్పించడం జరిగింది. తెలంగాణ ఏర్పడిన తరువాత 2018లో ఉద్యోగ నియమాకాల్లో కూడా 310 మంది కానిస్టేబుల్స్, అంతకుముందు 284 మంది ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లను రిక్రూట్‌మెంట్ చేయడం జరిగింది. మొన్ననే 80,000 ఉద్యోగాల నియామకం కొరకు గౌరవ ముఖ్యమంత్రి గారు చేసిన ప్రకటన భారతదేశ చరిత్రలోనే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా గతంలో ఇంత పెద్ద నియామకాల ప్రకటన ఎక్కడా జరగలేదు. తెలంగాణ వచ్చిన తరువాత జరిగినన్నీ నియామకాలు ఏ రాష్ట్రంలో కూడా జరగలేదు. ఈ అంశంపై ఏ వేదిక ద్వారానైనా మాట్లాడటానికి మేము సిద్ధంగా ఉన్నాం.

రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా ఏర్పరచుకొన్న జోనల్ వ్యవస్థ వల్ల అనేక రకాలుగా ఉన్నటువంటి ఇబ్బందులు మొన్ననే తొలిగిపోయాయి. కనుక, వాటిన్నింటిలో కూడా ఖచ్చితంగా నియామకాలు చేపడుతాం, వంద శాతం భర్తీ చేస్తాం. గంజాయి నిర్మూలనకు ప్రత్యేకమైన చర్యలు చేపడుతున్నాం. తెలంగాణలో 465 కేసులు బుక్ చేసి 3,169 కిలోల గంజాయిని పట్టుకోవడం జరిగింది. ఎవరైతే గంజాయి

పండిస్తారో వారికి రైతు బంధు కట్ చేస్తాం, ఊరి ప్రజలు కూడా కాపాడుకోవాలని అందరినీ అప్రమత్తం చేయడం జరిగింది. కాకపోతే దురదృష్టం ఏమిటంటే, ఆంధ్ర సరిహద్దుల్లో వైజాగ్ లాంటి ప్రాంతాల్లో పండించి మన రాష్ట్రం గుండా ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసే క్రమంలో అక్కడక్కడా గుర్తించడం జరుగుతోంది. ప్రభుత్వం చిత్తశుద్ధితో వారిపైన కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా ప్రభుత్వం వెనుకాడదు.

మద్యం దుకాణాలు కూడా పక్క రాష్ట్రాలతో పోలిస్తే మొన్నీమధ్య కొత్త మండలాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల పెంచాం తప్ప, నిజానికి పెంచాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు. గతంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు ఉన్నప్పుడు మధ్య నిషేధం చేయాలని ప్రయత్నం చేశారు. మనం ఒకవేళ నిషేధించినా, పక్క రాష్ట్రాల్లో నిషేధం లేదు గనుక కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు నుండి అక్రమ మార్గంలో తెచ్చుకొని వాటిని సేవించి చాలామంది చనిపోవడం జరిగింది. నిజంగా కూడా దేశ వ్యాప్తంగా ఈ భారత ప్రభుత్వానికి మధ్య నిషేధం అమలు చేయాలని చిత్తశుద్ధి ఉంటే, ఖచ్చితంగా ఈ రాష్ట్రం కూడా మద్య నిషేధం విధించడానికి ముందుంటుంది. కానీ, దేశవ్యాప్తంగా మద్య నిషేధం అమలు చేయకుండా పక్క రాష్ట్రాల్లో నడిపిస్తూ ఈ రాష్ట్రంలో అమలు చేయాలంటే, అక్కడ ఒక పెద్ద మాఫియా తయారవుతుంది. అలాంటి మాఫియా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడేటువంటి పరిస్థితి ఉంటుంది. ఏవేవో కలర్స్ కలపడం వల్ల వాటిని సేవించి చనిపోయినటువంటి సందర్భాలు గతంలో ఉన్నాయి. కనుక, అది సాధ్యపడదు. మా ప్రభుత్వానికి మద్యం ద్వారా నిధులు సమకూర్చుకోవాలనే ఆలోచన లేదు. ఆదాయం వస్తుందని లెక్కలు చెబుతున్నారు. వాటిని కూడా ఎక్కడ ఖర్చు పెడుతున్నామో వివరిస్తాం. పెద్దలు శ్రీ ఆజాం ఖాన్ గారు కొన్ని అంశాలను ప్రస్తావించడం జరిగింది. మజీద్‌ల దగ్గర గానీ, దర్గాల దగ్గర గానీ 100 మీటర్ల లోపు మద్యం దుకాణాలున్నాయని, వాటిని తొలగించాలని ప్రస్తావించారు. అవి ఎక్కడున్నాయని ప్రభుత్వానికి తెలియజేస్తే ఖచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటాం. దేవాలయాలు గానీ, వక్ఫ్‌బోర్డ్ స్థలాలు గానీ, మజీద్‌లు గానీ, చర్చీలు గానీ ఇలా గుర్తింపు పొందినటువంటి స్థలాలకు దగ్గరగా మద్యం దుకాణాలు ఉన్నట్లయితే నామ్స్ ప్రకారం చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని ఇప్పటికే డిపార్ట్‌మెంట్ వారికి చెప్పడం జరిగింది. ఇంకా మిగిలిపోయినవి అలాంటివి ఏమైనా ఉంటే ఖచ్చితంగా వాటిపై చర్యలు తీసుకోబడుతుంది.

గౌరవ సభ్యులు శ్రీ డి. శ్రీధర్‌బాబు గారు నియామకాల గురించి మాట్లాడటం జరిగింది. ఇప్పటికే 310 మంది కానిస్టేబుల్స్, అంతకుముందు 284 మంది ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లను రిక్రూట్‌మెంట్ చేయడం జరిగింది. ఖచ్చితంగా కూడా మరో కొన్ని నియామకాలు చేపడుతాం.

శ్రీ తూరుపు జయప్రకాశ్ రెడ్డి :- అధ్యక్షా, నియామకాలు చేస్తున్నది వాస్తవమే. కానీ, గతంలో 143 మంది ఇప్పటికే పరీక్షలు వ్రాసి ఉన్నారు. వారికి కూడా పోస్టింగులు ఇస్తే బాగుంటుందని గౌరవ మంత్రివర్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

جناب محمد معظم خاں(JANABMOHD. MOAZAM KHAN) :جناب چیئرمن اسپیکر صاحب! میں نے آپ کے ذریعہ ہمارے اکسائز منسٹر صاحب سے ڈیرہ اندرس میں کہا تھا کہ شراب کی دکانیں نہ صرف مسجدوں اور مندروں وغیرہ کے قریب بلکہ رہائشی علاقوں میں بھی واقع ہیں۔ اکسائز ڈپارٹمنٹ شراب کی دکانوں کا کہیں پر بھی الاٹمنٹ کررہے ہے۔ ایسی جگہوں پر شراب کی دکانوں کی اجازت نہ دی جائے۔ میرے کہتے ہوئے عوامی نمائندوں کی جانب سے اکسائز ڈپارٹمنٹ کو کئی لیٹرس لکھے جا چکے ہیں۔ ان کا کام شراب کی دکانوں کو الاٹ کرنا ہے، وہ کہیں بھی الاٹ کررہے ہیں۔ محکمہ اکسائز اس سلسلہ میں کوئی ایکشن نہیں لے رہا ہے۔ یہاں پر ہمارے ہوم منسٹر صاحب بیٹھے ہوئے ہیں۔ میں ان سے کہنا چاہتا ہوں کہ شراب کی دکانوں کے پاس فٹ پاتھس پر تماشا ہو رہا ہے، لوگ وہاں بیٹھ کر شراب پی رہے ہیں اور وہاں کے رہنے والے شریف لوگوں کو تکلیف دے رہے ہیں۔ آپ پولیس والوں کو احکامات جاری کیجئے کہ وہ ان پر سختی کریں۔ جب ان لوگوں پر سختی کی جائے گی تو یہ حالات صحیح ہو سکتے ہیں۔ محکمہ اکسائز اپنے طور پر کچھ نہیں کر سک رہا ہے۔ آپ ہوم منسٹر ہیں، آپ ان حالات کو سدھار سکتے ہیں۔ جہاں پر بھی شراب کی دکانوں کے باہر فٹ پاتھس پر تماشا کیا جارہا ہے، آپ وہاں پر پولیس بندوبست رکھ کر شراب پینے والوں کو شراب کی دکانوں کے اندر شراب پینے کا سختی سے حکم دیجئے۔ شکریہ۔

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా పోలీస్ డిపార్ట్‌మెంట్ వారికి కూడా తెలియజేసి

పోలీస్ డిపార్ట్‌మెంట్ మరియు ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ కలిసి ఎక్కడెక్కడైతే బయట మద్యం సేవిస్తుంటారో, అక్రమంగా ఏదైతే చేస్తుంటారో అవన్నీ అరికట్టడానికి ఖచ్చితంగా మేము ప్రయత్నం చేస్తాం. గౌరవ సభ్యులు శ్రీ తూర్పు జయప్రకాశ్ రెడ్డి చెప్పిన అంశాన్ని కూడా పరిశీలిస్తాం. మా ప్రభుత్వమే employee friendly ప్రభుత్వం. కనుక ఆ ప్రక్రియ తొందరలోనే అయ్యేట్లు ప్రయత్నం చేస్తాం. అధ్యక్షా, శ్రీధర్‌బాబు గారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఆదాయ వనరుల మీదనే దృష్టి సారించిందని చెప్పారు. అది తప్పు అధ్యక్షా. ఆదాయం ఎందుకు పెరిగిందంటే, గతంలో వారు పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు పెద్ద లిక్కర్ సిండికేట్ కేసు అయింది. ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో క్యాడర్ స్ట్రెన్త్‌లో ఉన్నటువంటి 90శాతం మంది కేసులో ఇరుక్కున్నారు. ఇలా ఏ డిపార్ట్‌మెంట్‌లో లేదు. అంటే ఆ రాజకీయ నాయకులు చేసిన పాపానికి, అధ్యక్షా, ఆ కేసు తెప్పించుకొని చూడండి. రాజకీయ నాయకుల పేర్లు తీసేసి ఎక్సైజ్ అధికారుల పేర్లు పెట్టారు. పెడితే 90శాతం మంది ఉద్యోగులు ఆ సిండికేటులో ఇరుక్కపోయారు. వారి ప్రభుత్వ హయాంలో ఏమి జరిగిందంటే, మెక్‌డొవెల్ కంపెనీ ఉంటుంది. ఆ సీసాకి లేబుల్ ఉంటుంది. కానీ, ఆ సీసాలో మెక్‌డొవెల్ మందు ఉండదు. అటువంటివి వారు అప్పుడు అమ్మారు. కేసు లేదు, ఏమి లేదు. ఇష్టానుసారంగా రేట్లు ఉండేటివి. మొత్తం మోసం, ఇతర రాష్ట్రాల నుండి రావాలి. ఎక్కడ తక్కువ ఉంటే అక్కడినుండి మద్యం ఇక్కడి రావాలి ఇక్కడి రేటు ప్రకారం వాళ్లు అమ్ముకోవాలి.

5.30 సా. ఈరోజు ప్రభుత్వానికి రావలసిన మొత్తం ఆదాయం ప్రభుత్వానికి రాకుండా ఆ రాజకీయ నాయకుల చేతుల్లోకి పోయాయి. వాళ్ళు చేసిన పాపానికి మా ఎక్సైజ్ ఉద్యోగులు కేసుల్లో ఇరుక్కుని పోయారు. గత ప్రభుత్వాల పాలనలో ప్రభుత్వ ఆదాయం తగ్గి నాయకుల ఆదాయం పెరిగిపోయింది. ఈరోజు మా ప్రభుత్వంలో అలాంటి వ్యవస్థ లేదు. మా ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఒకవేళ ఎవరైనా రాజకీయ నాయకులు కానీ, మంత్రిగానీ, ఎం.ఎల్.ఎగానీ గంజాయి/హెరా యిన్ కేసుల్లో ఉన్నారంటే, ఎవ్వరినీ కూడా వదిలి పెట్టొద్దని ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చారు. ఇప్పుడు అలాంటి వ్యవస్థ లేదు. ఒక పారదర్శకమైన పరిపాలన ఉంది కనుక ఈరోజు ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. మాకు దాని మీదనే ఆదాయం రావాలి, దానిమీదనే బ్రతకాలి అని లేదు. మద్య నిషేధం దేశవ్యాప్తంగా అమలు చేస్తే మొట్టమొదట ఈ తెలంగాణ రాష్ట్రంలో 100% చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము అని ముఖ్యమంత్రిగారు గతంలో కూడా చెప్పడం జరిగింది.

ఉదాహరణకు ఇసుకను తీసుకుంటే, గతంలో ఇసుక రీచ్‌ల నుంచి రూ.10 కోట్లు కూడా ప్రభుత్వానికి ఆదాయం రాకుండేది. కానీ ఈరోజు రూ.1000 కోట్ల రాబడి ప్రభుత్వానికి వస్తుంది. ఆరోజుల్లో ఇసుక వ్యాపారం, మద్యం వ్యాపారం, పేకాట క్లబ్బులు, కాంట్రాక్టు పనులు, మొబిలైజేషన్ అడ్వాన్సులు అన్నీ రాజకీయ నాయకులే చేసేవారు. అప్పట్లో అట్లా నడిచినాయి కాబట్టి జరిగాయి. కానీ ఈరోజు అట్లా జరగదు. ప్రభుత్వం అన్ని విషయాలలో పారదర్శకంగా ఉంటుంది. ఆరోజు కూడా కొంతమంది రాజకీయ నాయకులు మంచి చేసి ఉండొచ్చు, అందరినీ అనడంలేదు. కానీ ఎక్కువగా సిండికేట్ కేసులు అన్నీ కూడా ఆంధ్రాకు సంబంధించిన మంత్రులే చేశారు. వాళ్ళ పేర్లు చెపితే బాగుండదు. ఆంధ్రాకి సంబంధించిన మంత్రులు చేసిన దానికి, మొత్తం ఆంధ్రా, తెలంగాణ అధికారులు కేసుల్లో ఇరుక్కు పోయారు. ఈరోజు ఆ పరిస్థితి లేదు. లిక్కర్ సిండికేట్లు లేవు. ఖచ్చితంగా మేము పారదర్శకంగానే ఉంటాము.

అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం రాగానే మేమే వైను షాపులు పెట్టి వాటి సంఖ్యను మేమే పెంచినట్లు, అసలు అంతకుముందు వైను షాపులే లేనట్లు, అంతకు ముందు ఎవరికీ మందు అలవాట్లే లేనట్లు, మేమే అలవాటు చేసినట్లు, అంతకు ముందు అక్రమ మద్యమే లేనట్లు, మేమే తీసుకువచ్చినట్లు ఏదో ఏదో చెప్తున్నారు అధ్యక్షా. వాళ్ళ హయాంలో కార్మికుల కడుపుకొట్టి హైదరాబాదులో కల్లు లేకుండా చేశారు. ఈడ ఈత చెట్లు లేవు కనుక నిషేధిస్తున్నామని ఒక దుర్మార్గమైన ఆలోచనతో, ఈ వృత్తి పైన ఉండేటువంటి కసితో వాళ్ళు ఆరోజు చేశారు. కానీ యాపిల్ పండ్లను, రకరకాల పండ్లను ఇతర దేశాల నుంచి

తీసుకువచ్చారు. ఈరోజు అన్ని వర్గాలకు, వృత్తులకు ఒక పూర్వ వైభవం తీసుకువచ్చారు ముఖ్యమంత్రిగారు. వ్యవసాయ రైతుల నుంచి మొదలుకుని ప్రతి కులవృత్తిని కూడా కాపాడుకుంటూ ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోయే పరిస్థితి మనం చూస్తున్నాము. ఖచ్చితంగా గౌరవ సభ్యులు ఇచ్చినటువంటి సూచనలు, సలహాలు తీసుకుంటాము. భవిష్యత్తులో గీత కార్మికులకు 100% న్యాయం చేస్తాము.

ఇది నీరా కేఫ్ అధ్యక్షా (నీరా కేఫ్ ఫోటోని సభ్యులకు చూపించారు). ఇది భారతదేశంలోనే కాదు, ప్రపంచ స్థాయిలోనే ఒక నీరా కేఫ్ ఇంత అద్భుతంగా ఉండదు. హైద్రాబాద్‌లో ఏ నడిబొడ్డున అయితే దుకాణాలను నిషేధించారో, ఏ నడిబొడ్డున కల్లు దుకాణాలను నిషేధించి కుల వృత్తిని అవమానపరిచారో, అదే నడిబొడ్డున ఇంత బ్రహ్మాండమైనటువంటి నీరా కేఫ్‌ని ఏర్పాటు చేస్తున్నాము. దీనికి సంబంధించిన పనులు కూడా ప్రారంభం అయ్యాయి. దేశంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నాము. ఈ నీరా ప్రాజెక్టును ప్రతి జిల్లా కేంద్రంలో, ప్రతి మండల కేంద్రంలో, ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాము.

కులవృత్తులను గౌరవించే సంస్కృతి మా ప్రభుత్వానిది అధ్యక్షా. అందుకే రైతు బాగుపడితే, చెరువు నిండితే అందరూ బాగుపడతారు అనే నినాదంతో చెరువులు నిండాయి. గొర్రెలు వచ్చాయి, బర్రెలు వచ్చాయి, చేప పిల్లలూ వచ్చాయి. నీరా కూడా వచ్చింది. ప్రతి నియోజకవర్గంలో నీరా కేఫ్‌లను ఏర్పాటు చేసి మా గౌడన్నలకు ఖచ్చితంగా గౌరవప్రదంగా ఉండేట్లు చేస్తాం.

ఎక్స్‌గ్రేషియా విషయంలో కూడా మా చీఫ్ సెక్రటరీగారు ఒక మీటింగును నిర్వహించడం జరిగింది. వెంటనే వచ్చేటట్లు చేయమని ప్రతిపాదనలు కూడా పంపించాము. సహజ మరణం చెందిన గీత కార్మికులకు కూడా ఇన్యూరెన్సు ఎలా ఇవ్వాలి అనే దానిమీద ఆలోచన చేస్తున్నాము. ఖచ్చితంగా వారి సంక్షేమం కోసం మేము కట్టుబడి ఉంటాము. వందకు వంద శాతం కార్మికులను కాపాడుతాము. గతంలో కార్మికులపై కేసులు పెడుతూ, అక్రమంగా పి.డి. యాక్టులు పెడుతూ, దుకాణాలపైన దాడులు చేస్తూ, అడ్డగ్లేషన్ చేసేటట్లు వాళ్ళే ప్రేరేపిస్తూ, చెట్లు పెంచకుండా ఈ వృత్తిని అవమాన పరుస్తూ, ఎన్నో రకాలుగా గీత కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తూ, కోర్టుల చుట్టూ తిప్పారు. తెలంగాణ వచ్చిన ఏడు సంవత్సరాలలో ఏ ఒక్క గీత కార్మికుడు కూడా అవమానాలపాలు పడకుండా గౌరవంగా అందరితో కలిసిమెలిసి బ్రతుకుతూ ప్రతి కులవృత్తివారితో, రైతులతో, ఊర్లలో ఉండేటువంటి పెద్ద పటేల్ తో మొదలు కుంటే మా మాదిగ సోదరులతో చిన్న, చిన్న కులవృత్తులతో ఉండేటువంటి వారందరితో కలిసి వాళ్ళలో ఒకరిగా అన్నా, తమ్మి, మామ, బావ అని వరుసలతో పిలుచుకుంటూ బ్రతుకుతున్నారు. మరలా గీత కార్మికులకు పూర్వ వైభవాన్ని ఖచ్చితంగా తెచ్చి, ఆర్థికంగా వాళ్ళు బలపడేట్లు చేస్తాము. గీత కార్మికుల సంక్షేమం గురించి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తూ, గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలను మేము ఖచ్చితంగా పాటిస్తాము కనుక కట్ మోషన్లను విత్‌డ్రా చేసుకుని ఈ పద్దుని ఆమోదించవలసిందిగా మీద్వారా సభ్యులను కోరుతున్నాను.

MR DY. SPEAKER:- I request the Minister for Transport to give reply to the Demands for Grants pertaining to Transport Administration.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క(మధిర):- సార్, ఎక్సైజ్ శాఖ మంత్రిగారు కులవృత్తుల గురించి , వారు పడుతున్నటువంటి బాధ గురించి, వాళ్ళని అభివృద్ధిలోకి తీసుకుని రావాలని చెప్పిన వాటన్నిటినీ మేము ఏకీభవిస్తాము. అందులో ఏ అనుమానం లేదు. కానీ ఇవి మాటలకు మాత్రమే పరిమితం కాకూడదు. అమలు కూడా కావాలి. ఇందాక ఎక్సైజ్‌శాఖ మంత్రిగారు నీరాకు సంబంధించినఒక బొమ్మను చూపించారు. అది పోయినసారి కూడా సభలో చూపించారు. అది చూపించి ఇప్పటికి సంవత్సరం అవుతుంది, అవి ఎక్కడా కనపడలేదు. నీరా ఆరోగ్యకరంగా ఉంటుంది, కల్తీ లేకుండా ఉంటుంది కాబట్టి అటువంటివి ఎవరైనా స్వాగతిస్తారు. ఎవరూ వద్దు అని అనరు. కల్తీ కల్లు ప్రమాదానికి దారితీస్తుంది. కాబట్టి అటువంటివి లేకుండా ఉండేట్లుగా చూడాలి.

గౌడ కార్మికులకు 45 సంవత్సరాలకే పెన్షను ఇస్తామని చెప్పారు. అది ఇంకా మొదలు కాలేదు. దయచేసి మీ ద్వారా మంత్రిగారికి, ప్రభుత్వానికి మేము విజ్ఞప్తి చేస్తున్నాను. వెంటనే గీతకార్మికులకు 45 సంవత్సరాలకు పెన్షను ఇచ్చే విషయం పై ఈ సభకు, ప్రజలకు ఒక స్పష్టత ఇస్తారని ఆశిస్తున్నాను.

ప్రతి నియోజకవర్గంలో ఐదు ఎకరాలకు తాళ్ళ వనం పెంచుతాము అని చెప్పారు. కానీ ఇంతవరకు ఎక్కడా స్థలాలను కేటాయించలేదు. వనాలను పెంచే కార్యక్రమాలు కూడా ఎక్కడా జరగడంలేదు. వాటిని పెంచే కార్యక్రమాలను ఎప్పుడు చేస్తారు?

ఈత చెట్లమీద నుంచి పడిన గీత కార్మికుల సంఖ్య ఈ మధ్య పెరుగుతా వుంది. అలా పడినటువంటి వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయకపోతే ఆ కుటుంబం పూర్తిగా నిరాధారం అయిపోతుంది కాబట్టి వాళ్ళకి చేసే ఆర్థిక సహాయం చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

కల్తీలేని కల్లుని ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా చూడాలని, డ్రగ్స్ నిర్మూలన పూర్తిగా జరిగేట్లుగా , డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా ఈ రాష్ట్రం ఉండేట్లుగా చూడవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. రహదారులకి ఇరువైపులా ఉండేటువంటి బార్/వైన్ షాపులు లేకుండా చూడాలి. గతంలో రోడ్డుకి ఇరువైపులా బార్/వైన్ షాపులకి పర్మిషను ఇచ్చేవారు కాదు. ఈ మధ్య చాలా చోట్ల రహదారులకు ఇరువైపులా బార్/వైన్ షాపులు కనిపిస్తున్నాయి. వాటిని తొలగించాలి. మద్యం తాగి ప్రయాణం చేస్తే ప్రమాదాలు జగిరే అవకాశం ఉంటుంది కాబట్టి వాటి గురించి కూడా ఆలోచించి తొలగించాల్సిందిగా కోరుతున్నాను.

రాష్ట్ర ఆదాయానికి సంబంధించి – నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది అధ్యక్షా. దాదాపు ఈ రాష్ట్ర ఆదాయంలో రూ.35,000 కోట్లు ఎక్సైజ్ శాఖ నుంచి సమీకరించుకోవడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆ రోజుల్లో ఎక్సైజ్ శాఖ ఆదాయం రూ.11,000 నుంచి 12,000 కోట్లు ఉండేది. ఇప్పుడు 35,000 కోట్ల రూపాయలు. అంటే తాగుడుని ఎంత భయంకరంగా అలవాటు చేస్తున్నాము అనేది దీని ద్వారా అర్థం అవుతుంది. అది ప్రజల ఆరోగ్యానికి అంత మంచిది కాదు. పూర్తిగా మద్యపాన నిషేధం చేయమని నేను చెప్పడం లేదు. కానీ కంట్రోల్డ్‌గా ఉంచకపోతే సమాజానికి చాలా భారంగా మారుతుంది. ఇదే శాఖలో మద్యపాన నిషేధానికి సంబంధించినటువంటి డిపార్టుమెంటు కూడా ఉంది. దీన్ని మీరు మార్కెటింగ్ చేసినప్పటికీ కూడా దీనివల్ల ప్రమాదం ఉందని ప్రజలకు తెలియజేసే కార్యక్రమం కూడా మీరే చేయాలి. కాబట్టి దీన్ని సాధ్యమైనంతవరకు తగ్గించడం కోసం ప్రయత్నం చేయాలి ఇంతగనమా, 35,000 కోట్ల రూపాయలు ఏంటండీ ఆదాయం. అంటే తాగండీ, తాగండీ, అమ్మండీ, అమ్మండీ అన్నట్టుగా ఉంది. ఇది మంచిది కాదని చెప్తున్నాను.

5.40 సా. ఈ చీప్ లిక్కర్ అనేది పేదవాళ్లు తీసుకునేది. కష్టపడి కరువు పనికి పోయి వచ్చినోళ్లో, కూలి పనికి పోయి వచ్చినోళ్లో, రిక్షా తొక్కేవాళ్లో, ఇతరత్రా శ్రామికులు తీసుకునేది అది. వాటి రేటు 2014 కంటే ముందు ముప్పై రూపాయలో ఎంతో ఉండేది. ఇవ్వాళ 130 రూపాయలో, 150 రూపాయలో చేస్తే వాడికొచ్చిన కూలి అంతా దీనికే పోతున్నది. సో ఇది కూడా చాలా ప్రమాదకరం. మీరు ప్రజల ఆదాయాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని, ముఖ్యంగా పేదవాళ్ల ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. వాళ్లకొచ్చే ఆదాయం అంతా దీనికే ఖర్చయితే, కుటుంబాలను ఎలా పోషించుకుంటారు సార్? కుటుంబాలు రోడ్డున పడతాయి కాబట్టి, ఆ రేట్లను తగ్గించే ఏర్పాటు చేయమని కోరుతున్నాను. మద్యం తయారుచేసే కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం Price Fixation Committee సమావేశాలు జరుగుతున్నాయా, లేదా? కమిటీలు సమావేశం జరిపి, సహేతుకంగా ధరలను నిర్ణయిస్తున్నారా, లేదా అనే విషయాలు బయటకే రావడం లేదు. కాబట్టి దీని మీద కూడా దృష్టిసారించి, మీ ద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే మీరు సప్లై చేసే కంపెనీలన్నిటిని పిలిచి, వాటి రేట్లను తగ్గించే ప్రయత్నం....

(అంతరాయం)

అలవాటు చేసిన తరువాత తాగొద్దంటే ఆగడు. ఆల్కహాల్ అలవాటు చేసిం తరువాత, ఆగే పరిస్థితి లేదు. అలవాటు చేస్తున్నారు. రేటు పెంచడం వల్ల, వారి ఆదాయం అంతా

దానికేపోతున్నది. సామాజానికిఏదో మంచి చేయాలన్న తపన కూడా ఉన్నట్లు వారి మాటల్లో కనబడుతున్నది కాబట్టి నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే ఈ సమాజాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉంది. ముఖ్యంగా పేదవాళ్లు, శ్రామికుల ఆరోగ్యాన్ని, శ్రామికుల ఆదాయాన్ని కూడా కాపాడవలసింది మనమే. కాబట్టి మీ ద్వారా నేను వారిని కోరుతున్నాను. Price Fixation Committee అధికారులతో మాట్లాడండి. నేను చెప్పేవన్నీ సజెషన్సే. ప్రజలకు, ప్రభుత్వానికి ఉపయోగపడే constructive suggestions మాత్రమే మేము చేస్తాము. డిస్ట్రక్షన్ ఏమీ మాట్లాడ్డం లేదు. మేము చేసేవన్నీ కూడా సాధ్యమయినంత వరకు constructiveగానే చేస్తాము. నీరా గురించి చెప్పారు. నిజమే. నీరా మంచిదే. అప్పట్లో డా.చెన్నారెడ్డిగారి గవర్నమెంట్ ఉన్నప్పుడు పాల్వాయి గోవర్ధన్ రెడ్డిగారు ఎక్సైజ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు, అప్పట్లో నీరాకు సంబంధించి స్టార్ట్ చేశారు. స్టార్ట్ చేసి, ట్యాంక్‌బండ్ మీద కేఫ్‌లాగా పెట్టారు. కొంత ఎక్స్‌పెరిమెంట్ చేశారు అధ్యక్షా. కాని ఆ తరువాత ఆగిపోయింది. మీరు చేస్తానంటే సంతోషమే. చేయండి. అది ప్రజల ఆరోగ్యానికి మంచిదే. హైదరాబాద్ నగరంలో కల్తీ లేనటువంటి న్యాచురల్ కల్లు ప్రజలకు దొరికితే మంచిదే కదా. చేస్తానంటున్నారు. చేయండని మేము కూడా చెబుతున్నాము.

(గౌరవ సభ్యులు శ్రీ తూరుపు జయప్రకాష్‌రెడ్డి లేచి తమకు అవకాశం ఇవ్వమని కోరారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- క్లారిఫికేషన్ ఒక్కరికే ఉంటుంది. ముగ్గురు,ముగ్గురు మాట్లాడతానంటే ఎలా? లేదు సార్. మీరు మాట్లాడేది ఉంటే పద్దులో చెప్పాలి. మంత్రిగారూ, మీరు మాట్లాడండి.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు భట్టిగారు చెప్పిన మాట వాస్తవం. ట్యాంక్ బండ్ దగ్గర దాదాపు 40, 50 ఫీట్ల వరకు లూజ్ సాయిల్ వచ్చింది. వాటిని తొలగించుకుంటూ, పనులు చేపట్టే సరికి కొద్దిగా సమయం పట్టింది. (సభకు ఛాయాచిత్రాన్ని ప్రదర్శిస్తూ) ఈ రోజు నిర్మాణ పనులు ఈ దశలో ఉన్నాయి. ఫస్ట్ ఫ్లోర్ శ్లాబ్ అయిపోయింది. సెకండ్ ఫ్లోర్ వర్క్ జరుగుతున్నది. ఆ లూజ్ సాయిల్ రావడం వల్ల కొంత జాప్యం జరిగింది. ఖచ్చితంగా రెండు నెలల్లో దాన్ని కంప్లీట్ చేస్తాం. వారిని కూడా ఆహ్వానించి, అక్కడ నీరా వారికి కూడా తాపుతాం.

ప్రభుత్వానికి ఆదాయం పెరగడం గురించి ఇంతకుముందు కూడా చెప్పాను. వారు విననట్లుంది. ఆదాయం ఎందుకొచ్చిందంటే మేము ఎక్కడా కూడా కొత్త షాపులు పెట్టలేదు. గతంలో ఏవైతే ఉన్నాయో, అవే షాపులు ఉన్నాయి. కేవలం మేము అక్రమ మద్యం బంద్ చేసి, ఇతర రాష్ట్రాలనుండి రాకుండా చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి, కట్టడి చేయడం వల్ల ఇది సాధ్యమయింది. మొన్న గద్వాలలో మా అధికారులు అక్రమ మద్యాన్ని పట్టుకోవడం జరిగింది. వాళ్లు అక్కడ తయారుచేస్తున్నారు. లేబుల్స్ పెట్టి, అక్కడ్నుంచి ఆంధ్రాకు పంపిస్తున్నారు. ఎక్కడో అక్కడ ఇంకా కొన్ని మూలాలు ఉన్నాయి. వాటిని మేము పీకేస్తున్నాము. గతంలో రాజకీయ నాయకులు ఏ ఏరియాలో ఉంటే వాళ్లే తయారుచేసి, వాళ్లే అమ్ముకునేది. ఆ ఏరియాల్లో ప్రభుత్వం నుండి మద్యం వచ్చేది కాదు. వాళ్లు తయారుచేసిన మద్యం వాళ్లే అమ్ముకుని, వాళ్ల జేబులు నింపుకునే వారు.

(ప్యానల్ చైర్మన్ శ్రీ హనుమంత్ షిండే అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఈ రోజు అది బందయింది కనుక ఆదాయం మొత్తం ప్రభుత్వానికే వస్తున్నదని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను. రెండవది అధ్యక్షా, రేటు తగ్గించమని అడుగుతున్నారు. రేటు తగ్గిస్తే మామూలు వాళ్లకు కూడా అందుబాటులోకి వస్తుంది. ఇంకా ఎక్కువ తాగుతారు. సామాన్యులకు అందుబాటులో ఉండకుండా, ఎక్కువ రేటు పెడితేనే వాళ్లు ఆలోచిస్తారు. ఇది తాగే బదులు, నా కుటుంబం మొత్తం మూడు రోజుల పాటు కడుపు నిండా తింటాం, అనవసరంగా ఎందుకు తాగాలి, ఇంట్లో పరిస్థితి బాగాలేదు అనే ఆలోచన వస్తుంది. తక్కువ రేటులో యాభై రూపాయలు, ఇరవై రూపాయలు పెట్టామనుకోండి అధ్యక్షా, చాయ్ తాగే బదులు అదే తాగుతారు. ఇంకెక్కువ అలవాటైపోతుంది. ప్రొహిబిషన్‌లో ఇదొక భాగం అధ్యక్షా. ఏ దేశంలోనైనా చూడండి, ప్రజలకు అందుబాటులో లేకుండా ధర ఎక్కువగా పెడతారు. ఎందుకంటే సామాన్యులకు అందుబాటులో

ఉండొద్దు. ఒకవేళ ధనవంతులు వాడినా, వారి ఆరోగ్యం ఖరాబైనా, వాళ్ల దగ్గర డబ్బులు ఉంటాయి కాబట్టి, బాగుచేసుకునే అవకాశం ఉంటుంది వాళ్లకు. కనుక రేటు తక్కువ చేసినట్లయితే, వాళ్లను ఇంకా ఎక్కువగా తాగడానికి అవకాశం కల్పించినట్లవుతుంది.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- ఏం లేదు అధ్యక్షా. ఒక సజెషన్ ఏమిటంటే టెక్నాలజీ బాగా పెరుగుతున్నది. తాటి చెట్లు ఎక్కి, దిగే సమయంలో కొన్నిసార్లు ప్రమాదానికి గురవుతున్నారు. అట్లా కాకుండా ఐఐటిలో కొత్త మిషన్లు కనుక్కున్నట్లు చెబుతున్నారు. చెట్టు ఎక్కి, దిగడానికి. అటువంటి మిషనరీని తెప్పించి, తాటిచెట్టు ఎక్కిదిగే వారికి ఇప్పించే ప్రయత్నం చేస్తున్నారా? చేయకపోతే దానిమీద దృష్టి సారించి, ఆ దిశగా ప్రయత్నం చేయవలసిందిగా మీ ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ :- అధ్యక్షా, ఆ మిషన్ల విషయంలో కూడా గతంలో మేము ప్రయత్నం చేశాము. అది సాంకేతికంగా సెట్ కావడం లేదు. రీసెంట్లీ మా బీసీ శాఖ సెక్రటరీ వెంకటేశం గారు, మేము మళ్లా ప్రయత్నం చేస్తున్నాము. ఆ మిషన్‌ను ఉపయోగించాలంటే ఇద్దరు పట్టుకుంటేనే, ఒకరు చెట్టు పైకి ఎక్కగలుగుతారు ఒక్కొక్క చెట్టు దగ్గర ముగ్గురు మనుషులు అవసరం ఉంటున్నారు.దాని వల్ల ఏమవుతుందంటే ఆ కార్మికునికి వచ్చే ఆదాయంలో ముగ్గురు షేర్ చేసుకోవాలంటే కష్టం అవుతుంది కనుక అది వీలుపడడం లేదు. వందల, వేల సంవత్సరాలుగా అలాగే చెట్లు ఎక్కుతున్నారు. అయితే ఈ రోజు చిన్న చెట్లు, అతి తక్కువ ఎత్తులో 15 ఫీట్లకే ఉండేటట్లు చిన్న చెట్లను ఉత్పత్తి చేయాలని మేము వ్యవసాయ శాఖ వారిని గతంలోనే కోరడం జరిగింది. దాని మీద అధ్యయనం చేస్తున్నారు. మా ఎక్సైజ్ శాఖలో డిప్యూటీ కమీషనర్ విష్ణుస్వరూప్ రెడ్డి గారు కొంతకాలం క్రితం రిటైరయినారు. వారు పదవీ విరమణ చేసినప్పటినుండి ఈ చెట్ల గురించి రీసెర్చి చేస్తున్నారు. 15, 20 ఫీట్ల ఎత్తుండే తాటి చెట్లను వారు కనుక్కోవడం జరిగింది. వాటిని కూడా ఉత్పత్తి చేస్తున్నాం. దానితోపాటుగా గిరక తాళ్లు అని మరొక రకం చెట్లుంటాయి. అవి 30 నుండి 20 లీటర్ల కల్లు తయారుచేస్తాయి. సిరిసిల్లలో కేటీఆర్‌గారు నలభై వేల చెట్లను పెట్టడం జరిగింది. ప్రయోగాత్మకంగా చేపట్టిన ఆ ప్రయత్నం కూడా సక్సెస్ అయింది. భవిష్యత్తులో ఆ చెట్లను కూడా ప్రతి నియోజక వర్గంలో హరిత హారంలో భాగంగా చేసి, 10,15 చెట్లను పెట్టినట్లయితే ఈ రకమైన చెట్ల నుండి క్రిందకు పడిపోయే ప్రమాదాలు కూడా తక్కువైపోతాయని భావిస్తున్నాము.

ఎక్కువ పరిమాణంలో నీరా, కల్లు ఈ చెట్ల ద్వారా తయారవుతుంది. అవి కొబ్బరి చెట్ల మాదిరిగా ఉంటూ, తక్కువ ఎత్తులో పెరుగుతాయి. త్వరలోనే ఆ చెట్లను కూడా అన్ని నియోజకవర్గాల్లో వచ్చేటట్లు ఏర్పాటు చేస్తాం. భట్టిగారు మరొక విషయం ప్రస్తావించారు. మున్సిపల్ కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీల్లో మాత్రమే వైన్ షాపులను అనుమతిస్తున్నాము. హైవేల మీద ఎక్కడా అనుమతించడం లేదు. ఒక వేళ అలాంటివి జరిగితే, వాటిని మా దృష్టికి తీసుకువచ్చినట్లయితే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం. ఎంఆర్‌పి రేట్ల విషయంలో రిటైర్డ్ హైకోర్టు జడ్జి ప్లస్ ఇద్దరు రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్లతో మేము ఒక కమిటీ వేశాం. ఆ కమిటీ రిపోర్టు రాగానే వారు చెప్పిన విషయాలను కూడా పరిశీలిస్తాము. ఒకవేళ భట్టిగారు చెప్పినట్లు రేటు తక్కువ చేస్తే సేల్స్ ఎక్కువవుతాయా, తక్కువ అవుతాయా అనే అంశాలను కూడా పరిశీలన చేస్తాము. భట్టిగారు చెప్పిన అంశాన్ని కూడా కమిటీ దృష్టికి తీసుకువెళ్తాము.

తాటిచెట్లను ఎక్కడానికి ఉపయోగించే మిషన్ల విషయంలో కోయంబత్తూర్‌లో కొబ్బరి చెట్లు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి, అక్కడ వారు ఆ కొబ్బరి చెట్లను ఎక్కడానికి ఉపయోగిస్తున్న మిషన్ల గురించి అధ్యయనం చేయడానికి మరొక కమిటీ వేశాము. ఇప్పటికే వారు ఒకసారి అక్కడ పర్యటించి వచ్చారు. అధికారులతో మరొక కమిటీని కూడా అక్కడికి పంపించి, వారు సిఫారసు చేసే అంశాలను కూడా పరిశీలన చేస్తామని మనవి చేస్తూ, సభ్యులు లేవనెత్తిన అన్ని అంశాలకు మేము సమాధానాలు చెప్పాం కనుక, కట్ మోషన్స్‌ని విత్‌డ్రా చేసుకుని, పద్దులను ఆమోదించవలసిందిగా మరొకసారి తమరి ద్వారా కోరుతున్నాను అధ్యక్షా.

5.50 సా. **MR. PANEL CHAIRMAN (SRI HANMANTH SHINDE)** :- I request the Minister for Transport Administration to give reply to the Demands for Grants.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ (ఖమ్మం) :- అధ్యక్షా, ట్రాన్స్‌పోర్ట్ అడ్మినిస్ట్రేషన్ మీద రిప్లై ఇచ్చే సందర్భంలో జనాబ్ మోజంఖాన్‌గారు, జీవన్‌రెడ్డిగారు, శ్రీధర్‌బాబుగారు, క్రాంతిగారు, డాక్టర్ సంజయ్‌గారు ఈ డిమాండ్‌పై మాట్లాడడం జరిగింది. అందులో ఇద్దరు సభ్యులు ట్రాన్స్‌పోర్ట్ మరియు ఆర్‌టిసికి సంబంధించిన కొన్ని సూచనలు సలహాలు కొన్ని ప్రశ్నలు వేశారు. రవాణాశాఖకు సంబంధించిన పద్దులో ప్రభుత్వం ప్రతిపాదించిన రూ. 1600 కోట్ల పైచిలుకు బడ్జెట్‌లో దాదాపు రూ.1500 కోట్లు ఆర్‌టిసికి ఆర్థిక సహాయం రాష్ట్రప్రభుత్వం నుంచి చేసిన పద్దు ఉన్నది. రవాణాశాఖ ప్రధానంగా ప్రభుత్వానికి ఆదాయాన్ని సముపార్జించే శాఖగా మనందరికి తెలుసు. డ్రైవింగ్ లై సెన్సులు, రిజిస్ట్రేషన్లు, పర్మిట్ల జారీ మరియు వాహనపుపన్నులు, ఎన్‌ఫోర్స్‌మెంట్‌ల ద్వారా రవాణాశాఖకు ఈ సంవత్సరం ఫిబ్రవరి వరకు రూ.3538.81కోట్లు వసూలైంది. గత సంవత్సరంతో పోలిస్తే దాదాపు 23శాతం అధికమని చెప్పవచ్చు. కొవిడ్ తర్వాత అది టూ వీలర్స్‌కానీ, ఫోర్ వీలర్స్‌కానీ individual vehicles purchase కూడా బాగా పెరిగింది. దీని వల్ల ఈ విధంగా వృద్ధిని అధికంగా సాధించాము. ఈ సంవత్సరం మార్చి వరకు దాదాపు రూ.3825కోట్లు ఆదాయం రాష్ట్రప్రభుత్వానికి వసూలయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నాము. 2022-23 సంవత్సరానికి గాను బడ్జెట్‌లో ప్రభుత్వానికి రవాణాశాఖ ద్వారా ఆదాయాన్ని సమకూర్చాలని రూ.4953కోట్లు లక్ష్యాన్ని పెట్టుకున్నాము.

పౌర సేవలకు సంబంధించి రవాణాశాఖ గత నాలుగైదు సంవత్సరాలలో గత ప్రభుత్వంలో కానీ, ఈ ప్రభుత్వంలో కానీ ప్రజలు ఆర్‌టిఏ ఆఫీసులకు రావాల్సిన అవసరం లేకుండా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను వాడుకొని, మెషిన్ లెర్నింగ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని రవాణాశాఖలో చాలావరకు పారదర్శకంగా సౌకర్యవంతమైన సేవలను ప్రజలకు అందజేస్తున్నాము. అందులో దాదాపు 17సేవలు, anywhere any time online సేవలను ప్రజలకు అందజేస్తున్నాము. డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్స్, డూప్లికేట్ లైసెన్స్, లెర్నింగ్ లైసెన్స్ ఇవ్వడం, డ్రైవింగ్ లైసెన్స్‌లో చిరునామా మార్చేది, కొత్త పర్మిట్లు వాహనాలకు ఇవ్వడం, పాత పర్మిట్లు పునరుద్ధరణ చేయడం, ట్రేడ్ సర్టిఫికేట్లు, డ్రైవింగ్ లైసెన్స్ బ్యాడ్జ్, రవాణా వాహనాల కోసం స్మార్ట్ కార్డులు, సీ కార్డ్ లైసెన్స్‌ల స్థానంలో కొత్తవి మరియు పాతవి ప్రింట్ తీసుకునే దానికి లైసెన్స్ హిస్టరీ షీట్, గడువు ముగిసిన లెర్నర్స్ లైసెన్స్ స్థానంలో కొత్త లెర్నర్స్ లైసెన్స్ ఇవ్వడం, వాహన కేటగిరీలు చేర్చడం, గడువు ముగిసిన లైసెన్సుల డ్రైవింగ్ లైసెన్స్‌లకు లెర్నింగ్ లైసెన్సులు ఇవ్వడం, లెర్నింగ్ లైసెన్సులో కొత్త కేటగిరి లైసెన్సుల కోసం అప్లై చేసుకునేది, క్లియరెన్స్ సర్టిఫికేట్లు, Hazardous license endorsement, డూప్లికేట్ పర్మిట్ జారీలు అలాగే స్పెషల్ పర్మిట్ జారీలు ఇలాంటివన్ని కూడా anywhere any time online సేవలను ఆర్‌టిఏ అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజలకు అద్భుతమైన సేవలను అందజేస్తున్నది. ఈ సంవత్సరం అదనంగా మరో పది రకాల సేవలను కూడా ప్రజలకు ఆన్‌లైన్‌లో anywhere any time సేవలను ఓనర్‌షిప్ బదిలీతో సహా విస్తరించబోతున్నాము.

ఈ సభ ద్వారా తమ దృష్టికి, ప్రజల దృష్టికి తీసుకొస్తున్నాను. 2020వ సంవత్సరంలో రవాణాశాఖ మరియు పరిశ్రమల శాఖ కలిసి ఎలక్ట్రిక్ వెహికల్స్-2020 పాలసీని గౌరవ మంత్రివర్యులు కేటీఆర్‌గారితో కలిసి లాంచ్ చేయడం జరిగింది. తద్వారా రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వెహికల్స్ వినియోగం కోసం కొన్ని పన్ను మినహాయింపులు ఇవ్వడం జరిగింది. ఈ పన్ను మినహాయింపులు ఇవ్వడం ద్వారా ఎలక్ట్రిక్ వెహికల్స్‌ను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో రవాణా శాఖ టిఎస్ రెడ్‌కో మరియు పరిశ్రమల శాఖ కలిసి ప్రత్యేకమైన చొరవ తీసుకుని ఎలక్ట్రిక్ వెహికల్స్ పాలసీని తీసుకొచ్చి తేది 09.03.22 వరకు 16,360 ఎలక్ట్రిక్ వెహికల్స్ రిజిస్ట్రేషన్స్ మన తెలంగాణ రాష్ట్రంలో జరిగాయి. ఈ వాహనాల కోసం రూ.52కోట్ల వరకు పన్ను మినహాయింపును రూ.66లక్షలు రిజిస్ట్రేషన్ ఫీజును మాఫీ చేయడం జరిగింది. ఇంకా ఎలక్ట్రిక్ వెహికల్స్ వాడకాన్ని పెంచాలన్ని ఉద్దేశంతో ఎలక్ట్రిక్ వెహికల్స్

ప్రాధాన్యతను పెంచే విధంగా దేశ వ్యాప్తంగా జరుగుతున్న ప్రక్రియలో మన రాష్ట్రంలో పరిశ్రమల శాఖ మంత్రి గౌరవనీయులు కేటీఆర్‌గారు పెద్దఎత్తున పరిశ్రమలను ప్రోత్సహించే పద్ధతిలో ఎలక్ట్రిక్ వెహికల్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సంస్థలను కూడా పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాము. అందులో ప్రధానంగా భారతదేశంలో ఇప్పుడు ఎలక్ట్రిక్ బస్సుల మాన్యుఫ్యాక్చరింగ్ చేసే సంస్థ కూడా మనదే పెద్ద ఎలక్ట్రానిక్ కంపెనీ దేశం మొత్తంగా ఎలక్ట్రిక్ బస్సులను అన్ని రాష్ట్రాలలో సప్లై చేసే ప్రధానమైన సంస్థగా అవతరించిందని తెలియజేస్తున్నాను.

ఫ్యాన్సీ నెంబర్ల విషయంలో అప్పుడప్పుడు మంత్రులు, ప్రజాప్రతినిధులు ఫ్యాన్సీ నెంబర్లు అన్నీ ఏమి చేశావు, ఈ-బిడ్డింగ్ పెట్టడం ద్వారా ఫ్యాన్సీ నెంబర్లు చెప్పే అవకాశం లేకుండా అయిపోయిందని కూడా నన్ను అడుగుతుంటారు. శాఖ ఉద్దేశమేమంటే, ఫ్యాన్సీ నెంబర్లు అంటే 999, 99, 111, 333 ఇలాంటి ఫ్యాన్సీ నెంబర్లు ఈ-బిడ్డింగ్ చేయడం ద్వారా పారదర్శకంగా, political interference లేకుండా లేక bureaucratic interference లేకుండా చేయడం జరిగింది. ఈ సంవత్సరం ఈ-బిడ్డింగ్ ద్వారా ఫ్యాన్సీ నెంబర్లు మీద రూ.73.24కోట్ల ఆదాయం రాష్ట్రప్రభుత్వానికి రవాణాశాఖ ఆర్జించి పెట్టిందని తెలియజేస్తున్నాను. రవాణాశాఖలో ఉన్న దాదాపు 87మంది ఏయమ్‌విఐలను ఎమ్‌విఐలుగా ప్రమోషన్ ఇచ్చే విషయంలో అన్ని శాఖల కంటే ముందు మేము డిపిసి నిర్వహించి ఎమ్‌విఐలుగా ప్రమోషన్లు ఇచ్చి తెలంగాణ బిడ్డలందరికి ఆ రకంగా అవకాశం కల్పించాము. లేటెస్ట్‌గా కొన్ని ప్రభుత్వం ఇస్తున్న నోటిఫికేషన్ల విషయంలో మా శాఖలో కూడా కొన్ని ఖాళీలను భర్తీ చేసి కొత్త 33 జిల్లాల్లో కూడా అన్ని జిల్లాల్లో ఆర్‌టిఏ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చే కార్యక్రమం కూడా పూర్తి చేస్తున్నాము.

సిరిసిల్లలో ఒక మంచి Institute of driving and learning and research center ను ఏర్పాటు చేసుకున్నాము. దాదాపు రూ.21.69కోట్లతో టాటా కంపెనీ వాళ్లు దాన్ని నిర్వహిస్తున్నారు. సంస్థను మనమే బిల్డ్ చేశాము. వాళ్లు నిర్వహణ చేస్తున్నారు. హెవీ మోటార్ వెహికల్స్‌కు సంబంధించిన డ్రైవర్స్‌కు అద్భుతమైన తర్ఫీదును ఇస్తూ వాళ్లకు అక్కడ హాస్టల్ సౌకర్యం కల్పిస్తూ క్లాసులు చెబుతూ , సిమ్యులేటర్స్ మీద వాళ్లకు అద్భుతమైన శిక్షణను అటు హెవీ వెహికల్స్ అలాగే లైట్ మోటార్ వెహికల్స్‌కు సంబంధించిన విషయంలో ఈ విధంగా చేయడం జరుగుతున్నది. రవాణాశాఖకు సంబంధించి మంచి పురోగతితో శాఖ ముందుకుపోతున్నది. రాబోయే రోజుల్లో మరింత ఎక్కువగా ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రజలను మళ్లించాలన్న ఉద్దేశంతో మా శాఖ పని చేస్తున్నది. రవాణాశాఖలో మరొక ప్రధానమైన విభాగమైనది ఆర్‌టిసి. ఆర్‌టిసికి సంబంధించి కూడా కొన్ని విషయాలు మీ ద్వారా సభకు ప్రజలకు తెలియజేయాలని నేను కోరుకుంటున్నాను. ఈ సంవత్సరం ఇందాక నేను చెప్పినట్లు 2022-23 ఆర్థిక సంవత్సరంలో గత సంవత్సరం కేటాయించిన విధంగానే ఈ సంవత్సరం కూడా ప్రభుత్వం నుంచి రూ.1500కోట్లు ఆర్‌టిసికి కేటాయించినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి నేను సంస్థ తరపున సంస్థ ఉద్యోగులు, ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

6.00 సా. ఆర్‌టిసి వ్యవస్థ మూడు కరోనా వేవ్‌లను తట్టుకొని నిలబడగలిగింది. ఫస్ట్ కరోనా వేవ్‌లో 6 నెలలు బస్సులు డిపోకే పరిమితమైనాయి. సెకండ్ కరోనా వేవ్‌లో కూడా చాలా వరకు ఇబ్బంది పడ్డాము. మొన్న కూడా మళ్లీ కరోన రావడం వల్ల బస్సుల ఆక్యుపెన్సీ రేషియో కొంతవరకు తగ్గింది. ఈ సంవత్సరం రోజుకు నగటున రూ.8.7కోట్ల వరకు మాత్రమే ప్రభుత్వానికి ఆదాయ వస్తోంది. కరోనాకు ముందు రూ.13కోట్ల ఆదాయం వచ్చేది. ఆదాయం బాగా తగ్గడం వల్ల 62 శాతం ఆక్యుపెన్సీ రేషియో వస్తోంది. ఇప్పుడిప్పుడే కొద్దిగా పరిస్థితులు కోలుకొని ఈ ఫిబ్రవరి మాసానికి రోజుకు ఆదాయం రూ.12.27 కోట్లు ఆర్‌టిసికి వస్తుందని చెప్పుకోవచ్చు. ఆర్‌టిసికి ప్రధానమైన సమస్య డీజిల్ అధ్యక్షా. డీజిల్ మీద కేంద్రప్రభుత్వం పెంచిన ఇబ్బడిముబ్బడి ధరల వల్ల డీజిల్ ధర పెరిగింది. 2019 సంవత్సరం, డిసెంబరు 3వ తారీఖు నాడు మేము ఆర్‌టిసి చార్జెస్ చాలా నామినల్‌గా కిలోమీటరు 20 పైసల చొప్పున పెంచినప్పుడు డీజిల్ ధర ఒక లీటర్‌కి 67 రూపాయల 45 పైసలు ఉంటే ఇవ్వాళ 98 రూపాయల 77 పైసలకు పెరిగింది. ఈ అదనపు భారం వల్ల

సంస్థకి ప్రతి రోజు రూ.1.88కోట్లు డీజిల్ మీద అదనపు కాస్ట్ పడుతోంది. దానితోపాటుగా రోజుకు మేము 6.2లక్షల లీటర్ల డీజిల్‌ని బస్సులకు వినియోగిస్తాము. ఎందుకంటే ప్రతిరోజు మా బస్సులు లక్షల కిలోమీటర్ల వరకు తిరుగుతుంటాయి. అందువల్ల ఈ డీజిల్‌కి సంబంధించి ఆర్థిక భారం అదనంగా పడటం వల్ల సంస్థ మీద విపరీతమైన భారం పడుతోంది. అందువల్ల నష్టాలు కూడా ఎక్కువ అవుతున్నాయి. ఈ సంవత్సరం జనవరి 22వ తేదీ నాటికి సంస్థకి దాదాపు రూ.1995.56కోట్ల నష్టం వాటిల్లింది. ఈ నష్టం అటు డీజిల్ అదనపు భారం వల్ల, అలాగే మేము చార్జీలు ఎక్కువగా పెంచుకోలేకపోవడం వల్ల ఆక్యుపెన్సీ రేషియో తగ్గడం వల్ల కూడా సంస్థకి నష్టాలు వస్తున్నాయి. సంస్థ కూడా ఇప్పటికే రూ.6,880కోట్లు పాత రుణాలతో కలిపి ఉన్నది. అయినా కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ, అలాగే కొత్తగా మా ఎండి గారు, మా చైర్మన్ గారు ఇద్దరూ కూడా గత 6 నెలలుగా దానిమీద శ్రద్ధ పెట్టి అనేక కొత్త సంస్కరణలు తీసుకువచ్చారు. ఆక్యుపెన్సీ రేషియో పెంచాలని బస్సులు కూడా స్ట్రీమ్‌లైన్ చేసే విధంగా కొంత సైంటిఫిక్ అప్రోచ్‌తో ముందుకు పోతున్నారు. టెక్నాలజీని కూడా వాడి ఆక్యుపెన్సీ రేషియో ఎక్కడ ఎక్కువ ఉంటే బస్సులకి ఎక్కువ ఆదాయం వస్తుందో ఆ దిశగా మా ఎండిగారు ప్రయత్నం చేస్తున్నారు. తప్పకుండా రాబోయే రోజుల్లో ఆర్‌టిసికి ఆక్యుపెన్సీ రేషియో ఎక్కువ పెరిగి పర్ డే ఆదాయం కూడా ఎక్కువగా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటాం. గతంలో ప్రతి నెల జీతాలు సవ్యంగా సమయానికి ఇచ్చే పరిస్థితుల నుంచి ఈరోజు ప్రతి నెలా ఒకటవ తారీఖునే సంస్థలో ఉన్న ప్రతి సభ్యులందరికీ కూడా జీతాలు ఇచ్చే కార్యక్రమం నిరంతరంగా గత 7,8 నెలలుగా జరుగుతోంది.

గత 4, 5 నెలల్లో CCSకు సంబంధించిన రూ.531.4కోట్ల బకాయిలను చెల్లించాం. అట్లాగే PFకి సంబంధించి కూడా రూ.312కోట్ల బకాయిలను కూడా చెల్లించామని మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. గతంలో PFలు, CCSలు కూడా చెల్లించలేదని యాజమాన్యం మీద లేదా ప్రభుత్వం మీద విమర్శ ఉండేది. ఇంత కష్టకాలంలో కూడా PF మరియు CCSల మీద కలిపి రూ.550కోట్ల వరకు బకాయిలు కూడా చెల్లించామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలాగే మా ఆర్‌టిసిలో పని చేసే ఉద్యోగుల కోసం తార్నాకలో ఉన్న ఆసుపత్రిని ఈ మధ్యనే ఆధునికీకరణ చేయడం, అలాగే మా చైర్మన్ గారు 20 పడకల ఐసియు విభాగాన్ని కూడా ప్రారంభోత్సవం కూడా చేయడం జరిగింది. 5 పడకల డయాలసిస్ యూనిట్‌ని అత్యవసర చికిత్స సేవలను కూడా అందుబాటులోకి తీసుకొచ్చాం. ఇప్పుడు ఒక నర్సింగ్ కాలేజీని కూడా ఈ ఆసుపత్రికి అనుసంధానంగా ప్రారంభించబోతున్నాం. అలాగే ఇంటర్మీడియెట్ ఒకేషనల్ కోర్సులు మరియు పారా మెడికల్ కోర్సులను కూడా ఈ ఆసుపత్రికి అనుసంధానంగా ప్రారంభించబోతున్నాం. అదేవిధంగా మేడారం జాతర విజయవంతం కావాలని భక్తులందరినీ సురక్షితంగా తీసుకువెళ్లడానికి, తీసుకురావడానికి చాలా పెద్ద ఎత్తున ఒక 30 వేల ట్రిప్‌లను తిప్పడం జరిగింది. 2,793 ప్రత్యేక బస్సులను నడిపాం. దాదాపు 11 లక్షల మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చి, ఈ క్రతువును కూడా పూర్తి చేయడంలో మేడారం జాతరను సక్సెస్ చేశామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సూచన మేరకు 2020, జూన్ నెలలో మొదలైన Cargo and Parcel Service సేవలను బాగా విస్తరింప చేశాం. ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలకే దాదాపు రూ.60కోట్లు సమకూరింది. ఈ ఆర్థిక సంవత్సరం చివరి వరకు బ్రహ్మాండంగా దీన్ని ముందుకు తీసుకువెళతామని నేను తెలియజేస్తున్నాను. ఇప్పటికే ప్రారంభించిన దగ్గర నుంచి 63.98 లక్షల పార్సిల్స్ గాని లేదా కొరియర్‌లను చేరవేశాం. మొత్తంగా రూ.96.37 కోట్ల ఆదాయాన్ని కూడా సమకూర్చుకోవడం జరిగింది. అలాగే ఒక సామాజిక బాధ్యతగా ఆర్‌టిసి ద్వారా ఒక 30డ్రైవింగ్ స్కూల్స్‌ను కూడా నడుపుతున్నాం. నిరుద్యోగులకు హెవీ వెహికిల్స్ మీద డ్రైవింగ్ నైపుణ్యాలకు కూడా తర్ఫీదు ఇస్తున్నామని ఈ సందర్భంగా మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. మహిళల రక్షణ కోసం హైదరాబాద్‌లో ఒక 40 ఎలక్ట్రికల్ బస్సులకు క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి

అదేవిధంగా common upliftment జరుగుతుందంటారు. దానినే సర్వోదయ అంటారు. ఆ కాన్సెప్ట్‌లో నుంచే మహాత్మాగాంధీ గారు సర్వోదయ ఉద్యమాన్ని తీసుకొచ్చారు. అంటే లోకం మొత్తానికి మేలు జరిగే ఒక తాత్విక విధానం. ఇదే విషయాన్ని జాన్ రస్కిన్ గారు ఎక్కడి నుంచి చెప్పారంటే ఆయన అధ్యయనం చేసింది, తాను గురువుగా భావించే 17వ శతాబ్దానికి చెందిన రచయిత జొనాథన్ స్విఫ్ట్ సుప్రసిద్ధమైన రచయిత. ఆయన రాసిన గలివర్ ట్రావెల్స్ నావెల్‌లో ఎంత గొప్ప విషయం చెప్పాడంటే, మొట్టమొదటి సారి మానవజాతిలో ఆ పదాన్ని బయటికి తెచ్చి, దాన్ని విశ్లేషించి చెప్పిన వ్యక్తి జొనాథన్ స్విఫ్ట్. ఆయన ఆ విషయాన్ని ఇంగ్లీషులో చెప్పారు. Vision is the art of seeing things invisible. అంటే, అందరికి కనిపించని విషయాలను కూడా చూడగలిగే గొప్ప కళ, దానినే దార్శనికత అంటారు. నేటి తరం కోసం ఆలోచించే వాళ్లు రాజకీయవేత్తలు కావచ్చు, రేపటి తరం కోసం ఆలోచించే వాళ్లు రాజనీతిజ్ఞులు కావచ్చు, కాని భవిషత్యు తరాల గురించి ఆలోచించి పని చేసే వాళ్లు దార్శనికులు అని ఆయన చెబుతారు. ఈ కోణంలో పలు రాజకీయ విశ్లేషకులు, రాజకీయ పండితులు ప్రపంచంలో ఉన్న అనేక మంది మేధావులు అనేక సందర్భాలలో ఆయా దేశాల ఆర్థిక, సామాజిక పరిస్థితులు విశ్లేషించే క్రమంలో వాళ్లు వాళ్లు వెల్లడించిన అభిప్రాయాలు భారతదేశం గురించి వెల్లడించేటప్పుడు వాళ్లు చెప్పిన మాటనే నేను ఉటంకిస్తున్నాను. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం కాదు. వాళ్ల సమకాలిన పరిస్థితులలో భారతదేశంలో ఒక జవహర్‌లాల్ నెహ్రూ గారిని మినహాయిస్తే దార్శనికత నాయకులు ఈ భారతదేశ రాజకీయ వ్యవస్థలో ఎవరూ కనిపించరు అనే మాట చెప్పారు.

వాస్తవానికి నెహ్రూ గారు కూడా దార్శనికుడు కాబట్టే నవభారత నిర్మాణం జరిగింది. అంతివుంగా ఇంకా జరుగవలసింది జరిగిందా లేదా తర్వాత ఏమైపోయింది అవన్ని వేరే విషయాలు. కాని ప్రపంచంతో పోటీపడి చూసుకున్నప్పుడు ఆనాటి సమకాలిన పరిస్థితులలో ఖచ్చితంగా ఒక విజన్‌తో పనిచేశారనేది చారిత్రక సత్యం, ఈ దేశంలో అది మన కళ్ల ముందు ఉంది. దాన్ని ఎవరూ కాదనలేరు. అట్లా ఒక దార్శనిక దృక్పథం కలిగి ఉండి ఈరోజు కోసం కాదు, రేపటి కోసం కాదు, భవిష్యత్తు కోసం ఏమి చేద్దాం అని తపన పడి చేసే వాళ్లే దార్శనికులుగా ఉంటారు. ఇవ్వాళ నేను ఈ సభలో మాట్లాడుతున్నానంటే అతిశయోక్తి కాదు. దార్శనిక దృక్పథం కలిగిన కేసీఆర్ గారే నీళ్లు, నిధులు, నియామకాలతో తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.

7.20 రా. ఆనాడు చాలా మందికి మాకు రాష్ట్రం కావాలి, మేము బాగుపడాలనే ఆపేక్ష మనసులో ఉండి ఉండవచ్చు. కోరిక ఉండడం వేరు, కోరికను సాకారం కోసం ఒక పటిష్టమైన వ్యూహాన్ని రచించి, అమలు చేసి విజయతీరాలకు చేరుకునే దాకా వెరవకుండ ఉండడం, ధైర్యంగా ఉండడం, ఏ విధంగానైన ప్రలోభాలకు గురి కాకుండ ఉండడమనేది ఆ చిత్తశుద్ధికి ఒక తార్కాణం. ఆ కోణంలో తీసుకున్నప్పుడే ఈ విజన్ అనేటటువంటిది మనకు కనబడుతుంది.

భారతదేశంలో సుదీర్ఘంగా మొత్తం అనేక రాష్ట్రాలలో, దేశంలో పరిపాలన సాగింది. నేను పార్టీల జోలికి వెళ్లి రాజకీయ విమర్శలు చేసే స్థితికి వెళ్లి నన్ను నేను తగ్గించుకోదలచుకోలేదు. అన్ రికార్డు నేను చెప్పదలచుకున్న విషయాలు కొంత కొత్త కోణంలో ఆలోచించడానికి పనికి వస్తాయని, ఈ తరం వారైన ఆలోచిస్తారనే ఉద్దేశ్యంతో నేను మాట్లాడుతున్న. తెలంగాణ ఐదారు సంవత్సరాల ప్రస్థానంతోనే భారతదేశంలో సుస్థిరమైన స్థానాన్ని పదిల పరుచుకుని ప్రపంచం దృష్టిని కూడా ఆకర్షించింది. ప్రధానంగా వ్యవసాయశాఖ మంత్రిని కావున, వ్యవసాయానికి పరిమితమై మాట్లాడుతాను. మిగతా రంగాలలో సాధించిన విజయాలు అనేకం ఉన్నాయి. వాటన్నింటిని గౌరవ మంత్రులు తమతమ ప్రస్థానంలో చెప్పారు. United Nations Organization (UNO) కింద పలు సంస్థలు పనిచేస్తాయి. భిన్న రంగాలలో వారు అధ్యయనం చేస్తారు, పరిశోధనలు చేస్తారు. ప్రపంచ దేశాలను గైడ్ చేస్తుంటారు. మానవాళి దారిలో సాగి, ఫలాన లక్ష్యాలను నిర్ధేశించుకోవాలని, ఈ గమ్యాన్ని చేరుకోవాలి, మీ దేశంలో మిలిటరీ బడ్జెట్ తగ్గించుకోండి, మీ దేశంలో కాలుష్యం

తగ్గించుకోండి, మీ దేశంలో మంచినీళ్లు మొదలైన సౌకర్యాలు కల్పించాలని పలు సూచనలు చేస్తుంటారు. ఆయా దేశాల వాళ్లు పాటిస్తారా, లేదా అనేది తరువాతి విషయం. అలా భిన్నమైన దార్శనిక దృక్పథంతో UNO వారు చేసిన పరిశీలనలో, UNO కు సంబంధించి Food and Agriculture Organization(FAO) వారు వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు సాధించిన అద్భుతమైన ఇరవై విజయగాథలను గురించి రోమ్ నగరం వేదికగా సదస్సు నిర్వహిస్తే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతుబంధు, రైతుబీమా పథకాలు చారిత్రాత్మకమైనవని FAO ప్రశంసించింది. అది మనం డబ్బులు ఖర్చు చేసినందుకు వచ్చినటువంటిది కాదు, ఆ పథకాలతో తెలంగాణ వ్యవసాయ స్వరూపం ఎలా అభివృద్ధి చెందింది, రైతులలో పెరిగిన ఆత్మవిశ్వాసం ఎటువంటిది, బీడు భూములు లేకుండా ఎలా మారుతున్నాయి, ప్రతి మనిషి పని ఖాళీగా ఉండకుండ పనిలో ఎలా నిమగ్నమవుతున్నాడు, తద్వారా సొసైటీ మొత్తం ప్రొడక్టీవ్ యాక్టివిటీలో ఇన్వాల్వ్ అవుతున్నాడనే అనేక అంశాలను వారు సక్సెస్ స్టోరీస్‌లో పొందుపరచడం జరిగింది. Indian Chamber of Food and Agriculture(ICFA) భారత ప్రభుత్వ సంస్థవారు 2017వ సంవత్సరంలో Telangana Chief Minister Sri K.Chandrashekar Rao is selected for the Agriculture Leadership Award ఇవ్వడం జరిగింది. అదేవిధంగా భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం నెం.1గా ఉంది. SKOCH ఆన్‌లైన్ సబ్సిడీస్, డిస్ట్రిబ్యూషన్‌లో తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం నెం.1గా ఉంది. పంజాబ్‌కు చెందిన ఉత్పత్తులలో ఉన్నాము. భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తులలో రెండవ స్థానంలో ఉన్నాము. పత్తి ఉత్పత్తిలో మొదటి స్థానంలో, క్వాలిటీలో మొదటి స్థానంలో ఉన్నాం. అగ్రిగేట్ ఉత్పత్తిలో మహారాష్ట్రముందు ఉంది కానీ, క్వాలిటీలో మనం నెం.1గా ఉన్నాము. National Institution for Transforming India (NITI) భారత ప్రభుత్వ సంస్థ తెలంగాణ రాష్ట్రంలోని మిషన్ కాకతీయ మరియు వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలను ప్రశంసించి నిధులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని వాలంటీర్‌గా సూచించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఇవ్వలేదు అది వేరే విషయం. మనం నిర్మిస్తున్న ప్రాజెక్టులను ఇరిగేషన్ ఇంజనీరింగ్ మార్వెల్స్‌గా ప్రశంసించిన పరిస్థితి మనం చూశాము. ఇవన్నీ కూడా మామూలుగా జరిగినవి కావు. ఒక పటిష్టమైన వ్యూహంతో, పటిష్టమైన ప్రణాళికతో భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ రాష్ట్రం యొక్కస్వరూపాన్ని అర్థం చేసుకుని, ప్రాథమికంగా ఏ రంగం అతి ఎక్కువ మందికి ఉపాధి ఇస్తుందో దానిని గుర్తించి దాని మీద దృష్టి పెట్టడం వల్ల ప్రజలను మనం ఏ విధంగా ఎంగేజ్ చేయగలము, ఏ విధంగా ఉపాధి కల్పించగలమని దీర్ఘకాలిక ఆలోచన చేయడం వల్ల జరిగింది. మామూలుగా జరిగింది కాదు.

దార్శనిక పాలకులు చేయవల్సిన పని ఏమంటే భౌగోళికంగా, వాతావరణ పరిస్థితుల రిత్యా ఇతరత్రా కారణాలచేత ఒక్కొక్క దేశానికి అనుకూలతలు, అననుకూలతలు ఉంటాయి. చాలా రకాలుగా అనుకూలతలు ఉండే భారతదేశం ఇప్పటికీ కూడా ఇరవై కోట్ల మందికి తిండి అందని పరిస్థితి ఉందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అది దురదృష్టం. కొన్ని దేశాలు ఆయా దేశాల దగ్గర ఉన్న ఏదో ఒక వనరును ఆధారంగా చేసుకుని ప్రపంచానికి పనికి వచ్చే విధంగా మలచి ఆర్థికంగా బలోపేతం చేసి ప్రపంచ దేశాలు వారిపై ఆధారపడేటట్లు చేసుకుంటారు. నార్త్ కొరియా, చైనా దేశాలు వస్తుత్పత్తిలో, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో, జపాన్ టెక్నాలజీలో 60,70 సంవత్సరాల నుంచి రెండవ ప్రపంచ యుద్ధంలో ధ్వంసంమైనప్పటి నుంచి కూడా లేచి నిలబడి ప్రపంచానికి టెక్నాలజీ అందించి వారి తెలివి అని నిరూపించుకున్నారు. అంటే ఒక రంగంలో వారికి ప్రావీణ్యత ఉంటే, పట్టు ఉంటే, భౌతిక వనరులు ఉంటే దానిని అద్భుతంగా మలుచుకుని టాప్ లీడర్స్ ఆఫ్ ది వరల్డ్‌గా అవుతున్నారు. ఇసుక తిన్నెలు ఉండే అరబ్ దేశాలు వారికి ఉండే ముడి సరుకుల మూలంగా, ప్రపంచంలో ఎక్కడైన, ఏవైన ఆవిష్కరణలు అయినటువంటి ఎలాంటి వినియోగవస్తువులైన వస్తే అమెరికా దేశంలో కంటే ముందు దుబాయ్‌లో ప్రత్యక్షమవుతున్నాయి. షాపింగ్ అవుతున్నాయి. అరబ్ దేశాల వద్ద ఉండేది కేవలం ఇసుక తిన్నెలు, భూగర్భంలో ఉండే పెట్రోల్ ఉత్పత్తులు. ఉన్న ఒకే ఒక వనరు ద్వారా వారు ఆర్థిక వ్యవస్థను

విజృంభింప చేసుకుంటున్నారు. Morocco అనేది చాలా చిన్న దేశం. ఆశ్చర్యం ఏమంటే ప్రపంచంలో ఉండే వ్యవసాయ దేశాలు వాడే ఫర్టిలైజర్స్ కెమికల్స్‌కి అవసరమైన రెండు యాసిడ్స్ ఫాస్పారిక్, సల్ఫూరిక్ యాసిడ్స్ ప్రధానంగా కాంప్లెక్స్ ఎరువులకు అవసరం. ఈ రెండు యాసిడ్స్ చిన్నదేశమైన మొరాకోలో దొరుకుతాయి. అదేవిధంగా యురియాకి అవసరమైన పదార్థాలు, గ్యాస్ మొదలైనవి Oman, చైనా, రష్యా దేశాలలో దొరుకుతాయి. ప్రపంచమంతా వాటిపై ఆధారపడాల్సి వస్తోంది.

మన భారతదేశంలో ఉండే వనరుల గురించి నేను చెప్పాల్సిన అవసరం లేదు. సామాన్యులకి తెలుసు. అంత అద్భుతమైన వనరులు కలిగినటువంటి దేశంలో సుదీర్ఘకాలం కొన్ని తరాల ప్రజలు దిన చర్య ఏమంటే, పొద్దున నుంచి సాయంత్రం వరకు ఇంత ఆహారం సంపాదించుకొని తిని పడుకుంటే చాలనే స్థితిని ఈ దేశంలో ప్రజలు అనుభవించారు. దీనికి కారణం ఆయా రాష్ట్రాల్లో, దేశాల్లో దార్శనిక పాలన లేకపోవడం. నేను మొదలే ప్రస్తావించాను, కీ.శే.పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు నాకు అవగాహన ఉన్నంత వరకు, నేను అధ్యయనం చేసినంత వరకు, ప్రపంచం ఆమోదించినంత వరకు భారతదేశంలో he is the sole visionary until now. దాంట్లో ఎటువంటి అనుమానం లేదు. కానీ తరువాతి కాలంలో ఆ విజన్‌ని సొంత పార్టీ కూడా ఇంప్లిమెంట్ చేయలేదు. ఎక్కడో మిస్సయ్యారు. మరలా ఎప్పుడు క్యాచ్ చేస్తారో, వాళ్లకు కాలం ఎప్పటికి కలిసి వస్తుందో నాకైతే తెలియదు. ఇటువంటి పరిస్థితులలో చైనా కంటే ఎక్కువ భూభాగం ఉండి, వ్యవసాయ భూమి ఉండి, విస్తీర్ణంలో అమెరికా తరువాత మనమే ప్రపంచంలో.

మాతో గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక చర్చలలో, సభలలో ఒకటే చెబుతుంటారు. నలభైకోట్ల ఎకరాల భూమి సాగుకి యోగ్యంగా ఉండి 70 వేల టీయంసీల నీళ్లు ఉండి కూడా ఈ దేశంలో ఒక్కొక్క ప్రాంతంలో కరువు ఉంటుంది, ఒక ప్రాంతంలో దుర్భిక్షం ఉంటుంది. ఒక ప్రాంతంలో ఆహార ధాన్యాలు అందవు. ఆహారపు నిల్వలు బఫర్ స్టాక్ నిల్వలు మూడు సంవత్సరాలకు సరిపడా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుంది, కరోన కాలంలో పేద ప్రజలకు బియ్యం ఇచ్చేటప్పుడు దిక్కుమాలిన ఆరు కిలోలు మాత్రమే ఇస్తుంది. అదే అరవై కిలోలు ఇస్తే వారిని కొట్టినోడు ఎవడు. గోదాములు ఖాళీ అయిపోయేయి. గోదాములు ఖాళీ లేవు కాబట్టి మేము కొనమని చేతులెత్తేస్తారు. ముందుచూపు లేని కారణంగా ఈ దేశంలో ఉండే ప్రజలు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. వ్యవసాయశాఖ మంత్రిగా తెలంగాణ రైతాంగం యాసంగిలో వరి పోయాల్సిన పరిస్థితిలేదు కొంత ఆలోచించమని చెప్పడానికి చాలా మదనపడి, బాధపడి చెప్పాల్సి వచ్చింది.

7.30 రా. దానికి కారణమెవరంటే ఇవ్వాళ దేశాన్ని ఏలుతున్న కేంద్ర ప్రభుత్వం. ఉదాహరణకు మక్కలు కొనుగోలు చేసి మూడు, నాలుగు నెలలు నిల్వ పెట్టుకుంటే ధర పెరిగినా, తగ్గినా లేదంటే తుట్టిపోయినా ప్రభుత్వం, మార్క్‌ఫెడ్ నష్టం భరించాలంటే లక్ష మెట్రిక్ టన్నులకు సగటున వంద కోట్ల రూపాయల నష్టం వస్తుంది. అయిదారు వందల కోట్ల రూపాయల నష్టం అయితే ప్రభుత్వం భరించవచ్చు, కొంటే మార్కెట్ ఉంటుంది. పౌల్ట్రీ కోసమో లేదంటే ఇతర ఫీడ్ కోసమో మక్కలు కొనుగోలు చేసేవారు ఉంటారు లేదంటే ఆల్కహాల్ కోసం కొనుగోలు చేసేవారు ఉంటారు. ఆరు నెలలైనా కూడా కొనుగోలు చేస్తారు. కానీ లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎవరు కొంటారు, ఎక్కడ కొంటారు? నిల్వ చేసుకోవడానికి మనకు జాగ కూడ లేదు. గోదాముల కెపాసిటీని పెంచుకోండి, సరఫరా వేగాన్ని పెంచుకోండి, విదేశాలకు ఎగుమతి చేసే నూతన పద్ధతులను అన్వేషించండి, ప్రాసెసింగ్ చేసేటటువంటి అధునాతన టెక్నాలజీలు వచ్చాయి కాబట్టి ఫుడ్ ప్రాసెసింగ్ కన్వర్షన్ కోసం ఆలోచన చేయమని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న కమిటీలే రిపోర్టులిచ్చాయి. కానీ ఆ రిపోర్టులను కూడా వారు పాటించకుండా చేతులెత్తేసి ధాన్యం వచ్చిన తరువాత మేం ఏం చేయలేమని చెబితే జరిగిన రభస, పంచాయతీ మొత్తం సభలో ఉండే సభ్యులందరికీ, రాష్ట్ర ప్రజానీకానికందరికీ తెలుసు. బాధ్యతతో రైతాంగాన్ని ఏ విధంగా ముందుకు నడిపించాలని ఆలోచించాలి తప్ప రైతులు ఇబ్బంది పడేటట్లు మనం ప్రయత్నించి రైతులకు కోపం వస్తే అది కేసీఆర్ గారి మీద పోతుందనే చిన్న సంకుచిత మనస్తత్వం గనుక రాజకీయ పార్టీల నాయకులు ఆలోచిస్తే అది మన రైతాంగం భవిష్యత్తుకు

గొడ్డలి పెట్టు అవుతుంది. కాబట్టి ఇప్పుడు చేయాల్సింది ఏమిటంటే ఏ రకమైన పంటలు పండించుకోవాలి, వ్యవసాయంలో మార్పులు ఎలా చేసుకోవాలి, రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ ఇచ్చే సూచనలు, సలహాలను రాష్ట్ర రైతాంగ శ్రేయస్సు కోసం ఈ రాష్ట్ర భవిష్యత్తు కోసం అందరం కలిసి మూకుమ్మడిగా అందరినీ ఎడ్యుకేట్ చేసుకుంటూ ముందుకు పోవాల్సి ఉంటుంది. అందుకోసమే ఒక దూరదృష్టితో ఏం చేసినా ఈ రాష్ట్ర రైతాంగం భవిష్యత్తు కోసం అంటే ఒక్క రైతాంగం అంటే రైతులే కాదు రైతుల మీద ఆధారపడే సర్వ రంగాలు ఇవ్వాళ బలోపేతమైనందుకు చాలా సంతోషమనిపిస్తున్నది.

నేను గ్రామాల పర్యటనకు వెళ్లినప్పుడు కేవలం ప్రజలే కాకుండా పాఠశాలలకు వెళ్లి అక్కడి టీచర్లను, విద్యార్థులు కలిసి మాట్లాడే సందర్భంలో సదరు విద్యార్థులను పలకరిస్తూ వారి అమ్మ, నాన్నలు ఏం పని చేస్తారు, ఇప్పుడెలా ఉన్నారు, మీరు చిన్నగున్నప్పుడు ఎలా ఉండేవారు అని అడిగితే వారు చెప్పే సమాధానం ఏమిటంటే గతంలో మమ్మల్ని మా అవ్వ, తాతల దగ్గర వదిలిపెట్టి బయటికి కష్టం చేసుకోవడానికి వెళ్లేవారు. నేను ఎనిమిది, తొమ్మిది తరగతి చదివే పిల్లల గురించి చెబుతున్నాను. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని చెబుతుంటే ఈ కొట్టొచ్చినట్లు కనిపించే మార్పులన్నింటికి కారణం ఒక క్రమ పద్ధతిలో మనం చేసిన చర్యలున్నాయి, ఆ వివరాలన్నింటిని మరలా ఇక్కడ చెప్పి ఎవర్నీ ఇబ్బంది పెట్టడం నాకు ఇష్టం లేదు.

రాష్ట్రంలో "రైతుబంధు" పథకాన్ని ప్రవేశపెట్టిన తరువాతనే కేంద్ర ప్రభుత్వం కూడా "ప్రధానమంత్రి కిసాన్ యోజన"అనే పథకాన్ని ప్రవేశపెట్టి అయిదెకరాల భూమి ఉన్న రైతులకు ఆరు వేల రూపాయలను నూట తొంభై పరతులు పెట్టి ఇస్తున్నారు. మన రాష్ట్రం నుంచి 63 లక్షల మందికి "రైతుబంధు"ను ఇస్తుంటే కేంద్రం కేవలం 32 లక్షల మందికే ఇస్తున్నది. కేంద్రం రైతులకు ఎంతో కొంత ఇస్తున్నదని అనుకుంటే దాని తరువాత పశ్చిమ బెంగాల్‌లో "క్రిషక్ బంధు" అనే పథకాన్ని ప్రవేశపెట్టి ఒక ఎకరానికి అయిదు వేల రూపాయలు ఇస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో "రైతు భరోసా" కింద "ప్రధానమంత్రి కిసాన్ యోజన"కింద ఎవరికైతే డబ్బులు వస్తున్నాయో వారికి మాత్రమే అదనంగా ఏడు వేలా అయిదు వందల రూపాయలు ఇస్తున్నారు. ఒరిస్సాలో "ఖాలియా" అనే పేరు మీద నాలుగు వేల రూపాయలు ఇస్తున్నారు. ఝార్ఖండ్‌లో "కృషి ఆశీర్వాద్ యోజన" కింద అయిదు వేల రూపాయలు అది కూడా అయిదెకరాల లోపల భూమి ఉన్న రైతులకు అంటే ఇది కూడా ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకానికి అనుసంధానంగా ఇస్తున్నారు. "రైతుబీమా"కు సంబంధించి ఇంకా ఏ రాష్ట్రం ఇవ్వలేదు.

అమెరికా, యూరప్, జర్మనీ, నెదర్‌ల్యాండ్స్, ఆస్ట్రేలియా, న్యూజిల్యాండు వంటి దేశాలకు నేను పర్యటనకు వెళ్లినప్పుడు రైతాంగ క్షేత్రాలను సందర్శించి ఆసక్తికొద్దీ మనమేమైనా నేర్చుకొని పోయి అమలు చేసేది ఉంటుందా అని చూస్తే ఉచిత కరెంటు అనేది కేవలం తెలంగాణ రాష్ట్రంలో తప్ప నాకు భూగోళంలో ఎక్కడా కనిపించలేదు. రైతుకు "రైతుబీమా"ఇచ్చేది కేవలం మన తెలంగాణ రాష్ట్రమే. అమెరికా దేశంలో కేవలం పంటకు బీమా ఉన్నది, ఫార్మర్‌వైజ్ బీమా ఉన్నది. కానీ భారతదేశంలో లేదు. మేం భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిందేమంటే ఈ దేశంలో మీరు పెట్టిన బీమా పథకం దిక్కుమాలిన పథకం, మేం 400 కోట్ల రూపాయలు కడితే రైతులకు వచ్చేది మాత్రం 390 కోట్ల రుపాయలు. అంటే ఇన్సూరెన్సు కంపెనీలకు డబ్బు చెల్లించడానికి వారు పెట్టిన బీమా పథకం పనికొస్తుంది తప్ప రైతాంగానికి పనికొస్తలేదు. కాబట్టి కేంద్రం పెట్టిన బీమా పథకాన్ని మార్చి ఫార్మర్‌వైజ్‌గా ఉండేటట్లుగా ఆలోచన చేయాలని మన రాష్ట్రం నుంచి కోరితే వారు ఐచ్ఛికం చేసి మీకు ఇష్టముంటే చేసుకోండి లేదంటే మేమేం బలవంతం పెట్టడం లేదని చెప్పి ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "రైతుబీమా"ను ఆప్షనల్ చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన రైతబీమా అంత గొప్ప పథకం అయితే ప్రధానమంత్రి గారి సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో ఎందుకు అమలు చేయడం లేదు?

మన రాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీకి చెందిన నాయకులు మాట్లాడే ముందు గుజరాత్‌లో ఎందుకు అమలు చేయడం లేదనేది కూడా కనుక్కోవాలి కదా? ఈరోజు తెలంగాణలో రైతు ఏ కారణం చేత చనిపోయినా రాజకీయాలు

లేకుండా, పైరవీలు లేకుండా నియోజకవర్గాలలో ఎవరు ప్రాతినిధ్యం వహిస్తున్నారనే తేడా లేకుండా ఆన్‌లైన్‌లో వారి కుటుంబ సభ్యులకు అయిదు లక్షల రూపాయలను దినవారాలు అయ్యేకంటే ముందే ఆ కుటుంబ నామినీ యొక్క అకౌంట్లో పడుతున్నాయి. వ్యవసాయం స్థిరపడి, బలపడి పురోగమించడానికి తోడ్పడే అనేక కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందని తెలియజేస్తున్నాను. అవన్నీ మనందరికీ తెలిసినవే కాబట్టి నేను చర్వితచరణంగా చెప్పదల్చుకోలేదు. వీటన్నింటి మూలంగా వ్యవసాయ రంగంలో వచ్చిన ప్రగతిని బట్టే ఇతర రంగాలకు ఆ ప్రగతి విస్తరించింది. గ్రామాలు పచ్చబడే వరకు వాళ్లకు అవసరమైన ట్రాక్టర్లు, బైకులు, వాళ్ల ఇంటికి అవసరమైన టి.విలు, ఫ్రిడ్జ్‌లు కొనుగోలు చేస్తారు, సొంత ఇళ్లు కట్టుకునే వారు సొంత ఇళ్లు కట్టుకుంటారు. భూమి అదనంగా కొనుగోలు చేయాలనుకునే వారు భూమి కొనుగోలు చేస్తారు. పిల్లల చేత పెట్టుబడి పెట్టిస్తారు. ఎకానమి అనేది మ్యానిఫోల్డ్ పేప్స్‌లో పేప్ అవుతూ తెలంగాణ గ్రామీణ వ్యవస్థ ఇవ్వాళ అద్భుతంగా పటిష్టమైంది. ఒకసారి గ్రామీణ వ్యవస్థ పటిష్టం కావడంతో పట్టణాలన్నీ గ్రామాల మీద ఆధారపడి బ్రతుకుతాయి. ఉదాహరణకు ఒక నియోజకవర్గ కేంద్రంలో ఒక పట్టణం ఉంటే ఆ పట్టణ కేంద్రమే వాళ్ల విద్య, వైద్యం, మార్కెట్ వంటి వాటికి యాక్టివిటీ సెంటర్ అవుతుంది. కాబట్టి సహజంగానే ఆ యక్టివిటీ సెంటర్లో ఎకానమి పెరిగిపోయి అక్కడ కూడా ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరిగి ప్రజలు మునుపటి స్థితి కంటే గొప్పగా బ్రతకడానికి ఒక పరిస్థితి ఏర్పడింది.

అందువల్ల ఇవ్వాళ తెలంగాణ వ్యవసాయంలో వచ్చిన విప్లవం మొత్తం తెలంగాణ రాష్ట్ర స్వరూపాన్ని చాలా బ్రహ్మాండంగా మార్చిందనడంలో ఎవరికీ సందేహం ఉండాల్సిన అవసరం లేదు. నేను గత పాలకులను చిన్నబుచ్చడానికో ఇంకొకదానికో ఈ కంపారిజన్‌ను చెప్పడం లేదు. ప్రతిపక్షమైనా, అధికారపక్షమైనా అంగీకరించేది ఏమిటంటే సమైక్య రాష్ట్రంలో ఎవరూ ఏం చేయలేని ఒక నిస్సహాయ స్థితి కాబట్టే వాళ్లు కూడా తెలంగాణ రాష్ట్రం కావాలని కొట్లాడారు. అంతిమంగా రాజీ లేకుండా కొట్లాడింది కేసీఆర్ గారు కాబట్టి సహజంగానే వారికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కానీ మనం అవలంబించిన విధానాల మూలంగా గడచిన ఏడున్నర సంవత్సరాల కాలంలో వ్యవసాయ రంగంలో వచ్చిన పురోగతికి సంబంధించి చెప్పాలంటే గతంలో నిర్వహించిన శాసనసభ సమావేశాలలో సభ్యులు మాట్లాడిన అంశాలు నేను విన్నాను. గతంలో నిధుల లభ్యత ఇంత లేనందుకే అభివృద్ధి తక్కువ జరిగింది, ఇప్పుడు సంపద పెరిగింది కాబట్టి ఇప్పుడు అబివృద్ధి ఎక్కువ జరిగిందనే మాట చెబుతున్నారు. సంపద పెరిగేటట్లు చేయడం కాదు, ప్రణాళికలు అల్లి సంపదను పెంచడం కూడా ఒక దార్శనిక దృక్పథమే. సంపద అనేది దానంతట అది పెరగదు. అది పెరిగేటట్లు చేస్తే పెరుగుతుంది తప్ప వట్టిగనే తెలంగాణ రాష్ట్రంలో సంపద పెరగలేదు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి ఏడాది కాలంలో అన్ని రకాల పంటలు అంటే వానాకాలం, యాసంగి అన్ని ప్రాజెక్టుల కింద, రెయిన్‌ఫెడ్‌ల కింద కలిపి శిస్తు అయిన భూమి ఒక కోటి 34 లక్షల ఎకరాలు.

7.40 రా. గత సంవత్సరం 2020-21లో సాగు అయిన టువంటి మొత్తం విస్తీర్ణం ఈ రాష్ట్రంలో 2.15కోట్ల ఎకరాలు. 81లక్షల ఎకరాలు అదనం. అంటే దాదాపు 61 శాతం అధికం. మొత్తం పంటల ఉత్పత్తి ఆనాడు 154లక్షల మెట్రిక్ టన్నులైతే, మొన్న 340లక్షల మెట్రిక్ టన్నులు. అంటే, 3.40కోట్లు అని అర్థం. అదేవిధంగా సాగు విస్తీర్ణంలో వరి మాత్రమే తీసుకుంటే, 34.96లక్షలు ఉండింది ఆనాడు. పోయిన సంవత్సరం రెండు సీజన్లు కలిపి ఒక కోటి నాలుగు లక్షల ఇరవై మూడు ఎకరాలు అయింది. పత్తి సాగు విస్తీర్ణం ఆనాడు గరిష్టంగా 41లక్షలు ఉండింది. మనం 60.53లక్షలకు తీసుకుపోయాం. అదేవిధంగా వరిలో ఉత్పత్తి తీసుకుంటే, దాదాపు 220శాతం పెరిగింది. పత్తి ఉత్పత్తిలో 64శాతం పెరిగింది. పత్తి బేల్స్‌లో 67శాతం పెరిగింది. ధాన్యం సేకరణలో 480శాతం పెరిగింది. ఎరువుల సరఫరాలు 45శాతం పెంచాం. వ్యవసాయ విస్తరణ అధికారుల నియామకాలు, సిబ్బందికి సంబంధించి 243శాతం పెంచాం.

తెలంగాణ వచ్చే నాటికి రైతుల చేతుల్లో ఉన్నటువంటి వ్యవసాయ ట్రాక్టర్లు - 94,537 ఉంటే, అవే ఇప్పుడున్నటువంటి వ్యవసాయ ట్రాక్టర్లు 3.52లక్షలు,

ఇందులో దాదాపు 20,000 ట్రాక్టర్ల దాకా తెలంగాణ ప్రభుత్వం ఫార్మ్ మెకానైజేషన్ కింది ఇచ్చినవి ఉన్నాయి. తెలంగాణ వచ్చినప్పుడు హార్వెస్టర్స్ 6,318 ఉంటే, ఇప్పుడవి 14,483కు వచ్చాయి. విత్తన శుద్ధి సామర్థ్యం, seed processing capacity అంటాం అధ్యక్షా. అది కేవలం తెలంగాణ ప్రభుత్వ సంస్థ ఆధీనంలో ఉన్నది మాత్రమేనని నేను చెబుతున్నాను. ప్రైవేట్ రంగంలో విస్తరించినటువంటి విత్తన శుద్ధి యూనిట్స్ ఇవ్వాళ ప్రపంచంలోని టాప్ సీడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ తెలంగాణలో ఉన్నాయి. వాటిని మనం ఫెసిలిటేట్ చేశాం. దాంతో చాలా అద్భుతంగా పెరిగిపోయాయి. ప్రపంచపు విత్తన భాండాగారంగా ఇవాళ తెలంగాణ పురోగమిస్తున్నది. గిడ్డంగుల సామర్థ్యానికి సంబంధించి కూడా 75శాతం అదనంగా పెంచుకున్నాం. మైక్రో ఇరిగేషన్‌కు సంబంధించి చూస్తే, మొన్న మాట్లాడినప్పుడు పెద్దలు చెప్పారు. ఒకరైతు బంధు మాత్రమే ఇచ్చి, మిగతావేవి చూపించడం లేదు కదా, ఆ రైతు బంధు కూడా ఇప్పుడు పెరిగిన వ్యవసాయ ఖర్చులకు-వచ్చేటువంటి ఉత్పత్తికి లెక్కతీస్తే ఏ మాత్రం సరిపోదు కాబట్టి మిగతావన్ని మీరు మానేశారు అనే కోణంలో చెప్పారు. ఏమీ మానేయలేదు అవన్నీ ఇస్తున్నాము అని చెప్పడానికి నేను ఈ వివరాలు ఇస్తున్నాను. మైక్రో ఇరిగేషన్స్ 2014-15 వరకు 7,00,000 ఎకరాలు కవర్ అయితే, మనం 19.69లక్షలు ఎంఐపి కింద కవర్ చేశాం. జిఎస్‌డిపిలో వ్యవసాయ మరియు అనుబంధ రంగాల వాటా-రూ.76.23కోట్లు ఆనాడు ఉంటే, మనం రూ.1,84,321కోట్లు జిఎస్‌డిపికి కాంట్రిబ్యూట్ చేశాం. 2014-15 వరకు వ్యవసాయ వృద్ధి రేటు-4శాతం ఉంటే, 2020-21 వరకు 29శాతానికి తీసుకుపోయాం. ఆనాడు తలసరి ఆదాయం రూ.1,24,104/-ఉంటే, దానిని మనం ఈరోజు రూ.2,78,833/-కు తీసుకుపోయాం. వ్యవసాయ కళాశాలలు అప్పటికి 3 ఉంటే, అవి ఇప్పుడు 6 చేసుకున్నాం. Food Science & Technology అప్పుడు లేదు, ఇప్పుడు రుద్రూర్‌లో పెట్టాం. వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలు అప్పుడు 6 ఉంటే, వాటిని ఇప్పుడు 10కి పెంచుకున్నాం. పరిశోధన కేంద్రాలు అప్పుడు 14 ఉంటే, ఇప్పుడు ఒక్కటి తోరణాలలో పెట్టుకొని 15 చేసుకున్నాం. కృషి విజ్ఞాన కేంద్రాలు అప్పుడు 6 ఉండే, ఇప్పుడు 8 ఉన్నాయి. అగ్రి హబ్ అనేటువంటిది ఇటీవల రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఒకటి మనకుంది. అదేవిధంగా Production Training Centre అనే దానిని కూడా మనం కొత్తగా ఉనికిలోకి తీసుకువచ్చాం. అది కూడా మనదగ్గర ఉంది.

అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, వ్యవసాయ రంగానికి మనం ఇచ్చినటువంటి ప్రాధాన్యత మూలంగా, కె.సి.ఆర్. గారి ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యత మూలంగా వ్యవసాయ శాఖ ద్వారా చేసినటువంటి ఖర్చు మాత్రమే నేను చెప్పేది. వ్యవసాయానికి నేరుగా తోడ్పడేటువంటి సాగునీటి రంగం గానీ, విద్యుచ్ఛక్తి రంగం కానీ వాటిని నేను జోడించడం లేదు. 2003-04 నుండి 2013-14 దాకా పది సంవత్సరాల పూర్వపు ప్రభుత్వ కాలంలో వ్యవసాయ శాఖ ఖర్చు చేసినటువంటిది రూ.7,994కోట్లు. 2014-15 నుండి ఇప్పటివరకు అంటే, నిన్నటి వరకు కొత్త బడ్జెట్ ప్రొవిజన్ ఇందులో ఇంకా ఇన్‌క్లూడ్ కాలేదు. మనది రూ.83,983కోట్లు. అంటే, వాళ్లు ఆనాడు ఖర్చు పెట్టిన దానికంటే, అంటే వాళ్లు పదేళ్లలో పెట్టినదానికంటే, మనం ఏడున్నరేండ్ల కాలంలో అదనంగా రూ.75,995కోట్లు ఖర్చు పెట్టాం. వ్యవసాయ యాంత్రీకరణపై, ఫార్మ్ మెకనైజేషన్. ఎస్, ఒక్క పోయిన సంవత్సరం మాత్రం మనం ఇంప్లిమెంట్ చేయలేకపోయాం. అవును నేను ఒప్పుకుంటున్నాను. బడ్జెట్‌లో కేటాయించుకున్నప్పటికీ కూడా మనకు వీలు కాలేదు. అదే విషయం రైతాంగానికి మనం అనేక సందర్భాల్లో చెప్పాం. కానీ, ఈసారి మళ్లీ పెట్టుకున్నాం. ఈసారి వ్యవసాయ యాంత్రీకరణను అమలు చేయించే బాధ్యత నాది అని నేను మనవి చేస్తున్నాను. తప్పకుండా చేద్దాం. ఈసారి బడ్జెట్‌లో నిధులు కేటాయించుకున్నాం. ఫార్మ్ మెకనైజేషన్ కింద రూ.951కోట్లు ఖర్చు చేశాం. గత ప్రభుత్వాల కాలంలో పదేళ్లలో రూ.436కోట్లు ఖర్చు చేశారు. అన్ని రకాల పనిముట్ల మీద రూ.4.77లక్షలు గత ప్రభుత్వాల కాలంలో అయితే మనం రూ.6.70లక్షలు ఖర్చు చేశాం. ఇంకా జరగవలసిన అవసరం ఉంది. ఇప్పుడు వ్యవసాయ సాగు పెరిగింది, విస్తీర్ణం పెరిగింది, ప్రాజెక్ట్స్ వచ్చాయి, నీళ్లు వచ్చాయి. కాబట్టి, ఈ

పనిముట్లు గానీ, మైక్రో ఇరిగేషన్ గానీ, పండాల్స్ గానీ, వెజిటెబుల్ సీడ్స్ నష్టై గానీ ఇవన్నీ చాలా అవసరం. తప్పకుండా ఇవన్నీ చేయవలసిందే. మనం ప్రాధాన్యత క్రమంలో తీసుకుపోతున్నప్పుడు అనుకోకుండా వచ్చినటువంటి ఈ కరోన విపత్తు మూలంగా కొంత సెట్‌బ్యాక్ అయ్యాం, కొంత దెబ్బతిన్నటువంటి మాట వాస్తవమే. కుదురుకున్నాం కాబట్టి, కొంత వ్యవహారం నడుస్తుంటే మళ్లీ వెనక నుండి మన ప్రయత్నం మనం చేయవచ్చు అనే దాంతో మనం ఈ రకంగా అమలు చేసుకొంటూ వచ్చాం.

ఈ శాఖకు సంబంధించిన కేటాయింపులు ఈ సంవత్సరంలో ఉండేటటువంటివే పుస్తకంలో అన్నీ వివరంగా ఉన్నాయి. ఒకవేళ సభ్యులు చదవమంటే, అందులో ఉండేటువంటి పథకం వారిగా చదవమంటే నేను చదువుతాను. అవసరం లేదంటే నేను వదిలివేస్తాను. (మైకు లేకుండా సభ్యుల నుండి అవసరం లేదు అని అనడం జరిగింది) అవసరం లేదా సరే... ఆ తరువాత నా విన్నపం ఒకటే అధ్యక్షా. ఒక్క విపక్ష సభ్యులను ఉద్దేశించి మాత్రమే నేను చెప్పడం లేదు, మా స్వపక్ష సభ్యులను కూడా నేను దృష్టిలో పెట్టుకొని, ప్రధానంగా వింటున్నటువంటి రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని వినయపూర్వకమైనటువంటి విజ్ఞప్తి చేస్తున్నాను. మనం ఎల్లప్పుడు ఒకే రకమైనటువంటి పంటలు పండించజాలం. దానివల్ల రైతుకు గిట్టుబాటు కూడా రాదు. శాస్త్రవేత్తలు చెబుతున్నది ఏమిటంటే, salinity పెరుగుతుంది. ఇవ్వాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దిగుబడి తగ్గిపోయింది. అన్నపూర్ణగా ఒకనాడు పిలువబడినటువంటి ఆంధ్ర ప్రాంతంలో ఇవ్వాళ సగటు దిగుబడి గణనీయంగా పడిపోయింది. ప్రొఫెసర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారని, వారు అక్కడి శాసన మండలిలో ఉన్నారు. పెద్దలు వారు గతంలో కేంద్రంలో మంత్రిగా కూడా పని చేశారు. ఆయన స్వయంగా వ్యవసాయ శాస్త్రవేత్త. ఇటీవల ఒక సందర్భంలో ఆయనను కలిసినప్పుడు నేను అడిగినాను. మాదగ్గర తెలంగాణలో 37, 38, 39 క్వింటాళ్లు, కొన్నిచోట్ల 40 క్వింటాళ్ల దాకా కూడా వస్తోంది వరి దిగుబడి, మీదగ్గర 15, 16, 20 క్వింటాళ్లకు మించి రావడం లేదు ఏంది సార్ పరిస్థితి అంటే... more than half a century అయిపోయింది కదా, almost closing to century, Lands అన్నింటిలో salinity పెరిగిపోయింది, చాలా కష్టం, మార్పిడి జరగాల్సిందే, వేరే పరిస్థితి లేదు. ఇంత ఆలస్యంగా మేము మార్పిడివైపు ఆలోచిస్తున్నాం, మీది కొత్త రాష్ట్రం కాబట్టి, మీరు ఇప్పటినుండే ఆలోచిస్తే మంచిన్నారు. పంటల మార్పిడి చాలా అవసరం soil healthను ప్రొటెక్ట్ చేసుకోవాలి, crops diversify చేసుకోవాలి, మీరు ఇప్పటినుండే దృష్టి పెట్టండి, పట్టుదలగా రైతంగాన్ని ఎడ్యుకేట్ చేయండి, మునుపటి మీద ఇప్పుడు రైతులు ఎడ్యుకేట్ అయ్యే అవకాశం ఉంది. టెక్నాలజీ వచ్చింది, వారికి అన్ని రకాల వసతులు అందుబాటులో ఉన్నాయి. ఏదైనా విషయం చెబితే సులువుగా రిసీవ్ చేసుకునేటువంటి భౌతిక పరిస్థితులున్నాయి, మీరు concentrate చేయండి అన్నారు.

అందుకే time and again, ఈరోజు మేము 2601 రైతు వేదికలు నిర్మాణం చేశామంటే అక్కడ ఖాళీగా పెట్టలేదు. మధ్యలో కొంత ప్రొక్యూర్‌మెంట్ అప్పుడు ఇబ్బందై ఎక్కడ స్థలాలు దొరకక, నెల పదిహేను రోజులు, రెండు నెలల కోసం అందులో ధాన్యం పెట్టాం. ఎక్కడా అవకాశం లేదు. తెలంగాణలో ధాన్యం దాచడానికి అవకాశం లేదు. గోదాములు నిండి, కళాశాలలు నిండి, పాఠశాలలు నిండి, ఆడిటోరియంలు నిండి, ఫంక్షన్ హాల్స్ నిండి ఇంకా ఎక్కడా లేకపోతే. చివరికి నేను ముఖ్యమంత్రి గారిని అడిగాను. మీరు అనుమతి ఇస్తే రైతు వేదికల్లో పెట్టుకుంటాం సార్ అని అడిగితే, తప్పనిసరి అయితే పెట్టుకోండి అని చెప్పారు. కాబట్టి, ఈ రైతు వేదికల్లో అన్నింట్లో ఈరోజు పిరియాడికల్‌గా, రెగ్యులర్‌గా రైతుల శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నాం. నేను గౌరవ శాసనసభ్యులందరికి, ప్రజా ప్రతినిధులందరకీ వినయ పూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి ఈ రైతు వేదికల్లో జరిగే శిక్షణా శిబిరాలల్లో మీరు భాగస్వామ్యం కండి. రైతంగానికి పలు విషయాలు చెప్పండి. ఏ విషయాలు చెప్పాలి, విత్తనం నుండి మొదలు ప్రారంభం భూమి, భూమి యొక్క ఆరోగ్యం, భూసార పరీక్షల నుండి మొదలుపెడితే విత్తనాలు, విత్తనాల రకాలు, వాటిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అక్కడి నుండి విత్తినప్పటి నుండి, సస్యరక్షణ నుండి హార్వెస్ట్ అయి మార్కెట్‌కు పోయేవరకు వివిధ దశల్లో రైతుకు మనం

బోధించేటువంటి అంశాల మీద ఒక ఫర్‌ఫెక్ట్ సిలబస్, టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌ని అందరినీ కూర్చోబెట్టి నేను స్వయంగా సిలబస్ అంతా తయారు చేయించి ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులో పెట్టాం.

7.50 రా. కష్టం చేయకా తప్పదు, పెట్టుబడి పెట్టకా తప్పదు. ఎప్పుడైనా మనం కాలాన్ని అనుసరిస్తూ పోవలసిందే. పంటలను వేసేటప్పుడు కొన్ని మెళకువలతో, కొంచెం జాగ్రత్తగా, కాస్త నైపుణ్యంతో చేస్తే వ్యవసాయంలో అద్భుతాలు సాధించవచ్చు. మూస పద్ధతిలో వేసిన పంటనే వేసుకుంటూ పోతే రెండు అనర్థాలు వచ్చే అవకాశం ఉంది. ఒకటి దీర్ఘకాలికంగా రైతుకు నష్టం జరుగుతుంది. పొలాల యొక్క భూసారం తగ్గి, దిగుబడి తగ్గిపోతుంది. రైతు ఇబ్బందుల్లో పడే పరిస్థితి ఉంటుంది. రెండవది మార్కెట్ కన్‌జంక్షన్ ఉండదు.

తెలంగాణలో ఒక సామెత ఉంది. జ్వరమొస్తే బువ్వ, జేజకు పెడితే బువ్వ అని. నన్న బియ్యంతో అన్నం వండిపెడితే అదొక ప్రివిలేజ్‌లాగా ఉండేది. చాలా మంది పేదలు పండగనాడు మాత్రమే వరి అన్నం తినే భాగ్యానికి నోచుకునేవారు. అటువంటి కఠోరమైన, కఠినమైన పరిస్థితులు ఉండే. కానీ ఈరోజు బ్రహ్మాండమైనటువంటి ఆహార పదార్థాలు పేదప్రజలందరికీ అందుబాటులోకి వచ్చాయి. చాలా సంతోషంగా అనిపిస్తుంది అధ్యక్షా. ధన్యజీవులం అనిపిస్తుంది. మన కాలం ఎటునుంచి ఎటు వచ్చింది అని చాలా తృప్తిగా అనిపిస్తుంది. ప్రజలందరి ఆహారపు అలవాట్లు మారాయి. ఈరోజు పేదప్రజలు ఎవరూ కూడా తిండి దగ్గర కాంప్రమైజ్ అవడంలేదు. కష్టం చేస్తున్నారు, కడుపునిండా తింటున్నారు. తినాలి మా పిల్లల్ని బాగా చదివించుకోవాలి అనే జిద్దు కూడా వచ్చింది ప్రజలలో. ఇది చాలా శుభ పరిణామం. సమాజంలో ఒక గొప్ప పరివర్తనకు నాంది ఇది. అందుకే ఈరోజు ఏ గ్రామంలో/బస్తీలలో పిల్లలు ఎవ్వరూ ఖాళీగా లేరు. అందరూ వందకు వంద శాతం బడులకు పోతున్నారు. తెలంగాణలో ఇది గొప్ప పరిణామం. ఇది రాజకీయాలా? పార్టీనా అనేది కాదు. తెలంగాణాలో వచ్చిన సామాజిక, ఆర్థిక పెనుమార్పు ఇది. ఈ చదువుకునే తరం అంతా విజ్ఞానవంతులైతే మన దేశ భవిష్యత్తు చాలా గొప్పగా ఉంటుంది. అందుకే నేను ప్రారంభంలో చెప్పాను. సకల వనరులు ఉండే ఈ భారతదేశం, ప్రపంచానికి ఏమైనా పెట్టగలిగే స్థితిలో ఉన్నాము. అద్భుతమైన వాతావరణ భూ పరిస్థితులు. కాశ్మీరు చలిప్రాంతాల నుంచి మొదలుపెడితే కిందికి కేరళ దాకా, రబ్బరు నుంచి మొదలుపెడితే పళ్ళదాక, చిరుధాన్యాలనుంచి మొదలుపెడితే పప్పుల దాకా. రకరకాల పండ్లదగ్గర నుంచి మొదలుపెడితే రకరకాల ఆకుకూరల దాకా. ఎన్ని అద్భుతమైన పంటలకు నెలవైనది ఈ భారతదేశం? కొద్దిగా భారత రైతాంగాన్ని – కొన్ని రకాల ఇన్‌సెంటివ్స్ ఇచ్చి, ఇది కేంద్రప్రభుత్వం చేయాలి అధ్యక్షా, ఇది రాష్ట్ర ప్రభుత్వం చేయలేదు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం పూనుకుని రైతులతో పంటలు వేపించినా, మార్కెట్ మనచేతుల్లో ఉండదు. ప్రక్కనే ఉన్నటువంటి కర్ణాటక/మహారాష్ట్ర వాళ్ళదగ్గర పండిన ఉల్లిగడ్డలు ఇక్కడ మార్కెట్‌కు తీసుకువస్తారు. మన రైతుకు గిట్టుబాటు ధర రాదు. అందుకని దేశ వ్యాప్తంగా జరగవలసింది ఏంటంటే, మా మిత్రులైన విపక్ష పార్టీల వారిని కోరేది ఏంటంటే, మీ పార్టీలో చర్చలు జరిపి కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలి. ఈ దేశంలో క్రాప్ కాలనీస్ వారీగా వ్యవసాయం జరిగేట్లు ఒక విధానాన్ని తీసుకురావాలని మీరు డిమాండ్ చేయండి. భారత రైతుల హితం కోసం జరగాల్సిన పని అది. ఎక్కడ ఏది అనువో అక్కడ అది పండించడానికి భారత ప్రభుత్వం పూనుకోవాలి.

భారత శాస్త్రవేత్తలు ఎన్నో రకాల సూచనలు, సలహాలు ఇచ్చినా, ఈరోజు కేంద్రంలో ఉండేటువంటి ప్రభుత్వానికి తుచ్ఛమైనటువంటి రాజకీయ ఆలోచనలు, విభజించి పాలించే ఆలోచనలు తప్ప ఈ దేశంలో ఒక సౌభాగ్యాన్ని తీసుకుని వచ్చి ప్రపంచ దేశాలకు ధీటుగా ఉండాలి అనే పట్టుదల కనిపిస్తలేదు. ఈరోజు మన దేశం యొక్క ప్రతిష్ట ప్రపంచంలో, బయట దేశాలలో ఎక్కడ చూసినా ఒక రకమైనటువంటి అనిశ్చితి ఉంది. భారత పౌరులు అంటే ఇంకోరకంగా ఆలోచించేటి దుస్థితి వచ్చింది. ఈరోజు మా పిల్లల తరం వారంతా విదేశాల్లోనే ఉన్నారు. ఈ దేశం ఏమయిపోతుందో అని ఒక్కోసారి ఆందోళన అనిపిస్తుంది. ఖచ్చితంగా కేంద్రంలో ఉండేటువంటి ప్రభుత్వం ఈ దేశంలో ఉండేటువంటి అన్ని రకాల వనరుల మీద అవి వ్యవసాయ

వనరులు కానీ, పారిశ్రామిక వనరులు కానీ, మానవ వనరులు కానీ, సాంకేతిక వనరులు కానీ, ఐటి వనరులు కానీ, వీటన్నిటినీ సమతుల్యం చేసి దీన్ని ఒక అద్భుత శక్తిగా మలచి ఆ శక్తి ప్రపంచానికి ఉపయోగపడేట్లు చేయాలి. ప్రపంచంలో అగ్రగామి కావడానికి కావలసిన శక్తి సంపద సత్తా ఈ దేశానికి ఉంది. లేనిదల్లా ఒక్కటే కల్పన లేని, దూరదృష్టిలేని నాయకత్వం. ఇప్పుడు ఉన్న రాజకీయాలే ఆ రకంగా ఉన్నాయి. అది అంతిమంగా ఎక్కడికి తీసుకుపోతుందో తెలీదు కాబట్టి ఈ దేశంలో ఉండేటువంటి పౌరులు, ప్రజలు అప్రమత్తంకావలసిన సందర్భం.

దాన్ని దృష్టిలో పెట్టుకుని, తెలంగాణ రైతాంగం యొక్క భవిష్యత్తు కూడా ఈ దేశ రైతాంగం భవిష్యత్తులో అంతర్భాగంగా ఇమిడి ఉంది. మనకు మనంగా స్వతంత్రంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నా ఇతర రాష్ట్రాలలో ఉండేటువంటి పరిస్థితి మనకు ఆటంకాలు కలిగిస్తాయి. ఉదా: మక్కలు మార్కెట్ ధర రూ.1500లకు కొందాము అనుకుంటే, ప్రక్క రాష్ట్రం వాళ్ళు వచ్చి రూ.1400, 1300,1200 అంటారు. ఈరోజు భారత ప్రభుత్వం తెచ్చినటువంటి చట్టాల మేరకు, అమలులో ఉన్నటువంటి చట్టాల మేరకు దేశంలో ఏ ప్రాంతంలో ఏ వస్తువు అయినా ఎక్కడైనా అమ్ముకునే అవకాశం ఉంది. ప్రధానంగా వ్యవసాయ ఉత్పత్తులను. మనం ఆంక్షలు పెట్టలేము. ఈరోజు ఉత్తర్‌ప్రదేశ్ నుంచో పంజాబ్ నుంచో ఆలుగడ్డలు తెచ్చి ఇక్కడ అమ్ముతారు. మన జహీరాబాద్ రైతులు పండించిన ఆలుగడ్డలకు అవి పోటీ అవుతున్నాయి. మన రైతులకు గిట్టుబాటు అవడంలేదు. వారికి గిట్టుబాటు అవుతుంది కారణమేంటి మన దగ్గర సీడ్ లేదు. మన రైతులు పంటకోసం వేసే సీడ్‌ను జలందర్ నుంచో, పంజాబ్ నుంచో, ఉత్తరప్రదేశ్ నుంచో తెచ్చుకోవాలి. అక్కడ రేటు ఎక్కువ ఉంటుంది. అందుకే మేము ఇటీవల సమీక్ష చేసి ఓ నిర్ణయం తీసుకున్నాము. తెలంగాణలో ఆలుగడ్డ సీడును మనం ఇక్కడే పండించి ఇక్కడే స్టాక్ పెట్టుకుని రైతులకు ఇచ్చే విధంగా సీడ్ గోడౌన్లు, కోల్డ్ స్టోరేజ్ గోడౌన్లు కొహెడాలో కట్టాలి అని డిపార్టుమెంటు తరపున మొన్న నిర్ణయం తీసుకున్నాము. ఇవి ఒక్కొక్కవని దశల వారీగా జరగాలి. అందుకోసం రైతులని ఇంకో కొత్త బాట పట్టించేదాకా – నేను వినయపూర్వకంగా రాష్ట్రరైతాంగానికి విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్రంలో ఉండేటువంటి రైతు నాయకులకు, విపక్షాలకు మనం ఇక్కడ రాజకీయాలు చేయకుండా రైతుల శ్రేయస్సుకోసం ఏది సముచితమో ఆ దిశగా రైతులను నడిపించడం కోసం మీరు సహకరిస్తే, ఈ రాష్ట్రరైతాంగానికి మీరు మేలు చేసినవారు అవుతారు. గొప్పగా తోడ్పడినట్టివారు అవుతారు. ఆ దిశగా, ఆ ఆలోచనతో ముందుకు రావాలని నేను కోరుకుంటున్నాను. కేటాయింపులకు సంబంధించిన అన్ని వివరాలు కూడా మీకు అందజేశాము.

సహకార రంగానికి సంబంధించి – సభ్యులెవరూ కూడా ఆ విషయంమీద కేంద్రీకరించి మాట్లాడలేదు. సహకార రంగానికి సంబంధించిన అనేక సొసైటీలు ఈరోజు డిపార్టుమెంటుల ద్వారా నిర్వహించబడుతున్నాయి. ఐ.కె.పి, మహిళా సంఘాలు, పంచాయితీరాజ్ డిపార్టుమెంటులో ఉండేటువంటి సంఘాలు, రకరకాల వృత్తి సంఘాలు, ఉద్యోగ సంఘాలు, క్రెడిట్ సొసైటీలు ఇలా వేలాది సంఘాలు ఉన్నాయి. వీటన్నిటినీ కూడా సహకార సంఘం సమర్ధవంతంగా నిర్వహిస్తుంది. ఒకటి, రెండు చోట్ల ఎక్కడైనా వివాదాలు ఉంటే వాళ్ళు కోర్టులకు పోవడం ఇతరత్రా ఉన్నాయి. అవి ప్రముఖమైనవి కాదు. అవి కేవలం కొన్ని హౌసింగ్ సొసైటీలకు సంబంధించినవి అప్పుడప్పుడు కొంచెం ఇబ్బంది కలిగించేవిగా ఉంటాయి తప్ప సహకార రంగం చాలా అద్భుతంగా పురోగమిస్తున్నది. ఇది వ్యవసాయానికి చాలా తోడుగా ఉండేటువంటి ప్రాతిపదిక. సహకార రంగం ఎంత బలోపేతం అవుతే వ్యవసాయ రంగం అంత ఆరోగ్యంగా ఉంటుంది. అందుకే దాన్ని పటిష్టంగా మలిచే ప్రయత్నం చేస్తున్నాము. దానికి పెట్టినటువంటి కేటాయింపులు కూడా సముచితంగానే ఉన్నాయి.

గౌరవ సభ్యులు జీవన్‌రెడ్డిగారు, శ్రీధర్‌బాబు గారు ఇంకా కొందరు మాట్లాడుతూ రెండు, ,మూడు అంశాలను లేవనెత్తినారు. ఒకటి రాష్ట్రంలో ఉండేటువంటి కౌలు రైతులకు రైతుబంధు ఎందుకు వర్తింపచేయట్లేదు అని. దీనిమీద చాలా తర్జనభర్జనలు జరిగాయి అధ్యక్షా. ఈ రైతుబంధుని అమలు పరిచే సందర్భంలో ముఖ్యమంత్రిగారు చాలా వివరంగా పరిశీలించారు. చాలా సూచనలు, సలహాలు తీసుకున్నారు.

ఇక్కడ సమస్య ఏమి వస్తుందంటే – ఈ కౌలుదారీ వ్యవస్థ గతంలో తెలంగాణలో ఉండేది, కానీ ఇప్పుడు లేదు. గతంలో చట్టపరమైన టెనెన్సీ ఉండేది. ఏళ్ళ తరబడి వాళ్ళు కౌలుదారులుగా ఉంటే వాళ్ళ కౌలుదారుల హక్కులు దఖలు పరిచి వారికి పట్టాలు ఇచ్చేవారు. వాళ్ళు ఆ భూములకు యజమానులు అయిపోయేవారు. రక్షిత కౌలుదారులందరూ కూడా యజమానులైపోయారు. ఇప్పుడు తెలంగాణలో అది లేదు. నాకు భూమి ఉంటే, ఉదా: నేను మంత్రిగా ఉండి నా భూమికి నేను వ్యవసాయం చేసుకోలేనపుడు నేను ఎవరికైనా కౌలుకు ఇస్తాను. అలాగే భట్టిగారికి భూమి ఉండి వారు చేసుకోవడానికి కుదరకపోతే ఒక సంవత్సరం ఒకరికి, ఇంకొక సంవత్సరం ఇంకొకరికి ఇస్తారు. కాబట్టి ఈ సంవత్సరం ఈయన కౌలుదారుగా ఉంటాడు. అప్పుడు ఆ సంవత్సరానికి ఆ కౌలుదారి పేరును ఎన్‌రోల్ చేస్తాము. ఆయనకి రైతుబంధు ఇవ్వాలి అంటే కుదరదు. ఈ కారణాలచేతనే ఈ కౌలుదారు అంశాన్ని పరిగణనలోనికి తీసుకోవడం లేదు. రెండవ అంశం ఏంటంటే, తలసరి భూమి తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ. ఈ విషయాన్ని దయచేసి సభ్యులు గమనించమని నా ప్రార్థన. ఆంధ్ర ప్రాంతంతో పోలిస్తే మన రాష్ట్రంలో తలసరి భూమి per capita holding of land అంటాము, తెలంగాణ ప్రాంతంలో అది చాలా ఎక్కువ ఉంటుంది. మీరు ఏ మారుమూల ప్రాంతం పోయినా కూడా, భూమిలేని వారు ఉన్నారు, లేరు అని నేను అనడం లేదు. కానీ ఆంధ్రప్రాంతంతో పోలిసే చాలా తక్కువ మంది ఉంటారు. ఆంధ్ర ప్రాంతంలో పేదలు భూమిలేని వారు అత్యధిక శాతం ఉంటే తెలంగాణ ప్రాంతంలో పేదలు భూమిలేని వారు తక్కువ శాతం ఉంటారు

8.00 రా. అక్కడ ఉంటే కౌలు విధానాన్ని దృష్టిలో పెట్టుకుని, ఆయా ప్రాంతాల్లో రైతు నాయకులుగా ఉంటున్న కొంతమంది ఇక్కడ కూడా అవే పరిస్థితులు ఉన్నాయనేటటువంటి అంచనాతో లేక వారికి ఉండే అవగాహన ఏమిటో తెలియదు కౌలు రైతులకు కూడా రైతుబంధు వర్తింపజేయాలని ప్రతి సందర్భంలోనూ ఈ అంశాన్ని తెరమీదకు తీసుకువస్తున్నారు. అటువంటి పరిస్థితి లేదు. అందుకోసమే రైతుబంధు రైతుకు మాత్రమే ఇస్తాము. స్వభావరీత్యా రైతు అనేవాడు ఉదారవాది. ఎప్పుడూ కూడా పండిన దాంట్లో పదిమందికి పెట్టేటటువంటి వాడు రైతు. కాబట్టి కౌలురైతు ఒప్పందం చేసుకునేటప్పుడు యజమానితో చూసే చేసుకుంటాడు. అయ్యా నీకు రైతుబంధు కూడా వస్తుంది కదా, కొంచెం కౌలు తక్కువకు ఇవ్వు అని ఇద్దరూ మాట్లాడుకుని, ఒప్పందం చేసుకుంటారు. ఇద్దరి మధ్యన అడ్జెస్ట్‌మెంట్ అయిపోతుంది. ఎక్కడైనా ఏదైనా ఉంటే వాళ్లు చూసుకుంటారు. దాన్ని మనం ప్రభుత్వంగా చేపట్టడం ఇతరత్రా చిక్కులకు దారి తీస్తుంది. అందుకే మనం కౌలుదారులను పరిగణనలోకి తీసుకోలేదని, అది సాధ్యం కాదని మనవి చేస్తున్నాను.

రెండవ అంశం వారు 12, 15 లక్షల మంది కౌలు రైతులుంటారని చెప్పారు. కాని అంతమంది లేరు. ఎందుకంటే మనం ఇచ్చిన పట్టాదారు పాస్‌బుక్కులున్నాయి. ఈ పట్టాదారు పాస్‌బుక్కులు, మనం ఇచ్చిన రైతుబంధు ఈ రెండిటి లెక్క ఉంది మన దగ్గర. కాబట్టి ఈ లెక్క తీసుకున్నప్పుడు ఆ గ్రామంలో వ్యవసాయం మీద ఆధారపడి బతికే వాళ్లలో ఎవరు కౌలుదారు ఉన్నారనే విషయం నగటున తీస్తే నాకు తెలిసి మీరు చెప్పిన అంత ఎక్కువ సంఖ్యలో లేరని నేను అనుకుంటున్నా. మీకు ఇంకేదైనా యాక్యురేట్ ఫిగర్స్ వచ్చినట్లయితే తర్వాత మీరు ఇవ్వండి. అకడమిక్ ఇంట్రెస్ట్ పరంగా రేపు మేము డిపార్టుమెంట్‌లో చర్చించేటప్పుడు, ఇతరత్రా అవసరాల కోసం అయినా వాటిని ఏం చేయాలో మేము ఆలోచిస్తాం.

అలాగే మిర్చీ రైతులు ప్రధానంగా గోదావరీ నదీ తీరంలో ఇటుపక్క, అటుపక్క ఉండే నియోజక వర్గాలలో ఉంటారు. మొన్న రెండు రకాల ఇబ్బందులు జరిగాయి. మొదటిసారిగా కొత్త తెగులు వచ్చిందని శాస్త్రవేత్తలు చెప్పారు. ఇది ఎవరూ కూడా ఊహించలేదు. అంచనా వేయలేక పోయినారు. రావడం రావడమే కొత్త తెగులు వచ్చింది. దాని మూలంగా కొంత నష్టం జరిగింది.

రెండవది, మనం ఎవరం కూడా జీవితంలో ఇప్పటివరకు చూసి ఉండం. మార్చి చివరలో, ఏప్రిల్ మొదటివారంలో వడగళ్ల వానలు, రాళ్ల వానలు వస్తుంటాయి. గాలివానలు వస్తుంటాయి. కాని జనవరి నెలలోనే వడగళ్ల వాన

పడటం విచిత్రం అంటే విచిత్రమైన పరిస్థితి. నర్సంపేట, పరకాల, మహబూబాబాద్, భూపాలపల్లి, మంథని వంటి ప్రాంతాల్లో రాళ్ల వాన పడి, మిర్చీ పంటలు దెబ్బ తిన్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశం మేరకు నేను వెంటనే ఆ ప్రాంతాలకు వెళ్లి, అధికారులతో చర్చించి, క్షేత్ర స్థాయిలో వివరాలన్నీ తీసుకున్నాము. కలెక్టర్లను వివరాలు మొత్తం ప్రభుత్వానికి నివేదించమని చెప్పాం. ప్రాసెస్‌లో ఉంది. దాని మీద ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకుని, మాకు దిశా నిర్దేశం చేస్తారు. తప్పకుండా ఆ నష్టపోయిన రైతులకు ఏదో ఒక రూపంలో వారికి న్యాయం జరగాలనే తపన మాకు కూడా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం చాలా బాధ్యతగా కూడా చేయాలి కాబట్టి, అది ఒక ప్రిసిడెంట్ కేసుగా కాకుండా ఆలోచించి, రేపటి రోజు ఇంకేదన్నా జరిగితే ఇది ప్రిసిడెంట్‌గా కాకూడదు. At the same time, వారికి మేలు కూడా జరగాలి. ఈ రెండింటిని దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రిగారికి చెప్పాము. బహుశా ఈ సెషన్ తరువాత నిర్ణయం తీసుకుని, వారికి సాయం చేయడానికి మేము ఉద్యుక్తులమవుతామని మనవి చేస్తున్నాను.

రుణ మాఫీకి సంబంధించి ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించుకున్నాము. గతంలో కూడా నేను చెప్పాను. మొదటి విడత క్రింద 25 వేల రూపాయల లోపు ఇచ్చాము. యాభైవేల రూపాయల రుణ మాఫీ క్రింద ఇంకా కొంతమంది మిగిలి ఉన్నారు. ఆ తరువాత 75 వేల రూపాయల రుణ మాఫీ కూడా ఇద్దామనకుంటే ఈ కరోనా మూలంగా రెండేళ్ల కాలం మనం ఇవ్వలేకపోయాము. వాస్తవం అది. ఇప్పుడు బడ్జెట్‌లో పెట్టుకున్నాం. రుణ మాఫీ ఈ సారి తప్పకుండా చేస్తాం అధ్యక్షా.

అదే విధంగా ఇంట్రెస్ట్ రీయింబర్స్‌మెంట్‌కి సంబంధించి గౌరవ సభ్యులు ప్రస్తావన చేసినారు. దీని గురించి తప్పకుండా ఆలోచన చేస్తాము. అదే విధంగా సభ్యులు శ్రీ ఏ.జీవన్‌రెడ్డిగారు మాకు అన్నీ ప్రశంసలే ఇచ్చారు కాబట్టి వారికి నేను ధన్యవాదాలు అర్పిస్తున్నాను. అంతకు మించి వారికి నేను వేరే హామీ ఇవ్వలేను. ఒక సభలో ఇవ్వాళ జరిగే చర్చే కాకుండా నేను ఆశిస్తున్నా అధ్యక్షా. అందరు శాసన సభ్యులు, శాసన పరిషత్తు సభ్యులు, పార్లమెంటు సభ్యులు, గౌరవ మంత్రులకు నేను చేసే మనవి ఏమిటంటే దాదాపు రెండున్నర కోట్ల మందికి ప్రత్యక్షంగా ఉపాధిని కల్పించే రంగం వ్యవసాయం. పరోక్షంగా ఇంకో ముప్పై, నలభై లక్షల మంది ప్రజలకు ఉపాధిని కల్పించే రంగం. అంటే జనాభాలో అత్యధిక శాతం మందికి వాళ్ల జీవితాలతో పెనవేసుకున్న రంగం ఇది. కాబట్టి మనం ఎంత లోతుగా అధ్యయనం చేయాలి. ఎవరికి, ఏ గొప్ప ఆలోచన వస్తుందో తెలియదు అధ్యక్షా. పది మందితో మాట్లాడితే, పదిమందితో చర్చిస్తేనే అనేక రకాలైన ఆలోచనలు వస్తాయి. క్షేత్ర స్థాయిలో కూడా కొన్ని సార్లు అద్భుతమైన ఆలోచనలు చెబుతుంటారు రైతాంగ సోదరులు. కాబట్టి తరువాత కూడా నాకు ఆసక్తి ఉంది. తరచుగా మీ అందరితో కలిసి, చర్చించి మీ సూచనలు, సలహాలు తీసుకుంటాము. మీరు తోడ్పడండి. సాయపడండి. ముందుకు రండి. ప్రధానంగా నేను మళ్లీ రిక్వెస్టు చేస్తున్నా. తెలంగాణ రైతాంగానికి మనం బానటగా ఉండాలి తప్ప వాళ్లని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకునే ప్రయత్నం ఎవరం చేయవద్దని మనవి చేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తూ, కట్‌మోషన్స్‌ని విత్‌డ్రా చేసుకుని రెండు పద్దులను ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులందరికీ నా వినతి. ధన్యవాదాలు. జై తెలంగాణ.

MR. DEPUTY SPEAKER :- Any clarifcations?

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, వ్యవసాయ శాఖ మంత్రిగారు సుదీర్ఘంగా భారతదేశ పరిస్థితులు, ఆనాటి నుండి ఈనాటి వరకు జరిగిన పరిణామాలు చాలా స్పష్టంగా చెప్పారు. నేను వారిని స్వాగతిస్తున్నాను. జవహర్‌లాల్ నెహ్రూ గారిలాంటి దార్శనికులు వేసినటువంటి నవ భారత పునాదులే నేడు ఈ దేశాన్ని ముందుకు నడిపిస్తా ఉన్నాయి. ఆ మాట వాస్తవం. అలాగే వారు చెప్పిన వాటిలో కొన్ని. ఈ నాడు ఈ రాష్ట్రం ధనిక రాష్ట్రంగా ఎదిగిన మాట వాస్తవం. సంపద ఓవర్ నైట్‌గా రాదు. కొన్ని సంవత్సరాలుగా, కొద్దిమంది దార్శనికులు పెట్టుబడిగా చేసిన కృషి వల్లనే సంపద వస్తుంది. ఈ రాష్ట్ర ఆవిర్భావం కంటే ముందు ఉన్నటువంటి ఉమ్మడి రాష్ట్రంలో వేరువేరు ప్రభుత్వాలు వాళ్లు పెట్టినటువంటి దృష్టి, ఇక్కడ

పెట్టినటువంటి పెట్టుబడుల ద్వారా ఈరోజు మన సంపద పెరిగింది. ఈ పెరిగిన సంపదను ప్రజలకు పంచాలనే మాట వాస్తవం. ఆ పంచే కార్యక్రమంలో భాగంగా ప్రధానంగా గ్రామీణ ప్రాంతంలో ఉండే రైతులకు, వ్యవసాయ వర్గానికి చెందాలని కోరుతూ ఉన్నాను. అందులో భాగంగానే ఆనాటి ప్రభుత్వాలు ఇచ్చిన వెసులుబాటుని కంటిన్యూ చేస్తూ, అదనంగా మనం మరికొంత చేస్తే బాగుంటుంది. కాబట్టి నేను మంత్రిగారిని కోరేది ఏమిటంటే ఆనాటి ప్రభుత్వాలు రైతులకి వడ్డీలేనటువంటి రుణాలు ఇచ్చేవారు. ఇది రైతులకు మేలు చేసే కార్యక్రమం. కాబట్టి తమరి ద్వారా వారిని కోరుతూ ఉన్నాను. తప్పనిసరిగా గతంలో ఉన్నట్లుగా దానిని కొనసాగించే ఏర్పాటుచేయవలసిందిగా కోరుతున్నాను.

అలాగే మూడు లక్షల రూపాయల వరకైతే పావలా వడ్డీ రుణాలు రైతులకు ఇచ్చేవారు. దానిని కూడా కొనసాగించమని నేను కోరుతున్నాను. అలాగే కూరగాయల పందిళ్లు వేసుకోవడానికి రైతులకు పెద్ద ఎత్తున సబ్సిడీలు ఇచ్చేవారు. లక్ష నుండి ఐదు లక్షల రూపాయల వరకు కూడా ఇచ్చేవారు. వాటిని కూడా కొనసాగించండని చెబుతున్నాను. ప్రభుత్వం పెట్టిన స్కీమ్స్‌లో కూడా ఈ పథకం లేదు. అలాగే ఆనాడు సబ్సిడీ పైన స్ప్రేయర్స్ ఇచ్చేవారు. రైతులకు ఈ పరికరాలు కూడా అవసరమే. వాటిని కొనసాగించండి. ఉపయోగమే కదా. మిగతా అంశాలకు వచ్చేవరకు ప్రత్యామ్నాయ పంటలు వేసే విషయంలో రైతులకు అవగాహన కల్పించి, వారికి అర్థమయ్యేటట్లుగా చెప్పి, వాళ్లు ఇష్టపూర్వకంగా ముందుకు వచ్చి, చేస్తే, వాటికి కావలసిన పరిస్థితులు కూడా మనం కల్పించి, ఏర్పాటు చేస్తే చాలా సంతోషం. స్వాగతం. నేను ఈ మధ్య కొన్ని చోట్ల చూశాను అధ్యక్షా. ప్రత్యామ్నాయ పంటలు వేయమన్నారని చెప్పి కొద్దిమంది రైతులు మిర్చీ వేసినా, పత్తి వేసినా, చివరికి పొద్దు తిరుగుడు పువ్వు వేసినా వారిని నకిలీ విత్తనాలు ఇబ్బందిపెడుతున్నాయి.

8.10 రా. ఒక గ్రామంలో మొత్తం గ్రామమంతా కొన్ని వందల ఎకరాల్లో ప్రొద్దుతిరుగుడుపువ్వు వేశారు. పంట చేతికి వచ్చింది కానీ పంట మొత్తం కూడా చామంతి పువ్వులాగ కాసింది. మొత్తం నకిలీ విత్తనాలే. దానికి సంబంధించి కంప్లైంట్ చేస్తే సైంటిస్టులు వచ్చి చూసి చేతులెత్తేసి వెళ్లిపోయారు. సార్ మేము ఏమి చేయలేము, సీడ్ ఇక్కడిది కాదు బయటి రాష్ట్రాల నుంచి సప్లై చేశారు అందుకే పంట ఈ విధంగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయంగా క్రాప్ వేయమని చెప్పినప్పుడు, ప్రొద్దుతిరుగుడు పువ్వు పంట వేయమన్నప్పుడు సీడ్ కూడా అందుబాటులోకి తీసుకొచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. మిర్చికి సడన్‌గా తామర పురుగు అని వారు చెప్పారు. అసలే నకిలీ విత్తనాలు విరివిగా వచ్చాయి. దానికి తోడు తామర పురుగు పడి వేసిన పంట అంతా పోయింది. ఒక మహిళారైతు 15ఎకరాలు కౌలుకు తీసుకుని దాదాపు పదిలక్షల రూపాయలు అప్పు తీసుకొచ్చి పెట్టుబడి పెట్టి మొత్తం పంటను అమ్మితే రెండు లక్షల రూపాయలు వచ్చాయి. ఎనిమిది లక్షల రూపాయల అప్పు అలాగే ఉన్నది నేను ఏమి చేయాలి అని అడుగుతున్నది. ఇది నిజంగా భారమైన ప్రక్రియ. ఈ విధంగా నష్టపోయిన రైతుల గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఆ రైతుల పంట నష్టపరిహారం గురించి ఆలోచన చేయాలి. పత్తికి గులాబీ పురుగు వస్తున్నది.

(కొంత మంది అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

నేను సజెషన్స్ మాత్రమే ఇస్తున్నాను. వేరే ఏమి చెప్పడం లేదు. మన రాష్ట్రంలో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీలు ఉన్నాయి. నా నియోజకవర్గంలో కూడా ఒక కాలేజీ ఉన్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీలో చదువుకున్న విద్యార్థులను ఇంటర్మీడియట్‌కు సమానస్థాయిలో గుర్తించి డిగ్రీ స్థాయిలో ఎమ్‌సెట్ వంటి వాటిని రాసుకోవడానికి అర్హత కలిగిస్తున్నారు. మన రాష్ట్రంలో ఉన్న అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలను ఆ రకంగా మన రాష్ట్రం గుర్తించలేదు కాబట్టి డిగ్రీ స్థాయిలోకి వెళ్లడానికి అర్హత లేక నష్టపోతున్నారు. దీన్ని వెంటనే పరిగణనలోకి తీసుకొని చేయాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

ప్రభుత్వం యాసంగిలో వరి పంటను వేయవద్దని చెప్పినప్పటికీ చాలా చోట్ల వేయడం జరిగింది. కేంద్రప్రభుత్వం కొనుగోలు చేయమని చేతులెత్తేసినంత మాత్రాన కేంద్రం మీద నిందేసి మన రైతులను వదిలేయకూడదు. తప్పనిసరిగా

మనం కేంద్రం మీద యుద్ధం చేస్తూనే మన రైతులు వేసిన పంటను మనం కొనాలని మంత్రిగారిని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం ఇచ్చే రైతుబంధుతోపాటు గతంలో ఉన్న వాటిని కూడా కొనసాగిస్తే రైతులకు సహాయం చేసినట్లుగా ఉంటుందని దయచేసి వాటన్నింటిని కొనసాగించవలసిందిగా కోరుతూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ పెద్ది సుదర్శన్‌రెడ్డి(నర్సంపేట) :- అధ్యక్షా, మా నర్సంపేట ప్రాంతంలో, వరంగల్ జిల్లా, హన్మకొండ జిల్లా, భూపాలపల్లి ప్రాంతంలో కూడా వడగండ్ల వాన వల్ల నష్టపోయిన మిర్చి రైతుల పట్ల ప్రభుత్వం భరోసా ఇచ్చే విధంగా వ్యవసాయశాఖమంత్రిగారు మాట్లాడడం జరిగింది. మంత్రిగారు ఫీల్డ్ విజిట్ కూడా చేశారు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు నిండు మనస్సుతో ఆలోచించి ఆ రైతుల కన్నీరు తుడిచే ప్రయత్నంచేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. దానికి సంబంధించిన ఫీల్డ్ సర్వే కూడా చేయడం జరిగింది. రెండు జిల్లాలకు సంబంధించి దాదాపుగా 21వేల మంది మిర్చి రైతులు నష్టపోయారని నివేదిక రావడం జరిగింది. 2015జి.ఓ ప్రకారం ఇచ్చే నష్టపరిహారం చూస్తే రైతులు పెట్టుబడి ఎక్కువగా పెట్టినప్పటికీ నష్టం కూడా చాలా తీవ్రంగా ఉన్నది. రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. పంటలు పూర్తిగా ధ్వంసమైన తర్వాత రైతులందరూ పల్లెల నుంచి మైగ్రేట్ అయి హైదరాబాద్‌కు కూలీ పనుల కోసం రావడం జరిగింది. ఇది చాలా బాధాకరమైన అంశం. దాదాపు రూ.80,000ల నుంచి లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయిన పరిస్థితి ఉన్నందున స్వయంగా ప్రభుత్వమే చెల్లించి సకాలంలో స్పందించిందినందుకు ప్రత్యేకంగా చేతులు జోడించి ప్రభుత్వానికి మీ ద్వారా కృతజ్ఞతలు మరొక్కసారి తెలియజేస్తున్నాను.

ఒకసారి రైతుల యొక్క పెట్టుబడిని చూస్తే మిర్చిరైతు ఎకరానికి మనకి ప్రత్యేకంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను పరిగణనలోకి తీసుకున్నప్పుడు రూ.66వేలు బ్యాంకరే పెట్టుబడి రూపంలో మిర్చి రైతులకు ఇస్తున్నారు. కాబట్టి ఆ పెట్టుబడి మొత్తం నేలమట్టమైపోయింది. మళ్లీ ఇప్పుడు పెట్టుబడి కావాలి. బ్యాంకుకు అప్పుకట్టే సమయం దగ్గరకు వచ్చింది. మీ ద్వారా గౌరవ వ్యవసాయశాఖ మంత్రిగారికి, ఆర్థికశాఖ మంత్రిగారిని నేను కోరేదేమంటే, వరంగల్ జిల్లా కలెక్టర్‌గారు ఆల్‌రెడీ రెకమెండ్ చేశారు. డిస్ట్రిక్ట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీని నిర్వహించి బ్యాంకర్స్ సమావేశంలోనే ఏకగ్రీవ తీర్మానం చేసి రీసెడ్యూల్ చేయమని ఎస్ఎల్‌బిసి రెకమెండ్ చేశారు. క్రాప్‌లోన్‌కు సంబంధించి రేట్ ఆఫ్ ఇంట్రస్ట్ ఏ విధంగా పడుతుందో అదే రేట్ ఆఫ్ ఇంట్రస్ట్‌తో వాయిదాకు అవకాశం కల్పించి మళ్లీకొత్తఅకౌంట్ ఓపెన్ చేసి అదే రైతులకు విచారణ అవసరం లేకుండా ఆల్‌రెడీ ప్రభుత్వం వద్ద ఆ రికార్డ్ అంతా ఉంది కాబట్టి తగు ఆదేశాలు ఇచ్చి కొత్త రుణాన్ని మంజూరు ఇవ్వడం ద్వారా మళ్లీ రైతు పంటను వేసుకొనే అవకాశం ఉంది. 21వేల మంది రైతుల కోసం పెద్దమనస్సుతో ఆలోచించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత నర్సంపేటకు మిర్చి పరిశోధన కేంద్రం ఇస్తామని ప్రభుత్వం, హార్టికల్చర్ విశ్వవిద్యాలయం నిర్ణయం చేశారు. ఒక స్థలాన్ని ఇచ్చిన తర్వాత ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారు నోటీసు చేయడం వల్ల ఆ స్థలం ఫైనల్ కాకపోవడం వల్ల పెండింగులో ఉన్నది. మిర్చి పరిశోధన కేంద్రం తెలంగాణ రాష్ట్రంలో లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- సుదర్శన్‌గారూ, క్లారిఫికేషన్ సమయంలో ఇంత స్పీచ్ అవసరమా, ప్రశ్నను సూటిగా అడుగండి. సమయం 8.30 అవుతున్నది.

శ్రీ పెద్ది సుదర్శన్‌రెడ్డి :- అధ్యక్షా ముగిస్తున్నాను. ప్రత్యామ్నాయంగా ల్యాండ్‌ను చూపెట్టడం జరిగింది. కాబట్టి మిర్చి పరిశోధన కేంద్రం వైపు ప్రభుత్వం ఆలోచించి తక్షణమే నిధులు మంజూరు చేసి పనులు చేయించాల్సిందిగా మీ ద్వారా వ్యవసాయశాఖమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నండ్ర వెంకటవీరయ్య :- అధ్యక్షా, ప్రత్యామ్నాయ పంటల మీద రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెడుతున్న క్రమంలో అధికంగా కోతుల బెడద వల్ల హార్టికల్చర్ పంటలు దెబ్బతింటున్నాయి. కోతుల బెడదను నివారించేందుకు రైతులకు సోలార్ ఫెన్సింగ్ కోసం సబ్సిడి ఇచ్చేందుకు ఆలోచన చేయాలి. కోతుల బర్త్ కంట్రోల్ చేసే విధంగా వ్యవసాయశాఖ ఒక కార్యాచరణ ప్రకటించకపోతే భవిష్యత్తులో వీటి కోసం

ఆందోళన జరిగే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ విషయంలో ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో తెలియజేయాలి. ప్రత్యామ్నాయ పంటలలో పామాయిల్‌సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. అందుకు కావల్సిన మొక్కల సరఫరా చాలా ఇబ్బందికరంగా ఉన్నది. ఆ మొక్కలను సరఫరా చేసేందుకు ఇంటర్నేషనల్ మార్కెట్ నుంచి విత్తనాలు తీసుకొని రావడం తదితర ఇబ్బంది ఉన్నది. మనమే ఆ సాంకేతిక విజ్ఞానాన్ని రూపొందించి త్వరితగతిన రైతులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. గ్రీన్‌ఫీల్డ్ హైవే మరియు సింగరేణి బొగ్గు త్రవ్వకాల వల్ల మనం వేసిన పామాయిల్ మొక్కలు కానీ కొబ్బరి, మామిడి మొక్కలు వెళ్లిపోతున్న మొక్కలకు కేవలం రూ.1700లు మాత్రమే ఒక్కొక్క చెట్టుకు ఇస్తున్నాము. ప్రక్కనున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.10800 నుంచి రూ.12000లవరకు చెల్లిస్తున్నది. మన తెలంగాణ రైతులు ఈ విషయంలో నష్టపోతున్నారు. ఈ జీ.ఓను గత పది సంవత్సరాల నుంచి మనం పునఃసమీక్షించలేదు. ప్రక్కనే మాకు ఆనుకొని ఆంధ్ర ప్రాంతం ఉన్నది. ఒక్క పామాయిల్ మొక్క పోతే రూ.10500 ఇస్తున్నారు. మన రాష్ట్రంలో మాత్రం రూ.1700 ఇస్తున్నారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే కానీ, సింగరేణి బొగ్గు త్రవ్వకాల వల్ల కానీ ఉద్యానవన పంటలు ఎక్కడైతే దెబ్బతిన్నాయో వాటికి సరైన రీతిలో పరిహారం ఇవ్వాలని కోరుతున్నాను. నేను గౌరవ మంత్రిగారిని టైమ్ అడిగాను. మా రైతులు వచ్చి వారిని కలిసే ఆలోచన ఉన్నది. ఆ జీ.ఓను మీరు తక్షణమే పునఃసమీక్షించి మేము బార్డర్‌లో ఆనుకొని ఉన్నాము కాబట్టి ఆంధ్రలో ఇస్తున్నట్లుగా మన రాష్ట్రంలో కూడా పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

వ్యవసాయ క్లస్టర్లు .. మా దగ్గర 15వేల ఎకరాలకు కూడా ఒక క్లస్టర్ ఉన్నది. మీరు ఇటీవలే మా దగ్గరకు వచ్చారు. వాటిని రీఆర్గనైజ్ చేసే ఆలోచన చేయాలని , కూరగాయల పంటలకు సంబంధించి ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహించే విధంగా చూడాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బాల్క సుమన్ (చెన్నూరు) :- అధ్యక్షా, గౌరవ మంత్రిగారి రిప్లై విన్నతర్వాత మూడు అంశాలకు సంబంధించి తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. పెద్దఎత్తున ఆయిల్‌పామ్ సాగుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్ణయం తీసుకుని బడ్జెట్‌లో వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించింది. ఆయిల్‌పామ్‌ను పంటల మార్పిడిలో భాగంగా పెద్దఎత్తున ప్రోత్సహిస్తామని చెప్పారు. దానికి సంబంధించి ఇప్పటికే పైలట్ ప్రాజెక్టుగా కొన్ని నియోజకవర్గాలను గుర్తించి కార్యక్రమం చేస్తున్నారు. నేను మంత్రిగారిని కోరేదేమంటే ఏఏ జిల్లాలు ఇప్పటివరకు ఏఏ ఏజెన్సీలకు అలాట్ చేయబడ్డాయో అక్కడ నర్సరీలు ఏర్పాటు చేసుకుని మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చాలా వేగవంతంగా చేయాల్సిన అవసరం ఉన్నది. దానికి సంబంధించి ఆ కార్యక్రమాన్ని ఏ విధంగా స్పీడప్ చేస్తారో చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

8.20 రా. రెండవది, ఆయిల్‌పామ్ సాగు హార్టీకల్చర్ డిపార్ట్‌మెంటుకి సంబంధించిందిన సబ్జెక్టు, ఇది మాకు సంబంధం లేని సబ్జెక్టు అని వ్యవసాయ శాఖ వారు పట్టించుకోవడం లేదు. తమరి ద్వారా మంత్రి గారిని కోరేదేమంటే, పూర్తిగా వ్యవసాయ శాఖ ఈ సబ్జెక్టులో ఇన్వాల్వ్ అయి గోదావరి, కృష్ణా, ప్రాణహిత తీరాలలో రెండున్నర లక్షల పైచిలుకు ఎకరాలలో ఆయిల్‌పామ్ పంటలు సాగు చేయాలని నిర్ణయం తీసుకున్న దరిమిలా ఒక ఉద్యమం లాగ మనందరం చేయకపోతే ఇది ఇంకా పెద్ద ఎత్తున ముందుకు సాగే అవకాశం ఉండదు. దానికోసం ఇప్పటికే ఏఏ జిల్లాలు ఏఏ కంపెనీలకు అలాట్ చేయబడ్డాయో వాళ్లందరినీ వచ్చే ఖరీఫ్ సీజన్ వరకు కొంత స్పీడప్ చేయాలని వ్యవసాయం శాఖ, హార్టీకల్చర్ శాఖ, అలాట్ చేయబడిన ఏజెన్సీలు, జిల్లాలో ఉండే మిగతా శాఖలతో సమన్వయం చేసుకునే ప్రయత్నం చేయాలి. ఎందుకంటే, దీనికి సంబంధించి కొన్నిచోట్ల తోటలకు కరెంటు సప్లై అవసరమవుతుంది కాబట్టి వాళ్ల సమన్వయం అవసరం. డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి కొంత ఇబ్బంది ఉంది. కొన్ని జిల్లాల్లో కలెక్టర్‌ల దగ్గర ఫైల్స్ పెండింగులో ఉన్నాయి. స్పీడ్‌గా నడవడం లేదు. వాళ్లతో సమన్వయం అవసరం.

అదేవిధంగా రైతు సమన్వయ సమితి, రైతుబంధులకు సంబంధించి వాళ్లతో కూడా కొంత సమన్వయం చేసుకుని ఎక్కడికక్కడ ఈ ఆయిల్‌పామ్ సాగును

చాలా వేగంగా విస్తరించాలంటే ఈ రకమైనటువంటి కార్యక్రమాలు తీసుకోవాలి. ఆ దిశగా వ్యవసాయ శాఖ ఏమి ఆలోచన చేస్తుందో తమరి ద్వారా నేను క్లారిఫికేషన్ ఆశిస్తున్నాను. మూడవది, మా సోదరులు సండ్రా వెంకటవీరయ్య గారు చెప్పారు. మా ఎమ్మెల్యేలం ఎప్పుడు కలుసుకున్నా కూడా ప్రధానంగా రెండు, మూడు విషయాలు గురించి చర్చించడం జరుగుతుంది. భౌగోళికంగా ఎక్కువ విస్తీర్ణం ఉన్న ఏరియా మాది. 5 వేల ఎకరాలకు ఒక క్లస్టర్ ఉండాల్సిన చోట 8,10, 12, 15 వేల ఎకరాలకు వ్యవసాయ క్లస్టర్లు చేశారు. మేము ఈ విషయాన్ని గతంలో కూడా మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాం. మళ్లీ దీనినంతా రీ-ఆర్గనైజేషన్ చేస్తున్నాం, మీరు వివరాల ఇవ్వండి అని మంత్రి గారు చెబితే చాలా మంది ఎమ్మెల్యేలము మా మా అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి వివరాలు ఇచ్చాము. ఆ కొత్త క్లస్టర్లలో రైతు వేదికలు రావాలి, అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు రావాలి కాబట్టి ఎప్పటి వరకు వ్యవసాయ క్లస్టర్లు రీఆర్గనైజేషన్ చేస్తారు అని మీద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

నాల్గవది, ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పోరేషన్లు, కొత్తగా గ్రామ పంచాయతీలు అన్నీ అప్‌గ్రేడ్ అయినవి చాలా ఉన్నాయి. అర్బనైజేషన్ రాపిడ్ గ్రోత్ తెలంగాణలో స్పష్టంగా కనబడుతోంది. ఇటువంటి తరుణంలో ఈ మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పోరేషన్ల చుట్టూ ఉన్న గ్రామ పంచాయతీల పరిధిలో కూరగాయల సాగును పెంచడానికి పైలెట్ ప్రాజెక్టుల లాగా కొన్ని నిర్ణయాలు తీసుకుని ప్రోత్సహించినట్లయితే బాగుంటుంది. ఉదాహరణకు మా దగ్గర రామగుడం మున్సిపల్ కార్పోరేషన్ ఉంది. ఇటువైపు మా జైపూర్ మండలం ఉంటుంది. మంచిర్యాల, మందమర్రి, కేతన్‌పల్లి, నస్కూరు, బెల్లంపల్లి వంటి మండలాల్లోని గ్రామ పంచాయతీల పరిధిలో కూరగాయల సాగును ప్రోత్సహించినట్లయితే బాగా మేలు జరుగుతుంది, మంచి ఫలితాలు వస్తాయి. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఏమైనా ఆలోచన చేస్తుందా? మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పోరేషన్ల చుట్టూ ఉన్న గ్రామాల పరిధిలో కూరగాయల సాగును పెంచడానికి పందిర్లు, పండల్స్, పాలీహౌజ్‌లు, డ్రిప్ ఇరిగేషన్‌లు ఇవ్వాలి. దానికి సంబంధించి హార్టీకల్చర్ శాఖ ఏమి ఆలోచన చేస్తుంది, అటువంటి ఆలోచన ఏమైనా ఉందా? లేదా తెలియజేయాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. నాకు ఈ అవకాశమిచ్చినందుకు మీకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. థాంక్యూ.

శ్రీ తూరుపు జయప్రకాశ్ రెడ్డి :- అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని అడిగేదేమిటంటే, మన రాష్ట్రంలో వరి ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుంది. అలాగే మా జిల్లాలో వరి ప్రాధాన్యతతో పాటు చెరుకు ప్రాధాన్యత కూడా ఎక్కువగా ఉంటుంది. ప్రధానంగా సంగారెడ్డి జిల్లా మాత్రమే కాకుండా జహీరాబాద్, మెదక్ జిల్లాల్లో చెరుకు రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదని చాలా ఇబ్బంది పడుతున్నారు. జహీరాబాద్, మెదక్ ప్రాంతాలలో ఉన్న ఫ్యాక్టరీలు బంద్ అయినందువల్ల సంగారెడ్డిలోని గణపతి షుగర్ ఫ్యాక్టరీకి రావలసి వస్తోంది. జహీరాబాద్, మెదక్ ప్రాంతాలలోని షుగర్ ఫ్యాక్టరీలను ఓపెన్ చేయించి రైతులకు అందిస్తామని ప్రభుత్వ హామీలో ఉన్నది. దానితోపాటు ఫ్యాక్టరీ ఇచ్చే ధర ఆ రైతులకు గిట్టుబాటు కావడం లేదు. పంటను వేయలేక ఉంటలేరు, వాళ్లకు అనుకున్న ధర రావడం లేదు కాబట్టి ప్రభుత్వం ఈ విషయం మీద శ్రద్ధ వహించాలని మీద్వారా తెలియజేస్తున్నాను.

రెండవది, మా సంగారెడ్డి నియోజకవర్గంలోని కంది గ్రామ పంచాయతీ, మామిడిపల్లి గ్రామ పంచాయతీ మధ్యలో అగ్రికల్చర్ యూనివర్సిటీ ఉంది. రైతుల దగ్గర స్థలం తీసుకొని ఆ యూనివర్సిటీ నడిపిస్తున్నారు. అందులో దాదాపు ఒక పది మంది రైతుల కుటుంబాలకు ఆ యూనివర్సిటీ నుంచి ఉద్యోగం ఇస్తామని చెప్పారు. గత ప్రభుత్వం నుంచి ఇప్పటి ప్రభుత్వం వరకు ఇవ్వలేకపోయారు. కాబట్టి మంత్రిగారు ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని రైతుల పిల్లలకు న్యాయం చేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి(భూపాల్‌పల్లి) :- అధ్యక్షా, చాలా విషయాలు గౌరవ మంత్రి గారు చెప్పారు. కాని మా ప్రాంతంలో మిర్చి, పసుపు ఎక్కువగా పండిస్తారు. ఈ మధ్యకాలంలో డ్రిప్‌లు చాలా రోజుల నుండి రావడం లేదు. దానికోసం బడ్జెట్‌లో కూడా కేటాయింపులు అంతా లేనట్లు ఉంది. దయచేసి మీద్వారా మంత్రి గారిని కోరేది, ఆ బడ్జెట్

కేటాయింపులో డ్రిప్ ఇరిగేషన్‌కి కొంత డబ్బులు ఇస్తే బాగుంటుంది. అదేవిధంగా నష్టపోయిన మిర్చి రైతుల గురించి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి సానుకూలంగా పరిష్కరిస్తామని మంత్రిగారు చెప్పారు. అందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈరోజు alternate crops వేయడంలో పామాయిల్ పంటను పెద్ద మొత్తంలో చేపట్టాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. దానితోపాటు ఇంకొకసూచన ఏమిటంటే, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలో ఈరోజు date farming బాగా జరుగుతోంది. ఈ మొక్కలకు సంబంధించిన ధర ఎక్కువగా ఉండటం వల్ల మనం సాగుచేయలేకపోతున్నాం. ప్రభుత్వం date farmingను కూడా ప్రోత్సహించినట్లయితే రైతుకు పెద్ద మొత్తంలో ఆదాయం వస్తుంది. దానితోపాటు పంట మార్పిడి కూడా జరుగుతుంది కాబట్టి దాని విషయంలో ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు క్రింద గోదావరి పరివాహక ప్రాంతంలో వాతావరణంలో తేమ శాతం ఎక్కువగా ఉంటుంది. నేను రాజస్థాన్‌లోని ఒక రైతుతో మాట్లాడినప్పుడు date forming అరుదైనదిగా గుర్తించడం జరిగింది. కాబట్టి ప్రభుత్వం కూడా దీని విషయంలో ఆలోచిస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నోముల భగత్(నాగార్జునసాగర్) :- ధన్యవాదాలు అధ్యక్షా. మీద్వారా మంత్రి గారికి ఒక చిన్న విన్నపం, మా దగ్గర కంపసాగరం అగ్రికల్చర్ యూనివర్శిటీ ఉంది. మన తెలంగాణలో ఎక్కువ శాతం ల్యాండ్ ఉన్న యూనివర్శిటీ. అక్కడ స్టాఫ్ ఉన్నది, భవనాలున్నాయి. ఎక్కువ శాతం వ్యవసాయం పెరుగుతోంది కాబట్టి అక్కడ ఒక డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేసినట్లయితే మనందరికీ బాగా ఉపయోగపడుతుంది. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగం ఎక్కువగా ముందుకు పోతోంది. కాబట్టి అక్కడ కాలేజీ ఏర్పాటు విషయం గురించి ఆలోచన చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జోగు రామన్న(ఆదిలాబాద్) :- అధ్యక్షా, గతంలో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో భూములు ఉన్న గిరిజనేతర రైతులకు రైతుబంధు ఇవ్వాలని ఆ జిల్లా శాసన సభ్యులందరం కూడా గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. దయచేసి మీద్వారా వ్యవసాయ శాఖ మంత్రి గారికి కూడా చెబుతున్నాం. గిరిజనేతరులు, ఎస్సీ, ఎస్టీ, ఓసీలు కూడా ఉన్నారు. వాళ్లు కూడా పంటలు పండిస్తున్నారు, ఖర్చు చేస్తున్నారు కాబట్టి వాళ్లకు కూడా తప్పకుండా రైతుబంధు ఇవ్వాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తూరుపు జయప్రకాశ్ రెడ్డి :- అధ్యక్షా, భారతదేశంలో నెహ్రూ కాలంలో వ్యవసాయ ప్రస్తావన గురించి వ్యవసాయం శాఖ మంత్రి గారు చెప్పారు. అందుకు మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈరోజు మా భట్టివిక్రమార్క గారు చెప్పకపోయినా నేను చెబుతున్నాను కేసీఆర్ గారు కూడా రైతుల విషయంలో ఎన్నో సానుకూల నిర్ణయాలు తీసుకుంటూ, వారికి మేలు చేస్తున్నారు. నేను వారితో ఏకీభవిస్తున్నాను.

8.30 రా. **శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి** :- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంపై ఇంత పెద్ద ఎత్తున దృష్టి పెట్టడం వెనకాల ఉద్దేశమే రాష్ట్రరైతాంగాన్ని ఇబ్బందుల్లో నుంచి బయటికి వేయడం, గడ్డు పరిస్థితుల్లో నుంచి బయటికి వేయడం, స్వతంత్రంగా వ్యవసాయం చేసుకునేట్లు వారిని బలోపేతం చేయడం. అప్పు లేకుండానే రైతు వ్యవసాయం సాగేటట్లు చూడడం, సహకరించడం, తద్వారా రైతు ఆర్థికంగా బలోపేతమై తాను ఒకరికి ఇచ్చేవాడిగా ఆర్థికంగా ఎదగాలనేది ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి యొక్క ఉద్దేశం. కాబట్టి బ్యాంకుల నుంచి రుణం తీసుకోండి, మేము పావలా ఇస్తాం, అర పావలా ఇస్తామనే దిశగా వారిని డ్రైవ్ చేయవద్దనేది ఒక సంకల్పం. తప్పని పరిస్థితులలో రైతులు క్రాప్‌లోన్ తీసుకుంటే మళ్లీ రీపే చేసుకుంటున్నారు. ఈరోజు వ్యవసాయం చేసే ప్రతి రైతు అప్పు చేయడం లేదనే మాట ధైర్యంగా చెప్పగలను. చేస్తున్నారు, కానీ ప్రతి రైతు అనివార్యంగా అప్పులు చేయడం లేదు చాలా మంది టీవీలలో, బయట పేదరైతులు చెప్పినారు. మాకు పెట్టుబడి ఇవ్వబట్టి షావుకారుల దగ్గరికి, బ్యాంకులకు పోయే తిప్పలు తప్పిందయ్యా, సకాలంలో వేవుము తెచ్చుకుంటున్నావము, విత్తనాలకు, పెట్టుబడులకి సరిపోతుంది మా రెక్కల కష్టం చేసుకుంటున్నావము, బయటపడుతున్నామని చిన్న సన్నకారు రైతులు సంతోషంగా చెబుతున్నారు. That is what we want. అందువల్ల అప్పుల ట్రాప్‌లోకి రైతులను డ్రైవ్ చేయడం మన ఉద్దేశం కాదనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

కూరగాయల సాగు గురించి సభ్యులు చెప్పిన దానిని తప్పకుండా ప్రోత్సహిస్తాం. తప్పకుండ టేకప్ చేస్తాం. అదేవిధంగా ఆల్రెడీ స్పేస్ ఇస్తున్నాము, మధ్యలో కొద్దిగా గ్యాప్ వచ్చిన మాట వాస్తమే. నేను చెప్పినాను. గత సంవత్సరం వ్యవసాయ యాంత్రీకరణ కోసం కేటాయింపులు చేసుకున్నప్పటికీ కరోన కారణంగా ఖర్చు చేయలేకపోయాము. ఈసారి వంద శాతం చేస్తాం. అదేవిధంగా నకిలీ విత్తనాలకు సంబంధించిన ప్రస్తావన చేశారు. డైవర్సిఫికేషన్‌లో భాగంగా, పంటల మార్పిడిలో భాగంగా పిలుపు ఇచ్చినప్పుడు, రాష్ట్రంలోని విత్తనాభివృద్ధి సంస్థలను సంప్రదించి చర్చలు చేసినప్పుడు, రైతులు ఇతర పంటలు వేసుకోవాలను కున్నప్పుడు, ఏ ఏ పంటల యొక్క విత్తనాలు, ఏ ఏ మోతాదులో లభ్యమవుతున్నాయి, ఏ ఏ విత్తనాలు లేవనే విషయాలను చూశాము. సర్టిఫైడ్ సీడ్, సెల్ఫ్ లేబుల్డ్ సీడ్ ప్రామాణికతలు చూసినప్పుడు అవైలబిలిటీ చెక్ చేసినప్పుడు, ఈ సీజన్‌కి పొద్దుతిరుగుడు పూల యొక్క విత్తనాలు అందుబాటులో లేవు. మహా అయితే రెండు, మూడు వందల ఎకరాలకి మించి లేదు. దేశం అంతా ప్రయత్నం చేశాము ఎక్కడా కూడా దొరకలేదు. అందుకనే వచ్చే సీజన్‌కి అవసరమైతే విదేశాల నుంచి తెప్పించి అయినా సరే రైతాంగానికి పొద్దుతిరుగుడు పూల విత్తనాలు అందుబాటులోకి తేవాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉన్నది. మీరు చెబుతున్నట్లుగా ఏదైనా ఊర్లో నిజంగానే సీడ్ బాగోలేకపోతే, ఏ కారణం చేత బాగోలేదనే విషయాన్ని విశ్వవిద్యాలయానికి సంబంధించిన శాస్త్రవేత్తలు, ప్రభుత్వ ఎంటమాలజిస్టులు లేదా ఇతర సీడ్ స్పెషలిస్టులు ధృవీకరించాల్సి వస్తుంది. మీరు స్పెసిఫిక్‌గా సమాచారం ఇస్తే నేను ఖచ్చితంగా దానిపై ఎంక్వైరీ చేపించి, నిజంగానే విత్తనాల వల్ల నష్టం జరిగితే, ఆ విత్తనాలను ఏ కంపెనీ విక్రయిస్తే ఆ కంపెనీని విచారించి, ఆ కంపెనీ మీద లయబిలిటీ ఫిక్స్ చేసి రైతులకు ఇప్పించే ఏర్పాటు నేను చేస్తాను.

అదే విధంగా పాలిటెక్నిక్‌కి సంబంధించిన ప్రస్తావన కూడా చేశారు. పాలిటెక్నిక్ చేసిన వారు తదుపరి గ్రాడ్యుయేషన్ కోర్సును చదవడం కోసం ఎలిజిబిలిటీ రావాలి, ఇక్కడ లేదు అక్కడ ఉందని చెప్పారు. నేను సదరు విషయం గురించి విశ్వవిదాలయాధికారులతో చర్చిస్తాను, మా శాఖ కార్యదర్శిగారు ఇక్కడే ఉన్నారు కాబట్టి, he will make a note of it మరియు తక్షణమే ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి దానిపై ఒక నిర్ణయానికి వస్తాము.

మిర్చి పరిశోధన కేంద్రం గురించి గౌరవ సభ్యులు సుదర్శన్ రెడ్డిగారు ప్రస్తావించారు. ఆల్టర్నేట్ ల్యాండ్ కోసం జిల్లా కలెక్టర్ గారికి ఆల్రెడీ చెప్పడం జరిగింది. ఆల్టర్నేట్ ల్యాండ్ ఏర్పాటు చేస్తే వెంటనే తదుపరి చర్యలు తీసుకుంటామని నేను మనవి చేస్తున్నాను. కోతుల బెడదకు సంబంధించి మనము ద్విముఖమైన వ్యూహం రచించాము. ఒకటి .. కోతుల ఎకో సిస్టమ్ గతంలో దెబ్బతిన్నది కాబట్టి, వాటిని అభివృద్ధి చేయడం ప్రభుత్వం యొక్క బాధ్యత. అడవులను నరకడం వల్ల కోతులు జనావాసాలకు వచ్చే పరిస్థితి మనమే కల్పించుకున్నాము కాబట్టి, మళ్లీ వాటి స్థావరాలకి వేళ్లేటట్లు చేయడం అంటే సహజమైన అడవులను పునరుజ్జీవింప చేయడం, గ్రామాలలో పచ్చదనం పెంచడం మూలంగా, ప్రకృతి వనాలు పెంచడం మూలంగా వాటికి అవసరమైన ఆహారం బయట లభించేటట్లు చేయడం. రెండవది వాటి బర్త్ కంట్రోల్‌పై సీరియస్‌గా ముందుకు పోతున్నాం. ఇటీవలనే గౌరవ అటవీశాఖ మంత్రివర్యులు, వ్యవసాయ శాఖ (మేము) కలిసి కూర్చొని స్పేడ్ వర్క్ చేసినాము. అధికారులు ఆల్రెడీ ఆ పని మీద ఉన్నారు. మనం సూత్రప్రాయంగా నిర్ణయించింది ఏమంటే, జిల్లాలలో యానిమల్ క్లినిక్స్ పెట్టడం, ప్రత్యేకంగా కోతుల కోసమే, ఆ క్లినిక్ పెడితే అక్కడ కచ్చితంగా ఆపరేషన్ థియేటర్ అవసరం. దానికి సంబంధించిన పరికరాలు అందుబాటులోకి తీసుకురావాలి కాబట్టి, బాగా కోతుల బెడద ఉండే ప్రాంతాలలో మొదలు పెట్టి తరువాత వాటిని విస్తరించాలనేది మా ప్రయత్నం. దానిని తప్పకుండా అమలులోకి తీసుకువస్తాము.

గౌరవ సభ్యులు సండ్ర వెంకటవీరయ్యగారు ఆయిల్‌పామ్ మొక్కల పరిహారం గురించి ప్రస్తావించారు. దానికి సంబంధించి ప్రతిపాదన వచ్చింది, జీవో విడుదల చేస్తాం, ఫైల్ వచ్చింది. ఇదివరకు 1600 రూపాయలు ఒక ప్లాంటుకి ఉంది. ఆంధ్ర ప్రాంతంలో అది రూ.6283/- ఉంది. మనకు 6377 రూపాయలనే ప్రతిపాదన వచ్చింది.

త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుని జీవో విడుదల చేస్తాము.

అదేవిధంగా క్లస్టర్స్ రీఆర్గనైజేషన్‌కి సంబంధించి గౌరవ సభ్యులు అడిగారు. దీనిపై ఆల్రెడీ కొంత సాధన చేశాము, ముఖ్యమంత్రిగారు ఆదేశానుసారం క్లస్టర్లు ఏర్పాటు చేసేటప్పుడు కొన్ని జిల్లాలలో పదివేల ఎకరాల భూమి ఉండి ఒక క్లస్టర్‌లో వచ్చాయి, నాలుగువేల ఎకరాల భూమి ఉండి ఒక క్లస్టర్‌లో వచ్చాయి. వాటిని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పిన తరువాత రేషనలైజ్ చేయాలని అనుకున్నాం. ఎక్సర్‌సైజ్ చేశాము, ప్రతిపాదనలు వచ్చాయి. గౌరవ ఎమ్మెల్యేలకు, మంత్రులకు లేఖలు రాసి తమ దగ్గర ఉన్న క్లస్టర్ వివరాలు ఇవ్వాలని అడిగాము. మేము శాఖ ద్వారా, డీఏఓల ద్వారా ప్రతిపాదనలు తెప్పించాము, అంతా సిద్ధంగా ఉన్నది. కొద్దిరోజులలోనే క్లస్టర్ రేషనలైజేషన్ పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను.

అదేవిధంగా డేట్(ఖర్జూరం) పామ్ గురించి ప్రస్తావించారు. అక్కడక్కడ ఆసక్తి ఉన్న రైతులు వేస్తున్నారు. దానిని ఒక ప్రధాన పంటలాగా వేసుకోవాలంటే ఆ మోతాదులో ఇంకా చైతన్యం రాలేదు. దాని ఫలితాలు ఎలా ఉన్నాయో అధ్యయనం చేయాలి. ఆయిల్‌పామ్ క్రాప్ రుజువైన పంట. అన్ని రకాలుగా లాభాలున్నటువంటిది. కాబట్టి రైతాంగానికి సాగు చేయమని చెప్పవచ్చు, మనం బాధ్యత తీసుకోవచ్చు. డేట్ పామ్‌కి సంబంధించి విస్తారంగా సాగుచేసే పరిస్థితి ఇప్పుడు ఉందా లేదా అనే దానిపై శాస్త్రవేత్తలతో, సంబంధిత శాఖలతో మాట్లాడి ఆస్కారం ఉంటే కచ్చితంగా దానిని కూడా ప్రమోట్ చేస్తామని మనవి చేస్తున్నాను.

గిరిజనేతర రైతులు ఎవరైతే అదిలాబాద్ జిల్లాలలో భూములు సాగు చేస్తున్నారో వారి పేర్ల మీద ఏజెన్సీ చట్టం కారణంగా వారికి రైతుబంధు రావడంలేదని, వారికి కూడా రైతుబంధు వర్తింపచేసే విధంగా చూడాలని గౌరవ సభ్యులు ప్రస్తావించారు. ఇది పాలసీ డిసిషన్ కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారితో చర్చించి, అవసరమైతే క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందేమో. ఎందుకంటే పట్టాలేని రైతులకు ఇవ్వాలి కాబట్టి. దానిపై తప్పకుండా ఆలోచన చేస్తామని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశాలన్నింటిని వివరణ ఇచ్చినట్లు నేను భావిస్తున్నాను.

షుగర్‌కేన్ కల్టివేషన్, క్రషింగ్ పేమెంట్స్ మొదలైన అంశాలు ఇండ్రస్ట్రీస్ శాఖ క్రిందకు వస్తాయి. అది నా పరిధిలో లేదు కాబట్టి సమగ్రమైన సమాధానం ఇవ్వలేని పరిస్థితి. నాకు దానిపై అవగాహన కూడా లేదు. సమాచారం తీసుకుని ఇవ్వాల్సి వస్తుంది. సభ్యులు కోరితే సమాచారం తీసుకుని నేను లిఖితపూర్వకంగా పంపిస్తాను. అదే విధంగా మీరు సంగారెడ్డిలో కళాశాల గురించి అడిగారు. కళాశాల భవనం కోసం భూములు తీసుకున్నప్పుడు రైతుల పిల్లలకు ఇస్తామని చెప్పారా? ఆ అంశానికి సంబంధించిన వివరాలు ఇస్తే నేను కనుక్కుని నిజంగానే ప్రభుత్వం గతంలో కమిటై ఉంటే తప్పకుండా దానిని అమలు చేద్దాం.

8.40 రా. **శ్రీ మల్లు భట్టి విక్రమార్క**:- అధ్యక్షా, మంత్రిగారు ఊరు పేరు అడిగారు అది గోకినపల్లి గ్రామం, ముదిగొండ మండలం. మిర్చి పంటకు సంబంధించి బండ్రేపల్లి, వల్లభి .. ముదిగొండ మండలం, రైతు పేరు వర్షవాయి వీరబాబు.

శ్రీ ఎస్.నిరంజన్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు భట్టిగారు రెండు గ్రామాల పేర్లు చెప్పారు. ఆ పేర్లను మా అధికారులు నోట్ చేసుకున్నారు. తక్షణం మా డీఏఓ మరియు సంబంధిత ఏఓ గార్లతో సమాచారాన్ని తెప్పించుకొని నేను వారికి లిఖితపూర్వకంగా సమాధానం పంపిస్తాను. డ్రిప్‌కు అదనంగా కొంత ఫండ్‌ను కేటాయించమని సభ్యులందరూ కోరుతున్నారు కాబట్టి ఆ విషయాన్ని ఆర్థిక శాఖ మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి కొంత ఇంక్లూజన్ కోసం ప్రయత్నం చేస్తాను.

MR. DEPUTY SPEAKER:- I request the Minister for Food and Civil Supplies to give the reply to the Demands for Grants on Civil Supplies Administration.

శ్రీ గంగుల కమలాకర్(కరీంనగర్):- అధ్యక్షా, పౌర సరఫరాల శాఖ అంటే ప్రతి నిత్యం అప్రమత్తంగా ఉంటూ 24/7 ప్రజలకు సేవలందించేందుకు ఎప్పుడైనా ముందుంటుంది. కరోనా సమయంలో కూడా మా శాఖ అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా లాక్‌డౌన్ ఉన్నప్పటికీ సమర్థవంతంగా పనిచేసి పౌరసరఫరాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారని తెలియజేస్తూ ముఖ్యమంత్రి గారి

ఆదేశానుసారం పనిచేయడం జరిగింది. ఒక రైతు పంట మొదలు పెట్టిన తన సైకిల్ మొదలై మరలా ఆ సైకిల్ ఎప్పుడు క్లోజ్ అవుతుందంటే తాను పండించిన పంటను అమ్ముకుని సదరు పంట డబ్బులు వారి అకౌంట్లలో పడిన తరువాతనే ఆ రైతు యొక్క సైకిల్ పూర్తి అవుతుంది. పౌర సరఫరాల శాఖ సమర్థవంతంగా పనిచేయడమంటే రైతు పండించిన పంటను ఒకటి ప్రొక్యూర్‌మెంట్ చేయడమైతే రెండవది పేద ప్రజలందికీ కడుపు నిండా భోజనం కావాలనే గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశానుసారం ప్రతి ఒక్క పేదవాడికి కడుపునిండా భోజనం పెట్టేటందుకు పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం ద్వారా అమలు చేస్తున్నాము.

ఇంకొకటి పేదలకు పిడిఎస్ బియ్యం రావాలంటే ఫుడ్ సెక్యూరిటీ కార్డు రావాలి. అందువల్ల ప్రధానంగా పేదవాడిని గుర్తించడం, అర్హులైన పేదలందరికీ ఈ యొక్క రేషన్ కార్డులివ్వడం వంటివి చేయాల్సి ఉంటుంది. కరోనా సమయంలో ఎక్కడా ఇబ్బంది కాకుండా నిత్యావసరమైన గ్యాను సిలిండర్లను కూడా ప్రజలకు సరఫరా చేయడం జరిగింది. ఈ రాష్ట్రంలో మొత్తం ఒకకోటి 16 లక్షల కనెక్షన్‌లు ఉన్నాయి. ప్రతిరోజు రాష్ట్రంలో రెండు లక్షల సిలిండర్ల డిమాండు ఉంటుంది. లాక్‌డౌన్ సమయంలో అన్ని ఫిల్లింగ్ స్టేషన్‌లు బంద్ ఉన్నప్పటికీ మా పౌరసరఫరాల శాఖ సిబ్బందితో మూడు షిఫ్టులు పని చేయించుకొని ఏ ఒక్క ఇంటికి గ్యాను సిలిండరు సరఫరా ఆలస్యం కాకుండా మా పౌరసరఫరాల శాఖ సమర్థవంతంగా పని చేసింది. అంటే ప్రతిరోజు రెండు లక్షల సిలిండర్లతోబాటు కరోనా సమయమున్న ఆ రెండున్నర నెలలోపు సుమారు 48 లక్షల సిలిండర్లను రీ ఫిల్లింగ్ చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాము. నిత్యావసర వస్తువులను అందుబాటులో ఉంచడంతోబాటు వాటి ధరలు కూడా పెరగకుండా చూడటం జరిగింది.

గౌరవ ముఖ్యమంత్రి గారి కృషితో ఈరోజు భూమికి బరువయ్యేంత వరి పంట మన రాష్ట్రంలో పండింది. భూమి పెరగలేదు గాని ఇంత పంట పండినందుకు కేసీఆర్ గారి మీద ప్రజలకు నమ్మకం పెరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఇదే బూభాగం మీద పౌరసరఫరాల శాఖ ప్రొక్యూర్‌మెంటు చేసిన ధాన్యం 2013-14లో 24 లక్షల మెట్రిక్ టన్నులు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత భూమి పెరగలేదు కానీ ప్రొక్యూర్‌మెంటు చేసిన ధాన్యం మాత్రం ఒక కోటి 40 లక్షల మెట్రిక్ టన్నులు. అంటే భూభాగం పెరగకపోయినా గౌరవ ముఖ్యమంత్రిగారు 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు, రైతుబంధు వంటివి ఇవ్వడం వలన రైతులకు నమ్మకం పెరగడంతోబాటు అద్భుతంగా పంటలు పండాయి. అంత పంట పండి మన దగ్గర మిల్లింగ్ కెపాసిటీ లేకపోయినా వారిచేత 24 గంటలు పని చేయించుకొని ఒకకోటి 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లింగ్ చేయించుకోవడం జరిగింది. గతంలోనైతే రైతు పండించిన పంటను ప్రొక్యూర్ చేసుకున్న తరువాత సదరు రైతులు డబ్బుల కోసం వేచి చూడాల్సి వచ్చేది, లేదంటే మధ్యవర్తులను ఆశ్రయిస్తే వారి దగ్గరి నుంచి సరైన డబ్బులు రాకధర్నాలు చేసే పరిస్థితి ఒకప్పుడు ఉండేవి. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత ప్రొక్యూర్‌మెంటు సిస్టంలో అద్భుతమైన సంస్కరణలు తీసుకొచ్చి రైతు తాను పండించిన పంటను ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా ఓపిఎమ్ఎస్ (Online Procurement Management System)ను డెవలప్ చేసుకొని రైతుకు తన అకౌంటుకే నేరుగా డబ్బులు వచ్చే విధంగా రైతుకు 48 గంటల నుంచి 60 గంటల లోపల వారి అకౌంట్లలో డబ్బులు వేసిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. 2013-14లో గత పాలకులు 24 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రొక్యూర్ చేస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత మా టీఆర్ఎస్ ప్రభుత్వం మొన్నటివరకు ఒకకోటి 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రొక్యూర్ చేసిన తరువాత కూడా కేవలం మొన్నటి వానాకాలంలోనే 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రొక్యూర్ చేయడం జరిగింది.

ప్రొక్యూర్‌మెంటు అనేది దేశంలోని అన్ని రాష్ట్రాలలో జరుగుతున్నది. కానీ దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఓపిఎమ్ఎస్ జరగడం లేదు, అది కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే మినిమం సపోర్ట్ ప్రైస్‌తో రైతు పండించిన ప్రతి గింజను ఇప్పటివరకు కొనుగోలు చేస్తూ వచ్చాము. మన పక్కన ఉన్న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం మినిమం సపోర్ట్ ప్రైస్ ఉన్నప్పటికీ అంటే ఎకరానికి 30 క్వింటాళ్ల వరి ధాన్యం పండితే రైతులు

పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసే ఆర్థిక పరిస్థితి లేనందున ఎకరానికి 15 క్వింటాళ్లు మాత్రమే అక్కడి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనే క్యాపింగ్ పెట్టడం వలన సదరు రైతు వెయ్యి రూపాయలకు క్వింటాలు వరి ధాన్యం చొప్పున అమ్ముకునే పరిస్థితి ఉండటంతో కొంత మంది తెలంగాణ రాష్ట్రానికి ఆ ధాన్యాన్ని తీసుకొచ్చి అమ్ముకున్నారు. కానీ రైతులు పండించిన పంట మొత్తాన్ని మినిమం సపోర్ట్ ప్రైస్‌కు కొనుగోలు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలియజేస్తున్నాను. అందుకే ఇప్పటివరకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా సుమారు 5 కోట్ల 56 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గడచిన ఏడున్నర సంవత్సరాలలో కొనుగోలు చేసి ఒక చరిత్ర సృష్టించింది. రైతు పండించిన పంటను వెంటనే ప్రభుత్వం మినిమం సపోర్ట్ ప్రైస్‌కు కొనుగోలు చేసి సజావుగా ఎక్కడా ఇబ్బంది లేకుండా తాను పండించిన పంటకు వెంటనే డబ్బులు వారి అకౌంట్లలో వేస్తే సదరు రైతులందరూ చాలా సంతోషాన్ని వ్యక్తం చేయడం మాకు గర్వ కారణమని తెలియజేస్తున్నాను.

8.50 రా. అధ్యక్షా, ఇంకోటి పిడిఎస్ (Public Distribution System-PDS). ఆకలితో ఎవరూ అలమటించవద్దని బ్రహ్మాండంగా పిడిఎస్ సిస్టాన్ని తెలంగాణ రాష్ట్రం అవలంబిస్తోంది. గతంలో తెలంగాణ రాష్ట్రం రాకముందు ప్రభుత్వాలు నడిచాయి. కానీ, ఏ కుటుంబంలోనైనా ఎంతమంది ఉన్నారనేది వారికి అవసరం లేదు, కుటుంబానికి 20కిలోల కంటే ఎక్కువ ఇవ్వం. ప్రతి వ్యక్తికి నాలుగు కిలోలు మాత్రమే ఇస్తూ, కుటుంబంలో ఎంతమంది ఉన్నప్పటికీ, కుటుంబానికి గరిష్టంగా 20కిలోల కంటే ఎక్కువ ఇచ్చేవారు కాదు. దాంతో ఏదైనా కుటుంబంలో ఎక్కువ మంది పిల్లలుంటే, ఆ కుటుంబం అకలితో పడుకునే పరిస్థితి ఉండేది. కానీ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు మీ ఇంట్లో ఎంతమంది ఉన్నప్పటికీ, ఒక్కొక్కరికీ ఆరు కిలోల చొప్పున పది మంది ఉంటే, 60 కిలోలు ఇవ్వడం వల్ల ఈరోజు ఒక్కొక్క ఇంటికి, కుటుంబంలో ఎక్కువ మంది ఉన్న చోట ఒక్కొక్కరు రెండు, మూడు బస్తాలు తీసుకువెళ్లే పరిస్థితి ఉంది. అంటే తెలంగాణ రాష్ట్రం వచ్చిన ఏ పేదవాడు ఆకలికి అలమటించకుండా ఉండేందుకు ఈ రేషన్ బియ్యం ఇవ్వడం జరుగుతోంది.

అధ్యక్షా, తెలంగాణ రాకముందు ఈ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లో నెలకు కేవలం 1.34లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇచ్చినటువంటి పరిస్థితి ఉండేది. అదేవిధంగా తెలంగాణ వచ్చాక దానిని పరిశీలిస్తే ఇప్పుడు సుమారు 1.83లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పిడిఎస్ ద్వారా అందజేయడం జరుగుతుంది. దాంతో అదనంగా మనం రూ.406కోట్లు కేటాయించడం జరిగింది. అధ్యక్షా, కొవిడ్ వచ్చినప్పుడు పేదవారు చాలామంది ఇబ్బంది పడ్డారు. అప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు Direct Beneficiary Transfer అని తీసుకురావడం జరిగింది. దాంతో ప్రతి ఒక్క రేషన్ కార్డు హోల్డర్స్ అందరికి కూడా రూ.1500/-లు ఇచ్చిన ఘనత కె.సి.ఆర్. గారిది. ఇటువంటిది దేశంలో ఎక్కడా లేదు. వారికి 15కిలోల బియ్యం ఇచ్చుకుంటూ, రూ.1500/-లు ఇవ్వడం వల్ల రూ.2,455కోట్లు ఖర్చు అయ్యాయి. అప్పుడు ప్రైవేట్ పాఠశాలలు కూడా మూసివేయబడ్డాయి. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసేటువంటి ఉపాధ్యాయులకు వేతనాలు లేక వారు ఆకలికి అలమటించిపోతున్న పరిస్థితి చూసి వారికి ప్రతి ఒక్కరికి 25కిలోల బియ్యం మరియు రూ.1500/- ఇచ్చినటువంటి ఘనత కె.సి.ఆర్. గారిది. దానివల్ల ఎక్కడా ఆకలి చావులు లేకుండా చూసింది ఈ ప్రభుత్వం. దానికోసం సుమారు రూ.60కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

గతంలో ఈ పిడిఎస్‌ను పరిశీలిస్తే పేద ప్రజలకు చెందాల్సిన ఈ బియ్యాన్ని మొత్తం రాత్రికి రాత్రే అమ్ముకున్నారని, పక్కదారి పట్టాయని, బ్లాక్ మార్కెట్‌కు వెళ్లాయని చాలాసార్లు చెబుతుండేది. అందుకే తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత పేదవాడి కడుపు నింపేందుకు మాత్రమే ఈ బియ్యం వాడుకోవాలి. లేకపోతే ప్రభుత్వానికి రిటర్న్ ఇవ్వాలనే నిబంధన పెట్టడం వల్ల ఈ బియ్యం ఎట్టి పరిస్థితుల్లో బ్లాక్ మార్కెట్‌కు ఎక్కడా వెళ్లడం లేదు.

అధ్యక్షా, ప్రముఖంగా రెండు కాంట్రాక్టులు ఉంటాయి. అందులో ఒకటి స్టేజ్-1 కాంట్రాక్ట్, మరోటి స్టేజ్-2 కాంట్రాక్ట్. బియ్యం రైస్ మిల్లుల నుండి నేరుగా పౌర

సరఫరాల డిపార్ట్‌మెంట్ గోదాం గానీ, ఎఫ్‌సిఐ గోదాం గానీ వెళ్తాయి. ఆ గోడౌన్ నుండి మండల్ లెవల్ స్టాక్ పాయింట్స్‌కి వెళతాయి. తెలంగాణ రాష్ట్రం రాకముందు ఈ మధ్య దారిలోనే లారీలకు లారీలు మాయమయ్యేటువంటి పరిస్థితి ఉండేది. అక్కడి నుండి చౌకధరల దుకాణాలకు వెళ్తుండేవి. చౌకధరల దుకాణాల నుండి మళ్లీ వేరే బ్లాక్ మార్కెట్ తరలిపోతుండేవి. అలా పేదవాడి బియ్యం కూడా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోయే పరిస్థితి ఉండేది. అందుకే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఎక్కడ కూడా ఒక్కక్వింటాల్ బియ్యం కూడా బ్లాక్ మార్కెట్ పోవద్దని ఎన్నో సంస్కరణలు తీసుకురావడం జరిగింది. అందుకే ప్రతి ఒక్క కార్డ్ హోల్డర్‌ను ఆధార్‌కు అనుసంధానం చేయడం జరిగింది. సుమారు 2.87కోట్ల మంది లబ్ధిదారుల్లో ఇప్పటికే సుమారు 94.32లక్షల మందిని ఆధార్‌కు అనుసంధానం చేయడం జరిగింది. ఇలా రేషన్ కార్డులు ఆధార్‌తో అనుసంధానం చేయడం వల్ల ఆ ఆధార్ కార్డులో ఎంత మంది సభ్యులుంటారు, వారికి ఎన్ని క్వింటాళ్ల బియ్యం సరఫరా చేయడం జరుతోందనే క్లియర్ లెక్క ఉంటుంది. అలా 33 జిల్లాల్లో పిడిఎస్ కార్యకలాపాలు పూర్తిగా కంప్యూటరైజ్డ్ చేయడం జరిగింది.

అలాగే supply chain system. మన తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 17,034 చౌకధరల దుకాణాలు ఉన్నాయి. మొత్తం 170 ఎమ్.ఎల్.ఎస్. (Mandal Level Stock-MLS) పాయింట్స్ ఉన్నాయి. దీని ద్వారానే చౌక ధరల దుకాణాలకు బియ్యం వెళ్తుంటాయి. ఇలా 170 మండల్ లెవల్ పాయింట్స్ నుండి 1,417 లారీల ద్వారా 17,000 మార్గాల గుండా 17,034 చౌకధరల దుకాణాలకు బియ్యాన్ని సరఫరా చేస్తాం. ఈమధ్యన ప్రతి ఒక్క వాహనాన్ని జియో ట్రాకింగ్ చేస్తాం. ఎక్కడైనా మధ్యలో ఏదైనా లారి పది నిమిషాలు గనుక ఆగితే వెంటనే అక్కడ ఎవరో బస్తాలు దించుతున్నారని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కి అలారం వస్తుంది. ఈ మార్గాన్ని మొత్తం కూడా కమాండ్ కంట్రోల్ సెంటర్ పర్యవేక్షిస్తుంది. మనం ఎంచుకున్న మార్గంలో పోతుందా, లేదంటే పక్కదారి పడుతుందా అని కమాండ్ కంట్రోల్‌కు అలారం వస్తుంది. అంటే, ఒక్కక్వింటాల్ కూడా బ్లాక్ మార్కెట్‌కు పోయే అవకాశం ఉండకుండా బ్రహ్మాండమైన సంస్కరణలు తీసుకువచ్చాం.

గతంలో చౌక ధరల దుకాణంలో కూడా ఎవరిపేరో చెప్పుకొని ఆ బియ్యాన్ని అమ్ముకునే పరిస్థితి ఉండేది. కానీ, ఈరోజు మంచి సంస్కరణలు తీసుకువచ్చాం. అందులో భాగంగా థంబ్ కానివ్వండి, ఐరిష్ కానివ్వండి, ఓటిపి ద్వారా గానీ గొప్ప సంస్కరణలు తీసుకురావడం జరిగింది. రేషన్ బియ్యాన్ని తీసుకోవాలంటే తాను వ్యక్తిగతంగా వచ్చి, తన కార్డు చూపించి, ఆ కార్డును ఆధార్‌కి అనుసంధానం చేయడం వల్ల నిజమైన లబ్ధిదారుడైతే ఆ థంబ్ వల్ల వెంటనే తనకు బియ్యం అందజేయడం జరుగుతుంది. నిజమైన లబ్ధిదారుడు కాకపోతే అతనికి ఆ బియ్యం అందజేయబడవు. నిజమైన అర్హులకు మాత్రమే ఈ బియ్యం చెందాలని గొప్ప సంస్కరణలు తీసుకువచ్చాం. ఒకవేళ తన థంబ్ పని చేయకపోతే, తన కనుపాపలతోని గుర్తించే విధంగా ఈరోజు మనం సిస్టమ్‌ను తయారు చేసుకున్నాం. ఒకవేళ తన థంబ్ పని చేయకుండా, కనుపాపలు కూడా పని చేయకపోతే తన ఫోన్ నెంబర్ చెబితే ఫోన్‌కు ఒటిపి వచ్చి తను బియ్యం తీసుకునే విధంగా ఇ-పాస్ మిషన్ ద్వారా గొప్ప సంస్కరణలు తీసుకురావడం జరిగింది.

అధ్యక్షా, మొత్తం 17,000 మార్గాలను జియో ఫెన్సింగ్ చేయడం జరిగింది. మన రాష్ట్రంలో అవలంబిస్తున్న ఈ జియోఫెన్సింగ్ సిస్టాన్ని చూసి , ఇతర రాష్ట్రాలు మన రాష్ట్రంలోని కమాండ్ కంట్రోల్ సిస్టాన్ని చూసి వాళ్ల, వాళ్ల రాష్ట్రాల్లో ఇంప్లిమెంట్ చేస్తున్నారంటే మన రాష్ట్రంలోని ఈ పౌర సరఫరాల శాఖ పేదవాడికి బియ్యం అందజేయడంలో ఎంత సమర్థవంతంగా పనిచేస్తుందో తెలుసుకోవచ్చు. ప్రతి సెంటర్‌లో సిసి టివిలు ఏర్పాటు చేశాం. ఒక్కక్వింటాల్ కూడా బయటకు పోకుండా చాలా అద్భుతంగా పనిచేశాం.

అధ్యక్షా, ఇంకోటి టి-వాలెట్ సర్వీస్‌ను కూడా అందుబాటులోకి తీసుకువచ్చాం. దీనిద్వారా లబ్ధిదారుడి వద్ద నగదు లేకున్నా కూడా టి-వాలెట్ సర్వీస్‌ను ఉపయోగించుకునే విధంగా చేశాం. ముఖ్యంగా పోర్టబులిటీ. ఈ పోర్టబులిటీని మన రాష్ట్రంలో అద్భుతంగా ఇంప్లిమెంట్ చేయడం జరిగింది. ఉదాహరణకు ఒక వ్యక్తి రేషన్ కార్డు

మహబూబ్‌నగర్‌లో ఉంటే, తాను ఆదిలాబాద్‌లో పని చేస్తుంటాడు. తాను రేషన్ తీసుకోవాలంటే తాను ఆదిలాబాద్ నుండి మహబూబ్‌నగర్ వచ్చే పరిస్థితి లేదు. అందుకే ఆధార్ అనుసంధానం అయింది కాబట్టి, పోర్టబులిటీ ద్వారా అక్కడే రేషన్ తీసుకునే అవకాశం కల్పించింది మన ప్రభుత్వం. ఒకవేళ ఒక కార్డు కింద నలుగురు ఉంటే, ఇద్దరు ఆదిలాబాద్‌లో ఉండి, ఇద్దరు మహబూబ్‌నగర్‌లో ఉంటే అక్కడ ఇద్దరు తీసుకోవచ్చు, ఇక్కడ ఇద్దరు తీసుకునే విధంగా పోర్టబులిటీ ద్వారా అవకాశం కల్పించాం. అది చాలా అద్భుతంగా పని చేసింది. ఇప్పటి వరకు మనం ఇ-రేషన్ పోర్టబుల్ ద్వారా 8,16,50,605 లావాదేవీలు చేయడం జరిగింది. అలాగే దానిద్వారా 22,11,578 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేయడం జరిగింది.

అలాగే భారతదేశంలో ఎక్కడ ఉన్నా కూడా బియ్యం తీసుకునే విధంగా ఒకే దేశం-ఒకే రేషన్ అనే విధంగా సమర్థవంతంగా ఈ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించింది. హైదరాబాద్‌లోని కార్డు హోల్డర్ బాంబేలో కూడా రేషన్ బియ్యం తీసుకునే విధంగా 10872 లావాదేవీల్లో సుమారు 141 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఒక దేశం-ఒక రేషన్ ద్వారా అందించడం జరిగింది. ఇంత పకడ్బందీ సిస్టమ్ చేయడం వల్ల మన రాష్ట్రానికి ఒక గొప్ప పేరు వచ్చింది. అందుకే గతంలో చౌక ధరల దుకాణానికి వెళితే వెయ్యి క్వింటాళ్లకు 990 క్వింటాళ్లు ఖర్చు అయ్యాయని చెప్పేవారు. కానీ, ఇంతమంచి సమర్థవంతమైన సిస్టమ్ తీసుకురావడం వల్ల 99 శాతం వినియోగించుకునే స్థానంలో 90 శాతం వినియోగించే పరిస్థితి వచ్చిందంటే, ఇలా 10శాతం బియ్యాన్ని సేవ్ చేయడం వల్ల ఈరోజు తెలంగాణ రాష్ట్రానికి చాలా ఆదాయం వచ్చినట్లుగా భావిస్తున్నాం.

అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కేసీఆర్ గారి ఆదేశంతో విద్యార్థుల భోజనాలకు సన్నబియ్యం సరఫరా చేయడం జరిగింది. 4,119 విద్యార్థుల వసతి గృహాలకు 9,23,682 విద్యార్థులకు 12,832 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని తెలంగాణ బిడ్డలకు అందజేయడం జరుగుతోంది.

9.00 రా. అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత సన్నబియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టింది కేవలం కేసీఆర్ ప్రభుత్వమే. ప్రతి హాస్టళ్ళకు సన్నబియ్యాన్ని సరఫరా చేసి, పేదపిల్లల ఆకలి తీరుస్తున్న ఘనత కేసీఆర్ గారి ప్రభుత్వానిదే. ఈరోజు 4119 హాస్టళ్ళలో 9,23,682 విద్యార్థులకు 12,831 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని అందిస్తున్నాము. అదేవిధంగా మిడ్ డే మీల్స్ కార్యక్రమం కూడ అద్భుతంగా జరుగుతుంది. భారతదేశంలో హాస్టళ్ళకు సన్నబియ్యం సరఫరా చేసిన ఏకైక రాష్ట్రం మన తెలంగాణా అని నేను గర్వంగా చెపుతున్నాను.

రేషన్ కార్డులు - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తెలంగాణా విడిపోయినపుడు మన రాష్ట్రంలో ఉన్న నిరుపేదలందరినీ కేంద్రప్రభుత్వం యాక్సెప్ట్ చేయలేదు. మీ రాష్ట్రంలో ఇంతకన్నా ఎక్కువ నిరుపేదలు ఉండరు, మీ రాష్ట్రానికి 53, 63,096 రేషన్ కార్డులకు మాత్రమే అర్హత ఉంది, మిగతా వారికి అర్హత లేదు అని కేంద్రప్రభుత్వం ఆరోజు 53 లక్షల రేషన్ కార్డులను మాత్రమే కేటాయించింది. అంటే 2014 సం.లో దాదాపు 1 కోటి 91 లక్షల మందిని మాత్రమే పేదలుగా గుర్తించామని, వారే రేషన్ బియ్యానికి అర్హులని కేంద్రప్రభుత్వం చెప్పింది. కానీ గౌరవ ముఖ్యమంత్రిగారు మీరు (కేంద్రప్రభుత్వం) ఇచ్చిన నిరుపేదల లిస్టు తప్పు, మా దగ్గర 53 లక్షల మంది కాదు, చాలా మంది నిరుపేదలు ఉన్నారు, మీరు ఇవ్వకపోయినా ఈ రాష్ట్ర ప్రభుత్వమే వారి బాధ్యత తీసుకుంటది అని అదే సంవత్సరం అంటే 2014లో SFSA (State Food Security Act) క్రింద అదనంగా 35,79,480 రేషన్ కార్డులు ఇచ్చి దానికి 8919563 యూనిట్లు పెంచారు. కేంద్రప్రభుత్వం National Food Security Act క్రింద 53 లక్షల రేషన్ కార్డులు ఇస్తే, గౌరవ ముఖ్యమంత్రి గారు కేంద్రప్రభుత్వం ఇచ్చిన దానికన్నా రెండింతలు ఎక్కువ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందే తీసుకుంటే మిగతా వారికి ఆహారం దొరికే పరిస్థితి ఉండదు. ఇలా ప్రతి సంవత్సరం 2017 సం.లో 31,190, 2018 సం.లో 19,113, 2020 సం.లో 99,570 ఇలా నిరుపేదలను గుర్తించుకుంటూ రేషన్ కార్డులను ఇస్తున్నారు. ఇది రికార్డుల్లో

ఉంది అధ్యక్షా. జూన్, 2021సం.లో గౌరవ ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన జరిగిన ఒక కేబినెట్ సమావేశంలో చాలా మందికి రేషన్ కార్డులు పెండింగు ఉన్నాయి అనే విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చాము అధ్యక్షా. ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందిస్తూ, ఇంత వరకు రేషన్ కార్డులకోసం దరఖాస్తు పెట్టుకున్న వాళ్ళందరికీ ఇచ్చేయండి అని ఆదేశాలు ఇచ్చారు. ఆ ఒకటే రోజు 3,11,025 రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది. మన రాష్ట్రంలో ఉన్న 3 కోట్ల 80 లక్షల మంది జనాభాలో దాదాపు 2 కోట్ల 90లక్షల మందికి ఈరోజు రేషన్ కార్డులు ఉన్నాయని గర్వంగా తెలియజేస్తున్నాను. పేదవారు ఆకలితో అలమటించకూడదని రేషన్ కార్డులను అందించడం జరిగింది. ఇది తెలంగాణ ప్రభుత్వం యొక్క ఘనత అధ్యక్షా. చివరిగా కొంతమంది కట్ మోషన్స్ గురించి ప్రస్తావించారు. కొంతమంది సభ్యులు బియ్యం అక్రమ రవాణా అవుతుంది అన్నారు. ఈ ప్రభుత్వంలో దొడ్డిదారిన బ్లాక్ మార్కెట్‌కు పేదవారి బియ్యం ఒక్కగింజ కూడా పోదు. మేము ఒక విశ్రాంత సైనిక అధికారిని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ ఆఫీసరుగా పెట్టుకున్నాము. ఆయన కింద ఐదుగురు డి.ఎస్.పిలు, పదిమంది ఎస్.ఐలు పనిచేస్తూ, నిరంతరంగా పర్యవేక్షిస్తుంటారు. బ్లాక్ మార్కెటుకు తరలిస్తున్న సన్నబియ్యాన్ని పట్టుకున్నాము అని పేపర్లో వచ్చిందంటే బ్లాక్‌మార్కెట్‌ను నియంత్రిస్తున్నట్టేగా అధ్యక్షా. ఆ అధికారులు సమర్ధవంతంగా పనిచేస్తూ ఇప్పటివరకు జప్తు చేసిన బియ్యం విలువ సుమారు రూ.50 కోట్ల 20 వేలు, జప్తు చేసిన ధాన్యం ఇప్పటికి 24,000 క్వింటాళ్ళు, జప్తు చేసిన పి.డిఎస్ ధాన్యం 1,50,000 క్వింటాళ్ళు.

చివరగా కరోన విపత్తులో కూడా మా తెలంగాణ ప్రభుత్వం పేదలకు నిత్యావసర వస్తువులను సరఫరా చేసింది. నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా చర్యలు తీసుకుంది. రోజు గౌరవ ముఖ్యమంత్రిగారు మా శాఖకు ఈ బడ్జెట్‌లో సుమారు 18 కోట్ల 58లక్షలను కేటాయించారు. గతంలో కంటే రూ.500 కోట్లను అదనంగా ఇచ్చారు. రేట్లు పెరిగాయి, యూనిట్లు పెరిగాయి కాబట్టి ఇచ్చారు. మేము గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేసేది ఏంటటే , కరోనా పరిస్థితుల్లో/గ్యాస్ సిలిండర్ల పంపిణీలో కానీవండి, ప్రొక్యూర్‌మెంటులో కానీ, పి.డి.ఎస్ డిస్ట్రిబ్యూషన్‌లో కానీ ఎక్కడా ఇబ్బంది లేకుండా సివిల్ సప్లైస్ డిపార్టుమెంటు సమర్ధవంతంగా పనిచేసింది. ఇందులో ఏమైనా కట్ మోషన్లు ఉంటే దయచేసి విత్ డ్రా చేసుకుని ఈ పద్దును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

పౌర సరఫరాకు సంబంధించి రూ.1550 కోట్లు కేటాయించాము. సెక్యూరిటీకి సంబంధించి రూ.ఏడు కోట్లు, వినియోగదారులకు కోర్టు కేసుల విషయమై రూ.19 కోట్లు, చివరిగా తూనికలు, కొలతలు– వేయింగ్ మెషీన్లలో ఇబ్బంది ఉంటుందని, అవి సమర్ధవంతంగా పనిచేయడానికి రూ.18 కోట్ల 70 లక్షలు కేటాయించావము. మొత్తంగా రూ.1858,50,20,000ల ఈ డిమాండ్ నెం.38ని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER :- Any clarificartions?

శ్రీ నన్నపనేని నరేందర్ (వరంగల్ ఈస్ట్) :- అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటూ, రాష్ట్రంలో ఉన్నటువంటి రైసు మిల్లర్లకు, సివిల్ సప్లైస్ శాఖకు మధ్య ఓ సాలె పురుగు గూడులాగా అవినాభావ సంబంధం ఉంటుంది. ఆ ఇండస్ట్రీ మీద 20,000 కుటుంబాలు ఆధారపడి ఉన్నారు అన్నది నగ్నసత్యం. ధాన్యం మిల్లింగు చేసి ప్రజాపంపిణీ వ్యవస్థకు మిల్లర్లు సహకరిస్తూ ఉంటారు. అయితే రాష్ట్రంలో వీరికున్నటువంటి ప్రధానమైన సమస్య కరెంటు. అది LT 99 HP దానివల్ల ఇప్పుడు కేంద్రంలో కొత్తగా విధించినటువంటి షరతులు ఏవైతే ఉన్నాయో FRK (Fortified Rice Kernels) Machinery వేసుకోవాలని, Sortex Machinery వేసుకోవాలనే కొత్త షరతులను విధించిందో అది LT 99 HP ద్వారా చేయలేని పరిస్థితి. దానివల్ల ప్రతిఒక్క మిల్లరుకు సంవత్సరానికి ఆరు లక్షల రూపాయలు అదనంగా ఖర్చు అవుతుంది. గతంలో 2020సం.లో గౌరవ ముఖ్యమంత్రిగారు రైసు మిల్లర్లు అందరితో ఒక సమావేశం ఏర్పాటు చేసి, ఆ సమావేశంలో LT 99 HP ఉన్నటువంటి వాళ్ళకు 150 HP ఇస్తామని హామీ ఇచ్చారు. దానికనుగుణంగా సివిల్ సప్లైస్ మినిస్టరుగారిని కోరేది ఏమిటంటే, ఆ 20,000 కుటుంబాల వారు కూడ

తెలంగాణా బిడ్డలే, వారు మనందరికీ పూర్తిగా సహకరిస్తున్నారు కాబట్టి వీలైనంత త్వరితగతిన LT 150 HP ని చేయాలని తమరి ద్వారా సివిల్ సప్లైస్ మినిస్టరుగారిని కోరుతున్నాను.

9.10 రా. ప్రధానంగా రెండు సమస్యలున్నాయి అధ్యక్షా. మొన్న జరిగినటువంటి రబీ 2020-21 సీజన్‌కిగాను బాయిల్డ్ రైస్ కొనే విషయంలో రైస్ మిల్లర్లు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించి, ధాన్యాన్ని కొనుగోలు చేశారు. వడగళ్ల వానల వల్ల వారికి నష్టం జరిగి రేకులు ఎగిరిపోయి, గోడలు కూలి వారు సేకరించిన ధాన్యానికి నష్టం జరిగింది. దాని వల్ల ఆ ధాన్యం మీద ఆధారపడిన హమాలీలుగాని, గుమాస్తాలు నష్టపోవడం జరిగింది. అయితే రైస్ మిల్లర్లు చాలామంది జీవనోపాధి కొరకు ఆ రైసు మిల్లులను పెట్టుకోవడం వల్ల చాలా దెబ్బతిని ఉన్నారు.

మా జిల్లాలో ఎఫ్.సి.ఐ నుండి బాయిల్డ్ రైస్ ఖరీదు చేస్తున్నారు. టార్గెట్ ప్రకారం చూస్తే, హైదరాబాద్ తరువాత మా జిల్లానే అతి పెద్దది. అవిభక్త వరంగల్ జిల్లాలో టార్గెట్ ప్రకారం చేస్తున్నాగాని రైస్ మిల్లర్లకు కావలసినంత ఉపాధిగాని, వర్క్‌గాని సరిపోవడం లేదు. మిగులుగా ఉన్నటువంటిది, first come first serve పద్ధతిలో, టార్గెట్ ప్రకారం మా అవిభక్త వరంగల్ జిల్లాకు ప్రయారిటీ ఇవ్వాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తూరుపు జయప్రకాష్ రెడ్డి :- అధ్యక్షా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. వైట్ రేషన్ కార్డుల మీద రైస్ అయితే ఇస్తున్నారు. కాని ప్రజలు ఏమి కోరుతున్నారంటే ఇప్పుడున్న రేట్ల ప్రకారం చూస్తే ప్రైవేట్‌లో కొనలేని పరిస్థితి. ఆయిల్,షుగర్, కిరోసిన్, పప్పులుగాని, ఉప్పు, పసుపు, కారంకి సంబంధించిన వస్తువులు బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు కూడా ఇస్తే బాగుంటుందనే ఒక డిమాండ్ ప్రజల్లో ఉంది. ఇది గతంలో కూడా ఇచ్చేవారు. మరి ఏ కారణంతోనో నేడు ఇవ్వలేకపోతున్నారు. గతంలో సివిల్ సప్లైస్ శాఖ మంత్రిగా ఉన్న మా శ్రీధర్‌బాబుగారు ఉన్న సమయంలో ఆ ప్రకారంగా ఇచ్చేవారు. దీనిని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుపోయి, తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

బియ్యంతోపాటు పక్కన కూర కూడా ఉండాలి కదా. పెద్ద మనసుతో ఆలోచించి, ఇది కూడా ఇస్తే బాగుంటుందని నేను కోరుతూ, రాష్ట్రం వచ్చిన తరువాత ఒక డిమాండ్ ఉంది. ఈ రేషన్ డీలర్స్‌కి సంబంధించి అనేక సందర్భాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, వాళ్ల కమీషన్ పెంచాలని. గతంలో ముఖ్యమంత్రిగారు కూడా హామీ ఇచ్చినట్లు మాకు ఉన్నటువంటి సమాచారం. కాబట్టి ఈ డీలర్స్‌కి కూడా కమీషన్ పెంచే విషయంలో మంత్రిగారు కొంత దృష్టి పెట్టి, ప్రభుత్వం ద్వారా కొంత న్యాయంచేసేటట్లు చూడాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- ఏం లేదు అధ్యక్షా, ఈ పౌర సరఫరాల శాఖలో మా జగ్గారెడ్డిగారు అడిగినట్లు నిత్యావసర సరుకులు ప్రజలకు ఇవ్వాలి. మంత్రిగారిని నేనేం కోరుతున్నానంటే మనం వచ్చిన తరువాత అప్పట్లో నాలుగు కేజీల బియ్యం ఇస్తే, ఇప్పుడు ఆరు కేజీలు ఇస్తున్నారు. చాలా సంతోషం. నేను చెప్పదలచుకుంది ఏమిటంటే అసలు ఈ బియ్యం ఇచ్చే పథకాన్ని తీసుకొచ్చిందే Food Security Actని ఆనాటి యుపిఎ ప్రభుత్వం, సోనియా గాంధీగారి టైంలో ఈ చట్టాన్ని తీసుకొచ్చి, మనిషికి కేంద్రం నుండి ఐదు కేజీల బియ్యం చొప్పున ఇవ్వాలని చెప్పారు. దానికినేడు మనం ఇంకొక కేజీ రాష్ట్ర ప్రభుత్వం నుండి యాడ్ చేసి, ఆరు కేజీల చొప్పున ఇస్తున్నారు. సో ఈ పథకం గతంలోనే ఉంది. కాబట్టి మీరు అదనంగా ఇచ్చే రైస్ ఏమీ లేదు. కాబట్టి నేను ఏం చెబుతున్నానంటే ఆ యాక్ట్ ప్రకారం ఇచ్చే ఐదు కిలోలతో పాటు ఒక కేజీ కలిపి ఇస్తున్నారు. ఉన్న సరుకులు తీసేశారు. ఇదెక్కడి న్యాయం సార్? సంపద బాగా పెరిగిన రాష్ట్రంలో ఎక్కువ ఇవ్వాలి కదా? కాబట్టి నేను ఆర్థిక శాఖామాత్యులను, సివిల్ సప్లైస్ మంత్రిగారిని కూడా కోరతా ఉన్నాను- తెలంగాణ ప్రజలు మన వాళ్లు, పేదవాళ్లు. కొంచెం ఎక్కువ పెంచి, ఈ సరుకులు కూడా యాడ్ చేసి, ఇవ్వవలసిందిగా కోరుతూ, ఇటువంటి Food Security Act తీసుకొచ్చి, ప్రతి ఒక్కళ్లకి కేంద్రం నుండి ఐదు కేజీల బియ్యం, per head వచ్చేటట్లుగా

చట్టం తీసుకొచ్చి, పేదవాళ్లందరికీ తింటానికి తిండి దొరికేటట్టు చేసినందుకు, తప్పనిసరిగా ఈ సభ తరపున సోనియా గాంధీగారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ గంగుల కమలాకర్ :- అధ్యక్షా, సభ్యులు శ్రీ నన్నపనేని నరేందర్‌గారు అడిగిన ప్రశ్నకు– ఇంతకుముందు 99 హెచ్.పి. ఉండేది, కాని దానిని ఇప్పుడు 150కి పెంచకపోతే అప్‌గ్రేడ్ కాదు. కాని వారు 150 LT.HPని వాడుకోవడం వలన చాలా బర్డెన్ పడుతుంది అధ్యక్షా. ఈ విషయాన్ని ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌కి రికమండ్ చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో జరిగిన సమావేశంలో ఈ డిమాండ్ వారు చేయడం జరిగింది. 99 హెచ్.పి. వలన మాకు ఇబ్బంది అవుతున్నదని అంటే దానిని 150కి పెంచడం జరిగింది. ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్‌లో ఈ అంశం పరిశీలనలో ఉంది.

అలాగే రైస్ మిల్లర్సు ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు శ్రీ నరేందర్‌గారు చెప్పారు. మనకు కరోనా వచ్చినప్పుడు బీహార్ లేబర్‌నిగాని, ఉత్తర ప్రదేశ్ లేబర్‌నిగాని అందరినీ ఆదుకున్నది తెలంగాణ ప్రభుత్వం. చివరికి వారు మా ఇంటికి వెళ్లామని వాళ్ల రాష్ట్రాలకు వెళ్లిన తరువాత, పరిస్థితులు చక్కబడిన తరువాత వాళ్లు వెంటనే మన రాష్ట్రానికి తిరిగివచ్చి, పనులు చేసుకుంటున్నారు. గతంలో సిఎంఆర్ లేక రైస్ మిల్లులు సంవత్సరానికి ఆరు నెలలు పనిచేసి, ఆరు నెలలు మూసి ఉంచేవారు. కాని ఈ రోజు సిఎంఆర్ తెలంగాణలో పంటలు బాగా పండడం వలన మూడు షిఫ్టులు పనిచేస్తున్నాయి. తప్పకుండా రైస్‌మిల్లర్స్‌ని ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకునే బాధ్యత మాదని తెలియజేసుకుంటున్నాను.

అలాగే సభ్యులు శ్రీ జయప్రకాష్ రెడ్డిగారు మాట్లాడుతూ, డీలర్ల కమీషన్ పెంచమన్నారు. గతంలో చాలా తక్కువగా ఉండేది అధ్యక్షా– రెండు వందల రూపాయలు పర్ మెట్రిక్ టన్ను. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని ఏడు వందల రూపాయలు పర్ మెట్రిక్ టన్ను చేయడం జరిగింది. సబ్ కమిటీ ఈ పెంపు నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. ఇంకా పెంపు కొరకు డిమాండ్ ఉంది కాబట్టి, ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని తెలియజేసుకుంటున్నాను.

అలాగే గౌరవ సభ్యులు శ్రీ భట్టి విక్రమార్కగారు మాట్లాడుతూ, అమ్మహస్తం క్రింద నిత్యావసర సరుకులు ఇచ్చేవారని చెప్పారు. వాస్తవం. ఆరోజు ఈ పథకం క్రింద కందిపప్పు, పామాయిల్ వంటి సరుకులు ఇచ్చేవారు. కాని ఈ రోజు బియ్యం పైన సుమారు 2,786 కోట్ల రూపాయల సబ్సిడీని అందించడం జరుగుతున్నది. కాని ఆనాడు వారు 4 కిలోల బియ్యం ఇచ్చుకుంటూ 20 కిలోలు మాత్రమే ఇవ్వడం వలన మనిషి అర్థాకలితో ఉన్నాడు. కాని ఈ రోజు మేము ఆ నాలుగు కిలోల సీలింగ్ ఎత్తేసి, ఆరు కిలోల చొప్పున, ఇంట్లో ఎంతమంది ఉంటే అన్ని కిలోలు ఇస్తున్నాము. పదిమంది ఉంటే అరవై కిలోల బియ్యం ఇస్తున్నాము. కడుపు నిండా అన్నం పెడుతున్నాం కాబట్టి రూ.2,786 కోట్ల సబ్సిడీ ప్రభుత్వం ఇస్తున్నది. గతంలో వాళ్లు పామాయిల్ ఇచ్చేవాళ్లు. కేంద్రం పామాయిల్ మీద, కందిపప్పు మీద సబ్సిడీ మాత్రమే ఇచ్చింది. కాని ఇప్పుడు అది లేదు. కేంద్రం ఆ సబ్సిడీలు మొత్తం ఎత్తేసింది. అది మాకు భారంగా మారుతున్నది అధ్యక్షా.

ఆ తొమ్మిది రకాల సరుకులు అందులో కొంత ఉప్పు, కారం, చింతపండు వంటివి మూడు, నాలుగు రోజులకే ఖరాబవుతున్నాయి. చివరికి ఈ సరుకు మాకు వద్దు అనే పరిస్థితి వచ్చింది. ముఖ్యంగా కడుపు నిండా అన్నం తినాలని పరిమితి లేకుండా బియ్యం ఇస్తున్నాము. ఇతర సరుకుల గురించి ప్రస్తుతం అయితే ఆలోచన లేదు.

9.20 రా. **MR. DEPUTY SPEAKER**:- Discussions and reply on Demands for Grants are over. Now, voting on Demand for Grants.

DEMAND NO. V - REVENUE, REGISTRATION AND RELIEF

37. Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,407,37,43,000/- for Revenue Registration and Relief by. Rs. 100/-.

వివిధ ప్రాజెక్టుల మూలంగా భూములను కోల్పోయిన భూనిర్వాసితులకు నష్టపరిహారాన్ని చెల్లింపులో జరుగుతున్న జాప్యానికి.

38. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,407,37,43,000/- for Revenue Registration and Relief by. Rs. 100/-.

ధరణి పోర్టల్ తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందుతున్నందుకు నిరసనగా.

39. Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,407,37,43,000/- for Revenue Registration and Relief by. Rs. 100/-.

మాజీ సైనికులు, స్వాతంత్ర్య సమరయోధులకు ఇచ్చిన భూములు ధరణిలో నిషేధిత జాబితాలో ఉన్నప్పటికి, తగిన చర్యలను తీసుకోనందుకు.

40. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,407,37,43,000/- for Revenue Registration and Relief by. Rs. 100/-.

ధరణి పోర్టల్ మిస్సింగ్ సర్వే నంబర్లకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించనందుకు.

41. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,407,37,43,000/- for Revenue Registration and Relief by. Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక రెవెన్యూ కార్యాలయాల్లో మౌలిక సదుపాయాల కొరత ఉన్నప్పటికీ ఎటువంటి చర్యలను తీసుకోనందుకు.

DEMAND NO. VI - EXCISE ADMINISTRATION

42. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 457,85,86,000/- for Excise Administration by. Rs. 100/-.

రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం షాపుల ఏర్పాటుకు అనుమతులను ఇస్తున్నందుకు నిరసనగా.

43. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 457,85,86,000/- for Excise Administration by. Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక చోట్ల దేవాలయాలు, పాఠశాలల సమీపంలోని మద్యం షాపులు ఏర్పాటు చేసినందుకు.

44. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 457,85,86,000/- for Excise Administration by. Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక చోట్ల బెల్టు షాపుల ఏర్పాటు నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

45. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 457,85,86,000/- for Excise Administration by. Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక చోట్ల కల్తీ కల్లు విక్రయాలను నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

46. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 457,85,86,000/- for Excise Administration by. Rs. 100/-.

మద్యం అమ్మకాల పెంచె లక్ష్యంగా మద్యం విక్రయదారులకు ప్రోత్సాహకాలను ఇస్తున్నందుకు నిరసనగా.

DEMAND NO. VII - COMMERCIAL TAXES ADMINISTRATION

47. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 313,68,67,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

No action taken on the officials who have indulged in Rs. 400 Crore rupees scam in Bodhan of Nizamabad District.

48. Sri Bhatti Vikramarka Mallu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 313,68,67,000/- for Commercial Taxes Administration by by. Rs. 100/-

After introduction of GST in place of single Tax, it is mandatory to create job chart. But Government has not created the job chart.

49. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 313,68,67,000/- for Commercial Taxes Administration by by. Rs. 100/-

Commercial Taxes Department authorities are harrasing the small & petty shops there by indulging into corrupt practices.

50. Sri Bhatti Vikramarka Mallu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 313,68,67,000/- for Commercial Taxes Administration by by. Rs. 100/-

Commercial Taxes Department officials are failing in collecting Taxes from various commercial shops and in some cases the collected Tax is not deposited to the Government exchequer.

51. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 313,68,67,000/- for Commercial Taxes Administration by by. Rs. 100/-

Incorrect levy of Taxes at five percent instead of at 14.5 percent on mobile phones resulted in short levy of Tax.

DEMAND NO. VIII - TRANSPORT ADMINISTRATION

52. Sri Bhatti Vikramarka Mallu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,637,07,52,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

R.T.C. కార్మికులకు సకాలంలో వేతనాలను చెల్లించనందుకు.

53. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,637,07,52,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

రాష్ట్రంలో ప్రైవేటు బస్సుల అక్రమ రవాణాను నియంత్రించలేక పోతున్నందుకు.

54. Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,637,07,52,000/- for Commercial Taxes Admini- stration by by. Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గిరిజన గ్రామాలకు ఆర్.టి.సి. బస్సు సౌకర్యాన్ని కల్పించనందుకు.

55. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,637,07,52,000/- for Commercial Taxes Admini- stration by by. Rs. 100/-

హైదరాబాద్–సికింద్రాబాద్ పరిధిలో డబుల్ డెక్కర్ బస్సులను ప్రవేశ పెట్టడంలో జాప్యం జరుగుతున్నందుకు.

56. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,637,07,52,000/- for Commercial Taxes Admini- stration by Rs. 100/-

కరోనా కాలంలో రద్దు చేయబడిన బస్సు సర్వీసులను పూర్తి స్థాయిలో పునరుద్ధరించనందుకు.

DEMAND NO. X - HOME ADMINISTRATIOIN

57. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9,315,46,28,000/- for Home Administration by. Rs. 100/-

రాష్ట్రంలో మాదక ద్రవ్యాల రవాణా మరియు వాడకాన్ని నియంత్రించలేక పోతున్నందుకు.

58. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9,315,46,28,000/- for Home Administration by. Rs. 100/-

రాష్ట్రంలో మహిళల పై వేధింపులను, దాడులను అరికట్టలేకపోతున్నందుకు.

59. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9,315,46,28,000/- for Home Administration by. Rs. 100/-

హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో పలు జంక్షన్‌లలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించలేక పోతున్నందుకు.

60. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9,315,46,28,000/- for Home Administration by. Rs. 100/-

హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో పబ్‌లు, క్లబ్‌లు సమయ వేళలను పాటించనప్పటికి వారిపై చర్యలు తీసుకోనందుకు.

61. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9,315,46,28,000/- for Home Administration by Rs. 100/-

రాష్ట్రంలో అనేక చోట్ల పిల్లల అపహరణ ఘటనలను నియంత్రించలేక పోతున్నందుకు.

DEMAND NO. XXVII - AGRICULTURE

62. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 18,941,70,91,000/- for Agriculture by Rs. 100/-

Government forcibly order not cultivate paddy if cultivated Government will not procure the paddy.

63. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 18,941,70,91,000/- for Agriculture by Rs. 100/-

Chief Minister assured free supply of fertilizers to the Farmers but till today it has not implemented.

64. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 18,941,70,91,000/- for Agriculture by Rs. 100/-

Large number of farmers committed suicides, Government has not provided any Ex-gratia to the family members.

65. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 18,941,70,91,000/- for Agriculture by Rs. 100/-

మిర్చి పంటకు సోకిన తెగులు కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునే చర్యలను చేపట్టనందుకు.

66. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 18,941,70,91,000/- for Agriculture by Rs. 100/-

గత సంవత్సరం చివరి రెండు నెలల కాలంలో అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లింపు చర్యలను చేపట్టనందుకు.

DEMAND NO. XXVIII- ANIMAL HUSBANDRY AND FISHERIES

67. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,733,65,04,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

రాష్ట్రంలో ఆవులకు, బర్రెలకు ఇంజెక్షన్స్ ఇచ్చి ఎక్కువ పాలను ఉత్పత్తి చేసి, పశువులను చంపుతున్నందుకు.

68. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,733,65,04,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

ప్రభుత్వం సరఫరా చేసిన చేపలు పెరుగుట లేవు మరియు చాల వరకు చనిపోతున్నాయి.

69. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,733,65,04,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

రాష్ట్రంలో గొర్రెల పంపిణీలో తీవ్ర అవకతవకలు జరుగుతున్నా, ఇచ్చిన గొర్రెలనే తిరిగి ఇంకొక లబ్ధిదారునికి ఇస్తున్నారు.

70. Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,733,65,04,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

రాష్ట్రంలో పాల కల్తీ విపరీతంగా జరగుతున్నది కానీ అధికారులు ఏ చర్యలు తీసుకోవటం లేదు.

71. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,733,65,04,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

పశువైద్యశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేక, చాలా మంది తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు.

DEMAND NO. XXXVIII - CIVIL SUPPLIES ADMINISTRATION

72. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,858,52,20,000/- for Civil Supplies Administration by Rs. 100/-

Regarding the failure of the Government in controlling the price rise of essential commodities.

73. Smt. Anasuya Dansari :- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,858,52,20,000/- for Civil Supplies Administration by Rs. 100/-

Congress Government supplied 9 items to the poor through Ration Shops, but the TRS Government is supplying only one item i.e., rice.

74. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,858,52,20,000/- for Civil Supplies Administration by Rs. 100/-

Ration shops in the state are not functioning properly.

75. Smt. Anasuya Dansari :- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,858,52,20,000/- for Civil Supplies Administration by Rs. 100/-

Large scale irregularities are taking place in PDS, but Enforcement Authorities are not acting accordingly.

76. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,858,52,20,000/- for Civil Supplies Administration by Rs. 100/-

There are thousands of poor families who have not been provided with white Ration Cards.

DEMAND NO. XXX- CO-OPERATION

77. Smt. Anasuya Dansari :- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 129,56,56,000/- for Co-operation by Rs. 100/-

నష్టాల్లో ఉన్న రాష్ట్రంలోని అనేక సహకార సంఘాల ఆర్థిక పరిపుష్టికి చర్యలను తీసుకోనందుకు.

78. Sri Turupu Jayaprakash Reddy :- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 129,56,56,000/- for Co-operation by Rs. 100/-

సహకార సంఘాల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను విక్రయించడంలో వైఫల్యం చెందుతున్నందుకు.

79. Smt. Anasuya Dansari :- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 129,56,56,000/- for Co-operation by Rs. 100/-

అనేక సహకార సంఘాల్లో సకాలంలో అడిట్ కార్యక్రమాలను పూర్తిచేయనందుకు.

80. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 129,56,56,000/- for Co-operation by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక సహకార సంఘాల పని తీరు లోపాల మయంగా ఉన్నప్పటికి సరైన చర్యలను తీసుకోనందుకు.

81. Smt. Anasuya Dansari :- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 129,56,56,000/- for Co-operation by Rs. 100/-

వ్యవసాయ పనుల్లో సహకారాన్ని అందించే విషయంలో అనేక సహకార సంఘాలు విఫలమవుతున్నందుకు.

MR. DEPUTY SPEAKER:- The question is:

"That the Cut Motions from 37 to 81 are before the House"

(PAUSE)

The Motion was negatived and the Cut Motions were lost.

MR. DEPUTY SPEAKER :- I shall now put the Demands for Grants for voting.

The question is:

"That the Government be granted a sum not exceeding Rs.2,407,37,43,000/- under Demand No.V (5) – Revenue, Registration and Relief."

"That the Government be granted a sum not exceeding Rs.313,68,67,000/- under Demand No.VII (7) – Commercial Taxes Administration."

"That the Government be granted a sum not exceeding Rs.457,85,86,000/- under Demand No.VI (6) – Excise Administration."

"That the Government be granted a sum not exceeding Rs.1,637,07,52,000/- under Demand No.VIII (8) – Transport Administration."

"That the Government be granted a sum not exceeding Rs.9,315,46,28,000/- under Demand No.X (10) – Home Administration."

"That the Government be granted a sum not exceeding Rs.18,941,70,91,000/- under Demand No.XXVII (27) – Agriculture."

"That the Government be granted a sum not exceeding Rs.129,56,56,000/- under Demand No.XXX (30) – Co-operation."

"That the Government be granted a sum not exceeding Rs.2,733,65,04,000/- under Demand No.XXVIII (28) – Animal Husbandry and Fisheries."

"That the Government be granted a sum not exceeding Rs.1,858,52,20,000/- under Demand No.XXXVIII (38) – Civil Supplies Administration."

(PAUSE)

The Motion was carried and the Demands were granted.

MR. DEPUTY SPEAKER :- Now, the House is adjourned to meet again on Saturday, the 12th March, 2022, at 10:00 A.M.

(The House then adjourned at 09:24 pm)

* * *

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."